శ్రీ ర స్తు.

విజయాశ్వచరిత్రము

ప ద్య కా వ్య ము.

ఇ ది,

బ్రహ్మశ్రీ, పురాణం - పిచ్చయ్యగారిచే

వి ర చి ం ప బ డి

మద్రాస్ చాకలపేట

వీరభారతీ అండు కంపెనివారిచే

ప్ర క టి త ము.

రిజిస్టర్ కాపీరైట్.] 1928. 0-0

Tittle page printed only at A. D. Press, Madras.

ప్ర క ట న.

ఈ గ్రంథము గవర్నమెంటువారిచట్టప్రకారము రిజిస్టరుచేయఁబడినది
కావున దీని నితరులు అచ్చువేయఁగూడదు.

మాయొద్ద యింకను పెక్కు సంస్కృతాంధ్రగ్రంథములు దొరకును. నలయు వారలీక్రింద కనుపరచిన విలాసమునకు వ్రాసి తెప్పించుకొనఁగలరని కోరుచున్నారము.

వీరభారతీ అండు కంపెని,
చాకలపేఁట, మదరాసు.

విజ్ఞప్తి.

మహాశయులారా!

విజయరాశ్వచరిత్ర మనెడి యీ ప్రబంధమును నేను జాలాకాలము క్రిందటనే వ్రాసితి. ఇది మదీయపాండిత్యమును గనఁబఱచుటకై వ్రాయఁబడినది కాదు. భక్తివలననే వ్రాసినాఁడ. మావంశమునం దింతకుఁ బూర్వము కవులుండినది కాని, కావ్యములురచించినది కాని లేదు. ఈ భాగ్య మెక్కింత నాయం దంకురించినది. శ్రీమద్వేంకటేశ్వరునియనుగ్రహమునం గలిగిన కవితాధారనడంపఁజాలక ప్రబంధ రచనకుం దగిన సామర్థ్యము నాకు లేకపోయినను, దేవునికరుణచేఁ గలిగిన యూహాయే యూతగాఁ గొని సాహసించి విచిత్ర మైన యీ ప్రబంధమును రచియించి శ్రీయఃపతి యైన వేంకటేశ్వరున కర్పణముఁ జేసితి. ఇది పూర్వకవులమార్గము ననుసరించి వ్రాయఁబడిన ప్రబంధము. ఇందుఁ జదువుటకింపుగా నుండు నూతనవిషయములు పెక్కులు కల్పించి క్రొత్తదారిం ద్రొక్కియున్నాఁడ. ఇందలి గుణావగుణంబులు చక్కఁగా విమర్శించు భారమును బాఠకులమీఁదనే యుంచితి. దయయుంచి తప్పుల నెఱింగించినవారికిఁ గృతజ్ఞుఁడనై భక్తితోఁ గైకొని పునర్ముద్రణమున సవరించి యచ్చొత్తించెద. కొంత కాలము క్రిందట వ్రాయఁబడినను ముద్రించుటకు ద్రవ్యోపపత్తి లేమిచే నిలిచియున్న యీ గ్రంథమును, నిటీవలఁ జెన్నపురి వీర భారతీ అండు కంపెనీవారికి నామమాత్రపూర్తిగా ముద్రించుటకు నిచ్చితిని. ఇంతియగాక రిజిస్టర్డ్ కాపీరైట్ హక్కునుగూడా వీరి కొసంగితిని. వీరు నాయాశీర్వాదమునకును శ్రీమద్వేంకటేశ్వరుని యనుగ్రహమునకును బాత్రులైరి. వీరికి దేవుఁ డాయురారోగ్యభాగ్యముల నొసంగుగాత! నే నీగ్రంథమును బండితాభిప్రాయము నభిలషించి చూపఁగా దయతోఁ గడవఱకును జదివించి విని యిందలి నెఱసులను దిద్ది నన్నుఁ గృతార్థునిగాఁ జేసిన మహోపాధ్యాయ బ్రహ్మశ్రీ, వేదము వేంకటరాయశాస్త్రులుగారికిని గ్రంథమును బఠించి యచ్చటచ్చటఁ దగిన మార్పులను సూచించి మహోపకారము నొనర్చిన, నెల్లూరు నివాసు లగు బ్ర. శ్రీ. దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారికిని సదా కృతజ్ఞుఁడనై హృదయపూర్వకవందనములను సమర్పించుచున్నాఁడను.

ఇట్లు విన్నవించు గ్రంథకర్త,

పురాణం - పిచ్చయ్య.

విజ్ఞప్తి.

బుధజనవరేణ్యా !


తమచేఁ బండితపామరుల కరణమునకెంతయు ననుగుణంబుగ నుండునట్లు తేట తెనుగున మృదుమధురశైలిని వ్రాయఁబడిన "విజయాశ్వచరిత్ర" మనెడి గ్రంథము నా మూలాగ్రముగాఁ జదివి యందలి సారాంశముం గ్రోలి యానందాబ్ధిని దేలినాఁడ. కథాంశము మిక్కిలి వినోదకరమై చదువఁ జదువఁ జవులూరుచుండెడిని. మఱియు నయ్యది, కవి దిగ్గజములని కీర్తిగడించిన కవులలో నొక్కరుఁడగు నల్లసాని, పెద్దనామాత్యులచే రచింపఁబడిన "స్వారోచిషమనుసంభవ"మను మహాప్రబంధమునకుఁ జాతియగు నని తలంచెద. తమకుఁ గల లోకజ్ఞానమును, భాషావైదుష్యమును, గల్పనానైపుణ్యమును నీ తద్గ్రంథమే తెలియఁజేయుచున్నది. కావున భాషాలోకము నుద్ధరించుటకై తమరిట్లే కొన్నికబ్బముల రచింపఁ గలరని ప్రార్థితుఁడను.

విన్నవించు,
బుధజనవిధేయుఁడు,
జక్కుల. స్వామినాథుఁడు.
ముత్యాలపేట హైస్కూల్, ఆంధ్రోపాధ్యాయుఁడు, మద్రాసు.

ఆర్యా !

నేను దమ విజయాశ్వచరిత్రమును బోలంగాంచి యానందలహరిం దేలితి. తొమ్మిదాశ్వాసముల ప్రబంధమును గేవలకల్పనాకథగా రచించిన నిరాఘాటమగు నీయూహను వర్ణింపవలెనని యెంచిన నొకవేళ సహస్రవక్త్రుఁడగు శేషునకగు నేమో తక్కిన వారికిఁ దరంబుకానేరదు. పూర్వభాగ మెంతయు నవరసాలంకారభూయిష్ఠమై యొప్పుచుఁ జదువరుల డెందముల కెంతయు నానందమును గలిగించెడిని. ఉత్తర భాగము భక్తిరసాలవాలమై పామరుల మనంబున భక్తిలతనంకురింపఁ జేయుచున్నది. రచన మృదుమధురముగా నుండుటయేగాక పూర్వకవులదారి ననుసరించియున్నది "ప్రమాదో ధీమతామపి" అనునట్లచ్చటఁ గొన్ని లక్షణవిరుద్ధములు తటస్థించెడిని. ఐనను నీ తత్ప్రబంధము మహాకవులు రచించిన లక్ష్యగ్రంథములలో నొకటి యగునని, పండితమండలిచేఁ బొగడొంద గలదని యూహించెద.

ఇట్లు తమమిత్రుఁడు,
చం. మల్లయ్య.



ప్రకటన.

ఈ గ్రంథమును ముద్రించుటకై అసలుప్రతిం జూచి యొత్తి వ్రాసి యిచ్చినవారిలోపములనను, అచ్చువేయునపుడు సంస్కరించినవారి పొరబాటులనను కొన్ని వ్యాకరణలోపములు కలిగినవి. వానిని శుద్ధపత్రమున సవరించి ముద్రింపించుచున్నాఁడను. కావున పాఠక మహాశయులు మన్నింపవలయు నని ప్రార్థించెద.

ఇట్లు గ్రంథకర్త.

పురాణం - పిచ్చయ్య.

శ్రీరస్తు

విజయాశ్వచరిత్రము.

పూర్వ భాగము.

ప్రథమాశ్వాసము.

శా. శ్రీకల్యాణగుణావళీకలితుఁడై - శేషాద్రిపైఁ జేరి ప
ద్మాకాంతామణి సంతతంబు నలమే - ల్మంగాఖ్యతోఁ గొల్వ న
స్తోకానంద మెలర్పఁగా సుజనసం - దోహంబుఁ బాలించు నా
శ్రీకాంతుండగు వేంకటేశ్వరుఁడు మే - ల్చేకూర్చు మాకుం గృపన్. 1

సీ. క్షీరసాగరము యే - చెలువకుఁ బుట్టిని - ల్లంబుజం బేరామ - కాటపట్టు
కలువలరాయఁడే - కాంతకు సోదరుం - డఖిలసంపదలకే - యతివ బోటు
పుష్పవంతుఁడే మించు - బోణికి మానుండు - భక్తుల కేకొమ్మ - పట్టుఁగొమ్మ
యుర్వరారమణి యే - యువతి సపత్ని యా - దైత్యారి యే యువి - దకు విభుండు

గీ. అట్టిపద్మాపరాకృతి - నైనయంబు। జాక్షి యలమేలు మంగద - యాంతరంగ
పుణ్యగుణనికరోపేత - భువనమాత। సిద్ధవిఖ్యాత మమ్ము ర - క్షించుఁగాత. 2

ఉ. తోయరుహాక్షి యైన తన - తొయ్యలి భారతి పల్కుతోడుగా
శ్రేయ మెలర్ప లోకములు - సృష్టి యొనర్చుచు నేర్పు మీఱ నా
మ్నాయచతుష్టయంబుఁ దన - నాలుగు మోములఁ దాల్చు ధాత దీ
ర్ఘాయురభీష్టసౌఖ్యముల - నాదట మాకు ఘటించుఁగావుతన్. 3

చ. చెలువలరారఁగా విభుని - చెంగటఁ జేరి శుభాయతాంగుళీ
కలనవిపంచి మీటుచుఁ బ్ర - గాఢమనోహరలీలగానమున్
సలిపి నిజేశు మెప్పుఁ గొను - సన్నుతబంధురవేణి వాణి తా
వెలయ నొసంగు మాకు సుక - విత్వమహత్త్వము వాక్పటుత్వమున్. 4

ఉ. పాయని కూర్మి పెంపున స - పత్నికి మేనసగం బొసంగుటన్
మా యెడ నీమదిం గలుగు - మక్కువ నేటికిఁ గానవయ్యె మే
లాయె నటంచు నీర్ష్యతోలు - కాడఁగఁ బల్కెడు గంగ నాదలం
గాయుచు మీఱఁ జేర్చిన జ - గత్పతి శర్వుఁడు ప్రోచు మమ్మొగిన్. 5

చ. పతినెడఁబాయలేమి గని - పాలు శరీరమున్ వసించి యం
చితగతి లోకరక్షణము - సేయఁగఁ గోర్కడి తానిదేశ స
మ్మతిభజియించు భూసురకు - మారిబలారి ముఖాదితేయ వం
దిత గిరిజాకుమారుకసము - దిష్టమతిన్ వరదంబభీష్టముల్. 6

మ. గిరిజాంకస్థితిఁజేరి బాల్యమున తా - గిల్లంగఁ దాఁబొండముల్
సురవంద్యుండగు చంద్రశేఖరు జటా - జూటంబుపైఁజూచి యా
బ్జరమాధంబని నీటఁ బీల్చికొని తా - ఫాత్యాన్నముంజేసి తుం
దరముత్తెంబులుగాల్చు విఘ్నపతివే - గారించు విఘ్నంబులన్. 7

క. అనయంబును సద్భక్తిన్ । వినుతించెద నెంటూరి - వేంకటరామా
ర్యుని మద్గురువర్యుని నా। మనమున విద్యావిశాలు - వరగుణజాలున్. 8

చ. వెలయఁగ నామదిఁబోలుత - వేంకటనాథుని మంత్రబీజమున్
మెలఁకువ నాటిభక్తియను - నీరవబోధమొనర్చి ప్రేమ్మిడిన్
మొలకజనింపఁజేసి ఫల - ముంగొను లాగెతీఁగించినట్టి స
ద్విలసితలోక సన్నుతవి - వేకను మజ్జనిన్ స్మరించెదన్. 9

సీ. ప్రాకటవిలసద్వి - వేకివాల్మీకిని - నఖిలశాస్త్రార్థవి - న్యాసువ్యాసు
విరచితశబ్దప్ర - వీణానిబాణుని - కాకవివ్యాళికి - ఖండితదండి
సజ్జనస్తోమవ - శంకరుశంకరు - కావ్యరసోల్లాసుఁ - గాళిదాసుఁ
బ్రతిపక్షపండిత - వనహేతిభవభూతి - లలితప్రసంగావ - లంబుసాంబు

గీ. మఱియు భారవిమల్హణ - మాఘముఖ్యు । లైన సంస్కృతకవులన - త్యంతఘనుల
నతులితంబైన భక్తిమై-నభినుతింతు। మత్కవిత్వంబు నిరతంబు-మహిని వెలయ. 10

క. వినుతింతు నిలఁగవిత్రయ। మనికీర్తి గహించినట్టి - యమలమతుల నో
లిని నన్నయయెఱ్ఱనతి। క్కనలన్ సరిలేని గరిమ - నందిననుతులన్. 11

ఉ. సన్నుతిఁ జేసెదన్ సుకవి - చంద్రములన్ భువిఁ బేరుగన్న పె
ద్దన్నను తిమ్మనార్యునిఁ - సంతుని మూర్తిని రామభద్రు సూ
రన్నను సోమభాస్కరుని - నయ్యన మంత్రిని రామకృష్ణు జ
క్కన్నను భట్టుధూర్జటిని - పోతన్నలకే తనమల్లయాద్యులన్. 12

చ. తమకు కడిందిరైనయది - తప్పని చెప్పెదరుర్విఁ గాకవుల్
సుమతులు సద్గుణోజ్జ్వల వి - శుద్ధవచో మధురార్థభావము
ల్క్రమముగఁ గాంచి చాలమది - రక్తివహింతురు కుక్కుటంబు ర
త్నముగని గింజగాదనుచు - తాఁచినదాని ఘనుల్ధరింపరే. 13

ఉ. క్షీరము నీరముం గలిపి - చెంగటనుంచిన నందుహంసము
క్షీరములం గ్రహించుఁ బరి - కించు బకంబులు నీచునత్తలా
తీరునఁ గావ్యముల్గని సు - ధీమణులొప్పులు గొంద్రు కాకవు
ల్నేరము గల్గ మిన్ బరిగ - ణింతురు తప్పుల నెల్లవేళలన్. 14

గీ. పరగసందర్భ సముచిత - భావరసగు। ణాదు లెఱిఁగి సంతోషింతు-రలఘుమతులు
కాకవులుగానఁగాఁజాల-రాకుమీఁద। తేనెయనివ్రాసి రుచిచూచి-తెలియవశమె. 15

ప్రబంధ ప్రశంస

ఉ. ఉత్తమ కావ్యకల్పనకు - యోగ్యత చాలఁబటించు నిస్పృహో
యుత్తమతిం బలంకఁ బగు - నాయిది బాగదెయోగటంచు దాఁ
జిత్తమునం దలంపక ర - చింపఁదగుం గృతియెట్టిదైన నా
నిత్తడినంటకుండుదురె - హేమముగల్గిన వారలిద్ధరన్. 16

ఉ. ఎక్కుడు తత్సమోక్తులైన - యింపక దీర్ఘసమాస కల్పనల్
దక్కి విశేష వర్ణనల - దవ్వొనరించి నిగూఢశబ్దము
ల్పిక్కటిలంగనీయ కన - వీనముగాఁగను పట్టుభంగి నే
నిక్కృతిసల్పి వేంకట గి - రీశ్వరునిం బ్రత్యక్షుఁజేసెదన్. 17

ఉ. నీచుల నల్పులన్ ఖలుల - నిచ్చలు దీనత నాశ్రయించియున్
యాచనచేసియుం బొగడి - యర్థితముం బడయంగలేక వాం
ఛాచలితాత్ములై మదివి - షాదము నొందుట కన్న నచ్యుతున్
దోఁచిన భంగి నెంచి పరి - తోషము గాంచుట యొప్పదే భువిన్. 18

సీ. పరులకావ్యముల శ-బ్దంబులు దొంగిలి - నేర్పుఁజూపఁగ వానిఁ-గూర్పలేదు
ప్రజలకు నా ప్రౌఢిఁ-బ్రకటించి కీర్తివ - హింపఁగా మదిని భా-వింపలేదు
కవిమండలంబునఁగడు మేటియను ఖ్యాతిఁ - గొనుటకు నేఁగోర్కెఁ-గొనఁగలేదు
ప్రతిఫలాపేక్షచేఁ-బ్రబలులౌ విత్తవం - తులకంకితము సేయఁ-దలఁపలేదు

గీ. సత్యమిది పూని వేంకటే - శ్వరవరప్ర। సాదలబ్ధనిరాఘాట-సహజశక్తిఁ
దనర రచియించి యీకృతి-ఘనతమీఱ। నర్పణం బొనరింతు న-య్యచ్యుతునకు. 19

చ. కలవు మహాకవీంద్రకృత - కావ్యములెన్నియొ యైన నన్నియున్
సలలితభంగి మున్ను గల - సంస్కృతమాతృకలం గ్రహించి యిం
పలరఁ దెలుంగు చేయఁబడి - నట్టివి కావున నిష్టపూన్కి మై
సలుపుదు నే స్వతంత్రమగు - సన్నుత హృద్యనవప్రబంధమున్. 20

చ. ఇలను మహాప్రవీణుల న - నెన్నిక కెక్కి-నకాళిదాసము
ఖ్యులు సయితంబు దామ జన - కోటికి నెల్లమనఃప్రియంబుగాఁ
బలుకఁగ లేకపోయి రట - పండిత సంతతి తృప్తిఁజెందఁగాఁ
బలుకుట కింక నాతరమె ? - పామరుఁడన్ రహితావధానుఁడన్. 21

ఉ. వినను వేంకటేశ్వర ప - దాంబుజ లబ్ధకవిత్వధార నా
లోనఁ జదింపలేక కవి - లోకము మెచ్చిన మెచ్చుకున్న నే
మైనను నర్పించుచిటు మ - హాకవియుంబలె యీప్రబంధమున్
పూని రచించినాఁడను న - ప్రాప్తి మనోగతచాపలంబునన్. 22

గీ. సూతుఁడిదికౌశికాది ఋషులకుఁజెప్పె। ననియు నెందొపురాణంబు-నందుఁగలుగు
ననియుఁగొందఱీ కథఁజెప్ప-వినియునన్ఁ బూనిరచియించియాధారంబు-దీనికరయ.

చ. ఇదిగని యీకవిత్వమన - నెంతని చుల్కనఁజేసి నాపయిన్
ఒదరి నిరాకరింపకుఁడు - పండితులార ! కవీంద్రులార ! స
మ్మదమున నిందునిరాను గుణ - మల్గొని తప్పులు దిద్దిచాలనిం
పొదవఁగఁ జేయుఁడయ్య దయ - యుంచి మిమున్ వినుతించి మ్రొక్కెదన్. 23

క. ఇదిచదివిన మఱియొక కథ। మదికింపుగఁ దోఁపఁదట్టి - మనుజునకై నన్
ముదమున రేలుంబవళులు। వదలక యిదెతలఁచుచుండ - వలయుంజుండీ. 24

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును సుకవిజన నమస్కారంబును కుకవినికర తిరస్కారంబునుంగావించి సముచిత నవీనకావ్య కల్పనానూన కుతూహలాయత్తచిత్తుండనై, యలమేలుమంగాధినాథకరుణాకటాక్షవీక్షాసమాసాదిత కవిత్వమహత్త్వంబు విలసిల్ల నల్లలితపల్లవారుణ చరణారవిందుండగునమ్మకుందున కభివందనముగావించి మించిన భక్తిషష్ఠ్యంతంబులువివరించెద. 25

షష్ఠ్యంతములు.

క. అబ్జారి ధరునకున్ ద్రుహి। ణాబ్జారి నుతాంఘ్రి నిర్మ - లాంభోజునకున్
కుబ్జాలం పటునకునుగ। కుబ్జాల వరాశ్రయునకుఁ గుబ్జాకృతికిన్. 26

క. వరునకు మురహరునకు శుభ। కరునకు ధరనరున కభయ - కరునకుభక్తా
దరునకు సురభరునకును। స్థిరునకు సుందరునకప్ర - తిప్రవరునకున్. 27

క. రక్షోహర శిక్షాపర। దీక్షానిరతునకు సత్కృ-తి క్షేమమునకున్
సాక్షాన్ముద మోక్షప్రద। సాక్షిపదస్థలున కార్య-జనపాలునకున్ 28

క. పరిశుద్ధ చరిత్రునకున్। గిరిశిఖరాగ్ర ప్రదేశ - గేహునకుదయా
శరధి కపవర్గమార్గ। స్ఫురణోదయ సత్త్వభావ - శోభాకృతికిన్. 29

క. సమరాహతామరాహిత। సమరహిత మహాప్రసిద్ధ - శౌర్యునకు లస
ద్రమణీయ వేషునకు భూ । రమణునకున్ పావనునకు - రాజ ముఖునకున్. 30

క. ధీరునకున్ భీకరకుం । భీరహరునకున్ జలధిగ - భీరునకఖిలా
ధారునకున్ సజ్జనమం। దారునకు ననర్ఘరమ్య - తరహారునకున్. 31

క. మతిమంతునకున్ శాంతున। కతులితునకు దాంతునకును - జ్ఞానంతునకున్
చ్యుతదోషునకు సమంచిత । యతిపోషునకు న్మణీమ - య విభూషునకున్. 32

క. అంగజితాంగజునకు మా । తంగాధిప వంద్యునకుఁ బ - తంగ నిభునకున్
సంగవిదూరున కలవే। ల్మంగాపతి కఖిలలోక - మాన్యోన్నతికిన్. 33

క. ప్రతిరహిత మహితనుతికిన్ । సతతాహితకావ్య కర్తృ - జనధిక్కృతికిన్
శ్రితనుత భవ్యాకృతికిన్। హతకిల్బిష గతికి వేంక - టాచలపతికిన్. 34

వ. అంకితంబుగా నా యొనర్పంబూనిన విజయాశ్వ చరిత్రంబను నవీన విచిత్రకావ్య కల్పనంబునకు ప్రారంభంబున మదీయవంశక్రమం బెఱింగించెద నెట్లనిన. 35

కవివంశ క్రమము

క. అజముఖ సంభవులై భువి । ద్విజులున్నతిఁ గాంచిరతివి - వేకస్ఫురణన్
యజనాదిక షట్కర్మల । సుజనిం బ్రాపించి నిత్య - శుభవర్తనులై. 36

క. వారలు తమలోన సదా । చారంబుల ధర్మములను - సంబంధములన్
వేరై నానాటికి వి । స్ఫారంబగు భేదములను - దనరిరి ధాత్రిన్. 37

ఆ. అటుల భిన్నజాతు - లైనట్టి విప్రుల । యందు వైదిక క్రి - యాభిరతిని
మించి వన్నెకెక్కి - రంచిత సుజ్ఞాన । విభవ మమరఁగా ద్ర - విడులు మహిని. 38

క. వెలయం ద్రావిడులగు వి । ప్రులునుం దమలోన భేద - ములఁ జెందిరి వా
రలలోనఁ గంద్రమాణి । క్యులను బృహచ్చరణ వంశ - మున్నతిఁ జెందెన్. 39

గీ. కంద్రమాణిక్యులం దొక్క-కాలమందు । ఘనతనొందిన పదియు నొ-క్కండుగోత్ర
ముల కుటుంబులు తమదేశ-ముఁ ద్యజించి । సిరికి నెలవగు నెల్లూరు-సీమఁ జేరి. 40

క. అప్పటి కాలపు నృపులన్ । విప్పుగ శాస్త్రప్రసంగ - విద్యామహిమన్
మెప్పించి యొక్క గ్రామము । నొప్పగఁ గొనియందు నిలిచి-రున్నతిదనరన్. 41

క. అదినూతనముగఁ గొనుటన్ । విదితముగఁ బుదూరటంచు - పేరిడిరి జనుల్
పుదుశబ్దము నూతనమను । పదమై ద్రావిడుల పలుకు - బడివర్తిలుటన్. 42

క. ఆవిద్యాధికులు పుదూ । ర్ద్రావిడులను పేరునొంది - తగనది మొదలెం
తే వైభవంబు మీఱం । గా విఖ్యాతిని గడించి - కనిరూర్జితమున్. 43

సీ. అనవమానవేదశా-స్త్రాభ్యసనానంద - శాలేయమతులు పు-మూరువారు
దివ్యేతిహాసపు-రాణసంహితా - పాఠగుణుల్పూను-మూరువారు
వేదవేదాంగస-ద్విద్యా ప్రసంగాది - యోగ్యతాధనులు పు-మూరువారు
సంతతభూవరా-స్థానసమ్మానసు - హోత్సవాప్తులుపు-మూరువారు

గీ. స్నానసంధ్యాద్యనుష్ఠాన-సత్క్రియాంచి | తోత్తమోద్యోగ రతులుపు-మూరువారు
సహజశాస్త్రైకమాన ప్ర-శాంతచిత్త | గౌరవోదార కృతులు పు- మూరువారు. 44

క. ఖ్యాపింపఁగ నవమాన ! శ్రీవైభవ కలితులగుచుఁ - జెన్నొందిరి బుధా
గ్రాగణులు పృథ్విఁ జెలఁగిరి | వారికి సమ్మోదమొదవఁగ - వారలలోనన్. 45

సీ. శ్రీవత్సగోత్రప-విత్రుఁడౌ కస్తూరి - సూరిసుతుఁడుచితకీర్తి-సుగుణమూర్తి
ధాత్రీసురాన్వయో-త్తముఁడు సుస్థిర కరు - ణాకరుండు చిర-గుణాశ్రయుండు
ప్రకట సదాచార-వర్తనానూన ప్ర - తిష్ఠాపరుండును-శీలయుతుండు
సన్నుత శాస్త్రప్రసంగ నిరాఘాట - చాతుర్యయుతుఁడుస-జ్జనవినుతుఁడు

గీ. ఆశ్రితావన ప్రవీణ్యుఁడనుపమ-త్యాగగణ్యుఁ|డధిక ధర్మప్రియుండు పు-ణ్యాశ్రయుండు
సంతతోదారుఁడనఘుఁడు-సద్విచారుఁ| డర్థి జనపోషకుఁడు కృష్ణ-యార్యఘనుఁడు.

క. రాణన్ రాజిలకడఁ దా | రాణికుఁడైయుండి యాగ - రాసుకమణి య
క్షీణోన్నత దశనొందె బు | ధాణము కృష్ణయయనంగఁ - బ్రస్తుతివడసెన్. 47

ఉ. ప్రాకటభోగశాలి మృదు - భాషి పురాణము కృష్ణయాఖ్యుఁడ
స్తోకవివేక శీల పరి - శుద్ధగుణాదులఁ జాలమించిని
ష్ఠాకరులైన విప్రులని - రంతరముం దనయింటనిల్పి తా
వీకున నాదరించు నయ - వేదులకార్యము లిట్టివేకదా. 48

క. దానంబు నిదానంబభి | మానంబ సమానబుద్ధి - మహిమయుఁ దనరం
గా నిఖిలజనులు పొగడం | గా నతఁడుర్వీసురాగ్ర - గణ్యుండయ్యెన్. 49

శా. నిర్జించెన్ జనపాండితీ మహిమఁ బ్రా - జింపన్ విపశ్చిత్తతిన్
వర్జించెన్ మదినిందితక్రియలపై - వాంఛన్; జనుల్మెచ్చఁగా
నార్జించెన్ విలసద్దిగంతగతవి - ఖ్యాతిన్ ముదంబొప్పఁగాఁ
బర్జన్యాభుని కృష్ణయార్యుని నుతిం - పం జెల్లదేనిచ్చలున్. 50

శా. ఆవోపజ్ఞవరుండు దాబరిణయం - బయ్యెన్ వివేకించి సా
మ్యాదిశ్రేష్ఠ గుణప్రవయుక్తయగు మం - గాంబన్ దయాలంబ స
మ్మోదాలంబను భానురాననజితాం - భోజారిబింబన్ మహా
వైదగ్ధ్యాన్వితఁ బోషితార్థినికరం - బన్ సత్కుటుంబోద్భవన్. 51

ఉ. ఆలుడితమున్ వివేకమును – సంచితకార్యజ యాభిలాషయుం
దాలిమి సత్యముం బ్రియము - దైవతభక్తియు విప్రపూజనం
బేలిద యెంచనట్టి మతి - యిష్టజనాదరణంబుఁ దృప్తియున్
జాలియు లక్షణంబులు ని - జంబుగ మంగమకుం దలంపఁగన్. 52

క. పతిభక్తి గలిగి తనసతి | సతు "లౌరా" యనుచు మెచ్చి - సంస్తుతిసేయన్
ప్రతిలేని సౌఖ్యముల స | మ్మతి నున్నతిఁ జెందిమించె - మంగాంబభువిన్. 53

క. ఆజంపతులకు మురహర | పూజాఫల సిద్ధికతన - పూర్ణేందు సమ
భ్రాజిత యశుఁడై చాలఁ బ్ర | యోజకుఁ డగు కేశవార్యుఁ - డుద్భవమయ్యెన్. 54

క. ఆకేశవార్యుఁ డఖిలవ | లోకేశుఁ డటంచు సుజన - లోకము పొగడన్
శ్రీకరుఁడై విఖ్యాతిం | జేకొనియెన్ బ్రాకటముగఁ - జిరతరలీలన్. 55

ఉ. రాజితకీర్తిశాలి గుణ - రాశి పురాణము కేశవార్యుఁ డ
వ్యాజ కటాక్షదృష్టుల ని - రంతరముంగని యాశ్రయించు కృ
ష్ణాజిన ధారులౌద్విజుల - హాటక వస్త్రములఁ జేయునా ప్రపం
కేజనాత్ముఁడై వెలయు - కేశవుసత్కృప కడ్డుగల్గునే ? 56

సీ. తనధాటికేనాటి-కినిసాటిగాలేక - విప్రులబ్బురమంది-వినుతిఁజేయ
తనతీర్పు నుడినేర్పు-దయయోర్పుఁ - జర్చించి సజ్జనుల్చాలఁగా-సంతసింప
తనసైర్యమౌదార్య-మనుకార్యనైపుణి - వింతగాఁ గనిజను-ల్సంతసింపఁ
దనశక్తి సురభక్తి-యనురక్తి - యునుజూచి-శిష్టులుసంతృప్తిఁ-జెందిమెచ్చ.

గీ. ధాత్రి నెంతయు నున్నతిఁ-దావహించె | సతతధర్మాను వర్తియ-క్షయసుకీర్తి
పుణ్యలక్షణ వనమాలి-భోగశాలి | యర్థి జనజీవనుఁడు కేశ - వార్యఘనుఁడు. 57

మ. వనజాతాత్ముఁడు దీనపోషకుఁడు స - ద్వర్జ్ఞుండుఁ బీతాంబరుం
డును లక్ష్మీనిలయుండు నుత్తమగుణా - ఢ్యుండుగా దయాశాలియున్
వినుతుండున్ నరమిత్రుఁడున్ ఘనుఁడును - ద్వ్రీదేవతారాధ్యుఁడౌ
టను దాఁ గేశవుభంగిఁ గేశవుఁడు వే - డ్కన్ రాజిలెన్ నుస్థితిన్. 58

క. ఆకీర్తిమంతుఁ డతివిభ | వాకరుఁడై వన్నెకెక్కి - యార్యానుమతిం
జేకొనెఁ దనకిల్లాలుగ | నాకాంక్షన్ గుణకదంబ - యగు లక్ష్మాంబన్. 59

చ. పలుకదు కల్ల నెన్నఁడును - బంధువులన్ నిరసింపదన్యులన్
బులకగఁ జూడ దర్థులను - జోకదు కోపముఁ బూనదెప్పుడున్
గలుపదు దుష్క్రియాల్వొతలు - సంధిలినన్ మదిలోనొకింతయున్
గలఁగదు కేశవార్యుకుల - కాంతకులక్ష్మమ కన్యలుద్దియే ? 60

మ. వితతానూన పరోపకార మతిసా - ధ్వీముఖ్య లక్ష్మాంబకుం
బ్రతిలేరెందును నన్నదానమున నం - భావించియభ్యాగత
ప్రతతిక్ గమ్మనఁ జేసె వల్లభునకుం - బ్రఖ్యాతిఁ జేకూర్చుచే
వ్రతమాసద్గుణ ప్రాజ్ఞకుల్ సతులమా - ర్గం బెట్టిదానేకదా. 61

క. అతులితు లాదంపతులకు । సుతులుద్భవమైరి సకల - శుభలక్షణ శో
భితులై యుర్వర వార్తి । ప్రతీయంబును వోలె నధిక - తేజముమీఱన్. 62

ఉ. ఆనయశాలురౌ సుగుణ - యామున నగ్రజుఁడైనయట్టి ల
క్ష్మీనరసింహ నాముఁడు ప్ర - సిద్ధివహించి సముచితస్థితిన్
బూనియనూన భావ హిత - భోగ సమన్వితుఁడై పయోపరి
జ్ఞానము లుల్లసిల్ల సుఖ - చారుగతిన్ బ్రతిలేకవర్ధిలెన్. 63

శా. సర్వజ్ఞుండు పరోపకార మతియు - ష్టద్వేషి యవ్యాహతా
పూర్వానేక విభూషణాంచు గుణసం - పూర్ణుండునై సంతతా
ఖర్వానంద సముద్రుఁడై తనరఁ బ్ర - ఖ్యాతిన్ గొనెన్ ధారణీ
గీర్వాణాశ్రయుఁడైన కేశవుని ల - క్ష్మీనారసింహుఁడిలన్. 64

క. అతనికి సముఁడెతఁడే యని । మతిమంతులు వినుతిసేయ - మన్నించి యభీ
ప్సితముల నొసఁగున్ యాచక । తతులకు నిరతంబు నతఁడు-ధారాళముఁగాన్. 65

సీ. విద్యాసమృద్ధివి-వేకవిస్ఫూర్తుల-నజపుత్త్రి నజపుత్త్రి- నపహసించు
సదమలలక్షణ-సౌందర్యమహిమల-మాధవుమాధవు - మరపుగొలుపు
చాతుర్యకలనఁ దే-జంబుఁ బెంపుననల - భాస్కరుభాస్కరుఁ-బ్రతిఘటించు
తులలేనిశుభభోగ-ములఁగల్మి చెలువున - రాజరాజునురాజ - రాజుఁదెగడు

గీ. ఔరసుఁడటంచు జనులన-యంబుఁ బొగడ । వాసికెక్కెను మిగుల వి-లాస లీల
సత్క్రియా వర్తిభూసుర-చక్రవర్తి । స్థిరవినుతకీర్తి లక్ష్మీనృ - సింహమూర్తి. 66

సీ. అతఁడు భూసురభర్త-యితఁడు భూసురభర్త - యగుట నిర్వురుసముల-నఁగవచ్చు
నతఁడుమాసంయుక్తుఁ-డితఁడుమాసంయుక్తుఁ - డగుటనిర్వురు సము-లనఁగవచ్చు
నతఁడుభాషాప్రియుం-డితఁడుభాషాప్రియుం - డగుటనిర్వురుసము-లనఁగవచ్చు
నతఁడభ్రవాహనుం-డితఁడభ్రవాహనుం-డగుట నిర్వురుసము - లనఁగవచ్చు

గీ. ననుచు తనలక్షణంబుల-నరసిలోకు । లబ్జజాబ్జనరాబ్జన-రాద్రిరిపుల
సాటిగాఁబోల్చి వర్ణింపఁ-జాలనొప్పె । శ్రితజనోద్ధారి లక్ష్మీనృ - సింహసూరి.67

సీ. ఆశ్రితజనచకో-రానీకసమ్మోద - కరపూర్ణిమానుధా-కరుఁడనంగ
నర్థిజనప్రకర-రాభీష్టదాయక - క్ష్మాతలమందార-శాఖియనఁగ

ప్రాకటవిద్యా వి-వేకవాక్చాతుర్య - సంశీలనిర్జరా-చార్యుఁడనఁగ
నిత్యాన్నదానాది-కృత్యానుమోదవి - స్ఫూర్జితకుంతీసు-పుత్రుఁడనఁగ

గీ. సర్వవిధములఁ బేరొందె - సార్థకముగ। భవ్యగుణపాళి బాంధవా - బ్జవనహేళి
సమయసముచిత నుతవేషి-సత్యభాషి। యంగజనిభుండు లక్ష్మీనృ-హరిఘనుండు. 68

క. ఆవిమలాత్ముఁడు ముదమునఁ। దావరియించెను జగన్ను-తంబుగ సతిగా
సావిత్రీ సన్నిభయగు సావిత్రిన్ బుణ్యవతిని - సదమలగాత్రిన్. 69

సీ. పతిమేనిలోసగ - బాలుగై కొనిగౌరి - నలుగురినోళ్లలో-నానివాణి
నిలిచినచోటఁదా-నిలువనేరకలక్ష్మి - యస్థిరభోగంబు-లమరిశచియు
భర్తృపంచకముఁజేఁ-బట్టిపాంచాలియు - నన్యసంగతిఁబ్రియుఁ-బందితార
కాయలాకులుదిని-కరఁగియరుంధతి - బ్రియుఁబాసివెతనొందె-భీమపుత్త్రి

గీ. తనకుసరిగాక యుండనెం-తయును మించి। యఖిలశుభలక్షణాన్విత - యై చెలంగె
నుభయవంశప్రకీర్తిత-యుచితచరిత। యైనసావిత్రి సుబ్బరా-యార్యపుత్త్రి. 70

క. సత్యంబు వీడదెన్నఁడు। వ్యత్యస్తంబైనమాట - వలుకదు పతితోఁ
బ్రత్యహమును మఱవదు స। త్కృత్యంబుల మీఁదిపూని-కఁ-గినియదుపరులన్. 71

క. పేదలకుఁ గాంక్షితార్థము। నాదరమున నొసఁగితుష్టి - నందఁగఁజేయు
న్మోదమున నన్నదానము। లేదనకొనరించు నర్మి-లిన్ నిరతంబున్. 72

మ. విమలానూన గుణావళీకలిత సా - విత్ర్యంబసద్భక్తిఁ జి
త్తమునన్ నించి నిజేశునట్ల నయమున్ - దానున్ భుజంగాచలా
గ్రమనోజ్ఞాలయ వాసుసేవకడు ము - ఖ్యంబంచు భావించి ని
త్యముఁబూజించు నుతించు సమ్మదము నిం - డారంగ నిచ్ఛావిధిన్. 73

క. ఆసాధ్వి వేంకటాచల। వాసుని భజియింపకున్న - వత్సరమునొగిన్
మాసమ్మును బక్షమ్మును। వాసరమును జాముగడియ - వాటిలదరయన్. 74

క. ఆమిథునమునకు ఫణిగిరి। ధాముని విలసత్కృపా సు - ధాపరిపూర్ణ
శ్రీమహిమను జన్మించితిఁ। దామర స దళాక్షుభక్తి - దనరినవాఁడన్. 75

చ. కలిమిఘటిల్లియున్ సుతులు - గల్గమిఁ దల్లియుఁదండ్రియున్ వ్రతం
బుల నొనరించి తత్ఫలముఁ - బొంది ననుంగని లేకలేకనేఁ
గలుగుటఁజేసి యొండభి ధ - గాదని పిచ్చయయంచుఁ గూరిమిన్
బిలువఁ దొడంగిరయ్యది య - పేరుగ నేర్పడె నాకునిత్యమై. 76

క. తలిదండ్రులు కూరిమినిడి। పిలిచినదే ముఖ్యమైన - పేరనిమదిలోఁ
దలపోసి నాదుకృతులను। నలువొప్పఁగనదియనిలిపి - నాఁడనువెలయన్. 77

ఉ. అదఁదలంగినే జనన - మైనది యాదిగనాలుగేండ్లకున్
గావిలిమద్దురుండిహా సు - ఖంబుల పైఁదమి నుజ్జగించి స
వ్యాత్మద మెలర్పఁగా దివికిఁ - బోయిన నద్భుతుఁడైన నన్ను నెం
తో దయమీఱ మజ్జనని - దుఃఖములొందఁగ నీకపెంచెఁదాన్. 78

మ. కరుణన్ నాదగుపంచమాబ్దమునయో - గ్యంబైన శ్రీవేంకటే
శ్వర మంత్రంబును జెప్పివత్స! యెడక - ష్టంబుల్ దొలంచున్ యశ
స్కరమాసీకు జపంబుఁ జేయుమని యాజ్ఞాపించె నాసాధ్వి; సు
స్థిరబుద్ధిన్ జపియించితిన్ ముదము సం - ధిల్లంగ నాకంతటన్. 79

చ. పరువడి వేంకటేశ్వరు కృ - పామహిమన్ జనియించె నాత్మలో
విరివిగ సద్భుతంబుగ గ - విత్వపుధోరణి యంతసప్తవ
త్సరములు నిండనున్నతఱిఁ - జయ్యనసంబ నమంత్రబియంబుతో
గురువులమొద్దకుం జదువు - కొమ్మని పంచెవివేకి నాటపన్. 80

క. అదియే ప్రభావమోఁ దోఁ । పదు నామదిమిగులవింత - పరికింపంగాఁ
గొదుకక బడికిం దేరిన । తదనంతర మొదవె పెక్కు - తలఁపులు నూహల్. 81

సీ. ఒకదినంబున నెత-ప్పక నేర్చితినిసంఖ్య-యములేక యాంగ్లభా - షాక్షరములు
రెన్నాళ్లలో నెరు-క్తించి లిఖించితిఁ - గొదలేక చెప్పిన - గుణితమెల్ల
నైదారుప్రొద్దుల-కభ్యసించితి నల్ప - వాక్యముల్ సక్కఁగా - వ్రాయఁజదువ
వారంబునకు నల-వాటుఁగావించితి - నెక్కముల్ పలుకఁగా-లెక్కవేయ

గీ. చూచువారబ్బురమున-సంస్తుతి యొనర్పఁ । బఠనఁజేసితి నెలలోన - భారతమును
పిదప నొకవత్సరమునకిం-పొదవ నొక్క । నాటకంబును రచియించి-నాఁడుఁదొలుత.

క. అది మొదలుగ నానేర్చిన । పదములు గదియించి పెక్కు - పద్యంబులు నిం
పొదవఁగఁ బాటలు హితులుం । జదువరు లౌనన రచించి-సంస్తుతిఁ గొంటిన్. 83

చ. అనయము వేంకటేశ్వరు ప - దాంబుజముల్ మదిలోన నమ్మి నే
దినదినమున్ మదంబయుప - దేశముచేఁ గడుభక్తిమీఱఁగా
వినుతి యొనర్చుచుంటి నిగ - విత్వపురోరచనాచమత్కృతిన్
వినిన గుణజ్ఞులందఱు వి - వేకివిగాఁగల వింకపైననన్. 84

క. ఎత్తిన వేడుకచే నా । చిత్తము నిలువమి నినేర - చించుచునుంటిన్
క్రొత్తలగు చాటువులఁ బలు । వృత్తంబులు చదివివాని - విధమున నెపుడున్. 85

ఉ. అంతటఁ గొంతకాలమున - కార్యులు కొందఱు మత్కవిత్వమున్
వింతగ నాలకించి విన - వేడుక నీరచనంబుకాని యొ

క్కింతయు శాస్త్రపఙ్క్తి రచితయింపవు ఛందములం బఠించివి
క్రాంతులు ప్రాసలుం దెలిసి - సల్పుట వేలని పల్కి చేర్పడన్. 86

క. అది మొదలుగ ఛందంబులఁ । జదువుటకును వ్యాకరణముఁ - జదువుటకును నా
మదివాంఛ గలిగి గురువున్ । వెదకితిఁ గొన్నాళ్లపూని - వేసటఁగొనకన్. 87

క. తుదకెవ్వారును "రా" తె । ల్పెదమని యనకుండి రెంత - వేడిన సదయుల్
తదనంతర కర్తవ్యం । బెదఁదోఁపక నేనువగచి-యెవ్విధిసేతున్. 88

చ. కడఁకఫలింపదయ్యె నిఁకఁ - గావ్యము లెట్లురచింప నేర్తునే
నడుమనునింక నాకెటుఁగ - వచ్చుఁ దదీయ విశేషముల్ కనం
బడఁడొకఁడేని ఛందమును - బల్కెడి యోగ్యుఁడటంచు బుద్ధినె
క్కుడువగఁ జెందియుండు తఱిఁ - గొన్ని దినంబులు చెల్లినంతటన్. 89

వ. ఒక్కనాఁడే తద్విచారంబు మనంబున ఘనంబుగాఁ బెనంగ నాత్మీయ గేహబహి
ర్ద్వారపార్శ్వనిర్మిత వితర్దికోపరి నేకతంబయుపవిష్టుండనై నిరంతరమున స్మర్యమాన
సాంభోజ పీఠంబున నిలిపి సంస్మరించు వేంకటాచల నివాసుండగు వాసుదేవుని
మదీయవాంఛావాప్తిగావింపుమని వేడుచుంటి నప్పుడు. 90

క. పగలది మూడవయా మం । బగుఁ గావున నపుడు తరణి - యపరాంబుధికిన్
దిగుచుండె మెల్ల మెల్లన । నొగిఁ దనకిరణములవేఁడి - యుడుపడి మాయన్. 91

ఉ. అత్తఱిఁ గర్ణరంధ్రముల - యందున "హా"యని యొక్కనాదము
ద్వృత్తిజనించె బాహ్యరవ - వేగములెల్ల నణంగెనంతలోఁ
జిత్తము నిశ్చలత్వమును - జెందెను వేముకుళించెఁ గన్నులు
న్వృత్తిగ నింద్రియంబుల జ - యించిన యోగివిధంబువాటిలెన్. 92

క. అదిజాగర్య యొకలనొ । నిదురయొ మఱియెద్ది యొకొ - నే నెఱుఁగనులో
నొదవెన్ విభ్రమమంతనె । పొదలెన కారణమ వేనఁ - బులకాంకురముల్. 93

వ. ఆ సమయంబున. 94

సీ. నీలమేఘచ్ఛాయ-నెగడుదేహమునిన - మినలఁగన్నులు-మిఱుమిట్లుగొనఁగ
బూర్ణేందుబింబంబుఁ-బోలునెమ్మోమునఁ - జిఱునవ్వు వెన్నెల-ల్పొంగలింప
చెలువంబు మీఱరా-జిలునట్టి గాంగేయ - వసనంబుఱతవలె-వాటుఁగాఁగ
పంకేజదళసన్ని-భంబులై మెఱయు నే - త్రంబులఁగరుణారస-సంబుదొలక
గీ. విమల నవరత్నభూషణ-వితతిమెఱుఁగ । కరములందొగి శంఖచ - క్రములుతనర
నఖిలశుభలక్షణాన్వితుఁ-డైనయొక్క । పుణ్యపూరుషుఁ డపుడునా-ముందుదోఁచె. 95

గీ. అటులఁ బ్రత్యక్షమైన మహానుభావుఁ । డెవ్వఁడోయని కడుసంశయంబు భయము
హర్ష మాశ్చర్యమును భక్తి - యాత్మఁ బెనఁగ । మ్రొక్కినిల్చితిఁ జేదోయి - మోడ్చి
[యంత. 96

క. గడగడమై వడఁకఁగనే । వెడగురు పడినోటమాట - వెడలక ధృతిఁ బో
విడిచి పరికించుటంగని । కడుదయ నయ్యనఘుఁ డింపు - గానిట్లనియెన్. 97

చ. వలదు భయంబు శేషగిరి - వాసుఁడ నేనుకుమార! నీకు మే
ల్దలఁచి వరంబొసంగఁగ ము - దంబునవచ్చితి; నన్ను నెప్పుడుం
దలఁచు మదీయ భక్తులకుఁ - దారొకొను చింతలు మాన్చివాంఛితం
బులు సమకూర్చుచుండుదును - భూరికటాక్ష నిరీక్షణంబులన్. 98

క. నీవును మద్భక్తుండవు । కావున నీకును శుభంబుఁ - గావింతును నీ
భావంబున సమ్మోదము । తావుకొనున్ సంకటములు - తలఁగును వత్సా. 99

చ. అనుపమ దివ్యసౌరభ స - మన్విత వస్తువితాన మేళనం
బున నిలనన్యవస్తువులు - పొల్చువిధంబున మత్కృపార్ద్రదృ
ష్టినిజనియించినట్టి పటు - చిత్రకవిత్వ మహత్త్వసిద్ధిచే
ఘనతవహించి మించెదవు - కావుతమీవనిపల్కి యర్మిలిన్. 100

గీ. ప్రమద మెసఁగించి యతఁడు నా-భయముమాన్చి । భవ్యరేఖాకలిత పల్లవసమ రమ్య
మృదులమగు హస్తమున నాదు - మేను నిమిరి । హితవు రెట్టింప వెండియు - నిట్టు
[లనియె. 101

క. ఛందో వ్యాకరణంబుల । యందును గావ్యములఁ బరిచ - యము లేదనిలో
సందియ మొందకు; నీకృతి । ఛందోబద్ధంబు గాఁగ - జరుపుదు నెపుడున్. 102

ఆ. శబ్దసంధు లెఱుఁగ-సాహిత్య మొందవదు । శాస్త్రమరయ ననుచు - జడియవలదు;
నీవు పల్కుకవిత-నిర్మలమై యుండు । నటులు చేయుచుందు - ననయ మేను. 103

క. అకలంకుఁడ వైతివి బా । లక నిను రక్షింతుననుచు - లలితములగు వా
క్ప్రకరంబులఁ దనియఁగ వే । డుక నానతియిచ్చుటయుఁ గ-డున్ ముద మొందవన్. 104

క. మతినపుడు నాకుఁ దోఁచిన । గతిసన్నుతిఁ జేసినీవ - గతియనుచు నమ
స్కృతి సల్పితిఁ జల్లని మా । రుత మొలసె జనార్దనుఁడుతి-రోహితుఁ డయ్యెన్. 105

ఉ. వీడెను కన్నుదోయి వెస - వీనులకున్ వినవచ్చెవారువా
రాడెడి మాటలంతఁ బుల - కాంకుర కోటియడంగె నంతనేఁ
గూడిన మైపడంకుడిగె - గొబ్బున ధైర్యము సంఘటిల్లెఁ దో
డ్తోడనఁ బల్కు లెప్పటి వ - టుత్వముఁ గాంచెను డిందె భ్రాంతియున్. 106

ఉ. చిత్రముగాఁగ నేనపుడు - చేకురినట్టి నవీనమైన చా
రిత్రము నెంచి లోఁగనిక - రించి జగత్పతియైన భోగిరా
డ్గోత్ర పవిత్రధాముఁడు ము - కుందుఁడె పోషాడసూపినన్ గృపా
పాత్రునిఁజేసె నానిదెశు - భంబని భక్తియు మోదమొప్పఁగన్. 107

క. సారెకు నతిఁజేసిన మ। స్కారంబు లొనర్చి గతవి - చారుఁడనై నే
ధారాళంబుగ సత్కవి । తారచనకుఁబూనియ గణి - తంబగు కడఁకన్. 108

ఉ. ఈమహిలోన మత్కవిత - నెవ్వరు మెచ్చిన మెచ్చకున్న నా
కేమి కొఱంత లోకముల - కెల్ల విభుండగు వేంకటేశ్వర
స్వామికి భక్తినంకిత మొ - సంగెద నంతియ చాలులోపమిం
కేమిటఁ గల్గమేలుగడి - యించి వహించితి నుత్తమత్వమున్. 109

క. అని నిశ్చయించి హృదయం।బునఁ దత్కాలమున మించు - పూన్కిని వాతా
శన వరగిరివాసునిపా । వనచరణద్వయము నెంచి - భక్తిదలిర్పన్. 110

ఉ. సంతసమొప్పఁగా కృతులు - చాలరచించియుఁ దృప్తిగల్గమి
న్వింతల కాస్పదంబయిన - వీనముగాఁ గనుపట్టుగాథ నే
నెంతయు భక్తిమీఱఁ గృతి-నేర్పడఁజేసి వృషాద్రివాసి క
ర్పింతు నటంచు నెంచి వివ - రింపఁగఁ బూనితి నీప్రబంధమున్. 111

వ. ఇంక నేతత్కథావిధానంబు నెఱింగించెద నది యెట్లని న. 112



కథాప్రారంభము.

క. పుణ్యముకుసుమఫలవ్రజ | పణ్యము సకలావనీజ - భాసురము మరు
ద్గణ్యము తాపసలోక శ| రణ్యము భువినైమిశంబ - రణ్యంబులలోన్. 113

క. జీవనము సకల ఖగమృగ | జీవనమన పరతసాధు - సేవనము మహా
పావనము దేవతాసం| భావనము సదాసుఖప్ర - వర్ధన మరయన్. 114

ఉ. అచ్చటి సత్రయాగ సమ - యాగతమౌని వరవ్రతానమిం
పెచ్చఁగ సూతునిందఱిసి - హృద్యముగా నొకపుణ్యగాథ మా
కచ్చుపడంగఁ దెల్పుమన - ఘాత్మ వినంగఁ దలంపుగల్గెడిన్
సచ్చరితంబులం బలుకఁ - జాలరునీవలె నన్యులెవ్వరున్. 115

క. అనియడిగిన మునివరులం| గని సంతోషమున రమ్య - గాథాతటి నీ
వనధియగు సూతుఁడప్పు డి | ట్లనియె వచోరచన వెలయ-నందఱు వినఁగన్. 116

క. అడుగఁదగు విషయమును మీ | రడిగితిరోగాకఁ దెలిసి - నట్టిది మీకున్
నుడివెద నొకచిత్రంబును | కడుఁబుణ్యాకరంబునైన - కథవినుఁడుతగన్ 117

వ. అని పలికి పుణ్యచరిత్ర శ్రవణ కుతూహలాయత్తచిత్తులై తనపైఁజూడ్కులు నిలిపి శ్రద్ధావధానంబులెసంగనిరీక్షించు నిరుపమాగణ్య పుణ్యక్రియాశరణ్యులగు తాపస వరేణ్యులకు సన్నుతవిచిత్ర గాథాశతాంగసూతుండగు సూతుండిట్లనియె. 118

పురవర్ణనము.

ఉ. సారవిచిత్ర రత్నమయ - సౌధశిరోగృహ భర్మహర్మ్యశృం
గార తరాంబరాంత పరి - కల్పిత గోపురకేత నాంచిత
శ్రీరమణీయమై కడుఁబ్ర - సిద్ధిని మాళవదేశమందుఁ జె
న్నారుచునుండు శ్రీపురము - హర్షకరంబుగ రాజధానియై. 119

క. ఆపురము రమారమణికిఁ | గాపురము తిరస్కృతాల - కాపురముధరా
నూపురము పుణ్యములకుం | దాపురము సురేంద్రపురముఁ-దాఁబురణించున్. 120

మ. తతనిష్ఠాపరు లుత్తమవ్రతసము - త్సాహాన్వితాత్ముల్సమా
ర్జిత పుణ్యుల్నిరతాహితాగ్నులును వి - చ్ఛేదాఘులధ్యాపకుల్
నుతయాగ ప్రచయార్చితామరుల గ - ణ్యుల్పూజ్యులార్త్తావనుల్
చతురాస్యోపములప్పురిన్ శ్రుతియుతుల్ - క్ష్మాదేవతాసత్తముల్. 121

మ. అసమోద్దండ భుజాబలాన్వితులు క్షై - త్యక్షాత్రధరుల్శౌర్యసా
హసగాంభీర్య వివేకమూర్తులు ప్రబమో - దాత్మల్వదాన్యాత్మనో
జసమానాంగులు సత్యవంతు లరిశి - క్షాదక్షులాపన్నసా
ధ్వసదూరీ కరణప్రవీణుల నఘుల్ - ధాత్రీశ్వరుల్ తత్పురిన్. 122

చ. తమ కులధర్మవర్తనముఁ - దప్పక గోపరి పోషణంబు జే
రము కృషిఁజేసి నేర్పునఁ గ - రంబు ధనంబును సేకరించి మో
దమునఁగుబేరునింద మకుఁ - దక్కువ వాఁడనిపించు సుస్థితిం
దమసరితామరై జనహి - తంబుగ నొప్పుదురప్పురిన్ ద్విజుల్. 123

క. గురుదేవతా ధరిత్రీ । సురభక్తి సమర్చలందు - సుస్థిరబుద్ధిన్
బరఁగుదు రాపట్టణమునఁ । జరణజు లనవరత విభవ - సన్నుత మహిమన్. 124

మ. పురినుత్తుంగ మతంగ జావళులు సం - భోగంబులం జూచియుం
బరగంగా జలవీచి కాంతిరచల - త్పంకేజ సందోహముం
గరముత్సాహ మెలర్పఁ ద్రుంచి తనరం - గా మావటీల్మెచ్చనా
దరలీలంబయిమైచుఁ ద్రోవసలిలా - ర్ధంబేగుచో నిచ్చలున్. 125

చ. జవమున వాయువుం గెలువఁ - జాలినహో సుగుణాన్వితంబలై
ప్రవిమల లక్షణంబులను - భాసిలి మేల్గతులెల్ల నేర్చుటన్
భువనజయావహంబులు న - పూర్వములంచురిపుల్దలంక సైం
ధవములు వేనవేలు వివి - ధంబులు సంతతమొప్పునప్పురిన్. 126

చ. నగర బహిఃప్రదేశమున - నాలుగుదిక్కుల గోగణంబులిం
పుగఁ గనుపట్టు మేపునకుఁ - బోవక మున్ను దయంపువేళలన్
బగతురు చేరకుండుగతిఁ - బాల్కడలింజలదుర్గమైతగన్
మగఁటిమిఁ జేసె భూపుఁడన - మందలుమందలుగాన సంఖ్యముల్. 127

చ. విరహిణులప్పురిన్ నిశల - వేఁగుచు వెన్నెలకోనిఁ జూచియు
ప్పరిగల మీఁద నిల్చి చల - పట్టుకు కావుమటంచు వేఁడిప
ల్మరునతనిన్ స్పృశించి కను - లందముచేతుల నద్దుకొంట నా
తరుణుల కజ్జలంబు మయిఁ - దాఁకిన నయ్యాది చిన్నమంద్రిలన్. 128

చ. చెలువము మించు తప్పురికిఁ - జేరువనింపగు జొన్నచేలఁ గం
కులు దినవచ్చు పక్షులను - గూతలు పెట్టుచుఁ జోపిపోనిచో
వెలు పటురాల నేటికొని - ప్రేయుటచేఁ దడవౌనటంచు రం
భిలు మణిభూషలుంచి యొడి - సెల్లను వైతురు శాలిపాలికల్. 129

ఉ. మెండగు నెండలంబనుల - మేపరిబాలకు లుద్దియద్దిగాఁ
గొండొకసేపు పల్వలపుఁ - గూలములంగల చెట్లనీడలం
దుండి మహావినోదముగ - నూదెడి పిల్లనగ్రోవినాదము
ల్పండితగానమై చెవుల - పండువుసేయును బాంధకోటికిన్. 130

ఉ. వేఁలగునట్టి యాపురిని - మేడలపైఁగల సాలభంజి కా
జాలముఁగాంచి నిర్జరభు - జంగ వరుల్గమయప్సరోవి నీ
లాలక లల్కఁదమ్మవిడి - యయ్యెడఁజేరి రటంచు భ్రాంతిచేఁ
జాలిక్రిఁబోయి బొమ్మల ని - పాయఁదురెంతయు విస్మితాత్ములై. 131

ఉ. పోటికిమించు వీటివెల - బోటులు ధాటిగనాట పాటలన్
బాటవముం గడించి యల - వాటు తొలంగ నటంచు వీణియల్
మీటుచు నాడుచున్ శ్రుతికి - మేళనమై రహిమించరాగముల్
సాటిగఁ బాడుచుండ విని - సొక్కుదు రబ్బురమొప్పఁగాఁ బ్రియుల్. 132

చ. అలరులపై పయిన్మెలఁగి - యంబురుహాకరశీతవారిచేఁ
జలువలు తేరి పౌరజన - సంతతి కింపుగ నెల్ల వేళలన్
జిలుజిలుమంచువీచు రమ - ణీయ మణిస్థగితోరుసౌధ ని
ర్మలిన గవాక్షసంతతుల - మార్గమునంబురిఁబిల్ల తెమ్మెరల్. 133

శా. ఆకుందోటలు పుష్పవాటికలు ను - ద్యానంబు లారామముల్
లేకల్గాఁదగు నారికేళములు మే - ల్మిన్ మించు చావళ్లన
స్తోకాజ్ఞాకరపంక్తి గొప్పకృతకా - ద్రుల్ రమ్యమైనట్టికే
శాకూలు ల్గదళీవనంబులును జ - ల్వల్గూర్చుఁ జాలన్ బురిన్. 134

చ. అమరభుజంగసంగమ ను - ఖార్థినులౌ సురవారకామినుల్
సమదరతి క్రియావిధులు - సల్పఁగ నేరుపు చాలలేమినే
స్తమున శిరోగృహంబుల స - దావిట సంగతినుండు వేశ్యలన్
క్రమముగఁగాంచి నేరుతురు - రాత్రులు పొంచుచునుండి యప్పురిన్. 135

చ. వరుణపురంబు తన్నగర - వైభవముం గనవచ్చిలోకనుం
దరమగునంచుఁ గన్గొనుచు - నాలుగుదిక్కులఁ జుట్టినిల్చె నా
నరుదుగఁ దోఁచుచుండునట - హర్మ్యశ్రీవితాన మహోన్నతసౌధగో
పురవరణాది బింబముల - భూరిరుచుల్పరి ఖాజలంబులన్. 136

చ. జలజసమూహ మధ్యమున - సంతతమున్ విహరించుచుండు హం
లసఁ బెనుతమ్మలంచుఁ గర - శాఖలచేఁ జిదుమంగఁబోయి యా

వ్వలఁ జనువానిఁగాంచి తమ - వారునగంగనిలజ్జవొందుచే
లలఁగడుగేలిఁ గొందురు గొ - లంకుల దంపె మెలంగుచేడియల్. 137

సీ. కైదండయొసఁగెదే-కంజాతదళనేత్ర - కైదండఁగొనఁగ నో-క్కంబుగలదె?
మరువము వెలఁదెల్పు-మత్తేభగామి నీ - మరువమ్ము మాటను-మానుమింక.
తావులున్న వెపజ్జఁ - దరుణీశిరోమణీ! - తలపుగల్గినలేవె-తావులిచట
నీయెత్తు పైకంబు-నిచ్చెదఁగొనుమిఁక - నీయెత్తు సమ్మనే-నేలయూస

గీ. యనుచుఁ దముఁగాంచి విటజను-లాడునర్మ[మర్మగర్భోక్తులకుఁదగు-మాఱ్కి-వేడ్క
సరసముగ మారువల్కు-చు-సంతతంబు । విరులు విలుతురు పుష్పలా-వికలువీట. 138

ఉ. సుందరమై మహావిభవ - శోభ నెసంగెడి తత్పురంబువా
రందఱు విష్ణుభక్తియుతు - లందఱు సద్గుణపూర్ణులందఱున్
వందితశీలురందఱును - వర్జితదుర్జన సంగులందఱా
నంద సమగ్రులందఱు స - నాతనధర్మపథప్రవర్తనుల్. 139

ఉ. ఆనగరంబు నేలు రుచి - రాస్య సమాఖ్యవహించినట్టి భూ
జానియనూనధీవి భవ - సత్త్వనిరాకృత పద్మయోని స
ర్వానతవీరవైరి మను - జాధిప వర్గనికంతరార్హ్యా స
మ్మానికొంతలేని గరి - మందగ నాత్మజ నాభిమానియై. 140

క. అతఁడాదృతి నాశ్రితులున్ । హితులుఁ బురోహితులు ధారు-ణీశ్వరతతులున్
యతులున్ ఘనమతులు జన। ప్రతతియు సంతోష మొందు - భంగి మెలంగున్. 141

చ. పలుకులు తేనియల్చిలుకు - భావము చందన శీతలంబు చూ
పులు కరుణా సమగ్రములు - మూర్తి మనోజ్ఞ త లోక మోహనం
బలఘుగుణంబు విశ్వజన-తాదృతమా రుచిరాస్యు నుద్దియా
బలియొ నలుండొ ధర్మజుఁడొ - వజ్రియొ గావలె సాటిగానొరుల్. 142

గీ. స్వర్గమునఁ గల్పకంబువాం-ఛలనొసంగు । నంద్రుజనులవిరెయెంత స-త్యంబొ తెలియ
దవని ప్రత్యక్షముగఁగోర్కు-లందఁజేయఁ । బొడమివిలసిల్లుమందార-భూజమతఁడు.

క. అతని నుతింపని వారును । నతని దయాపాత్రు లగుట - కాసింపని వా
రతనిం గొలువనివారును । క్షితినొకరును లేరు వేయుఁ - జెప్పఁగ నేలా. 144

సీ. కరుణించెనాయప-కారినైననుశంక - వర్జించితనయంత-వానిఁజేయుఁ
గోపించెనావైరి-కోటిని భీకర - శైలగహ్వరముల-పాలొనర్చు
వచియించెనామాట-పట్టుదప్పక కార్య - మెట్టిదైనను నిర్వ-హించుఁబూని
తిలకించెనాయాచ-కులమానసంబులు - సంతృప్తినొందవాం - ఛలనొసంగు

గీ. సద్గుణగణాఢ్యు రాముఁడు-సత్యధాముఁ । డధిక కారుణ్యమూర్తిశిబి - ప్రాపువర్తి
కీర్తిపూర్ణుండు ధర్మ్మప్ర - వర్తనుండు। రాజమాత్రుండెరుచిరాస్య - రాజమౌళి.145

సీ. తనదుకోలెమ్మగో-త్రస్వంసిపేలెంచి - కొడనకొసఁగిన-యాదధీచి
యఖిలసంపదలుమా-యావటువునకిచ్చి - ఘనతఁజెందినవిరో-చనసుతుండు
కపటాంపేజముచకా-కలిచేస్ప మేలి మాం - సంబుఁబెట్టినశిబి-చక్రవర్తి
కీడెజెంగియుహరి-కిఁగవచంబుఁ గుం - డలములిచ్చినసూత-నందనుండు

గీ. ఇతనిఁ బోలఁటంచుర్వి-నెల్లవారుఁ । బొగడఁగొఱలేని సంపద - ల్భాసఁగిమించి
విజయలక్ష్మి నివాసుఁడై-వేపెమీఱ। నతఁడు రాజ్యంబుఁబాలించు-నధికశక్తి 146

క. అతనికిఁగల డొకపుత్త్రిఁడు । మతిమంతుఁడు నీతిశాలి - మానితవిద్యా
చతురుండు ధైర్యనిధినుత । వితరణ దక్షుండు ఘనుఁడు-విజయుఁడుశక్తిన్. 147

వ. అతఁడు జననమైనకాలంబున నభ్రవాణి రుచిరాస్యునుద్దేశించి యోనృపాలా! నీవు జన్మించిన కుమారుని సామాన్యునింగాఁ దలఁపకుము. మహాతేజోవంతుఁడగు నొక్క మహాత్ముండు కారణవంశంబున నీకుం బుత్త్రుండై పుట్టినవాఁడు. ఇతఁ డశ్వం బారోహించిన నెట్టివారికిని నజేయ్యుండై యుండఁగలవాఁడు. కావున విజయాశ్వుం డని నామకరణం బొనర్పుమని యానతిచ్చుటయు, సంతసించి యాధరావరుండట్ల కావించె నాబాలకుండంత దినదినప్రవర్ధమానుండై. 148

చ. అతులిత ధైర్యమూర్తి విజ - యాశ్వుఁడు యౌవనశోభియై నిజో
ద్ధతియును శౌర్యసంపదయు - ధాత్రిజనంబులు మెచ్చవైరి భూ
పతుల జయించిమించి బల - వంతుఁడనన్ నుతిఁగాంచి తండ్రియా
నతి యువరాజ సత్పదవి - నర్మిలిఁ దావహియించెఁ బేరిమిన్. 149

ఆ. అతని సొబగు మెచ్చ - నట్టికోమలియును । నతని యీవిఁబొగడ - నట్టియర్థి
యతని నాశ్రయింప-నట్టిభూభర్తయు । నతనిచేతఁ జెడని - యరియులేఁడు. 150

సీ. సత్యవాగ్జితహరి-శ్చంద్రుండు చంద్రుండు - తత్తదిశాంతవ్యాప్త-ధవళకీర్తి
మహితోగ్రశౌర్యకు-మారుండు మారుండు - సన్నుతలలితాంగ-సౌష్టవమున
ఖలశుష్కతరువనా-నలుఁడు నలుండును - ధర్మప్రవర్తనో-త్సాహగరిమఁ
బృథువివేకవిశేష-భీష్ముండుభీష్ముండు - నతజనప్రియకరు-ణాసమృద్ధి

గీ. గతవిచారుండు చతురుండు-సతతభోగి। ప్రణుతవేషుఁడు మృదుతర-భాషణుండు
వినయశీలుండువితరణి-జనహితుండు।హాత్రమదారిచయుఁడురుచి-రాస్యసుతుఁడు. 151

సీ. తనతుమావల్లభుం-డెనయంచు జనులెన్న - నిరతమాశ్రితులమ-న్నించుఁ బ్రోచుఁ
దనకుమార ప్రౌఢి-ధాత్రినివిలపిల్ల - వెతఁబెట్టువైరుల-హతముఁజేయుఁ

జనకాఖ్యరంజక-త్వమునవ్రతంబుగా - బుధులఁబోషించు పెం-పునవహించుఁ
దనకుమిత్రాసక్తిఁ-దలఁగించుటగునంచుఁ - దగినపనుల్జేయుఁ-దలఁపుదీర్చు

గీ. సర్వసర్వం సహాచక్ర-చటులభూరి | భారధరేయ పరిగేయ - బాహాయుగళుఁ
డనఁగనుతికెక్కె రుచిరాస్య-సనుఁగుపట్టి | యుచితలక్షణములకెల్ల-నునికియయ్యె. 152

క. రూపమున వానిమించిన | చూపరి మఱియొకఁడు లేడు - చూచినవారల్
స్త్రీపుత్రాదులకైనను | నీపొంకము గలుగదనుచు - నెన్నుదురవనిన్. 153

ఆ. వానిసొబగుఁజూచి - వనితలు కామింతు | రనుట వింతగాదు - తనివిలేక
యట్టెచూచి పురుషు-లైననుసతనిపైఁ | గలుగు చూపుమరల-కలయుచుంద్రు. 154

వ. అమ్మహీకాంతాత్మజుం డొక్కనాఁటి రేయి సాంద్రతరచంద్రికావిలాస భాసురం
బగువినిర్మలధర్మనిర్మితరమ్యహర్మ్యోపరిభాగంబుననతులితవిచిత్రశిల్పకల్పనా నల్పం
బగుమృదులతల్పంబుపై శయనించిసముచితవైభవంబున నితాంతశాంతిసంకలితస్వాం
తుండై పరిపూర్ణ శశాంకబింబంబు డంబువిడంబించు విమలాస్య రుచిప్రసరణంబున
నోయనంబుజ దళసన్నిభంబులైన నయనంబులు ముకుళింప తనులిప్తసల్లలితాంగ
రాగ పరిమళమిళితంబులగు నూర్పువాయువులంగలిసి యలసతంబ్రసరించు చిఱు
గాలి సోకునంజలించు తరళంబులగు కురుళంబుల చెలువంబు ముఖంబునకుంగ్రొత్త
యగు సొంపు నెనయింప నింపుమీఱ నిద్దురఁగూరియున్న సమయంబున. 155

చ. వెసనపు డిచ్ఛమైగగన - వీధినిఁ బోవుచునుండియొక్క రా
క్షసుఁడు భయంకరుండు లఘు - కాయుఁడు దావిజయాశ్వమైరుచు
ల్దెసలనలంకరింపఁగని - దిగ్భ్రమ మొంది బళీ! యటంచుసం
తసమున మేడపై డిగి మ - నంబున నబ్బురపాటుసంధిలన్. 156

వ. విజయాశ్వుని డాయంజని యప్పుడు. 157

గీ. అట్టినిశ్చలుఁడై నిల్చి-యతనిఁగాంచి | కాంచి తలయూఁచి మెచ్చిను-తించి జగతి
నసముఁడితఁడంచుఁ దలపోసి - యచ్చోటువాసి | మరలిపోవంగఁ దొడఁగెనం -
బరపథమున. 158

క. పోవఁగఁ బోవఁగఁ దనకెదు | రైవచ్చు నిశాటునొకని - నలఘునిఁగని "యో
హో! వక్రదేహ కుశలమె? | యీవెచ్చటనుండి యెచటి-కేఁగెద" వనుఁడున్. 159

క. "వినవోయి వజ్రనఖ! నే | ననుదిన మొకచోటికేగి-యందొకవింతన్
గనివచ్చుచుండుదుం దగ | వినుపించెదదాని నీకు-వినఁదగు నీవున్." 160

క. అనిన, "నదియంత వింతయె? | వినినది కనినదియుఁగాదొ?-వివరింపుము నే
వినవలతు" ననుఁడు; రెండవ | దనుజుం "డదిపిదపఁదెల్పె-దనుగాని సఖా! 161

క. ఎందుండి వచ్చెదవు? యిపు । డెందఱిగెద ? వేమి వింత-లీక్షించితివో
ముందెఱిఁగింపుము; వినియా । నందించెద" ననియె వజ్ర-నఖుఁడంతటతాన్. 162

వ. వక్రదేహుం జూచి తొలుత నాకు నీవు చెప్పవలసిన వాఁడవయ్యును నంజెప్పుమను చున్నవాఁడ విదియక్రమంబు సుమీ యైనను నపేక్షించితివి గావున నాయెఱింగిన యది నేనవచియించెద. ముందుగ నెవ్వరుచెప్పిన నేమి లోటువాటిల్లె? మదీయ విలోకితంబగు విశేషం బొకటి కలదు దానిని వినుమని యిట్లనియె. 163

క. ఏనొక్క జగన్మోహను । డైన నృపాత్మజునిఁ గంటి - నతనికి సదృశుం
డౌనిమ్మహిసనఁ గాఁడగు । వానినిఁ గనివినియు నేఁటి - వఱకెఱుఁగఁజుమీ. 164

ఉ. కాంచితి మున్న నేకులను - గామజయంతుల సోయగంబునన్
మించిన వారివారి నీక - మెచ్చుటదోసముధాతయెట్లుని
ర్మించెనొకాని నేనిపుడు - మెచ్చిన రాజకుమారు నెంతవ
ర్ణించినఁ జెల్లునింతయును - నిక్కము వాఁడ సమానుఁడిద్ధరన్. 165

క. శ్రీపట్టణ నాథుండగు । భూపతికిం దనయుఁడతఁడ - పూర్వయశోల
క్ష్మీపరిణేతను మీ సం । ప్రాపిత శుభలక్షణాభి - రాముఁడు చూడన్. 166

శా. ఆలావణ్యము సౌకుమార్య విభవం - బాయంగ శోభావిశే
షాలంకారము జవ్వనంబుఁగసన - త్త్యాశ్చర్యమా నింకవే
యేలాపల్కఁగనంచుఁ జెప్పవిని యె - ట్లిట్టూ ? యిదావింతమే
ల్మేలే వోసని యుంటినంచునగి ప - ల్కెన్ వక్రదేహుండుతాన్. 167

ఆ. వజ్రనఖరుఁడపుడు - వక్రదేహుఁడు తన । మాట మెచ్చుకున్న - మతమెఱింగి
యింత కంటె మించు-వింతగావలయునే ? । యనుఁడు నతనిఁజూచి-యపహసించి.

క. నగియా వెంపవ వాఁడనుఁ । దగుఁ దగదనకిటుల నీవు - ధారాళముగా
జగతీ వరనందనునిం । బొగడుటయే చాలవింత - బుద్ధిఁదలంపన్. 169

చ. వినుమొకమాట నీమదికి - వింతగఁ దోఁచినఁ దోఁచుఁగాని నే
విని నిజమంచు మెచ్చుటకు - వెఱ్ఱినిగానిటుబట్టువోలెవ
ర్ణన మొనరించె దేమిటికి - రాజకుమారునిఁ బోలువాఁడులేఁ
డని; భువినెందఱో గలర - నల్పశుభాకృతు లొప్పచూపరుల్. 170

గీ. అరయ నీవల్పసంతోషి - వగుటఁజేసి । యిట్లుపల్కెద వెఱుఁగక - యింక నేను
దీని వినఁజాల నేఁబల్కు - దానివిన్న । నెంచినీమాట నీవనిం-దించు కొనవె ?

క. అనినన్ బ్రథముఁడు వానిం । గనుఁగొని తలయూఁచినవ్వి-కనలుననపుడి
ట్లనియె బళీ ! నిరసించెద । వనుపమశుభగాత్రుఁడా నృ - పాత్మజుఁడెన్నన్. 172

గీ. ఊరకనుతియింతు వనుశంక-యొదవెనేని । రమ్ము నావెంటఁజూతువు - రాజసుతునిఁ
గాంచి నీవేమిచెప్పినఁ - గానివిందు । నిజమొ గల్లయొ యప్పుడు - నీకుఁదెలియు.

క. దేవతలకు నయితంబా । భూవరనందనుని సొబగు - పొసఁగదు సుమియే
లా వేయిమాట లిచ్చట । నీవటకరుదెంచి కనుము - నిజమో కాదో. 174

గీ. ముఖము నద్దంబునుండగా-ముదము దేల? । చూడఁగారాదె వచ్చి-యిచ్చోటనుండి
యేను కాదనరాదు ర - మ్మచటికనిన । వక్రదేహుఁ డిట్లనియెను వానితోడ. 175

వ. వజ్రసఖా! నీవును నేను నొక్క కులంబువార మంతియ కాక యొండొరులము మైత్రిఁ బాటించు వార మగుటం జేసి తాలిమివహించి యింతవట్టు భవద్వికటాలాపంబు లాలించితిం గాని యన్యు లివ్విధంబునం బలికిన సైరించువాఁడం గాను జుమీ! యది యట్లుండె. మఱియొక్క విశేషం బెఱింగించెద సావధానమానసుండవై యాకర్ణింపుము. దానివలన యుష్మన్మనో వైకల్యంబు తొలంగు. నది యెయ్యది యంటివేని సకలసంపత్పరిపూర్ణం బగు పాండ్యదేశంబునం దదీయ రాజధానియై కనకపురంబను పట్టణంబు విరాజిల్లుచుండు. నా నగరంబునందు. 176

క. ఘనుఁడగు శశిబిందుండను । మనుజేంద్రుఁడు ధర్మమెఱిఁగి - మమతఁ బ్రజాకం
జనుఁడై శాత్రవకులభం । జనుఁడై పాలించుచుండు-సమ్మదమొప్పన్. 177

గీ. అతని సుకుమారి సుకుమారి - యాత్మభవుని । చిగురుటాకు కటారివి - చిత్రహారి
భూరిలావణ్య సత్కళా-పూర్ణయౌవ । నంబు నిండారియున్న దె-న్నఁగనొయారి. 178

గీ. అటులయీడేఱియున్న యా - యబలనిపుడు । జనకుఁడాకరవ్యమణిగణ-స్థగితమైన
హర్మ్యమునుంచి పెండ్లిసే-యంగ నెంచి । కన్నియకుఁదగువరుఁగాన-కున్నవాఁడు. 179

క. మానక యచ్చోటికిఁజని । యానారీమణి మనోహ - రాకృతిఁగనిలో
నానందమొంది మఱియెం । దేనియు నటుమీఁదఁగాని - యేఁజనను సుమీ. 180

క. ఇదిసంతత వ్రతముగా । మదినెంచియు నారతంబు - మగువను గనిస
మ్మదమొంది పోవుచుండుదు । నదిపనిగా నరిగియుంటి - నచ్చటికిపుడున్. 181

ఆ. కనకపురమునుండి - చనుదెంచుచున్నాఁడ । సుందరాంగిసొబగుఁ - జూచిచూచి
నేవచింతుననిన - యావింతయిదియను । మ్మఱిగికనుము సంశ - యంబుతొలఁగు.

క. ఇంతకు మిక్కిలి మఱియొక । వింతభువింగలదె? నీదు - వెఱ్ఱితలంపున్
కాంతను గనఁగనె విడివ । ర్గింతువు సంతసము మీఱ - నీవునువింటే. 183

క. రాసుతుని చక్కఁదనమును । వేసరకగ్గించితివి యు - విదసోయగముల్
వాసియుఁజూడుము దానికి । దాసుం డగుటకును వాఁడు - తగఁడనిపింతున్. 184

వ. ఇప్పు డా నారీమణి హర్మ్యోపరిని వెన్నెలబైట పుష్పతల్పంబుపై శయనించి

సుఖంబుగా నిదురించుచున్నయది నాయుపదేశంబువినిచని దానిం గనుఁగొంటివేని నృపాత్మజుని లావణ్యాంబధికంబను తలంపుదొలంగు నొక్కచిత్రంబు సెప్పెద నాకర్ణింపుము. 185

మ. చెలువఁగ సుందరాంగి యట - వెన్నెలలో శయనించియుండ యీ
చెలువపుకౌముదీప్రభలు - చేడియమోమునుండికల్గెనో
కలువల ఱేనినుండి మఱి - గల్గెనొయంచుఁ దలంచుచుండఁగా
జలదము మాటుఁజేసె నల- చంద్రుని నామదిశంకదీఱఁగన్. 186

క. ఆచెలువ చెలువమెన్నఁగ । వాచస్పతి కైనదుర్ల - భమ్మటమనమా
చూచియుఁ గొనఁ బొగడనేర్తుము । నీచంపెగు రాచకొమరు - నిం బొగడకుమీ. 187

తే. పెక్కుమాటలేలఁ - బృథ్వీపుఁబూర్వమునిపు । డింక మీఁదదాని - కెనయనంగ
వనితలెందుఁ గలుగ-వనినఁజాలును; మెచ్చు/కొందువేని మెచ్చు-కొనుము దాని.188

సీ. రంభయూరువ్రలసా - రథ్యంబుఁగని మెచ్చుఁ - దనువెల్ల వర్ణింపఁ - దరముగాక
యలతిలోత్తమనాస - యందంబుఁగని మెచ్చుఁ - దనువెల్లవర్ణింపఁ - దరముగాక
కుందపల్వరుసజా - గును కోరికని మెచ్చుఁ - దనువెల్లవర్ణింపఁ - దరముగాక
హరిణీకంఠోయిసొం - పమరఁగాఁగని మెచ్చుఁ - దనువెల్లవర్ణింపఁ - దరముగాక.

గీ. ఇటుల నచ్చరలయ్యెంతి - పటువిలాస । లలితలావణ్య సంపద-కలరికొంత
కొంతఁదిలకించి వర్ణించి-సంతసించి । యరుగుదురు కాంతనిద్రించు-నప్పుడు రేలు. 189

వ. నేనా పొలంతి యందంతంబంతయు నెఱింగియుండియు, నది యొక మాటగాఁ బాటించి నీతోడ నింతకుమున్నెప్పుడునుం జెప్పినవాఁడంగాను సుమీ ! ఇపుడు ప్రస్తావంబుగలుగుటం జేసి యింతదూరంబు బలుకవలసివచ్చినది. నీమాటలకడ్డంబుగా విరోధవాదంబుఁగావించితినని యెగ్గుగా నెంచక మైత్రినడపుట శ్రేయంబు. ఇంక నీదురభిప్రాయంబు విడిచి రాజపుత్త్రినిఁ బొగడుటం జాలింపుము. 190

ఆ. రమణి సొగసులాడి - రాజపుత్త్రికంటె । వలదువాదమనిన - వజ్రనఖుఁడు
వినియనాదరమున - నెడనవ్వునవ్వయి । ట్లనియె వక్రదేహుఁ - గనలిచూచి. 191

ఉ. అంగజ శక్రనందనవ - లావనినాథవ సంతసోము లె
న్నంగనతుల్యు లామనుజ - నాయక పుత్త్రికేమిలాభమీ
వెంగలి మాటలాడిన వి - వేకము గల్గినవారు మెత్తురే
బంగరువీడి యిత్తడినిఁ - బట్టి పెనంగెదవేల ? మానుమీ. 192

ఉ. ఎన్నఁడుఁగాని చూపరుల - కెందును జూడని వాఁడవోటచేఁ
గన్నియ రూపమింత యధి - కంబుగ నెంచెద వంతెకానినీ

కన్నులఁగన్న నిట్లనవు - గట్టిగ నింకొకమారు జెప్పెదన్
మన్నియ పేటిపుత్త్రిని స - మానముగాదు లతాంగినుంతయున్. 193

క. అనుఁడున్ ద్వితీయపలలా | శనుఁడాద్య నిశాటుఁజూచి - చాలుంజాలున్
మనుజేంద్ర నందనుఁడు నే | వినిపించిన లేమ కెనయె? - విడువిూమాటన్. 194

క. కోరిక గలిగినచో నో | రారంగా నీకు నీవ - యగ్గించుకొనం
గా రాదె రాజసుతునకు | ధారుణి సరిలేరనంగ - దగునే నీకున్. 195

వ. అని తిరస్కారంబుగాఁ బలికి యొక్కింత యోచించి వజ్రనఖుం జూచి. 196

ఆ. నీవు చెప్పినట్టి - నృపపుత్త్రి పేరేమి? | తెలుపు మనుచు నాద్వి - తీయుఁడడిగె
వినుము వాని పేరు-విజయాశ్వఁ డంద్రని | పలికె మొదటివాఁడు-ప్రమద మొప్ప.197

క. ఆలించి వక్రదేహుఁడు | హేళనఁ గావించి నవ్వి - యిట్లను తెలిసెన్
జాలఁగఁ బొగడితి వతఁడొక | వేలుగుఁవాఁడనుచు తగునె-మెచ్చఁగ వానిన్. 198

ఆ. అనిన వజ్రనఖుఁడు - కినిసి వానిన దల్చి | నీవు చెప్పినట్టి - నెలఁత పేరుఁ
దెలుపుమనియె నాద్వి-తీయాసురుఁడు యశో | వతియటందురనిన-వజ్రనఖుఁడు. 199

క. అదివిని పకపకనగి నె | మ్మదిఁ బొమ్మఁకఁ జాలుఁజాలు – మచ్చరమిూపే
రోదవిన వారు కురూపలు | ముదితను వర్ణించివాద - ముం డేయకుమిూ. 200

గీ. తారతమ్యం బెఱుంగక - తలఁచినట్టి | మాటగెలువఁగ నెంచిపో - రాటమునకుఁ
బూనితివి రిత్తచనువాఁడఁ - గాను నేను | విడువు మిఁకనోరి నీకోఁతి - పిడికిలింత.

వ. అని యుగ్రుండై పలికిన వజ్రనఖునకు వెఱవక వక్రదేహుం డిట్లనియె. 202

క. మదవతి లావణ్యంబునఁ | బదియవ పాలైనఁగాని - పలుకుటకుంగ
ల్గదు నేర్పునన్ను బోంట్లకుఁ | బదరె వచించెదవు నేను - భయమొందుదునే.? 203

వ. అని యివ్విధంబున రాజపుత్త్రిక లావణ్యం బెక్కుడని యొకఁడును రాజపుత్త్రిని సౌందర్యం బెక్కుడని యొకండునుఁ బలికి వివాదంబునకుం జొచ్చి మచ్చరించి పోరునకుం దొడరి యంబరతలంబునం బెనంగుచుండి నాసమయంబున 204

క. భీకర దంష్ట్రిలు నుగ్రా | లోకనములు పల్లమిూస - లున్ వికృతంబౌ
నాకారములుగల రాక్షసుఁ | డాకస్మికముగ నొకండ - హాంయువువచ్చెన్. 205

గీ. వచ్చి ఘోరంబుగాఁ బోరఁ-జొచ్చియున్న | రాక్షసులఁ జేరి నిల్చికా - రణమెఱుంగ
నెంచి వారల నపుడువా - రించి తగవి | దేలయని, వారు చెప్పఁగా-నెల్లఁదెలిసి. 206

ఉ. మిక్కిలి నవ్వి వాఁడనియె - మీవల బుద్ధివిహీనులెందు లే
రెక్కడఁ జూచి నే నెఱుఁగ - నింతకుమున్నిది చాలవింతసాం

పెక్కువయంచు నొండ్లనుతి - యించుటయుం జగడించుటొప్పునే ?
పక్కన నవ్వరే కనిన - వారలు మీకిదిపోఁచ దాయెనే ? 207

క. ఒకఁడొక్కటిఁ జెప్పినమఱి । యొకఁడదివిని యిచ్చలేక - యుండినమారా
డకబోవుట యుక్తముకో । రికపడి చెప్పిన యెఱింగి ధృతిఁజెప్పఁదగున్. 208

క. పరులనుతిఁ జేసిమీరి । ర్వ్వరుమైత్రిని వీడియిట్లు-రోషించి భయం
కరముగఁ గలహించుట వీ । పరువునకున్ హానియెఱుఁగఁ-బల్కితినుండీ 209

క. ఈరీతి నైకమత్యవి । హారులమై యుంటఁగాదె - దుర్మతులమరు
ల్గోరిన మనవారికి సుఖ । ఘోరం తేనియును నిరక - గ్రోలిరిపరున్. 210

క. మనకనుకాశ్య పొసంగుట । మనము సురావళులచేత - మందాత్ములమై
చనదెనము నోటువడుటయు । ననుకూలత లేమిచేత - నైనదికాదే ? 211

గీ. ఎల్లదైత్యుల ప్రాణిక - యేకమైన । నైకమత్యంబు మనలోన - నమరియున్న
మిమ్ము వలెబుద్ధిఁగోల్పోయి-మెలఁగకున్న । విబుధులను గెల్వఁజాలమే వెఱపుఁదక్క.

ఉ. ఆకులలంబులుండెని మ - హాటవులన్ వసియించుమానులం
దేకువమైనలంచుట ప - త్రివతలం జెఱఁబట్టుటం తెకా
నేకమతంబుగాఁ బసుల - నెన్నఁడొనర్చి సుఖింపఁగంటిమీ
పోకలు మీకుఁజెల్లవిఁకఁ - బొందు వివాదముమాని యిర్వురున్. 213

క. వైరము మీలోమీకుం । గారాదు వివేకయుతులు - గారామీర
లోపొనరింపఁగ నంతటి । నేరుపుగలదేని నుకల - నిర్జింపుఁడనిన్. 214

వ. అనిచెప్పి వారలశాంతచిత్తులంజేసి ఘటోదరుండను పేరుఁగల యాత్మతీయదనుజుం డిట్లనియె. నేనొక యుపాయంబుఁ జెప్పెద నాకర్ణించి యవ్విధంబునఁ గావింపుఁడు. మీకిపుడు పొసంగిన వివాదంబు నివారణంబు గాఁగలదు. ఎట్లంటిరేని యింతటి తగవునకుం గారణులయిన యాయువతీ యువకుల నాకుంజూపుఁడు. ఆలాగొనరించితిరేని. 215

క. మీలో నెవ్వండనినది । మేలోపరికించి వేఱె - మినివిడితగనే
నాలోచించి వచించెద । నాలస్యముఁ జేయనలవ - దది యెట్లన్నన్. 216

ఆ. రాజతనయ నిపుడు-రయమునఁ గొనిచని । పల్లవోష్ఠియున్న-పాన్పుమీఁదఁ
జేర్చిమాయనిద్రఁ - జెందింత మొకరికి । యొకరి మేలుకొలుపు - టొప్పఁదొలుత.

క. తెలిసిన వారికి దేహముఁ । దెలియని లాగునొనర్చి - తెలియని వారిం
దెలివిని బొందింతము మును । వలెః నందున భేదమెఱుఁగ-వచ్చున్ మనకున్. 218

వ. వారియం దెవ్వరెక్కువగా వలచి వర్ణించెదరో వారు సౌందర్యమునం దక్కువయని యెఱుంగవలసినది. నాకిప్పటికిది మంచియుపాయంబుగాఁ దోఁచెం గావున. 219

క. తడయకచని కొని తెండి । ప్పుడె రాజకుమారుననుఁడు - మూఁడవదనుజుం
గడు మెచ్చి వారలిరువురు । నడుగులఁ బడిలేచి యంత - నయ్యసురులలోన్. 220

గీ. వజ్రనఖుఁడేగి యాధరా - వరుని సుతుని । మాయనిద్దురచే మేను - మఱవఁజేసి
వేగిరంబున నంబర-వీథిఁదెచ్చెఁ । గదలికంతట మువ్వురుఁ - గనకపురికి. 221

క. చని మేడ మీఁదిభాగం । బున భూవర-పుత్త్రియున్న - పూఁబాన్పుపయిన్
తనుదానెఱుఁగని నృపనం । దనుడించి విలాససంప - దను గనిరంతన్. 222

ఆ. వారిలో ద్వితీయుఁ - డా రక్కసుండప్డు । డాతృతీయదనుజు-నాజ్ఞవడసి
మాయనిదురఁబాన్చె-మగువకుఁ దొలుతరాక్రొమరు నిపుడు మేలు-కొలుపుఁడనుచు.

వ. వజ్రనఖాహ్వయుండునుసట్ల యగుంగాక యనివచియించియించుక సేపు మేల్కొలు
పందగు నుపాయంబుఁజింతించి తత్ప్రకారంబు నిశ్చయించి నిజాకారంబుపసంహ
రించి మత్కుణరూపంబుధరించి. 224

క. త్వరితముగఁ గుఱుచకాళులఁ । గురువిందపుఁ జాయమేను - గొంచెపు నోరన్
బరగఁ గడునేర్పు మీఱఁగ । గురగురఁజనిరాజ పుత్త్రి-కునిమై గఱచెన్. 225

చ. కఱచిన మాయవీడిపెను - గద్దఱుపాటు జనింపలేచి యా
యొఱపరి మించుమేని నవ - కోర్వఁగ లేక నఖాగ్రసంహతిన్
బఱటుచు నావులించి నిజ - భర్మమయోన్నత రమ్యహర్మ్యమం
దఱమఱలేని శయ్యపయి - నప్పుడు నుండుటఁ గాఁదలంచుచున్. 226

క. కనువిచ్చి నాల్గువైపులఁ । గని తనయున్నట్టిచోటు - కడునూతనమై
కనుపట్టిన నబ్బురపడి । యనుమానము గదురలేచి - యటునిటు నచటన్. 227

వ. నలువంకలం బరికించు తలంపున వెడలి యప్పటి విభ్రమంబువలనఁ జెంగటశయ్యపైఁ
బరుండి యుండెడు సుందరాంగిం జూడక యచ్చోటి విశేషంబుల వీక్షించుచున్న
యతనికిఁదత్సౌధాంతరాళంబున యనూనతర చంద్రోపలనికరనిర్మితానల్పశిల్పికల్పనా
భానురంబులగు కక్ష్యాంతరంబులును, నచ్చటచ్చట నిలిచి మచ్చరంబునఁ బ్రముచ్చులం
గనిపట్టి ప్రచ్ఛుతమకంబున విచ్చుకత్తులంబూని కాచికాచి హెచ్చిన బడలికనచ్చలంబు
డిగి బడిబడింబరుండి యొడలెఱుంగక గుఱకలిడుచునిదురించు వర్షధరశ్రేష్ఠ
లును, లలితంపుఁ బలుకులుడిగి నయనంబులు ముకుళించి చలింపకఁదలుఁ బ్రేలవైచి
తులలేనిచెలువంపుమణి పంజరంబులయంతరంబుననిలిచి తూఁగాడుకలకంఠకీర
శారికానికరంబును, నురుచిరమణిభూషణాలంకృతశరీరలై మురజమర్దళడమరుడిండి
మవిపంచీప్రముఖబహుతరవాద్యనికరంబులు కరంబులవహించి పాటవంబుననాట
పాటలంబ్రొద్దుగడపి సొలుచునలసటఁ జెంపునవివశాంతరంగలై యందందుఁ బవళించ్చి

కూరుకుఁ జెందియున్న పక్షిజనంబులును, నానావిధచిత్ర విచిత్రవర్ణంబులుగలిగి కనుల పండువుఁగావించుచు జాజ్వల్యమానంబుగాఁ బ్రకాశించుచున్న దీపకలికా సముదయంబును, నలువంకల వాసనలఁ బ్రకటించుచు రమణీయస్ఫటికశిలాకీలితంబులగు గవాక్షమార్గంబులం బహిర్గతంబులై యెగసి యంబరంబున నలుగడలం బ్రసరించు గుగ్గిలాగరు చందనాది ధూపంబులును, ప్రవిమలమణిగణపరికల్పితంబులై యచ్చరల కనయని మెచ్చదగు సజీవంబుల కరణిఁ జెలువొందు సాలభంజికా జాలంబును, నసమంబులగుమిసిమిగలపసిఁడిచట్టంబులపై మునుఁగువైచి నవసనంబులమీఁది పస మించు జలతారుమిసమిస కాంతులు పార్శ్వంబులందాపిన నిద్దంపుటద్దంబులకు సోఁకి ప్రాకటంబుగాఁ బ్రతిఫలించి వింతసొంపగు నాపాదించుదంతంపు కోళ్ళ దోమతెర కీలుమంచంబులును, సుగంధవస్తుసముదయకరండంబులును, కుసుమతాంబూలఫలితంబులగు పన్నెపుఁబళ్లెరంబులును, నిత్యాదివిశేషంబులు స్వర్గోపమంబైన నాశ్చర్యంబుఁ జెందె తన మనంబున. 228

క. ఇదియేమి మాయమొకో । సదమలమణి సౌధమందు - శయనించితినే
నిదురించి లేచికాంచిన । నదియంతయు చంద్రకాంత - హర్మ్యంబయ్యెన్. 229

క. కలఁగాంచెదనో నిక్కమె । తిలకించెద నొక్కొ-నిదుర - తెలిసెనొ లేదో
యలవిజ యాశ్వుఁడఁగానో । వలతికడుం గ్రొత్తయెందు - వసియించెదనో. 230

క. శ్రీపురమో కాదోయిది । యేపగిదిని ఖేదమొందె - నింతటిలోనేఁ
డీపాటి గాలిసోఁకెనొ । రూపింపఁ దరంబుగాదు - రూఢముగాఁగన్. 231

సీ. శారికాకీరపం - జరయుక్తమగుటచే - హర్మ్యంబునాదిగా - దనుచుఁదోఁచె
ప్రసవంబులను మీఁదఁ - బఱచియుండుటఁజేసి-యాపాన్పునాదిగా - దనుచుఁదోఁచె
సెలఁతలం బెక్కండ్రు - గలుగుటఁదలపోయ-యంతఃపురంబిది - యనుచుఁదోఁచె
నివిరొల్లి నామది - కెఱుఁగవచ్చుట నెంచ - మునుపటివాఁడనే-యనుచుఁదోఁచె

గీ. నిదురకాదిది కలగాదు - నిక్కువంబు । చూచుచున్నాఁడ నింతయు-సురలమాయ
యొకొక్కొగాకున్న జాలమో - యొకముహూర్త । మాత్రమున నన్నియును నెట్లు-
[మారెనిట్లు. 232

ఉ. ఈమాయొకింతలేదు కని - యెన్నఁ డెఱుంగను మున్నదెట్లునే
నీమాయమైన హర్మ్యమున - నింతటిలో మృదుపుష్పశయ్యపై
లోమీఱ గ్రమ్మచేరితిద - లంపగ నెట్లునుదోఁపదయ్యొనా
హా ! హరుఁడే యెఱుంగవలె - నన్యులెఱుంగఁగఁ జాలరీవిధిన్. - 233

క. అనిపెక్కువగలనప్పుడా । మనసరియోజించుకొనుచు - మరలనతిగిశ
య్యానుశేరి యచటఁజెంగటఁ । గనియెన్ వరపాలపుత్త్రి-గాంచనగాత్రిన్. 234

ఆ. వనజముఖియొక _ర్త - తనయున్న శయ్యపైఁ । బవ్వళించియున్న - భంగిఁగాంచి
సంతసింతమించి - యతఁడు నిర్విణ్ణుఁడై । కొంతవడికిబుద్ధిఁ - గుదురుకొలిపి. 235

ఆ. స్వైరశాలిగాన - లలనకటయిట్లని । తలఁచెనెవ్వరీను - తన్వియిచటి
కెవ్విధమున వచ్చె - నింతలోవింతపై । వింతయొకటి యుద్భ- వించెనిపుడు. 236

చ. అనితలయూఁచియట్టి పల - లాశన కల్పితమైన నిద్రపెం
పునఁ బవళించియున్ననన - బోణి విలాసము మాటిమాటికిం
గనుఁగొనిమెచ్చిబుద్ధిఁదమ - కంబు జనింపనపూర్వమోహావ
ర్ధనమతినంగసంభవశో - ర ప్రకరానలతాపతప్తుఁడై. 237

క. ఇదియేమి యెన్నఁడును నా । మదిఁ గలిగి యెఱుంగనట్టి - మక్కువ నేఁడీ
మదిరాక్షిపైనిఁ బొడమెడు । నెదియొక ర్తవ్యమింక - నెట్లుంచుఁగడుక్. 238

క. తహతహపడి యతఁడంతనె । సహజంబగు ధృతియునోర్పు - సమసిననపుడా
యహివేణి కభిముఖుండై । యహహా ! యనియిట్లుదలఁచె-నాశ్చర్యముతోన్. 239

క. వనజారికరస్పర్శన । మున పద్మములట్లు కనులు - ముకుళించియు నీ
కనకాంగి యొప్పెడుక్ సొబ । గున నొక్కింతయును నెందుఁ - గొఱలేకబళీ ! 240

మ. తలమేవర్ణనఁజేయదీని ? రతియో - దైత్యారి రాట్కాంతయో
యలకానాధకుమారు నెచ్చెలియొ ? స - త్యంబట్టివారే మెం గా
వలయున్; మానవకామినీ మణులకీ - భవ్యాంగసౌందర్య మీ
విలసత్తేజము నీవిలాసమును నీ - విన్నాణముంగల్గునే ? 241

శా. ఈవాలుంగనుదోయి సొంపు బటువౌ - నీగుబ్బచన్దోయి సౌ
రీవిప్పౌనును మేనికాంతి చెలువం - బీలేతచెక్కిళ్లబా
గీష్ప్రకాలక పంక్తియందమును నీ - యింపైన కెమ్మోవిగో
ఖీవేణీరుచి యీముఖంబుకళనే - నెందుక్ గనక్ ధారుణిక్. 242

ఉ. కారుమెఱుంగునిగ్గుఁగొని - కంజదళంబుల మూసనుంచిచె
ల్వారఁగ మన్మథాగ్నినిడి - యట్టి ప్రవాళిపుఁగ్రోవిఁబట్టి తాఁ
గోరికరంగనూది యది - గొబ్బునఁ బుత్తడికర్వునందునక్
తీరుగఁబోసి యీమదన - తిక్ సృజియించె విధాత నేర్పునక్. 243

క. ఇదిమూర్తము శృంగారమొ । జదలుక్ భువిలోఁగొనియెడు - సమ్మోహనమో
మృదుజంగమ వల్లరియో । గదలని రుచిమించుమించు - కాంతియొతలఁపక్. 244

చ. హరిఫణి తారశోశ శమ - లాబ్జ కుభాకృతు లొంది బెంతమూ
కరయఁగనంచు నీచెలువ - యల్పపు మధ్యము వేణిమోమును స్తనం

దరమగు కన్నులం గళముఁ - దత్సమతక౯ వహియించెనోయనఁగ౯
హరి ఫణి తారకేశ కమ - లాబ్జ శుభాకృతు లొప్పుభాసిలు౯. 245

క. అందంబులైన లసదౌ । విందంబులు పదములీయు - విదయాదుపులిం
పొందఁగఁగదళులఁగేరు౯ । కుందనపుఁ బొమ్మ మేని - కుదిరికఁగప్ప౯. 246

గీ. అరుచిమలబారు వి - య్యంబుగోరు । గోరులలతాంకంబుల - సౌరు గేరు
చారుముఖిమోము - జందురుఁ జేరఁజేరు । సాటిసాక్షికి సరిబోలు- వారులేరు. 247

చ. జలరుహగంధి నెమ్మొగము - సౌరును, దుమ్మెదగుంపు వోలుకుం
తలముల యందముం గనిన - తాపసుఁడైనను జంచలాత్ముఁడై
వలపును జెంది కుందు తుద - వారిజ బాణనిబాణ గొట్లగా
కెలమిఁ జరింపనేర్చునె ? మ - హీస్థలినిట్టి లతాంగికల్గునే ? 248

సీ. తరుణిబాహువ్రలతో - సరిగాక కాఁబోలుఁ - జిక్కులఁబడెలత - చెట్లఁ ద్రాకె
తరుణిపిఱుఁదులతో - సరిగాక కాఁబోలు - పడిఁజక్రములతిరు - గుడులపడియె
తరుణిపెంజడతోడ - సరిగాక కాఁబోలు - పన్నగంబులు నేలఁ బ్రాకఁదొడఁగె
తరుణిజంఘలతోడ - సరిగాక కాఁబోలు - వెఱపుఁగలమంబు - వెన్నుఁజూపె

గీ. చానపదముల సాటిగా - లేనికతన । పంకజంబులు పుత్తుక - బంటినీట
నిలిచి తపసునిఁగూర్చిరా-జతులుఁబల్లొ। వినుగుఁ జెందక తపముఁగా-వింపఁదొడఁగె.

చ. పవలుచరింపనోడె విష - పానముఁజేసె శిరంబువాంచె౯
గవ్వలనుమాటె కూలఁబడెఁ - గాకలఁజిక్కి తపించెనోలినీ
యువిదముఖాక్షి నాసలకు - నొప్పగు మన్యకుచాంగశోభకు౯
సవతుగ లేక సోమ ఝష - చంపక సింహమహీధ్ర హేమముల్. 250

గీ. వాయుభక్షణంబుఁ - గావించి నీటిలో । మునిఁగి తపముఁజేసి - కనకగాత్రి
జడకుఁగుత్తుకకును - సరియయ్యె నొక్కింత । యురగమును దరంబు-నుర్విలోన. 251

క. వరమౌక్తికములు రదములు । సరసీరుహ కాండయుగము - చానభుజంబుల్
తెరలువళులొక్కి వి నుధా । పరిపూర్ణము పక్వబింబ - ఫలముంబోలు౯. 252

క. కిసలయములు కెనపాణుల । పస; కరశాఖలుదగు౯బ్రబ - వాళములనఁగా
కుసుమనిభంబు శరీరము । మిసిమిం దగనద్దములను - మించుం జెక్కుల్. 253

శా. ఈకాంతామణి యామృగాంకముఖి యా - హేమాంగి నాచెంతన
స్తోకాలంకృత రత్నవిగ్రహము నా - జోద్యంబుగా నెట్లికో
శోకంబాఁ బవళించి గాఢతరమౌ - సుప్తి౯ వహించెంబళా !
యేకైలాటములోనఁ జిక్కువడి నే - నెప్డోటనున్నాఁడనో. 254

వ. దీనింగనినది మొదలు నామనంబున నపూర్వంబగు మోహంబుజనించి నన్నలయించు
చున్న యది. ఇది దైవతంత్రంబుగావలయుననియయ్యిందుముఖి సౌందర్యంబభివర్ణిం
చుచుఁ గందర్పశరసందోహసంజనితామందకీలికీలాదందహ్యమానమానసుండై యొ
క్కింత విచారించి మించిన తమకంబున యానీలవేణిని మేలుకొలిపి తదీయవృ
త్తాంతంబు సాంతంబుగా నెఱింగి యనంతరంబునఁ గర్తవ్యంబుయోజింతుంగాక
యని నిశ్చయించి కోరికలూరం బలుమాఱయ్యంగనం దట్టితట్టి యట్టిట్టుంగదలిం
చియు, నట సమీపంబునం బవళించి నిదురించుచున్న వన్నెలాడులు మేల్కాన
కుండునటులఁ దిన్నని యెలుంగునం జేరియు, ముక్కువంపునఁ జెక్కులఁ గీటియు,
గాఢనిద్రాపరవశయై మేల్కానకున్న విన్నంబోయి చిత్తంబు తల్లడపడ మెల్ల
మెల్లగా నిట్లనియె. 255

ఉ. ఎక్కడినిద్ర నీకొదవె - నివ్విధిఁ గాంతరో! చాలు లెమ్మ ; నా
దిక్కిటుచూడు మింక; పర- దేశిని పూర్వ మెఱుంగవట్టి నే
నిక్కడికి నిశీథమున - నెవ్విధినోచనుదెంచినాఁడ; నీ
చక్కదనంబుఁ గాంచి మదిఁ - జాలవిరాళినిఁ గొంటినిత్తఱిన్. 256

క. నీతల్పము పైఁ జెంగటఁ । జేతోజాతప్రసూన - సాయకనికరో
ద్భూతానల పరితప్తుఁడ । నైతల్లడమొందునుద - యంగనవేలా? 257

ఆ. కనులువిచ్చినన్నుఁ - గనుఁగొని నీకథ । నెఱుకఁజేసి యిచటి - కెటుల నేను
జేరినాఁడ నొక్కొ - యారీతిఁ దెలిపినా । మమత దీర్పుమబల! - మానఁజాల. 258

క. నిక్కంపు నిదురయోయిది । విక్కననాచర్య లెల్ల - వీక్షించుటకై
టక్కుండేసెదవో మది । నొక్కటియును నాకుఁదోఁచ - కున్నది సుమ్మీ! 259

ఉ. చేడెరో! నోటిముత్తెములు - చిందునె కన్నులువిచ్చిచూచిమా
టాడిన? వేగమోహపరి - వారముగా నధరామృతంబు నే
వేడుకఁ గ్రోలకున్న మది - వీడదు తాపము; సైఁపఁజాల ; నీ
తోడిది నిశ్చయంబు; పరి - తోషముఁ జెందఁగఁ జేయుమంగనా! 260

క. అలుకానీకిది మరువపు । మొలకా! కపురంపుఁబలుక! - ముద్దుల చిలుకా!
సొలకాక కోర్వకేనిటఁ । బలుకాటియ పడఁగ జాలి - పడవకటకటా! 261

క. కలికీ! వలరాయనిపూ । ములికీ! సైరింపజాల - మోహము ; నిలచా
నలకీ తళుకీ బెళుకీ । చెలువంబును గలదె? వినుతిఁ - జేయందగదే? 262

చ. చెలువము మీఱఁగా నిను సృ - జించిన పద్మభవుండు నీకుఁగ
న్నులనిడి చూపాసంగడమె? - నోరిడి పల్కెడిశక్తిఁ గూర్పఁడో?

తెలియదుకానిచో నిటుల - తేజికనుంగొని వేడ్కమీఱఁగాఁ
బలుకకయుండెదేల ? పక - వాఁడెనె ? యీతఁడవేల ? కామినీ ! 263

క. నినుమున్నెన్నఁడు గానియు । గనియుఁగని వాఁడెనయ్యెఁగడువలచితిఁజూ
చినయంతనె ; యిదియే ని । ధనమైతినసంగఁ దగుని - దర్శన మబలా ! 264

మ. అకటా ! సైఁపదు నామనంబు నిమిషం - బైనం ; దలంపంగదు
ర్ఘటమీ మోహము ; నత్కృపస్ఫురదపాం - గ శ్రీవిలాసేక్షణ
ప్రకరంబుం బ్రసరింపఁజేసి నను - భాషించి పంచాస్త్రుహ
ల్లకబాణాళి కీలుఁబాపు మిఁకరో - లంబాలకా ! వేఁడెదన్. 265

క. నీరూపుఁ గనిన నెంచటి । కోరుచు నైనను గలుగు - స్మృతిచెడిపాళిం
దారున గైకొనజాలని । బారింబడు; నీకుసాటి - సతులు గలరే ? 266

ఉ. చెంగటనేవ్వగల్లుకొఁ - జిత్తజుఁడుత్తలపెట్టెఁబూని యు
ద్భంగిమనంబునం బ్రజవ - దాయణఁబులను నాటుచుండె నా
యంగము మాన్పకెవ్వరిని - హాయిగ గాఢనుషప్తిఁజెందెదు యుం
డెంగనదేమి గర్భమకటా ! యిఁక పేల్కొనరావె ? జవ్వనీ ! 267

క. వాదా దయలేదా నను । నోదార్పఁగరాద యోహ - యోదాఘకచా !
నాదాహము మాసఁగఁగన । రాదా కనువిచ్చి యోర్వ - రాదాయెఁగదే. 268

ఉ. చెంతకుఁ జేర్పరాదో ? నను - జెక్కులముద్దు లొసంగరాదో ? వి
శ్రాంతునిఁ జేయరాదో ? పర - సంబుగఁ బల్కఁగరాదో ? మోహవి
భ్రాంతిని మాన్పరాదో ? యల - పంచశిలీముఖు కేళిఁదేల్చినా
చింతనడంపరాదో ? ననుఁ - జేకొన నీతడవేల ? సుందరీ ! 269

సీ. కనువిచ్చిచూడవే - కాంతాశిరోమణీ ! - తలఁగిపోవునుమోహ - తాపమెల్ల
పలుకవేనోరారఁ - బంకేజదళనేత్ర ! - సమసిపోవునునావి - చారమెల్ల
కౌఁగిలింపవెవేగఁ - గనకసన్నిభగాత్రి ! - విడిచిపోవుననను - విరహమెల్ల
మన్నించవేదయ - మధులిట్సమాలక ! - యడఁగిపోవునుమనో - వ్యాధులెల్ల

గీ. మాయురే ! యిట్టినిద్రయే-మాడ్కిఁ బొసఁగె ! నేర్పడెఁగనామనంబునీ-కేలయిఁకఁ దలఁచి
మాటలాడక యూరక - మాయఁజేయు । చున్నదాన వటంచు నే-నెన్నుకొందు. 270

చ. అనియిటు పెక్కురీతులఁ బ్రి - యంబునఁ బల్కుచు మేలుకొల్పఁ గ
ల్పిన తనచర్యలెల్లన వి - వేకిఁ జేసిన బోధరీతినా
టనుఁగని రాజపుత్త్రిక యక - టా ! యిఁక తాళఁగఁజాల నంచుఁబోఁ
గనక నిభాంగిపింబాదివి - కౌఁగిటఁజేర్చి విరాళిమించఁగన్. 271

ఉ. మోమున మోముఁ జేర్చు, నురు - మోవినునల్పవిఁ జూచి మెచ్చు, గా
రాముకనెందుఁ బోయెదిటు - రమ్మని యొత్తునురంబురంబునన్
జేమచిటుక్కు మన్ననట్టుఁ - జేడెలు మేల్కొనిరంచునుల్కు, నే
మేమొవచించు, ముద్దుఁగొను, - నింపుగఁ జెక్కులఁగీటుమాటికిన్. 272

చ. అసమునఁ జైకొనందలఁచు; - నంతట నేమినొసంగునాయొసం
బొసఁగునొ కాదటంచుడుగుఁ ; - గాముని దీమమున్న బోంట్లకీ
ఓసరుహాగంధి నిక్కమని - పెక్కువిధంబుల మెచ్చునాత్మలో
గుసగుసమాటలాడుఁ జెవిఁ - గోరిక లీరిక లెత్తన త్తఱిన్. 273

మ. ఉడురాజాస్యను కౌఁగిటం బొదివి పై - నొత్తిల్లి చేరంగ మో
మిడిముద్దాడుచు కోర్కి దీఱ కతఁడెం - తే వేడ్కనిం కొక్కము
ద్దిడు నింకొక్కటి యింకనొక్కఁ డొకమా - టిం కొక్కమాటీనిచో
విడ నింకొక్కటి యొక్కమా ఱనుచుఁ జుం - బించుం దమిన్ జెక్కులన్. 274

చ. అతనివిరాళి యెట్టిదియొ - హాళియ దెట్టిదొ యంతలోన యా
ధృతిగలవానినంతటికిఁ - దెచ్చినమాయని నేర్పదెట్టిదో
గతిమతి యెట్లొకాని యటు - గాటపు నిద్దురజెందియున్న రా
సుతతనతోడఁ బల్కమికిఁ - జూడమికిన్ మదిశంక జెందకన్. 275

క. రమ్మను గదియంగాఁ జను । విమ్మను నాతమికినీవ - యిమ్మనునిఁక నా
సొమ్మై మ్రతివి కరుణంజే । కొమ్మను సమయమ్మటనును - కొమ్మను గనితాన్. 276

క. ఈవిధమున కేవలమో । హావిష్టుండై శుభాంగుఁ - డా విజయాశ్వం
డావెలఁదిపై విరాళిన్ । భావజతాపముననుదిల - పడుచున్న తఱిన్. 277

క. అతులిత పలలాశనక । ల్పితగాఢ సుషుప్తి తన్ను - వెసఁ బైకొనఁగా
నతఁడటఁ దల్పమునని మీ । లితనయనుండగుచుఁ బవ్వ - ళించెను బిదపన్. 278

ఉ. వారలలోన లేమదెస - వాఁడొక మత్కుణరూప మొందియా
సారసలోచనం గఱచి - చయ్యనమాయపు నిద్రమాన్చెఁ దా
నోరువలేక యయ్యువిద - యుల్కుచు దిగ్గున లేచి కాంచెఁ జె
ల్వారఁగఁ జెంతఁ బాన్పుపయి - నంగజగాత్రుని రాజపుత్త్రినిన్. 279

వ. అనిచెప్పిన నవ్వాల వృత్తాంతం బెట్లని యడుగుటయు. 280

శా. స్వర్ణాక్షద్వీప పంచవక్త్ర! భృతవి - శ్వస్తోమ! నీలాంబుము
గ్వర్ణభ్రాజితదేహా! మోహహర! లోక స్తుత్య! సత్యప్రియా!

పూర్ణాబ్జాస్య! విముక్తకిల్బిష! మద - దృప్తగ్రైవరిగంధర్వ! దు
ర్వర్ణత్వామ్రనరవాసమిత్ర! బలిగ - ర్వధ్వంస! కంసాంతకా! 281

క. సురసేవ్య! సర్వ! సత్త్వ! శ్వేత! మురహర! భక్తపోష! - శైలనిలయ! సు
స్థిర! సద్గుణశీల! హరీ! హరనుత! లీలావిశేష! - హరినువేషా! 282

మాలిని. ద్విజనిచయవిహారా! - దివ్యమాణిక్యహారా!
ద్విజవరసుకుమారా! - దీనమందార! శూరా!
విజయకరకృపాణా! - వేదవాక్యప్రమాణా!
విజయసఖ! ధురీణా! - వేణుగానప్రవీణా! 283

గద్య

ఇది. శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధానర్గళచతుర్విధ కవిత్వమహత్త్వాభి
రామ, భూసురకుల క్షీరపారావారపూర్వశర్వరీసోమ, శ్రీవత్సగోత్ర
పవిత్రాపస్తంబసూత్ర, సావిత్రీ లక్ష్మీనృసింహార్యపుత్త్రి,
సుకవిజనవిధేయ పిన్నయనామధేయ ప్రణీతంబగు
విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబునందుఁ
బూర్వభాగంబునఁ బ్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణ మస్తు.



శ్రీరస్తు.

విజయాశ్వ చరిత్రము

పూర్వభాగము

ద్వితీయాశ్వాసము.

క. శ్రీమదలమేలుమంగా । కోమలకుచకుంభలిప్త - కుంకుమ ఘనసా
రామోదాన్విత శుభవ । క్షా! మదనవిలాస - శేషశైలనివాసా! 1

వ. దేవా! అవధరింపుము. సద్గుణగణవిశారదులగు శౌనకాదులకు నిరుపమానసన్నుతసత్క-
థాశతాంగసూతుండగు సూతుండిట్లనియె. సవ్విధంబునఁ దల్పంబుపై గాఢనిద్రా
పరవశుండై శయనించియున్న మన్నుతేనికుమారునిఁ గన్నులారంగని యాసన్నుతాంగి
స్వాంతంబునసంతోషాశ్చర్యసాధ్వసంబులు పెనంగఁ గర్తవ్యంబు దోఁపక కొంతవడి
నిర్విణ్ణయైయుండి యనంతరంబునఁ బ్రయత్నమ్మున హృదయంబుఁ బదిలపఱచి
కొని మరల నతని నీక్షించి తనమనంబున. 2

క. ఇదినిజమో విభ్రమమో । నిదురయొ మెలకువయొ దేవ - నిర్మితమాయా
భ్యుదయమొ కలయో యెన్నఁడు । నొదవనిదగు క్రొత్తవింత-యొక్కటిగలిగెన్. 3

క. తరమా నామేడకునిసి । నొరుఁడన్యుల కెఱుకపడక - యుండఁగ జొరఁగా
నిరతంబును మజ్జనకుఁడు । పరఁగభటులఁ గాపుఁబెట్టి - పాలింపగన్. 4

మ. అనిశందేహమునొంది కోమలిమనో - జ్ఞాకారునారాజనం
దనునింగన్గొని యాత్మనిట్లుతలఁచెన్ - దానెవ్వఁడో యీతఁడిం
దనుమానింపక భీతిలేకనడురే-యంతఃపురింజొచ్చె, చొ
చ్చిన యామాత్రమె కాక చెంత శయనిం-చెన్ నాదుపూఁబాన్పుపై. 5

క. కావలివారల నింతుల । నేపగఁ గికురించెనొక్కొ - యిది చిత్రంబిం
కేవారునితఁడు వచ్చుట । నీవేళయెఱుంగకుంట - కేమనవచ్చున్. 6

మ. అకలంకాంగ విలాససంపదల మే - లై యున్నవాఁ డెన్న వీఁ
డొకరాజాత్మజు నట్లుతోఁచె మదినా-నోకాదొ యేపోతుటే
గకులైనం జొరరానిచోటిదిచమ - త్కారంబుగా మేడమీఁ
దికిఁ దానెవ్విధివచ్చెనో యిచట ని - ద్రింపంగతం బెద్దియో, 7

ఉ. వచ్చితె యింతగట్టి నను - వంటి స్వహస్త్మజ చెంతఁ గొంకులే
కచ్చెరువేసె శయ్యాపయి - హాయిగఁ దాఁచుకొంచు నెట్లు ? వీఁ
డెచ్చటివాఁడొ ? నేఁడిటఁ - జేమికతంబున నేగుదెంచెనో ?
మెచ్చఁగవచ్చు నీతెగువ; - మిక్కిలి నేర్పరిబోఁ దలంపఁగన్. 8

చ. అని యటులాడు వీనిఁగని - యంతట నా మదిలో నపూర్వప
మ్మదమును మోహముం గృపయు - మక్కువయుం జనియించె; నేమి నే
యుదునిఁక; నెచ్చెలుల్లనిన - నొప్పమిపట్టుట నిక్కువంబు; యీ
పదమున నేయుపాయమును - పన్నుట మేలగునో తలంపఁగన్. 9

ఆ. నిదుర మేలుకొల్పి - నేనిసెత్తాంది [illegible] మడిని తెలిసికొనుట - యగునొ లేక
మేలుకొనెదఁ [illegible] - తలఁచి [illegible] ! నన్నుఁ జేయుటగునొ - యేమొ ? 10

స. [illegible] - [illegible]
[illegible] - [illegible]
నొసకొని నిద్రమాన్చి యిటు - కుంజము చేర్చి [illegible]
ననుకుల మన్ని వాసమును - రూఢిగఁ దెల్పనెంచఁగ నొప్పుగన్. 11

క. అటుమీఁదటఁ గాఁగలయది ; యెటులైనను నగునుగాక - యిప్పటికిదియే
నిటవగు యోజనయని యా | కుటిలాలక యెంచియతనిఁ గొనియాడెమదిన్. 12

ఉ. ఎక్కడిదేహసౌష్ఠవమి - దెక్కడిచెల్వమయారె చూడఁగా
నెక్కడిసౌకుమార్యముమ - హీస్థలినందరిలో నవీని నే
యెక్కుడుసేయ నెంచి సృజి - యించిన కాంచనగర్భునేర్పున
మ్మక్కునుతింపఁగాఁ దరమె - యాదమునన్ నిజేనవీనికిన్. 13

సీ. పరిపూర్ణచంద్రబిం - బంబునుహసియించు - మురువుమించినవీని - ముద్దుమోము
ప్రాకటాలంకార - భరితమై యొప్పవి - శాలవౌవీనిన - క్షస్థలంబు
హస్తితుండసమాన - మైచెలువొందును - పరికింపఁగావీని - బాహుయుగము
కిసలయచ్ఛవి కినc - కిలియొడ్డఁగాఁజాలు - తీరుమించినవీని - తీయమోవి 14

గీ. బళిబళీ! యిట్టిసౌంద్య్య - భాగ్యరేఖ | పొసఁగవలవదె పురుషుఁడై - పుట్టెనేని
వీనిఁగాంచిన యేచాన - విడువనేర్చు | భామినీజనహృదయాభి - రాముఁడితఁడు. 15

చ. అమరఁగవీనిఁగూడి సుఖ - మందకయుండిన జన్మమేల ? రూ
పమును సుఖంబులేల ? యెల - ప్రాయమదేల ? - నిరర్థకంబువో !
ప్రమద మెసంగ పూర్వకృత - భవ్యతరవ్రత పుణ్యసిద్ధిస
త్వమున నితండు దక్కె; సుకృతంబు వృథాజనదువ్వనేటికిన్. 16

గీ. అనుచుఁ దలపోసి సర్వప్ర - యత్నములను । మేలుకొల్పి యొకింతయు - మేలుకవతఁడు
చింపకుండిన కామిని - చిన్నఁబోయి । విసికికడపట సాహస - వృత్తిబూని. 17

క. తత్తరము సందియంబును । నుత్తలపాటును విరాళి - యుఁ గమదిఁ బెనఁగన్
చిత్తజుఁడు చేసితూపుల । మొత్తమ్ములు పలుపతాప - మున నావేళన్. 18

ఆ. ఎప్పుడుఁ గనియుఁ బనియు-నెఱుఁగని పురుషునిఁ । తగునుగూడ దనెడి-తలఁపుమాని
కౌఁగిలించె నాఁక! - కామార్తలగు కాంత । లదనుకులము గోత్ర-మరయరొక్కొ! 19

చ. కరమనురాగ మొప్పబిగి - కౌఁగిటఁ జేర్చు టెఱుంగఁగాని, యా
సరసిజగంధిమై పరవ - శత్వము చెందుటఁ జేసి యెంతసే
పరుదుగనుండెనో యటుల - నాత్మ నెఱుంగదు; మోహమెంతని
బ్బరమొకో! మన్మథవ్యథను - పాలగు కామిని సైఁపఁగల్గునే ? 20

ఆ. తరుణి యప్విధమునఁ - దనుఁదా నెఱుంగక । కౌఁగిలించి యుండి - కడకుఁ దెలిసి
యకట విడువఁజాల - నరనిమిషంబైన । నెట్టిచెట్టపొసఁగి -యేమియైన. 21

క. అనినిశ్చయించి కామిని । తనచిత్తము సతనికంకి - తంబొనరించెన్
మనసిజుఁడది తెలిసి "శబా" । సనినగి నెఱవాఁడి పూవు - టమ్ములఁబఱపెన్. 22

క. ఆఁగుమారుఁడేసిన । వాలుఁదూపులకుమై వి - వశమైబాలిక్
సోలిధృతిమాలి యానర । పాలాత్మజునట్టె పొదివి - పట్టిపలుమరున్. 23

ఉ. ముద్దిడి మోవినొక్కి, తన - మోమును మోమునఁజేర్చి గుబ్బలం
దద్దయు వానిపేరురముఁ - దాఁకఁగనొత్తుచు, లేఁతచెక్కులన్
బద్దునగోటగీటుచుఁ జె - నంగి పెనంగి, యతండు లేశమున్
నిద్దురవీడకున్న రమ - ణీమణి యబ్బురమంది యిట్లనున్. 24

శా. ఔరా! యెక్కడి గాఢనిద్ర యిదిబా - గాయెంజుమీ లెమ్ము; శృం
గారాకారుఁడవౌట నిన్వలచితిన్; - నాపైచలంబేల? నా
యారాటంబు నడంపఁగాఁ దగదె నే - య్యంబొప్పఁగాఁ బల్కి? యీ
క్రూరత్వంబునుమాని నన్నిపుడుచే - కొమ్మార్తి నొందింపకన్. 25

ఉ. ఇక్కుటిలత్వమేల? నిను - నెన్నివిధంబుల వేఁడుకొన్న నీ
చక్కనికన్నులం దెఱచి - సంతసమొప్పఁగ నన్నుఁ గాంచినా
మక్కువదీఱ భంగినొక - మాటయుఁబల్కవు నిర్దయాత్మ; నన్
బ్రక్కకుఁజేర్పరాదొ? తమిఁ - బాయఁగ నేలుకొనంగరాదొకో? 26

క. సురసిద్ధ సాధ్యవిద్యా । ధరగంధర్వాహి యక్ష - దానవఖగకి
న్నరనరులలోన నీవె । వ్వరివాఁడవొ యదియెఱుంగ - బలుకవు నాకున్. 27

క. ఘనుఁడగు మజ్జనకునిచే । ననమున నన్యులకుఁ జొరఁగ - సాధ్యంబగునా
ఘనహర్మ్యాంతరమునకే । యనువునఁ జనుదెంచి నాఁడ - వదియుం జెపుమా. 28

క. భూచరులఁ గొదవ్ర నేతగ । యోచించిన యిట్టిశక్తి - యీను ధైర్యంబున్,
భూచరుఁడవొ ఖేచరుఁడవొ । లేచికనుల్విచ్చి కనితె - లియఁబల్కు మొగిన్. 29

ఉ. వచ్చినవాఁడ వెగ్గనక - వాసిఁ దలంపక సాహసించి నీ
యిచ్చ మదీయ శయ్యపయి - నెక్కి, యెఱుంగని కన్యనైన నన్
ముచ్చటఁ జేరనెంచి, భయ - మున్విడి చేరికఁ బవ్వళింపఁగా
వచ్చునె? యెట్టికేఁడు పయి - వచ్చునొ యంచు దలంపవేమనెన్. 30

క. మున్నెన్నఁడు నెఱుఁగను నిను । నన్నును నీవెఱుఁగవెపుడు - నాకచరుఁడవై
యున్నమఱి భూచరుఁడవై । యున్నను నంకెఁ బుట్టంబు - నొప్పనె చోరగాన్. 31

క. ఇలజనులకుఁ బొందఁగనగు । ఫలములఁ గోరియుంగరావు - పడనెడిదనుకన్;
తెలిసికొని యనుభవింపఁగ । వలసినతఱిఁ వారికవియ - ప్రాప్తించునొగిన్. 32

క. కానఁదలంపని తలఁపుగ । నేనిపుడు గను భాగ్యమేమనె - నేఁడిట; పూర్వం
బే నోములు నోచితినో । వానిఫలం బిపుడు కూడె - వచ్చెను నాకున్. 33

గీ. వలపుఁ జెందించినదాని నా - వంటిదాని । వేలుకొనిచూచి మాటాడి - మేనులేని
వానిజారినిఁ బడినట్టి - పనిఁ దెఱఁగనక । గాఢనిద్రనుండుట వేలు - కార్యమగునె? 34

వ. అని యనేకప్రకారంబులఁ బలుకుచు తనవలననైనంతవట్టు నతని మేలుకొలుపఁ బ్రయత్నించి విఫలమనోరథయై కర్తవ్యం బెఱుంగనేరక యిది దైవమాయగావలయుఁ, గాదేని యర్ధరాత్రంబున నిట్టివిచిత్రకార్యంబు తటస్థంబగుటయు నితని కింతటి గాఢసుషుప్తి కలిగి యెన్నివిధంబుల మేల్కొల్పినను మేలుకొనకుండుటయుం గలుగునే? యిది స్వప్నంబని తలంతునేని యింద్రియవ్యాపారంబు లింత వశకుండుటఁజేసి యటుల నెంచుట పొసఁగదు. సత్యంబుగ నేఁ జూచుచున్నదాన. నిందు వంగలనిమిత్తంబు మాత్ర మెఱుఁగరాక యున్నయది. యేమిసేయుదునని చింతాక్రాంతయై కొంతవడి యోజించి మనంబున నొకయుక్తి దోఁచుటయు నావింత నెఱుంగుట కదియొక యుపాయంబుగా నుండుంగాక యని నిశ్చయించి యాసమయంబున. 35

ఉ. ఆననబోణి వాని మెడ - నందముగా విలసిల్లు హారమున్
దానుధరించి యర్ఘమునఁ - దత్సమమౌ నిజ కంఠహారమున్
వానిగళంబునం బొసఁగ - వైచి ముదంబున లేఁతచెక్కులన్
మానని కూర్మి ముద్దుఁగొని - మారునిబారికిఁ జిక్కి వేదనన్. 36

ఆ. సైఁపలేక కేలఁ - గదియించి మిక్కిలి | తల్లడిల్లుచున్న - తక్షణంబ
కాంచనాంగి కనుఁ-గల్పితంబగుమాయ | బాసఁగుటయును-నిదురబోడ మెనంత. 37

వ. యశోవతీవిజయాఖ్యలు నిద్రాపరవశలై తల్పంబున శయనించియున్నఁ గాంచి రాక్షస త్రయంబు వారిం జేరఁ జనుదెంచి విలోకించి తారతమ్యంబు విమర్శింపఁ దొడంగి రప్పు డందుఁ దృతీయదనుజుండు తక్కుఁగల నిశాచరద్వయముం జూచి తలయూఁచి యిట్లనియె. 38

క. కంటిరె మీకొకనికిఁ బ | ల్గంటియు నొక్కనికి మనుజ - కాంతాత్మజుఁడుం
గంటెక్క నింపుగఁ దోఁచెప | కంటికిగద యిప్పుడు తెలియ - నయ్యెనె? మీకున్. 39

క. పోలఁగఁగని యిపపురిలో | నేలెవరో బలుకు-వనిన, నేమది తెలుపం
జాలము, మమ్మడుగగనే | కేలా? యుతుకుటు కొకఁడు - నీలకొకఁడునే? 40

ఆ. నేత్రచక్కఁజూచి - నిజమునూహించిమో | మోటలేక జెప్ప - మున్నమాట
నొక్కకంట నున్న - నొకకంట నెన్నియు | నలమునీకు; పక్ష - పాతమేల? 41

వ. అనిన విని ఘటోదరుండు వారిం జూచి. 42

చ. వినుఁడెఱిగింతు మీకిపుడు; - వీరలలోపలఁ దారతమ్యముల్
గనవలెనన్న నించుకయుఁ - గానఁగరాదు; శుభాంగులిర్వురున్;
గొనబునమాటలంచమినిఁ - గూర్మిని నీటున హెచ్చుతక్కునల్
గనఁబడకున్న వెవ్విధినిఁ - గాంచిన; మీరునుఁ జూడుఁడేప్పుడున్. 43

క. తగుమగువయితనికన్నిటఁ | దగుమగువకితండుతార - తమ్యము లేదీ
జగడమిఁకమాని చనుఁడెం | చగఁదగువీరొకరికొకరు - సరియగువారల్. 44

ఆ. అనిన సంతసించి - యానని యిరువురు | నతనిఁజాల మెచ్చి - నుతియొనర్చి
యచటనుండి కదలి-రపుడు వజ్రనఖుండు | స్వపురమునకుఁజేర్చె - నృపతినుతుని.

క. ఈరీతిని నడురేయి | న్వారలుకడువింతయైన - వాదాడినిజం
బారసియంతటఁ దమతమ | దారింజనిరంబరమున - ధారాళగతిన్. 46

వ. అంత వేగుఁజామగుటయు. 47

గీ. ప్రణయకలహంబు కతమునఁ - బతులరతులఁ | దేల్పకున్నట్టిచెలుల సం-ధింపుఁడింక
వేగుతఱియయ్యె ననిచాటు - విధముఁగాఁగ | కుక్కుటంబులు పెల్లుగాఁ - గూ
[యఁదొడఁగె. 48

ఆ. ఇనుఁడువచ్చునింక - జనులార! మీరుమీ | పనులమిగుల వేఁడ్కు-వనువహించి
మెలఁగుఁడనుచుమున్న-దెలుపవచ్చినదూత | ఫక్కినపుడుఁ వేగుఁ-జుక్కదోఁచె. 49

చ. కలయిక పెంపుసంపదలి - కాంతరో! నీయుపకాంతుచెంతమై
తెలియకఁ గూర్కెదొర! మదిం-దేమన యేమనవచ్చు? లెమ్ము ర
చ్చలఁబడెదంచుమాతి యళి - సారెకయాచెలిఁబిల్వ, దానికి
న్వెలవెలఁబోయె వేమనఁగ - వెల్వెలఁనవ్వెను తూర్పుచాలఁగన్. 50

క. తరుణీమణులును తరుణులు । సుచిత్రశమనోందియున్న - సొలయికఁదోలఁగన్
పడిపోనలను పిసరెక్ | పక్షులును వోలెకొ - పవనములాలగన్. 51

గీ. ఇనులసంగెను నిపదుఁడ - యించునని । లంచినేగించకేత స్థలములు నెడలి
చెలులకిడిపాక్ర తకిచిపి-టులముఖముల । కోణికృహాదిపంచితి-కాంతిఁదోఁచెఁగ.

చ. కులములనేప్తై మనుజ - కోటికి నెన్నగురాజనమ్ము నే
నమితినొంపెఁ గాపలనె - నమ్మనఁజెప్పున నాదు తేజమున్
జనమునఁ దైకొనఁబాలఁడు - సాగుబమేఁలె కేనిసంచుని
కుక్కవిడిపోయినాఁడని నఁ - గ్రుంకె విధుండపరాబ్ధినంబునన్. 53

క. అలమాన్నృపతి స్థలిఁబాం । గొలచేరిటి శత్రుకోటి - తోఁబోజయం
బలమిఁగొని నాఁగనేనల । నలకలమన విహారకతుల -కలకలమెసఁగెన్. 54

ఉ. సాహస మెప్పు భాస్కరుఁడు - పద్మినరాగల డింకనంచు మం
దేహముఖాసురుల్వడఁగి - క్షీతనోలిని దారిఁగట్టియు
త్సాహము మీఱనిర్చినవె - నంగెనువారలర్క్తమాల్యము
ఖ్యాహవవేషకాంతి యన - నత్తఱిశోణిమ మెప్పెఁబ్రాగ్దిశన్. 55

క. పతియస్య దేశమునకున్ | జతనంబునఁ బోవ్రటయువి - పాదాత్మికయై
యతఁడెరుపెంచిన నలరెడు | సతిపలె వికసించె పంక - జాతలతన్నృతిన్. 56

క. పరభూపతి రాజ్యంబును | హరియించిన భీతిఁగొనిని - జాత్మేశుఁడు తాఁ
బరువిడిపోయినఁ గుందెడి | తరుణియువలెకైరవ ప్ర - తతిరుచిఁదలఁగెన్. 57

చ. [షట్పది]:—తరణిసలుండు సాంఖ్యకలి - తంత్రమునందగులొంది సోమపు
ష్కరునకు రాజ్యమోటువడి - గాటుపుచీఁకటి కానఁబద్మిని
తరుణిని నిద్రలోవిడిచి - తారజనీ ఫణిదష్టుఁడైయొగిన్
పరిమిత యామకాల ఋతు - పర్ణునిఁగొల్చుచుఁ బ్రాగ్విదర్భలో
సిరియునిజాకృతింబడసి - చేరెనువేయుద యాద్రిదేశమున్. 58

ఉ. ఈచెదురాజు వచ్చెవిభుఁ - డిచ్చటలేఁడిపుడన్యపూరుషున్
జూచుట దోసమంచు తన - సొంపగు కన్నులు మూసిభర్త బా

వేఁగుఁ జోఁగాఁగనులు - విచ్చికనుంగొను పద్మినీ ప్రపం
న్నోఁచి పరప్రభలట్లు కమ - లోదరముల్వెడలెన్ ద్విరేఫముల్. 59

వ. ఇట్లు సూర్యోదయం బగుటయు యశోవతి సముచితప్రకారంబున మేల్కాంచి లేచి పరి
కించి రాత్రిఁ దనచెంతఁ బరుండియుండిన సుందరాంగుఁ డగు యౌవనపురుషుని గానక
వెఱఁగంది కుంది సందియంబు గదుర నందున్న మందగమనల నందఱం జేరఁ జీరి తమకంబు
మీఱి వారితో నిట్లనియె. 60

క. ఓ తరుణులార! నాకొ । య్యాతలమున రాత్రియుండి-నట్టి శుభాంగుం
డీతఱి నెటకేఁగెను? వాఁ । డేతత్స్థానంబులోన - నెవ్విధిఁ జొచ్చెన్? 61

ఉ. వానిమనోహరాకృతియు - వానివిలాసము నేమిచెప్పనా
మానసముల్ హరించె నెదుటి - మాత్రములోన నతండు; నేను పె
ల్లూనిన నిద్రమైమఱచి - యుండుతఱిం గరుణావిదూరుఁడై
తా నెటకేఁగెనో యిపుడు - తన్విష మెయ్యెడఁ దెల్పుఁడేర్పడన్. 62

క. మీకెల్ల నెఱుఁగవచ్చుం । గాకుండిన నెవఁడు చేరఁ - గాఁగలఁ డిటకున్
భీకరులగు వర్షధరుల్ । కైకొని రక్షించుచుండ - గా నది చెపుఁడా. 63

ఆ. అర్ధరాత్రివేళ - నతఁడు నా మేడలో । నెటులఁ జొచ్చెనొక్కొ - యెఱుఁగరాదు
వచ్చియంతఁ బోక - వాంఛించియుంటి నా । పజ్జశయ్య మీఁదఁ - బవ్వళించె. 64

ఆ. చెలియలార! యేమి - సెప్పుదు మేల్కాని । వానిఁ జూచినపుడు - మానసమునఁ
బట్టరాని వలపు - బట్టినఁ గౌఁగిట । నట్టె చేర్చి ముద్దుఁ - బెట్టుకొంటి. 65

క. పయ్యాన నత్తఱిలగ్నం । బయ్యెను నా మనము వాని - యందు నిఁక నమా
యయ్యా వరునరయ నేలా? । వయ్యము, తగు నితఁ డె నాకుఁ - బతి యనుకొంటిన్. 66

ఆ. అట్టివాని చెట్టఁ - బట్టలేకున్నచో । పుట్టు వేల? పూర్వ - పుణ్యఫలము
కతన నాకు దక్కెఁ;-గాంతకు పుణ్యంబు । కొలఁది పురుషుఁడనుచుఁ-బలుక వినమె. 67

క. తలఁపఁగ మీరలు నాపైఁ । గలకూరిమి కతన మేలు - గావింపం గాఁ
దలఁచితిగనుకచు పరులకుఁ । దెలియంగానీక యతనిఁ - దెచ్చితిరొక్కో. 68

చ. అనవుఁడు గుండెయల్ పదర - నంగన లొండొరులాననంబులన్
గనుకనిఁ జూచుకొంచు వెఱఁ - గాంచన గాత్రినిఁ గాంచి పల్కిరే
మనియెదవమ్మ? నీనుడువు - లద్భుతముల్ దలపోసి చూడ మా
నినిరో! యిదేమి నీవనుట - నీవెఱుంగని చాడ్పుతో చెడిన్. 69

ఉ. ఎక్కడి మోహనాంగుఁ డతఁ - డెవ్విధి వచ్చెను రాత్రి? యెవ్వఁడా
చక్క నివాఁడు? వాఁ డెటుల - శయ్య పయిం బవళించె? నెట్టిదా

మక్కువ? నీప్రవల్కనము - మాకెఱుఁగంబడెనట్టి వింత; యి
మ్మక్కమతిభ్రమంబొయిది- మాయయొ వెఱ్ఱితనంబొ కోమలీ ! 70

ఉ. పూరుషమాత్రుఁ డీస్థలముఁ - బూని చొరంబడునా ? సదాభటుల్
ద్వారముఁగాచియుండ నత - లంబును మేమును సత్రమ త్తరిన్
జేయుచునుండ నెవ్వఁడొని - సిన్ బరుఁడొక్కఁడు వచ్చెనన్న నె
వ్వారలుగాని నమ్మరనె? - పంచన మాటలు గాక సుందరీ! 71

వ. అని పలికి వారిక్కింత సంకోచంబున విచారించి మరల నిట్లనిరి. 72

చ. సఖిగరో! యింకనేవనెడి - చందము మాకెఱుఁగంగవచ్చె; దా
తిరికలుఁగంటి వ్యాఘ్రమము - దీనకయున్న దెసేకు; నిక్కమి
ద్ధాఁగలవారికెల్లనకుఁ - దాల్చుచునుండఁ నిజంబునానలె; ని
ద్దారగొదపైనఁ బోఁడునవి; - తోయజపత్రవిశాలలోచనా ! 73

క. అనయము స్వపనదనులఁ | గని శిక్షియించిన పటములఁ - గనుచుండుమపం
మునవొక రూపము కలలో | ననసంగా నిపుడొఁచె - నోషింబోష్ఠీ! 74

క. ఈవఙను నొకఁడు వచ్చుట | పోవుటు మేమెఱుఁగమిటువుఁ - పాలతిరో! మమ్మ
న్యాయమనుఁడు నమ్మనికెం | గాఁవలిగా నుని వెనిటుఁ - గలుగునెతప్పుల్. 75

క. మమ్మడుగుటేల? యనసా | కొమ్మమనంబుననుమించు - కోపంబునమైఁ
జెమ్మటలూరఁగవారల | నమ్మకనదలించివెఱచ - నదనిట్లనియెన్. 76

శా. ఓనానే యింకనేమనందగును మి - మ్మారితిరెల్లనా
తోనున్నట్టి శుభాంగు దాఁచి యిపుడిం - దన్నిష్కళంకంబుగా
మీనేర్పెప్పుడ మాటలాడెదరు మే - ల్మేలాయెఁబాల్మాలు నెం
తైనంజేయరె? యింతకుండెగిన వా - రాజాసఖుల్మీరలే ? 77

ఉ. ఖ్యాతిగ నేకొఅంతయునుఁ - గానకచాలనుఖించు మత్త్రవో
దాతిశయంబుగాంచి హృదు - యంబుల నోర్వఁగలేకయేపఁగా
నీతెఱఁగొప్పనంచు నను - నివ్వెఱఁజింతవహింపఁజేయఁగాఁ
గైతవమున్ రచించితిరి - కానము మేమని నంతబోవునే? 78

క. కలతెఱఁగును దెలుపకయిది | కలయని సాధింపఁదగునె? - కటకట ! మిమ్మున్
జెలులుగదాయని నమ్మితిఁ | పాలుపొందిన మేకవన్నె - పులులని యెఱుఁగన్. 79

ఉ. నాకొగిఁగూర్చువారలని - నామది నెంచితిఁ గానలేకమీ
రేకముఖంబుగా నెఱుఁగ - మీవిషయంబని పల్కనేఁడున
న్నేకడవెఱ్ఱిఁజేయుటకు - నెంచితిరేమనవచ్చునింక మం
షాకగవాహులార ! యెవఁ - డుంజను దేరఁగలేడె పల్కుఁడా. 80

ఆ. అనియుదల్పఁజెలుల - కంపటికినిఁబెద్ద। యైనచంద్రికాఖ్య - యనియెనిట్లు:
వెలఁది, నీవుపల్కు - వృత్తాంతమిందెవ్వ। రెఱుఁగరమ్మ, కోప - మేలనమ్మ? 81

క. కలఁగంటి వనితఁగాదని। యలిగిమమున్ దూలనాడి - యదలించెదవే
వలనెకిఁ జనియెయ్యెడయుం। దెలియని మే మెవనిఁ నింక - దెత్తుము చెపుమా? 82

గీ. పడతిరో! వినవమ్మ, నీ - పాదమాన। మాకుఁదెలియదు, నిక్కమీ - మాటనిజము;
గాలిసోఁకెనో లేకున్నఁ - గలయొకాని। యొండుగాదిది వింతగా-యున్నదౌర! 83

క. అనవ్రఁడునుడురాజానన। కనలును వెఱ వగపు శంక - గదురఁగఁదనలోఁ
దనరఁగయోజించినిజం। బును దెలియఁగఁలేక మిగులఁ - బొలుపతియంతన్. 84

ఆ. నిజగళస్థమైన - నేసళంబుఁదలంచి। మరలభృతి వహించి - మగువసఖుల
డాయఁజీరిపలికె - మాయకత్తెలుమీరు। నన్ను మోసగింప - న్యాయమగునె? 85

చ. కలయని గాలియంచుఁ బలు - కందగునే? యిది, రాత్రివాఁడునా
కెలనశయించియున్నపుడు - గెంటనికూరిమి వానిహారమున్
గళమున నేఁగరించితిని - గంటిరె? నాదగురత్నహారమున్
వెలయఁగవాని కంఠమున - వేసితిఁ; గూరుకువచ్చెనంతలోన్. 86

మ. ఇదియున్ స్వప్నములో లభించెనొ నిజం - బేయానొ యోజింపఁగా
మదికిందోఁపదె? మీరెఱుంగకతఁడే - మాడ్కిన్నునం జేరెనో
నిదురం జెందినవేళ నెందుజనెనో - నిక్కంబుగాఁదెల్పుఁడీ
సుదతీరత్నములార! యిట్లదయతన్ - ద్రుక్కింపఁగా నేటికిన్. 87

చ. సరగున నేవరించిన ర-సాధరపుత్త్రి సమాంగుఁదెచ్చినా
సరసను జేర్పరమ్మ, మిము - సన్నుతిఁజేసి బహూకరించెదన్;
బరవశబుద్ధినైతిని గృ - పారహితుండగు మీనకేతనుం
డరమరమానినన్నుఁగుసు - మాంబకసంహతిచేనలంచెడిన్. 88

క. అనియిట్లు సైరపఁజాలక। వనటమెయిన్ వేఁడుచున్న - వనితవెతన్ గ
న్గొనివెల్ల బోయి చంద్రిక। యనుమానము మదినిఁగదుర - నపుడిట్లనియెన్. 89

చ. చిలుకలకొల్కి! నీవిపుడు - చెప్పినచొప్పు దలంచిమాడఁగాఁ
గలయనిచెప్పఁగా తగదు; - కంటిమినీ మెడనుండుహారమున్
గలవిధమెట్టిదోఁ దెలియఁ-గాఁబడదీశ్వరుఁడే యెఱుంగుఁబో
తెలియఁగలేరు దక్కొరులు; - దీనిని మేము వచింపనేర్తుమే? 90

క. కలయైనఁగాలిసోఁకినఁ। దలఁపున విభ్రమమెసంగఁ - దగుఁగానిమహో
జ్జ్వలరత్నహారమెవ్విధిఁ। గలుగున్? గలగాదు నిజమె - కావలయుఁజువీ, 91

క. ఎన్నఁడును విననివింతను । విన్నారము నేఁడు మేము - వెలఁదిరో! నీచేఁ;
గన్నారమెుకనిదర్శన । మిన్నియు నెట్లొదవెనొక్కొ - యేమాయంబో. 92

క. ఇంతటిలో నబ్బురముగ । నింతటి చిత్రంబుపొసఁగె - నేమనవచ్చున్
సుంతైన నమ్మరీవృ । త్తాంతమ్మును నెవరువిన్న - నంబుజవదనా. 93

క. ఎన్నఁడునుగల్లలాడక । యున్నది యున్నట్లుపలుకు - చుండుదు, మిఁకనీ
కన్నను గలరే యాప్తులు । కన్నెరో! మేమెఱిఁగిదాఁపఁ - గాఁగలమటవే. 94

ఆ. అనినవారిమాట - లాదరింపకఁదన । వలపుకానిమీఁద - వాంఛమీఱ
భోగసక్తిమాని - పొలఁతితానదె మెుదల్ । పెంపుఁదక్కి పరిత - పింపదొడఁగె. 95

చ. పలుకదు కామినీమణులు - పల్కుఁ బెంగటఁజేరి వేఁడినన్
నిలిచినచోట నిల్వదు గు - ణింపదు నూతనకీర, మెచ్చరి
న్నిలువదు చేరదన్యులను - బెంచినముద్దుల చిన్నిచిల్కకుం
జెలువచెలంగిపద్యమును - జెప్పదు త్రిప్పగులోనిభావమున్. 96

ఉ. కదుపదు పత్రహస్తమునఁ - గోమలివేణి ఘటింప, దింపుగా
ముదుపదు పూవుపుత్తులను - భూషణముల్ధరియింపఁ జెప్పడున్
విడువదుమోజనన్ జెలుల - వేడినదమ్మ నియామటలాడ గా;
నడుపదుకోరికన్ వగఁగ - నుఁగొను నూఱటఁబెందదాత్మలోన్. 97

క. జలకంబాడదు మేలగు । వలువను ధరియింప దబ్జ - వదనముఖమునం
దిలకముదిద్దదు ముకురము । గిలకింపదు కజ్జలమును - దీర్పదుకనులన్. 98

క. మగువలఁగనినగు వలుగున్ । దిగులొందును వెగటుఁజెందు - దెగడుహసించున్
వగచును సోలున్ వెలవెల । నగువిభ్రాంతిస్వహించి - యలయుఁగలంగున్. 99

సీ. శ్రుతిఁగూర్చివీణియ - నతివయందిచ్చిన - నదియేలనిపుడంచు - నవలయుంచుఁ
బరిహాసముగఁ జెలు - లపలుకరించినఁ జాలు - నేమిమాటలటంచు - నీసడించు
వెలఁదిపెంచినముద్దు - చిలుకపై వ్రాలిన - విసుకునదవ్వగా - విసరివేయు
వేళకుభుజియింప - వేగరమ్మనిబిల్వ - వెగటుగాఁగనిమాఱు - మెుగమువెట్టు

ఆ. తలఁపులోననేమెు - తలపోసితలయూఁచుఁ । గనులనీరునించుఁ గలతనొందు
దిక్కులరయునట్టె - చెక్కిటఁజెయినేర్చు । మదివిరాళిమించి - మందగమన. 100

సీ. చేడెయొక్కతె నెరుల్ - చిక్కుడలించిక్రీ - ల్జడసంఘటింపనొ - చ్చంబువలుకు
బోటియొక్కతె మంచి - పూవులుదెచ్చిన - నిపుడొల్లనవియని - యెడసిపోవుఁ
జానయొక్కతె మేనఁ - జందనంబునలంద - వచ్చినకోపించి - వాదులాడు
కాంతయొక్కతెరత్న - ఖచితభూషలనిడ - ముదుకసొమ్ములటంచు మోముద్రిప్పు

తే.గీ. కళవళపడలించు బెదరించుచుం - గామినులను | దిట్టు పెనురట్టుఁ బెట్టుఁ గ్రో-ధించు మోహ
భరము పైకొనఁగాఁ దన - తరముగాక | పంచశరశరపంచక - ప్రహతిఁ దూలు. 101

వ. ఇవ్విధంబున నవ్విరిబోఁడి పువ్వువిలుతుని నునిశితంబులగు నలరుటమ్ములకుఁ గురియై యారా
టంబుఁ జెంది పరితపింపుచుండ నయ్యవసరంబున. 102

క. కనిచంద్రికాది యువతులు | కనుఁగొలఁకుల శోకబాష్ప - కణములు తొరఁగన్
బనిదోఁపక కడుఁ దత్తర | మున నింకెట్లనుచు భీతిఁ - బొందికడువడిన్. 103

క. నెమ్మనమునకివ్విధి | నమ్మలికం జేల ? జేల ! - యోజింపఁగ నేఁ
డెమ్మయినో దుష్టపిశా | చమ్మనిసన్ సోఁకియుండు - చందముతోచెన్. 104

ఉ. దానికితంబునందొదవెఁ - దాపము, చిత్తవికారమేర్పడెన్
బూనికనద్దియే యటులఁ - బూరుషునింబలె దోఁచెనీకు గాం
తా ! నిజమింతయున్ వయసు - దానవుగావున నిన్ను సోఁకెనే
మోనదురేయి; నిట్లువిన-మో కనమెక్కొ పిశాచచేష్టలన్. 105

క. వినుమదియే యొకవారం | బునఁ గైకొనివచ్చి కంఠ-మునఁ దాఁ దగిలిం
చెనుగాఁ బోలును కాదన | మన మేడకు నెవఁడువచ్చు - మగువరొ చెపుమా? 106

చ. అదితెలియంగలేక మన - మందఱమున్ భ్రమమొందితోఁచిన
ట్లదియొదలంచి నారమిది-యేనిజమేటికిశంక యింకనీ
మదివెఱఁగందకమ్మ తగు - మార్గము యోజనఁ జేసితైన, ని
య్యదిచని తేనికిం దెలిపి - దైనను మాన్పెదమీవికారమున్. 107

వ. అనిపలికిన చెలులపలుకులు సెవ్రలకుములుకులపగిదిఁ దోఁచిన నాదరింపక యాచెలువ
వారిమాటలఁ బెడచెవినిడి తనమనోహరునిపయిఁ దగిలినమనంబు మరల్పఁజాలక మించిన
విరాళినతనిం దలంచి యిట్లనియె. 108

ఉ. ఏవగఁ దాళియుండు నిఁక - నెవ్వరునావెతమాన్పువారు నే
నేవిధిఁ గాంతు నాప్రియుని - నెన్నఁడు నామది శాంతిఁ బొందు హా !
దైవమ ! దిక్కునీవ పరి-తాపముఁ బాపి సముద్ధరింపు మె
ట్లీవిరహాబ్ధినీఁదఁగల - నెట్లుతరింతును తోఁచదక్కటా ! 109

క. ఇరుపురము నేకశయ్యన్ | బరుండియున్నపుడ దేమి - పాపమొచెడు ని
ద్దురబోసఁగి మేను మఱచితి | వెరఁగది; గాకున్నఁ బోవ - విడుతునె వానిన్. 110

వ. అని తనకుఁదాన మాటలాడుకొనుచు, కలంగినతలఁపు నిలుపుకొనఁజాలక యావరా
రోహ మోహావేశంబునఁ జిత్తప్రియుని స్మరణంబు దక్క దక్కిన విషయంబులఁ బ్రియంబు
విడిచి విరక్తివహించి యప్పుడు. 111

సీ. జలతారుపేటంచు - చలువచేలము విచ్చి - చినిఁగినమలినంపుఁ-జీరఁగట్టి
సొరుగల్గినకుతి - నీలైకవిడఁదీసి - వికృతంపుముదుకకం - చుకముదొడిగి
దిద్దినమృగమద - తిలకంబుఁదుడిచివే - పచ్చకప్పురమును - బట్టువెట్టి
తలధరించినపుష్ప - ములనూడ్చివెడవల్లి - నిడుకురులేగటుగా - ముడిసుటించి

గీ. తోడవ్రులాకకొన్ని విడఁజేసి - విడెమునుమిసి । పజ్జఁగలయాటవస్తువు-ల్పాఱవైచి
కలపమునునీటఁగడిగి యం-గ్గలపుఁదమిని । బట్టుజిలుఁగంచు తెరచాటు - పాన్పుఁజేరి. 112

ఆ. తరుణిచిత్త హరునిఁ - దలఁచిదలంచియో । స్వర్గఁదరంబుగాని - బాళిసలయ
టూసియకటీకాంత - లత్తిజీరైతోఁప । చారుముల నొసప్పు - సాగెపుడు. 113

సీ. కమఁజల్లనైయుండు - గంధంబుఁబూసిన - పెటికిపెళ్లలుగాఁగ - జేటువెత్తె
పల్లవంబులుదెచ్చి - పాన్పుగావించిన - తోపనేవేఁడిచే - వాడిపోయె
పన్నీరుఁగొనిమేని - పైఁజిల్కరించిన - ఘంఘుమని నెగ - లెగయఁదొడఁగె
విరులవీవనలచే - విసరినముండటి - యంపకన్నుతాప - మతిశయించె

గీ. మున్నెపవ్రాక్షికపోటము - నున్నపాల్యె । సాంప్రదీంజెఁగనుంగవఁ - గెంపువోచెఁ
జిడిముడియొసంగె మేనఁదె - జైమటవొడమె । రమణికావేళ మదనజ్వ-రంబుకతన. 114

క. అదిగనిచెలులు భయంబున । నిదియేమి విచిత్రమనుచు - నెంచఁగనప్పుడా
మదవతియార్పులఁ నిగుడఁగ । మదినింద్రియయఁ దలఁచివిభ్ర-మంబునదురఁగన్. 115

ఉ. రా! యనుఁబల్కవేమి పగ-రా! యను, నోసుకుమార! సైఁపలే
రా! యను, నెందుడాఁగితివి-రా! యను, నీహృదయంబు నెన్నఁగా
రా యను, నన్ను నేలుకొన-రా! యను, నావెతఁబాపకుండుటమే
రా! యను, నమ్మియుంటిఁగద-రా! యను, నాథ! మనోహరా! యనున్. 116

ఉ. హా! యను, నేమిచింతయహా-హా! యను, నన్నలయించ మేల? మే
లా! యను, మోసపోయితిబ-లా! యను, మారునిబారిఁద్రోయనా
నా! యను, నన్నలంచనద-నా! యను, నోర్వఁగఁజాలరామరా
మా! యను, నీకుఁదక్కితి నసు-మా! యను, నక్కట! దైవమా యనున్. 117

వ. ఇట్లుకాంతామణి విభ్రమంపు బలుకులువలుకుచు విరహవేదనంబరాయత్తచిత్తయై యుత్తలపడుచున్నఁగని తత్తఱపాటుగదుర చెలులావృత్తాంతంబు సత్వరంబు జని భూపాలున కుఁదెలుపుట కర్తవ్యంబని తలంచియు, నది యన్యపురుషసంబంధజనితంబగు మనః క్లేశంబగుటఁ బ్రియట్టిదివిని నప్పుడది తమయజాగ్రత్తవలనఁబుట్టిన నేరమనియెంచి యతండు కోపంబువహించెనేని యొప్పమిగలుగుట తప్పదనుశంక దమలోముప్పిరిఁగొనఁ జెప్ప నోడి యింకనదమవలననైనపట్టుఁ బరితాపనివారణోపాయంబునఱయుట్ల చేయంబనియు,

నప్పటికిని జెప్పకుండకున్న రాజునకుం జెప్పదమనియు, నటుమీఁద దైవసంకల్పప్రకారం బుగా యెట్లుజరుగవలసియుండినన్నట్లుజరుగఁగలదనియు నిశ్చయించి వారావిషయంబు బయల్పఱపక పలువిధంబులనుపచారంబులు గావించుచుండ కొలఁదిదివసంబులు గడచుటయును. 118

వసంతఋతువర్ణన.

ఉ. అంతవనాంతకాంతికళి-తాంతవనాంతరకాంతసంతతి
ప్రాంతనితాంత సౌరభల-తాంతరజః పటలీనిరంతరా
క్రాంతదిశాంత, మక్షయజ-గత్ప్రియశాంతము, పాంథవర్గవి
భ్రాంత, మనంగసైన్యబల-వంతము పొల్చెవసంతమింపుగన్. 119

క. కొమ్మలకున్ బల్లవరా । గమ్మొదవెన్ ద్విజవిపతికిఁ - గౌతుకమెసఁగెన్
తుమ్మెదలఝంకృతికిఁదల । చిమ్మడరెనుపాంథులకుఁ గ-దెరెవిరితావుల్. 120

వ. మఱియు నవ్వసంతసమయంబు, మలయసమీరపరంపరాసమాగమ నిమిత్తసముద్ధూత కదళీకర్పూరపరాగపటలపరిచ్ఛాదితవ్యోమభాగంబును, భానురవిలాసావాసితకేసరకుసుమమధూళీధూసరితదిగంతరంబును, బాలరసాలారుణకిసాలయఖాదనకాతూహలకలితకలకంఠజాలకోలాహలంబును, ననంగరాజాంగీకృతభృంగీగణసంగీతనాదశ్రవణవివశాంతరంగ భుజంగపుంగవసముదయంబును, కీరశారికానఖముఖక్షతపరిపక్వఫలవిగళితమ్మధుర రసబిందుసందోహపతనపంకిలతరుగణపరిసరప్రదేశంబును నైవిలసిల్లె నాసమయంబున. 121

ఉ. ఓరిమిలేకచాలవెత-నొందు నృపాత్మజఁజూచి నెచ్చెలుల్
కూరిమిజాలియున్మిగులఁ - గోమలితాపముఁ బాయులాగునన్
వ్వారఁగనెంచి వేవవి-హారము సేయుట లగ్గటంచులోఁ
గోరికలూరనేగిరిని - గూఢపథంబున వారలందఱున్. 122

క. తామరసనయనలతనుని । దీమంబుల పగిదిఁగావు - దేవతలగతిన్
భూమీశునుత నుదోడ్కొని । సోమరినడలెనయవనముఁ -జొచ్చెడివేళన్. 123

ఉ. వారలగారవించికొని - వచ్చుటకామని పేరిరత్నగ
ర్భారమణుండు మున్నె దురఁ-బంపినయట్టి భటుండువోలె శృం
గారవనాంతరప్రసవ - గంధఘుమంఘుమితానుకూలవి
స్ఫారమనోజ్ఞమారుతము - చాలఁబయిన్ బొలసెన్ బ్రియంబుగన్. 124

క. అనుతపరిమళయుతశ్రీ । తానిలమంద ప్రచార-హారితఁబోగడం
గానేరకఁ బోగడుచువా । రానందము మీఱఁజనిరి వ - నాంతరసీమన్. 125

క. విహరింపఁదొడఁగి రామని । మహిమఁ గని మెచ్చి నిరుపమానప్రమదా
వహమివ్వనమనితమకున్ । సహజంబగు కులుకునడల - సౌరొదవంగన్. 126

వ. అప్పుడావనంబు నవీనవిలాసభాసురంబై, నూతనకాంతాసమాగంబునుంబోలె, సరాగ సల్లలితపల్లవోల్లాసభరితంబును, సరోవరంబునుంబోలె, కలకంఠప్లవంగసారంగ జీవనాధారంబును, కైలాసంబునుంబోలె, కుమారీనీలకంఠపినాయకకేతకభరద్వాజనారదాది సంయుతంబును, నింద్రసదనంబునుంబోలె, రంభానుమంజరీ కుందహేమాభిరామంబును; సుజనసదనంబునుంబోలె, నతులితమధుర సరసఫలప్రదార్థంబును, వేశ్యాగృహంబునుంబోలె, బహువిధకుసుమసుగంధ బంధురమనోజ్ఞాలంకార సహితంబును, సుకవికావ్యంబునుంబోలె, ప్రవిమలశబ్దలక్షణప్రసిద్ధంబును, నై యొప్పుచున్నంగని వనితామణులు స్వేచ్ఛావిహారంబునకుంగడంగి రట్టియెడ. 127

సీ. బోటియొక్కతె వేఁడ్కఁ - బూవ్రాలుకోసిన - నతివయొక్కతె వాని - నపహరించె
భామయొక్కతె కోసి - బంతులుగూర్చిన - నింతియొక్కతె కొని - యెగురవైచె
కాంతయొక్కతె లీల - గానంబొనర్చిన - నరతియొక్కతె దాని-నపహసించె
చానయొక్కతె యంచ - నడలఁ జరించిన - మగువయొక్కతె వాని - నగిచితోలఁగె

గీ. మందయాన యొకర్తు సంపెంగ డికోయఁ । జేడెఁగియొకతె మల్లె నిలిగింప - నిడినగించెఁ
బూవుటీగంబులో నొక్క-పొలఁతి డాఁగ । వెదకి కనిపట్టె నందొక్క - విద్రుమోష్ఠి. 128

సీ. ఈసత్ప్రసూనంబు - లేకదా వాఁడియౌ - శంబరాంతకునిఘో - రాంబకంబు
లీపల్లవంబుల - నేకదా భక్షించి - గర్వంబునొందుపి - కవ్రజంబు
లీసుగంధానిల - మేకదా కామిని - తతికిసంతాపంబుఁ - దనరఁజేయు
నీసరోజాతంబు - లేకదా మత్తభృం - గావళులకుఁగేళి - కాలయములు

గీ. ఇచటిపూఁదేనె వాకల - కిరుగెలఁకుల । పాదపచ్ఛాయలే కదా - బర్హితతికి
కౌతుకప్రదనాట్యరంగ-స్థలములు । వర్ణనాతీతమీవన - వైభవంబు. 129

సీ. రమణీయసుమనోవి - రాజితంబీలత - యామోదసంపద - నలరుటరుదె
మధురఫలావాప్తి - మసఁగెనీశాఖలు - వేడ్కఁజిల్కలువిబ్బి - వీఁగుటరుదె
విరితేనెవర్షంబు - కురియునీపొదరింట - ముదముమీఱఁగనళుల్ - మూఁగుటరుదె
కర్పూరపరిమళా - కరములీకదళులు - పొలివోనివిఖ్యాతిఁ - బొదలుటరుదె

గీ. ప్రవిమలాంభోజ నికరవి-రాజమాన । మీసరోవరమింపెస-యించుటరుదె
యీవనశ్రీమనోజ్ఞత్వ-మెఱిఁగిపలుక । మాధవుండొక్కరుఁడె నేర్చు-మనకుఁదరమె! 130

ఆ. అనుచుఁ బలుకుకొనుచు - వనితలవ్వనమున । విరుల పొదల వాక-దరులతరుల
నీడలందుఁజాల - వేడుకఁజరియించు । చున్నయవసరమున - వన్నెఁదలఁగి. 131

క. రాజాత్మజ తానాక్రమ । హీజము కడ నిలిచి మదిని - హెచ్చిన చింతన్
దాజవకమండగర్గోని । రాజానన యొకతె సామ-రస్యంబొప్పన్. 132

క. ఇందుండు శైలరమ్మట । కుందరలుదమనుచుఁ బోడు-కొనిచని వనమం
దందందుఁ గలవిశేషము । లందెలుపుట కపుడు దాఁద-లచియిట్లనియెన్. 133

సీ. అబ్జాకరముఁ జేర - నరుగకే కోమలి ! - మోము దామరసాళు - లుమ్మ సరునేమొ
కిసలయంబులఁ ద్రుంపఁ - గేల్సాపకే లేమ! - కోకిలయలరంచుఁ - గొఱుకునేమొ
హృద్యబింబఫలంబు - లీక్షింపకే చెలి ! - మొఱకుకీరము మోవిఁ - గఱచునేమొ
చనువోయిఁ బయ్యెద - సవరింపవే బేల ! - కలికి జక్క్రవలట్టె - కదియునేమొ
గీ. మెల్ల నడుగుల నిడగదే - మీననేత్ర ! । యందియల చప్పుడైన రా-యంచపిండు
వెంటఁబడునేమొ ననుఁ బాసి-యొంటి నపుడు । బోవకే బాల ! యేచెట్టు-పాసఁగునేమొ.

ఉ. పువ్వులనెల్ల గోసిరని - బోటుల పైఁ గనలొందకమ్మ! నీ
కివ్వనమందు మంచి విరు - లింక లభింపవె? వాంఛయున్న చో
నవ్వఁగరాదొ గానమునొ-నర్పఁగరాదొకొ యెంటరాదొయీ
మవ్వపుఁ బొన్న మొగలియు - మావియు వేసనలొత్తు నట్లుగన్ ? 135

చ. పొలఁతిరొ! చూడుమీ లతల - పొంకము, నీ పెనుకప్పు రంపుది
న్నెల చెలువంబు, నీ తరుల - నిగ్గును, నీ పొదరిండ్లయంద, మీ
యలరుల బాగు, నీచిగురు-టాకుల రంగు పసందుఁ, దేనెవా
కలవడిఁ, జూడ నెంతయును - గన్నులపండువు సేయునిచ్చటన్. 136

క. మునుచెలువపుఁ గొమ్మలతోఁ । బెనఁగిన మాధవవిలాస - విభవముఁ గంటే?
మునుచెలువపుఁ గొమ్మలతోఁ । బెనఁగిన మాధవవిలాస - విభవము నోఁచున్. 137

చ. హరికమలాఖగేశ్వర శు-కార్జున నీలగళాబ్జచక్రభా
ను ముని నాగరంభలను-జూచితె? విష్ణుపురంబు నాఁదగున్.
హరికమలాఖగేశ్వర శు-కార్జున నీలగళాబ్జచక్రభా
సురముని నాగరంభలకుఁ - జోటగుటన్ వన మబ్జలోచనా! 138

గీ. ప్రోదిఁ బన్నీటి సెలయేటి - పొంతనుండు । కోరకాన్వితమగు పొన్న-గున్నఁ గంటె?
మెఱయు వనలక్ష్మి ముత్యాల-మేడ యనఁగ । నంగజుని కొల్వుకూటంబ-నంగనొప్పు.

గీ. కోమరుదీపించు పన్నీటి - కొలనుదరిని । వెలయు పొదరింటి చెంగట - నిలిచియున్న
యంచగమిదండు వెడలెడి-పంచశరుని । వెలిగుడారపు మడుపుల-ట్లలరుఁ గనుము. 140

క. వనితరో! యదె పద్మశ్రీం । తిని గేదఁగియందుఁ జొచ్చి - తేఁటి పరాగం
బునఁ జూపు చెడి యలయుటను । గనుమీ; మత్తులకు సుఖము-గలుగుటయున్నే? 141

గీ. ఇందుముఖి! తిలకింపుమా - యిట ననంగ । విజయహేతు సహకార - కుజముపైనిఁ
దేఁటిగములు, వసంతమాం-త్రికుఁడుమాఱి । యందునే కేళ్లు పండించె-ననఁగమూఁగె.

ఉ. ఈవికజాజి పుష్పలత-లిష్టవసంతపిఁగీవతోఁ బెనిం
పావహిలంచెనంచు టక్ - యంగనఁ జూపెక మింతిరో! ద్విరే
ఫావళిమూఁగి గర్వమున - నక్షిసుమంబుల సారస్వమ్ముఁ
బోవఁగఁజేయునంచుఁ గి - పోయిమకుబంగునుజొచ్చెనే మెఱో. 143

గీ. విరహిణులమాఁదఁజేచెడి - వేళఁగొనెడి । కంజకుటుంచులకత్తుల - దొంతులనఁగ
నుంత మొఁకవిచ్చిబంగారు - కాంతిమించి । పరుఁగనుపట్టు గేదంగి-విరులుగనుము. 144

సీ. సితపద్మనికరా - జితసరోవములఁ - విహరించుకలహంస - వితతిఁజూడు.
ప్రావృకుత్తులమాఁగి-పాడలు తేనియఁద్రోలి-కొనచేయుకొందమతు - మ్మెదలఁజూడు.
మటునిటుఁబొదలచెం - గటుగంతులిడుచుండు-కొమరైనమృగశాబ-కములఁజూడు.
పరిపక్వమధుర స - ఫలవర్గముల మెక్కి - వెలయఁబల్కెడిశుకం - బులనుజూడు.

గీ. సొంపుమీఱంగఁ జిలుగా లి- సోఁకిరాలి । నట్టిపుష్పాడివిన్నెల - వారువుఁజూడు.
మల్లెచెంగల్వ కొలనికి - నవలిదరిని । దనరఁబూచిన పున్నాగ-తరువుఁజూడు. 145

మ. కొమరారంగ రసాలమండపమున-న్గొల్వున్న వారంతభూ
రమణుల్ గొల్చెడి గాయకాలిపరివా-రంబోయనన్ దుమ్మెదల్
రమణన్ గానమొనర్చె, నా దెశిఖి, కీ-రంబుల్ప్రశంసానులా
పములంబల్కె, బరాబరుల్ పలికె తే-వన్ శాకికల్ జూచితే? 146

శా. ఎంతే వేడుకమీఱ రాజసుతనేఁ - డేతెంచె మర్యాదఁగా
వింతున్భక్తినటించు నెంచి వెసఁ - స్నేహించి నీకై నికుం
జాంతరాగ్భముసన్ వనేంద్రలతాం - తాలంకృతిం జేసితా
వింతో పుష్పాడి గద్దె వెట్టెఁ; గనుమా-విన్నాణముల్ భామినీ! 147

ఆ. అనియనేకగతుల - నతులవనాంతర । వైభవంబుఁగాంచి - వర్ణనంబు
సలిపి తెలిపి కొంత - సైరణఁబొసఁగించి । లలనరాజసుతను - చెలులఁజేర్చె. 148

క. అట్టియెడవారు తమలోఁ । దొట్టిన మోదమున ముదరు - తుమ్మెదగమిఁబోఁ
దట్టుచుమిట్టుచు నెట్టుచు । తెట్టువగాఁగూడి యచటఁ - దిరిగెదు వేళన్. 149

రగడ

కొమ్మకొమ్మను వంపకేలతి - కూనకూనము మీఁదికల్లెను
నిమ్మనిమ్మని రాక్షివీఁడదు - నీడనీడనె యునిచెమల్లెను
తావితావిది నిల్లమిటకొం - తా! వితావితఁదిరుగనేటికి

మావిమావిడి గున్నలెక్కఁకు - మానుమా! నుడివితినిమాటికిఁ
బోఁడఁబోఁగడఁగ వచ్చినీవటు - పోకపోఁకలలోననుంటివి
పగటుపగటుచు వచ్చెశిఖియదె-పట్టు పట్టుము వేడ్కఁగొంటివి
పొదలుపొదలురువడినిఁజొచ్చిక - పోతపోతము సొంపుఁజూడుము
కదియకదియఁచ్చెలువ కీరము - గానఁగానవదేమొ వీడుము
కప్పుఁగప్పుర పొందుమారము - కదలుకదలఁగఁజేరినిలువకు
గుప్పగుప్పున పుప్పొడమా - గోరగోరట నెక్కఁబిలువకు
దాఁగెఁదాగెడ వీడియాచెలి - దానిదానిమ్మలనుసంచకు
వీఁగవీగరు పంపునెమ్మలు - వీటివీటికిఁ దెమ్మలంచకు
తేఁటుఁదేఁటువనెక్కె మదిభీ - తిలకతిలకము వీడియంగన
మాఁకుమాఁకునఁ జుట్టితిమినే - మరలమరలను వెూటంగన
కదుపుకదుపుగఁగలుగునళులిటఁ - గలికి! కలికిమ్మృగంబుఁజూతము
పదనుపదదర్పకునిపాటలు - పాడి పాడిగఁబూజసేతము. 150

క. రావేకోమలి నీవిటు। రావేకలహంసగమన - రావేతరుణీ!
రావేయని వారొండొరు। లావనమునఁ జీరికొనుచు - నందరుగుమిర్యై. 151

సీ. ఒకచోటమధురమా - పికకూజితంబును, నొకచోటనింపైన - శుకరవంబు
నొకచోటశారికా - నికరనిస్వనమును, నొకచోట నెమళుల - యొక్కనినద
మొకచోటరోలంబ - నికురంబఝుంకృతి, యొకచోటసారస - ప్రకరశబ్ద
మొకచోటరాజహం - సికలక్రేంకారంబు, నొకచోటచక్రవా - కికలయులివు
గీ. లలరనలరులతావులు - గలయఁబర్వఁ। బర్వమైకన్నులకుఁదోఁచు-ప్రవిమలస్థ
లములజొంపగుపూవుటే-రములగుములఁ। జేరిచెలరేఁగి కోరిన - తీరుగాఁగ. 152

క. ఆడుచుఁబాడుచునుద్దిని। వీడుచు వెసఁగూడుకొనుచు - వేమఱుమరుఁగొం
డాడుచుఁ బోఁడిమిఁదమలో। వేడుకనిండారఁదిరిగి - వేసరియంతన్. 153

గీ. కోరినవమల్లికాకుంద - పారిజాత। జాతిపున్నాగ చంపక - సరళవకుళ
పాటలములందె యొక్రొత్త - నీటుదనర। విరులుగోసిరిచెలువుగాఁసరులఁగూర్ప. 154

క. వారవలనవలఁగలచె। ల్వారుసరోవరముఁజేర - సరిగిమహోత్సా
హోరూఢులగుచునచ్చట। వారిక్రీడానుకూల - వసనాన్వితలై. 155

వ. ప్రహదంబుఁబ్రవేశించిరాసమయంబునఁదత్సరోవరంబుకరంబువినోదాకరంబై, నిరంతరా
నిమిషసంతానవాసంబగుటంజేసినాకపురంబును, ననంతశంఖచక్రపద్మాన్వితంబగుట
వలనవైకుంఠంబును, కలకంఠప్లవంగఫాఠంగ జీవనంబగుటఁబట్టి కాననంబును, విలసిత

కువలయానందంబగు కతంబున నుత్తమకావ్యంబును, బాలతరంగవిభ్రాజితంబగుటచేత కృష్ణలీలాకథనంబును, బరగించుచున్నఁగని సంతసముమీఱ యొక్కవనబోణి రాజపుత్త్రికం జూచి యిట్లనియె. 156

సీ. శైవాలకేశయు - శకులలోచనయును - హల్లకపాణియు - నబ్జముఖియుఁ
గంబుకంధరయును - కలహంసగమనయుఁ - జక్రస్తనియునుగిం - జల్కరదయు
బిసబాహుయుగళయు - వీచికావళీసమ - న్వితయుమధుకర - నికరదృశయు
గంభీరనాభయు - ఘనపులినశ్రోణి - యునుశాంతరసపూర్ణ - యునువిమలయు

గీ. నైనయానవతివోలె - హ్రదముపొల్చు! చున్నదనిపనుఁగొంటివే - వన్నెలాడి!
యన్నిలక్షణములుఁగలదు - సమయకతన - వర్ణనాతీతమగుసిరి - వైభవము. 157

క. ఒకచక్రవాకియదిగో | యకుఁగానక వెదకుచుఁజల - జాంతరవిదిత
స్వకబింబముపతియనిచెం | తకుఁజనఁగానోసఁగిటఁ - దాఁబడిశేచెన్. 158

గీ. పరఁగవికసించియున్నట్టి - పంకజాత | మందుఁజేటులువాఁగియు - న్నట్టివిధము
నరయ జలదేవతాకిమ - లాస్యవిలసి | తాలకప్రకరముపోలె - నమరుఁగంటె. 159

చ. ఉడుఁగకనేకచక్రవిభ - వోన్నతి మాన్పుచుదానసద్మలిన్
విడువకవేచియుండి తన - వీక్షణఁగనుంగొని యంతనంతనే
యడలు వహించి వేయనిమి - షావళిపర్వెడుజంతుకోటిఁజ
క్కడఁగఁబిభుజించుచుండెడు బకానువర్తన మారు! జూచితే? 160

మ. ఒకఁడాత్మన్ దనసద్మపత్నిరతియం - దుత్సాహమున్ వీడిబో
యకఁదావేఱొకపద్మినీ మహితసా - ఖ్యానందుఁడైనట్టినా
యకునింగానకఁ జాలరోసికుముద - వ్యాసంగయైయున్న యిం
తికిసామ్యంబుగ నొక్కతేఁటియదె వ - ర్తించున్ విలోకించితే? 161

క. అనివర్ణించుచు మెచ్చుచు | వనజాకరమందుఁ జొచ్చి - వారందఱునో
లినిపొండొరులు కరంబుల | ననుపొందఁగఁగూర్చి మునుఁగు - లాడెడివేళన్. 162

ఉ. చేడెయొకర్తువేడ్కసర - సీరుహముంగొని యొక్కలేమపైఁ
గోడిగమాడుచున్ విసరి - కొట్టినఁదప్పఁగ మున్గిలేచియా
ప్రోడతటాలునన్ సలిల - ముం బయిఁజల్లెను తక్కుకామిను
ల్వేడకువీడకింతినని - వేమరుకేకిసఁగొట్టినవ్వఁగన్. 163

క. చెలువుగ జలములలోనొక | కలకంఠర చెలఁగియాడెఁగనిదానిసఖుల్
చెలువా! కుంభద్వయముం | గలవారీదుటయదేమి - కష్టంబనఁగన్. 164

గీ. వారిలోనొక్క చంద్రాస్య - వారిలోన । మునిఁగినంతనె చెంగటి - వనితదాని
నిడుదకురులంచు శైవల - మొడిసితిగిచె । నంతలో లేచి యాకాంత - యపహసించె. 165

చ. నెలఁతలు రెండుబంతులుగ - నిల్చి తొలంగఁ గల్లోలకల్లపై
సలిలములట్టె చల్లుకొన - సారసపత్త్రములందుతజ్జలం
బులుపడి పాల్చెభూవిభుని - పుత్త్రికిఁ బచ్చనిపల్లెరంబులన్
వెలయఁగ వారిదేవతలు - పెట్టినముత్తెపుకాన్కయో యనన్. 166

వ. ఇవ్విధంబున జలక్రీడఁ గావించి తృప్తివహించి సరోవరంబు వెలువడి ప్రవిమలవస్త్రాభర
ణంబులుధరియించి స్రక్చందనాదులనలంకరించుకొని యాసమయంబున. 167

క. సత్కీర్తినెసరాజకు । మారికిఁ గలచింత తొలఁగి - మదినెమ్మదిగా
మారునిఁ దగఁ బూజింతము । మారామను గావుమనుచు - మనమిటభక్తిన్. 168

మ. అనియాబోటులు నీటుమీఱఁ జనిర - మ్యంబైన పూఁదోటయం
దునిరూఢిందగు తేనెవాకదటజా - దుల్ బ్రాకిలేమర్వపుం
గొనలన్ సోకినతావి తెమ్మెరలుఘుం - ఘుమ్మంచు వీతెంచుచ
ల్లనిదట్టంపు నికుంజమధ్యమునను - ల్లాసంబు నిండారఁగన్. 169

క. వావిరిఁ బుష్పాడివేదికఁ । గావించి సరోజశరునిఁ - గడుభక్తినిదా
మావేదికపైనిల్పియ । థావిధిఁ బూజావిశేష - తత్పరలగుచున్. 170

గీ. ధ్యానమొనరించి గంధపు - ష్పాక్షతాంబ । రాభరణములచేఁ దగు - నట్టిరీతి
గానలంకృతుఁ జేసి సం - కల్పసిద్ధి । మాకుసమకూర్పుమనుచుస - మ్మదమెలర్ప. 171

క. సమ్మతిఁ గంకేళికుసు । మమ్ములఁ గెందమ్ములనుగ్ర - మంబొప్పఁగఁ గుం
డమ్ముల మల్లెలఁ బలుచం । దమ్ములఁ బూజించి రపుడు - తరుణులువేడ్కన్. 172

వ. తదనంతరంబున ధూపదీపనైవేద్యతాంబూలాదులుసమర్పించి నీరాజనంబునివాళించిదండ
ప్రణామంబులాచరించికించిన్నిమీలితలోచనలైయభీష్టవరాపేక్షావిశేషసంకలితస్వాంతు
లగుచు కరకమలంబులు ముకుళించి. 173

సీ. శ్రీధరపుత్త్రాయ - శృంగారగాత్రాయ - యరవిందలోచనా - యాంగజాయ
ఇక్షుకోదండాయ - హిమధామమిత్త్రాయ - హారివిభూషణా - యాంగజాయ
సురుచిరవేషాయ - శుకరాజవాహాయ - భృంగమౌర్వీయుతా - యాంగజాయ
ప్రవిమలతేజాయ - పంచేషుహస్తాయ - యధికమోహప్రదా - యాంగజాయ

ఆ. శంబరాంతకాయ - సన్నుతచరితాయ । మత్స్యకేతనాయ - మన్మథాయ
తేనమోస్తువటంచు - చానలయ్యనరాజ । పుత్త్రిఁగూడి మ్రొక్కి - పొగడిరపుడు. 174

ఆ. అటులఁ బ్రొక్కి వారలందఱుఁ జేతులు | మోడ్చి వరుసగాఁగ - ముందునిల్చి
మరల సంస్మరించి - శరణుశరణుమార | శరణుశరణమంగ - శరణుశరణు. 175

క. మాకుఁ బ్రసన్నుఁడ వగుమీఁక | లోకస్తుత రాజతనయ - లోఁదొడరినయా
వ్యాకులముఁ దొలఁచి కావుము | నీకుం దాసులమనుచు - నిశ్చలమతులై. 176

క. శిరములను సరోజంబులు | కరసోఁక నమస్కరించి-తగ సాదులు న
త్తరుణులు మంగళగీతము | లయమునఁ బఠించిరోలి - నగణితఫణితిన్. 177

వ. ఇట్లు పుష్పగంధములు తమతమవస్తువృత్తుల కనుగుణంబులైన పదంబులఁ బ్రసాదింపుమని ప్రార్థించి, యథావిధంబున పూజనంబు నిర్వర్తించి రాసమయంబున యశోవతితత్స-ఖ్యంబులవలన సంతసయేని శాంతివహింపక వేదనివిరాశింజిక్కి మిక్కిలియడలుసంబుల వడి పడతుల్ రువంకలఁ దమకై సంపెయొసంగియు నడుగిడలేక తడఁబాటుగదుర, తమ్మి యని విభ్రమమున్మెన జమ్మని నెమ్మునమునరుతుమ్మెదతుటుమును గసటునసటు నిటుఁ జోపుచు, వికీర్ణంబులైనకుంతలంబులనఖాంచలంబులచేఁ దొలఁగఁ ద్రోసికొనుచుఁ, గలకంఠప్రముఖవిహంగంబులుకలకిలం జెలఁగికులుకుపలుకులు చెవులకుములుకులక్రియఁదోఁ చిన నులికిపడిరోసంబున నీసడించుచు, నైఁపరానితాపంబున వెలవెలంబోయి, సొమ్మ సిల్లి మెల్లన దెలివినొంది, మందగమనంబున వనంబువెలువడి పొలఁతులుపరివేష్టించి చను దేర నిజహర్మ్యంబునకుం బోవుచుండె నసమయంబున. 178

సీ. వెలయఁబూచినయట్టి - విరులనుగనుఁగొని - మరునితూపులటంచు - మదిఁదలంకుఁ
గలకంఠశుకశారి - కాస్వనులాలించి - స్మరభటార్భటులంచు - సంచలించుఁ
బూవుటీరంబులు - పొంతఁదోఁచినయవి - యతనునివేశ్మంబు - లనుచుతొలఁగుఁ
జెలువైనలేమావి - చిగురుటాకులుచూచి - యలరువిల్తునిబాకు - లంచుబెదరు

గీ. నిలుచుఁగూర్చుండుఁదలయూఁచుఁ-నలుగునవ్వు | నున్నురనితేచియటునిటు-నరకఁజూచు
నీశ్వరాయను సొలునే-పేమె తలఁచు | నడుమఁజాలకఁ దడఁబడుఁ-బడఁతిపడఁతు. 179

వ. ఇవ్విధంబునఁ బ్రయాసమించి సఖులసహాయంబున మెల్లగాఁజనుచు నతిశయించినబాళి కతంబున నప్పుడు. 180

గీ. అళులఝుంకారమునువిని - యళికియలికి | చిలుకలరవంబు నాలించి - యులికియులికి
లలితపికకూజితమునకుఁ - దలఁకితలఁకి | కలికివలరాజు విరిములు-కులకుజళికి. 181

వ. శుకపికాదులపై నలుక వహించి వానినుద్దేశించి యిట్లనియె. 182

మ. ఒనరంగా నవరత్నపంజరములం-దున్నించి రేలుంబవ
ళ్లనువౌ సత్ఫలశర్కరాదు లిడి నె - య్యంబొప్పమీజాతివా
రినిమన్నించెడి నన్నలంచెదరు - ధాత్రిన్ మెత్తురేమిమ్ము గ
ద్దనవెన్నంగొని వైచువారలను రా-తన్ వైతురే ? కీరామా ! 183

క. ఓరువఁజాలక వెతపడు । నారిగదా, యనకకలని - నాదంబులచేఁ
గారించుట గాదె మెసహా । కారములఁ జిగుళ్ళుదినిన - గర్వమె? పికమా! 184

క. సుగుణంబులుదుర్గుణములు । జగతిని సహవాసమునఁబొ - సఁగుసంగ్రిపుడె
చ్చుగు శుకపికముల చెలిమిం । దగిలెనె చెడుబుద్ధినీకుఁ - దప్పకబర్హీ! 185

మ. పటహోగ్రాగ్ని శిఖాపరంపరలనా - విర్భూతమైనట్టి దు
ష్కృతసంతాపము మించికుందుతఱిఁ జెం - తం జేరినీవారిసె
ల్లకినింగూడి మదంబు మీఱఁగడుసు - ల్లాసంబుతోనిట్లు ని
ర్భరఝుంకార వికారగాన మొనరిం - పం బాడియే? షట్పదా! 186

వ. అనితూలనాడి యాయెమ్మెలాఁడి మెల్ల మెల్లఁగాఁజను నవసరంబున. 187

చ. ఒకవకుళద్రుమూలమున - కొయ్యనఁబోయి తదీయశాఖనూ
నికఁగొనియట్టి కొంతవడి - నిస్పృహఁబోఁచిన నిల్చి; నంతలో
నికటనికుంజపుష్పచయ - నిర్గతగంధయుతానిలంబటన్
సకిపయివీఁచె మోహశిఖిఁ - జక్కఁగఁగుల్కాలిపెన్ మరుండనన్. 188

ఉ. హల్లకపాణిమీఁద నపు - డాపవనాహతిచేతనింపుగా
జల్లునరాలె నవ్వకుళ - సత్ప్రసవవ్రజమక్కటా! మరుం
డెల్లదెవచ్చె నే సెకును - మాంబకముల్ పయినంచువిభ్రమన్
దల్లడమంది మూర్ఛిలెని - తంబిని చయ్యనఁబట్టిరంగనల్. 189

గీ. పట్టియింకెట్టులమ్మ యీ - చెట్టుచెంత । కేలవచ్చితి మెట్టిదు - ష్కాలమొకొ
వ్యసనమెులుఁగని దెపుడునీ - పసరుమొగ్గ । కెంతకష్టంబు వాటిల్లె-నింతలోన. 190

క. అనిదైన్యంబును వెలియున్ । గనికరమును చింతయపరఁ - గాఁబలుకుచునే
ర్చిన యుపచారంబులఁజ । య్యనఁజేయఁగఁ గొంతవడికి - నంగన తేలెన్. 191

ఉ. అవడియయ్యో నీవనవి - హార సుఖంబిఁకఁ జాలుఁజాలునా
రా! విరహానలంబునఁగ - రంబుఁ గలంగెనుబోలతాంగియి
చ్ఛోపలవంతమించుఁ జెడు - చోటిదియుండఁగరాదు పోదమం
చావిరిబోణులప్పుడు ర - యంబున రాసుతఁగూడిపోవఁగన్. 192

క. ఇరువంకల నెచ్చెలులా । దరమునఁ జేయూఁతయొసఁగఁ - దరళాక్షిమద
ద్విరదగతి నున్నతములగు । మురువుపిఱుందులు చలింప - మోముచమర్పన్. 193

క. తాలిమిచెడిపగ మీఱఁగఁ । ఫాలార్చికఁగూర్మిచెలులా - వలుకుపిఁతో క్తుల్
చాలవెగటైన వినకొక । లీలందన మేడకరిగె - లేమవిరక్తిన్. 194

వ. ఇట్లప్పల్లవాధరయుల్లంబుతల్లడిల్ల మెల్లననిజమందిరంబుఁ జేరుటయు. 195

సూర్యాస్తమాన వర్ణనము.

ఆ. వనితపద్మినడచ - వారిజాప్తుఁడుతాను । గానతోడనుకొంత - గలుగుకతన
నడలుఁజూపలేక - యరిగెమాటునకన । నపరవార్ధిఁగ్రుంకె - నపుడుతరణి. 196

సీ. అంతసంధ్యారాగ - కాంతులుసమకూరె - నమరఁబత్తులుకులా - యములఁజేరెఁ
గలువలకధికవి - కాసంబునిండారె-నీరజాతంబుల - సౌరుమాసెఁ
జక్రవాకములకుఁ - జాలఁగావరగూరె-గృహదీపకళికల - కాంతిమీఱెఁ
దావ్రాన్నజంతుసం - తతులతాపముతీఱె-వెసఁజీకటులుగుహ - ల్వెడలఁబాఱె

గీ. జారచోరుల వెఱయుడి - బారమాఱె । మలుపుచాతకవితతులు - కలఁకఁదేఱెఁ
గాముకులమానసంబులఁ - గాంక్షలూరెఁ । బంచబాణుండు పాంథులఁ-గాంచిపేరె. 197

గీ. అంధకారాంబు పరిపూర్ణ - మైనయట్టి । వ్యోమకాసారమునఁబూచి-యొప్పుతెల్ల
గలువలనంబరమున న-క్షత్రసమితి । పాలిచెసంతటనెంతయుం-బాలుపమిఱ. 198

గీ. విరహిణీస్త్రీలు రాతిరి - వేళమరుని । బ్రేఁకుఁదీర్చుటకై వన - మునకుఁదరిలి
పరఁగఁగొనిపోవు పిండిదీ-పములనంగ । మిడుగురులు మంజరులమీఁద-మెఱయఁదొడఁగె.

చ. బలిమిఁబరాంగనామణుల - బట్టిదుష్టులుమోవి తేనియల్
దొలఁగకగ్రోలి నాఁడెడు - దోషముఁబూనిచి రాజశిక్షగా
శిలుగుపడంగనొక్క నిశి - చీకటియింటవసింపఁజేసెనా
నళితతిచిక్కెఁజేరిమధు - వానుచుఁబంకరుహోదరంబులన్. 200

ఉ. రాజిటు రాగలంచెనుచు - రాత్రిపేరిటి నేస్తకాఁడుదా
రాజిలఁజాల నెత్తయిన - రమ్యపుఁబందిరివెట్టిదానికిన్
బాజుగఁసంధ్యకారమను - నల్లనియుల్లపుఁగట్టివెండిపూ
లోజఁదగిల్చెతుట్టెనన - నుప్పర మొప్పెనుడుప్రయుక్తమై. 201

వ. అంత. 202

చంద్రోదయ వర్ణనము.

గీ. చంద్రుఁడుదయించు సమయమా-సన్నమైన । తూర్పుదిక్కునఁ బాండుర-ద్యుతిజనించి
యంతకంతకునది యపు- డతిశయించె । గర్భవతియగుయువతి ము-ఖంబువోలె. 203

మ. సిరితోఁబుట్టువు కైరవప్రియుఁడు రా-జీవారి శీతాంశుఁడీ
శ్వరుమాలింజెలువొందుపుష్పము సుధ - ద్రవ్యశ్రేణికింగూడు సా
గరసంజాతుఁడు తారకావిభుఁడు లో - కస్తుత్యుఁడబ్జుండు భా
నురలీలంబొడిచెన్ స్వకీయసితరో - చుల్దిక్కులన్బర్వఁగన్. 204

వలదురమ్మటంచుఁ - గెలఁకులఁదిలకించి । ముదితనొకని కుంజ-మునకుఁదార్చె. 87

గీ. ఇంపురెట్టింప నాపాద - రింటిలోన । నాలి తెమ్మెరసోఁకు న-రాలినట్టి
దట్టమైయున్న పుష్పాడి - పట్టుతమకు । శయ్యఁగాఁజేరి మిగులనా - సక్తిమీఱి. 88

ఉ. వ్రాలనికూర్మిగాఢ పరి - రంభ మొనర్చి పెనంగుచుంగుచా
స్ఫాలనలీలలన్మెలఁగి - పల్మొనకాటులొనర్చిమైమయిం
మూలకఁదార్చిచుంబనవి - ధుల్పచరించి నఖక్షతక్రియల్
జాలఁగజేసి నీవిబిడ - జార్చిరమించె మునీంద్రుఁడింగనన్. 89

క. చనుపోటులు జడవ్రేటులుఁ । గనుగీఁటులు పంటిమొనల - కాటులుఁబుష్ప
స్తుతినిపాట లలుకమాటలు । మునికూటమి వేళఁదనర - ముద్దియ మెలఁగెన్. 90

చ. పొలయలుకల్ రతిశ్రమల - పూర్వపుచేష్టలుమై జెమర్పులున్
వలపులునార్పులున్ నగలు - వాదులు మెచ్చులు గెల్పులోటముల్
కలయికనేర్పు ముద్దులును - కంటియదల్పులు వింతపావురా
పలుకులునొప్పఁగా మునికి - భామినిపొందె నయించె మోదమున్. 91

గీ. పలుతపంబు లొనర్చియుఁ-బడయరాని । యమరలోకసుఖంబు సం-యమికిఁబొసఁగెఁ
దలఁపనితలంపుగా మహూ-ర్తంబులోనఁ । బ్రాప్తియుండినఁ గలుగునే-పదవిగాని. 92

వ. ఇవ్విధంబున నప్సరసాంగనాసంగమానందభరితహృదయారవిందుండై కృతార్థుండునుం బోలె తృప్తివహించియున్న యమ్మునిపుంగవునింగాంచి యతనితపంబు భంగంబగుట కంతరంగంబుననుప్పొంగి తద్విధంబెఱుంగనీయక యా కురంగేక్షణ తొలంగిపోవఁదలంచి మధురవచనంబుల నతని కిట్లనియె. 93

క. మునివర నెచ్చెలులనువిడి । చనుదెంచితి నిటకుఁ దామ - సంబయ్యెను వా
రినిఁ జేర నఱుగవలెనిఁక । ననుపుఁడ సెలవొసఁగి కరుణ - నల్లననన్నున్. 94

క. ననుఁగానక వారీ కా । ననమున వెదకుదురువచ్చి - నన్నునుమిమ్మున్
గనిరేని మనయుదంతం । బును దప్పక నెఱుఁగుదురు ని-పుణలగుకతనన్. 95

క. ఒకటిపదిఁజేసి సరివా । రికిఁ జెప్పుదు రేఁగి యాగ - రితలంపఱుఁదా
మెకటై పేళనగావ । జ్రికిఁదగనీకథను దెలియఁ-జేయుదురు తుదన్. 96

క. కావునఁ దడయక వేగమ । పోవలయును చెలులఁజేరఁ - బోవలెనటు పై
దేవేంద్రుని కొలువునకున్ । బావనుతచరితనన్నుఁ - బనుపుఁడు వేగన్. 97

చ. తెలియనివారుగారు గద; - దేవసభం గొలువుండువార మీ
స్థలమున నివ్విధిందడవు - సల్పిననోర్వఁడు జంభభేదియా
వల నెటువోయి యెట్లగునొ - వచ్చెద నింకొకమాఱు నేఁడు వే
సెలవునొసంగుఁ డేగెదను - చిత్తమునందున భీతిదోఁచెడిన్. 98

ఉ. ఇంతకుమున్నె దేవసభ - కేగి తిలోత్తమరంభయాదియౌ
కాంతలుపాకవైరి సము - ఖంబున నాట్యముఁజేయుచుందుర
య్యింతుల హేమరానికత - మెయ్యదితా నిపుడు డెందుబోయెనం
చెంతయుఁగోపమొంది యమ - రేంద్రుఁడు నిక్కముఁ దల్పుఁడన్నబోన్. 99

ఆ. వారలదనటంచు - నేరములనుమోపి । యతనితోడనాచ - రితముఁ జెప్పి
మఱియుఁగోపగించు - మాడ్కిఁ గావింపుదు । రందువలనఁజాల - హానిగలుగు. 100

క. నాకమున కేగినంతట । మీకడకున్ రానటంచు - మిడుకకుఁడా యా
లోకించుచుందు నపుడపు । డీకాననకువచ్చి, మిమ్ము - నిఁక నేవిడువన్. 101

క. మిముఁబాసి యరుగుటకుఁజి । త్తము రాదెట్లైనఁ బోక - తప్పదు నాకున్
దమిఁదీర్చితిగద మదిశాం । తముఁ బూనిచియనుపుఁడిఁపుడు.- తడవేమిటికిన్. 102

క. అనవుఁడు జటిలుఁడు హేమన్ । దనకౌఁగిట బిగియఁబట్టి - తహతహమీఱన్
గనుఁగవ నశ్రువులొలుకఁగ । ననరుసుభయ మెదనుగదుర - నపుడిట్లనియెన్. 103

శా. ఏమేమీ ? కడువింతమాటలివి న-న్నీ ఘోరకాంతారమం
దీమోహాంబుధిలోన ముంచికృపలే - కేనేగెదన్ వేగను

[illegible] త్రాముల్ గొల్వఁగ [illegible] - తా [illegible] మిట్లున్నానే
సేవ [illegible] నేమి [illegible]! [illegible] - తేనిఁక [illegible] ర్మికల్. 104

కం. ఇక్ష్వాకు [illegible] | [illegible] - [illegible]
[illegible] వైద్యుఁడ [illegible] : లంకణముల నుండుమనిన - [illegible]. 105

క. ఎక్కడి [illegible] | [illegible] డినతమఖునికొలువు - హితబుద్ధిని నే
నెక్కడి [illegible] నచ్చుట | నిక్కమె? మతిహీనుఁడైన - నిజమనుకొనునే? 106

ఉ. [illegible] చాలునిఁక; - మించిన [illegible] శ్వమహాంబురాశిలోఁ
దేల [illegible] - [illegible] ముస్నాతాపసం
[illegible] - కంచెపి నేమనచ్చునిన్ను నీ
[illegible] పచ్చనిటు - సేయఁదునే పగవారలేనియున్. 107

మ. [illegible] భగ్నమనస్యుఁ డపమీ - వ్యాసంగమూలంబునన్
సతిదార్ఢ్యంబు తొలంగెఁగొంకెసఁగె నామ్నాయార్థచింతానుసం
గతభావంబును విడితిన్ మునుల సాంగత్యంబు వర్జించితిన్
మతినర్పించి సుఖింపనెంచితిని ధర్మంబా నెయిట్లాపెఁగన్. 108

చ. క్షణమొసఁగాసియున్న మది - చాపలమొందక నిల్వనేర్చునే?
యణువటు కౌఁగెలిన్విడిచి - నంతనె మారుఁడు ధీరిఁ దాఁకఁగం
ధన మొరయింపఁడే? యపుడు - తాలిమి గల్గునె? తప్పకిట్టిల
క్షణము లనేకములొప్పఁగు - నైఁపదు బుద్ధినితంబినీమణీ! 109

ఆ. అతివ! నిన్నువనుప - మతియొప్పదనిముని | దేయిఁజేఁసెమల్చి - చెఱఁగుఁబట్టె
వింతమీక శ్రీస్య - మేల? చౌరుషవృత్తి | కిదియలోపు, మనుచు - ముదితపలికె. 110

చ. పలికిన, నేమియైన నిఁక - బాయఁగఁజాలను జుమ్మటన్నఁ జం
చలుఁడితఁడంచులోన నగి - సంయమినాథ! యభిజ్ఞులైనమీ
రలెధృతివీడ నానుడిని - రాకృతిఁజేసిన నెట్లుసాగుఁగా
వలసిన కార్యమింతతలఁ - పక్ వలదే మది హానివృద్ధులన్. 111

చ. అలుగక సావధానముగ - నాత్మఁదలంపుఁడు నేస్వతేచ్ఛనై
మెలఁగిడిదాననేయిచట - మిమ్మనయంబునుఁగూడియుంటకున్
వలనగునే? హరిన్ గొలుచు - వారము వేళకుఁబోవఁగావలెన్
గొలువున నామనుల్ గడపి - గొబ్బునవచ్చెద నిందురానిపోన్. 112

క. ఈవేళనె కాకున్నమ | నేవంబే దేనిఁబలికి - నేరేపోవ
పోవచ్చెద నిక్కముగాఁ | గావలసిన పనులకేగి - గదరావలయున్. 113

క. మునినాథ! యమునయమునీకొ । య్యానవొదవునె? యెట్లువత్తు - వనియెదరేవో
వినుఁడా! నెపములులేవా? । ననుఁబెంచెద నిటకుఁబుష్ప - సంగ్రహమునకున్. 114

మ. ఘనకేదారమతి శక్రుఁడై త్రిజగతి - త్ర్యక్శ్రేణితోఁబోరు స
త్తనుఁగానీ, ఘనయజ్ఞభాగములఁ జెందఁబోయియున్నట్టియ
త్తనుఁగానీ, శచిమీఁది మోహవశతన్ - దాఁగొల్వసాలించు న
త్తనుఁగానీ, ఘనుఁడెంచిమీమదిని మోదంబొప్పవర్తించెదన్. 115

క. పలుకులఁ బరుషమనకున్ మది । గలిసినపై నెటులసేయఁ - గారాదు? మహా
జలధులనుదాటఁ జెల్లదె । కలముఁగరువలియునొక్క - గతినమరినచోన్. 116

క. పద్ధతిచెడుఁబోరిగవచ్చెదఁ । బ్రొద్దర్మ్యోను చాలమిమ్ముఁ - బొందెదమలలన్
నిద్దపుఁజెక్కుల నింకొక । ముద్దుఁగొని యనుపుఁడిప్పుడు - మునికులచంద్రా! 117

వ. అని యుపనిందనకాఁగెటంజేర్చి వేఁటికాగలమురిపెంపుమాటలఁగుస్తరించి సంతాపంబువీడి మంతనంబునశాంతముఁబాదుకొల్పసైరించియుండుండుపోయి శీఘ్రుంబుగామరలివచ్చెద నని ప్రమాణంబై, పలదని జటిలుండెంతచెప్పినను వినొల్లక పెడచెవినిడిపోకున్నంగాదని వాదించిపట్టువీడకున్న యావన్నెలాఁడిపన్నుగడ నెన్ని సందియంబునొందినిజయోగవిద్యా మహత్త్వంబునయదంతయుఁ తెలిసి తదీయకపటప్రవర్తనంబునకు మానంబునఘనం బగుకోపంబు దీపింపమాయలాఁడియగు హేమంజూచి కనులెఱ్ఱఁజేసికటంబులదర బొమ లుముడివడ పండ్లుపటపటఁగొఱుకుచు కనికరంబువిడిచి కరంబుభీకరంబుగా నిట్లనియె.

ఉ. ఇంగము లేక నిన్నిటటి - కింద్రుఁడువంచినవచ్చి నాతపో
భంగముఁజేసి మోహముసఁ - బాసి చనందలకొంటివోటనీ
చెంగటనుండుదుర్గగుడి - చేరువమానిని వంటిపఱాయివై
యంగన! యుండుపొమ్మనుచు - నమ్మునిఘోరముగా శపించినన్. 119

గీ. నోటతడియాఱి పలుకఁగా - మాటరాక । యొడలుజల్లనఁ బదములు - వడఁకుచుండ
శోకమునఁ జాలఁగనుల న-శ్రువులురాలఁ । జేయునదిలేక వెలవెలఁ-బోయి హేమ. 120

చ. కరముభయంబునొందముని - కాంతుని పాదయుగంబుఁబట్టినే
సురపతివంపఁగా నిచటఁ - జొచ్చితి నన్నుశపించినార లె
వ్వరుమతి దీనిఁదీర్పఁగల - వారలు మీరలుదక్క; నాకు సా
దరమున శాపమోక్షణ వి-ధానము వేగననుగ్రహింపుఁడా! 121

క. ఒడయఁడు సెప్పినపనులం । దడయక కావించుచుండు - తరుణినినన్నున్
జెడఁదట్టిన మాదృశులే । పడువున మెలఁగుదురు సెపుఁడ - వరగుణసాంద్రా! 122

క. మీరునిరంతకుశలసమ్ములు । గౌరవముఁ గలుగు వారు - గడునుజ్ఞానుల్
నేరక చేసిన నేరము । నోరువఁగారాదె ? శాప - మోపఁగవలయునే ? 123

ఆ. ఎన్నితప్పులున్న - నీఁకవానినెన్నక । కరుణఁజూచి శాప - కాలమెంత
దనుకనో తొలఁగు - దతీయుపుడో యని । వినికిసేయుఁడనుచు - వేఁడుకొనిన. 124

మ. కరుణన్మాని పచించె నానిఁ గనియా - కాంతామణీ ! యెన్న దు
స్తరమీశాపము వీడిపోవఁ; బటురేగా - స్వాంబోధిరోయఁబల్కఁగాఁ
దర్మైయుండును నీకు; నిష్టగుడిలో - ద్వాత్రింశత్పద్మంబులె
వ్వారితో నైద్దియు మాటలాడ కటువై - వర్తింతువా రూపముల్. 125

వ. ప్రత్యక్షకాలంబు ... గానెఱింగెంచెద నాకర్ణింపుము. నాచేతనాదేశింపఁ బడిన క్లుప్తకాలంబునకు సమయంబున నొకసిద్ధునిమాయోపాయంబునఁజిక్కువడి యౌవన వతియు, నవివాహితయునగు రాజపుత్త్రియొకర్తు నీయున్నదుర్గాలయంబునకురాఁగ లదు. తత్సమయంబున నయ్యంబుజాక్షికినీయుదంతంబుసాంతంబుగాఁదెలియఁబలికి జీవ హానిఁజెందనుండు నావేదండయానకేడుతొలంగుభంగి సమయోచితసదుపాయంబు యోజించికన్న రక్షించితివేని యాక్షణంబున నీకుశాప విమోచనంబగునుపొమ్మని యమ్ముని నిర్దేశ్చంజనియె. నంత హేమతామసింపక సఖీజనంబులఁజేరఁజీరి నడచినవృత్తాంతం బంతయుఁ దేటపఱిచి మీరలరిగి నుదరునకు మదీయవిపద్దళ నెఱింగింపుఁడని వారలని వంపునకనిచి తనయున్నచోటికిఁ జేరువగ్రైతోఁచుచున్న కాళికాలయమునకువచ్చి యచ్చటనిలిచి తన మనంబున. 126

మ. ఆకటా ! నేనిపుడేమిసేయుదు ను జం - భారాతితో, పూనినా
యకులన్ నమ్మఁగరాదు వారిమదినా - యాసంబుఁగల్పించువా
రికిఁదామెంతయుఁ జెట్టఁజేసికడునా - ర్తింజెందఁగాఁజేతురూ
రక బోరీపనికేఁగఁ జాలననే? - ప్రార్థింపనే ? మ్రొక్కనే ! 127

గీ. నేర్పుఁగలవారిఁ బంపుఁడు - నేరనట్టి । దాననగునన్నుఁ బనుచుట - తగదటంచు
నెంతజెప్పిన వినెనెతా - నిపుడు కరుణ । నెవరునాకష్టమునుదీర్తు - రిచటనరయ. 128

గీ. అరుగలేనన్న శపియించు - నమరభర్త । యనిభయంపడివచ్చితి - నట్టియోగ
మిచటసిద్ధించె నేమందు - నీశ్వరాజ్ఞ । నెవరుదప్పింపఁగలరు మహీస్థలమున. 129

గీ. చెలువుగలుగు టెఱింగి - చెప్పినవినకన । న్ననుపఁదగునె శక్రుఁడు - దతనికేమి ?
నెమ్మికంటిలోన - నీరుగారినవేట । కానిమదిని జాలి - గలుగుటున్నె ? 130

వ. పరాధీనలగువారికి సౌఖ్యంబుగలుగునె? యని యనేకవిధంబులందలపోయుచు శాపా పాదనసమయంబు నిరీక్షించుచుండు సమయంబున. 131

గీ. తపసివాక్సుద్ధి యెట్టిదో - తపముబలిమి । యెట్టిదోకాని యచటను - న్నట్టులుండి
యపుడుమనుజాకృతిని శిల - యైయలతాంగి । నిలిచెనొకయోరఁ గాళికా - నిలయమునను.

వ. ఇదె హేమచరిత్రంబు నీకుసాంతంబుగా వివరించితిననిపలికి యొక్కింతసేపు మౌనంబున
నుండి యటుపిమ్మట మరల నిట్లనియె. 133

క. కాంతాలలామ! వినఁగా । వింతకదా చాల హేమ - వృత్తాంతము, నీ
వింతకు మున్నిటువంటియు । దంతము నెందైనవినిన - దానవె? చెపుమా! 134

క. తలవ్రాతఁ గడచి మెలఁగం । గల వారెందైనఁగలరె? - కాంతరో! యాఖం
డలుని పని కరుగుదెంచిన । మెలఁతుకదుర్దశకు సమము - మేదినిఁగలదే? 135

క. సురలైనను నరులైనను । కరమరుదుగఁ జేసినట్టి - కర్మఫలమొగిన్
బోసిన తఱిఁజింతించిన । తెరలునె? యదియనుభవించి-తీఱఁగవలయున్. 136

క. కావ్రననె యటులకష్టద । శావశగావలసె హేమ - శాపాప్తినిను
మ్మావెలఁజె యెట్టిదోయని । నీవ్రుదలంచెదవ దేమొ - నేనే హేమన్. 137

గీ. ఇదియె యాకాళికాలయం - బిటకుజటిలు । నాశ్రమంబు సమీపంబు - నందుగలదు
కాననముగాన నిందున్నఁ - గానరాదు । వింజమాతోఁచు శైలంబు - మంజువాణి!

క. బలభేది పనుచుటయు ని । శ్చలుఁడగు మునివరునిఁజాలఁ - జాతుర్యముతో
వలపించుట, శాపముచ్చే । శిలనగుటయు నీకుఁదెలియఁ - జెప్పితినిగదా! 139

క. అప్పటినుండియు నియమముఁ । దప్పకఁగడపితిని మాని - తాఁజెప్పినయా
ముప్పది రెండబ్దములును । నిప్పుడు నిన్నిచటఁగంటి - నిది మేలయ్యెన్. 140

వ. నీవలన నాకుశాపవిమోచనంబుగలుగవలయుంగావున నిన్నురక్షించుట నాకు ముఖ్య
కార్యంబు నీకింకకర్తవ్యంబెఱిఁగించెద వినుమందువలన మనకిరువురకును మేలువాటిల్లు
ననినభయాశ్చర్యంబులు మనంబునఁబెనంగ శిలాప్రతిమకు నమస్కరించి యశోవతి
యిట్లనియె. 141

చ. పొలఁతిరో! యిట్టిచిత్రమున - పూర్వమునైన చరిత్రవిన్నని
శ్చలమతులేనియున్ మదిని - జాలివహింపుదురమ్మ! యిట్లు బా
ములుతలనూపినప్పుడు ను - బుద్ధియుతుల్క్రముబోంట్లుతామెదన్
గలఁగకసైఁచియుండుదురు - కాలము వేచిశుభంబగున్ తుదిన్. 142

చ. పరిమితిలేనియట్టి పెను - బాళినిఁజెంది సహింపలేకయే
పరుసుననైన నావెతను - బాపఁగనేర్చునటంచునమ్మి నే
తెరలియనర్హ్యఁగూడిచను - దెంచితి వేల్పునుఁగొల్వఁబోవ య
ద్దిర! గుడిమీఁదఁగూలె, నను - తీరువనేర్పడె ఘోసపోయితిన్. 143

క. కడచిన పరినిపుణూరక । దడచిన ఫలమేమి గలదు ? - తడయక నీకే
చెడుపూవు తోలఁగుఁ బోవను । నడచిన నడఁ గాదు మింక - నామే మిటికిన్. 144

క. పలుమాటలు నేర్చిన యా । ఖలుఁడే గు సిద్ధుఁడౌ నచ్చు - కాలంబవ్యేన్
కలుపుమిపు డేమి సేయఁగ । వలయునొ, కాపెంతునీవు - వకీకవఘంగిన్. 145

క. పరువ్రతు ప్రేమఫలజాలము । నొరులకుఁ బోవెరఁగఁ గాగు - నాహింపుము పా
పహజే! పరోపకారము । కోము ని శేషంబటంౘడు - గడలోకమునన్. 146

క. తెలియని మోహపుమాటల । నలిఁ గాఁచికి నిద్ద - యలంపుటపున్
నిలఁచెను నిటుకు సిద్ధుఁడు । వెలపుఁ గొని వచ్చుటవను - వేలవ్యోఁ జూమిరా! 147

క. నాలోని ప్రేమరాసము నీవలఁ కన్నొఁ జేసెవాడు - నెన్నొ యముఁడీడు
గాలికి యిన్నకడమున । దైవముఁ దెంపఁజేసె - దసణీ మసలన్. 148

సీ. అనిన నాను నిజము నీ - యనిన మాట । వినుము సేయఁగఁ బలసిన - విషము నింక
సిద్ధుఁడు పెంచి శక్తిని - స్వించినిన్ను । మ్రొక్కు మీ దేవి కనిపల్కు - ముందునిలిపి.

క. మ్రొక్కితివా నిను వెదుకెె । యక్కమెను సృష్టివాఁడి - యగుఖడ్గముచేఁ
జక్కఁజేఁచు నా తెపె తెట । నిక్కముగాఁ జెడునమ్మ - నేఁ డిదుష్టునున్. 150

సీ. నావెఱఁగించితిన్ భయము - వీడిపించినలాగు నేయు వె
ల్లకును దేవుఁడొక్కఁడ తె - లంపభువిన్ పరొక్కవాన యా
పరోకవానయుంగలదె? - తక్కరికిన్ వరమిచ్చువేల్పు న
న్నాయముఁ బూర్చు నేనీప - వాఁని కమ్మ! పలంక కాత్మలోన్. 151

గీ. ధర్మకర్తకుఁ గలవేల్పు - తెంబలికిని । గలుగు, దురపేక్షమైవాఁడు - తలఁచికొలుచు
కాకికావేసి మనపాలఁ - గలుగకున్నె । భక్తిసేవింతు మగుటచే - భయములేదు. 152

వ. నాయుపదేశంబు మఱవక నడుపుదువేని మేలువాటిల్లు ఖలుంపేగుసిద్ధుండు నిన్ను నమ
స్కరింపుమనిన తత్సైర్యంబు విడువక నేనెన్నఁడును నమస్కరించియుండఁగఁ దొలుత
నీవు నమస్కారమొనర్పుము కనుఁగొని యాలాగునఁ గావించెదననుము. తానుద్దేశించిన
కార్యమును సంపూర్ణమొనరించుటకు వేగిరపడుచున్నవాఁడుకావున ముందువెనుకయో
జింపక యాదుష్టుండు ప్రణామవిధిని నీకుంగఱపువాఁడై నమస్కరింపఁగలఁడు. నీవా
క్షణంబున నటునికటునిక్షిప్తనిసితకరవాలంబుఁగొని సంశయింపక వానికంఠంబుఁ దెగ
వ్రేయుము. పిమ్మట నీకెట్టిహానియుంబొసఁగదు. మనేయశాపవిమోచనప్రకారంబుఁ
దెలుపుసమయంబున మునిపతినాకుం జెప్పియున్న కరంబైన కర్తవ్యంబు నీకివ్విధంబని
తెలియఁబలికితి. నీవీకార్యంబు నేవేర్చునంతవఱకును, నేనీరూపంబుననేయుండవల
యుఁగావున నివిచ్చోట నింకనిలువక పోయి కార్యంబుసాధింపుమని యాదేశించి శిలా

విగ్రహంబు మానసమువహించిన తనయవివేకంబుకతన సంభవించిన మహోపద్రవంబును
దలంచి చింతించుచు నచ్చోటువాసియానలంజనిభయభ్రాంతరై యోజించుసమయంబున.

సీ. సిద్ధుఁడంబికనుబూ - జించుటకుందగు - కుసుమంబులంతలోఁ - గోసితెచ్చి
ముందుగానాలయం - బునకుముమ్మార్లుప్ర - దక్షిణంబులొనర్చి - తత్క్షణంబ
యకళపక్షంబుల - నగపాయంద్రోసి - దేవిసన్నిధిఁజేరి - భావమలర
నర్చించిధూపదీ - పాద్యుపచారము - ల్సల్పిచేతులుమోడ్చి - సంస్తుతించి

ఆ. యోజగత్త్రిపాంబ - యోభక్తరక్షణీ! । యోదయామయీ! ప్ర - మోదదాయి!
ప్రొక్కుఁజేర్తునీకు - మనునేనువాంఛించి । నట్టివరమొసంగు - మనుచువేఁడె. 154

ఉ. చెంగటనుండి రాజసుత - సిద్ధవరా! తడవయ్యెఁబూజలిం
కంగడముట్టలేదొ? యనఁగానతఁడాయెను రమ్మువేగనీ
కుంగలకోర్కెఁ దీర్పుమని - కొంకక దేవిని సంస్మరించి సా
ష్టాంగముగాఁ బ్రణామముఁ - యంబునఁ జేయుము మోదమింక నెక్.. 155

వ. యశోవతి శిలాప్రతిమ యుపదేశంబుమఱవక దలంకుమాని యవ్విధంబున నడుపు
నదియై యతనికిట్లనియె. 156

గీ. ప్రొక్కులాగెన్నఁడెఱుఁగను-మొదటమీరు। ప్రొక్కుఁడాచూచియవ్విధ-మునఁనొనర్తు
ననియె; వాఁడపుడైన-గనుమయటులఁ। జేయఁగాఁదగుననుచుదాఁ-జెప్పిమ్రొక్కె. 157

గీ. అంతనచ్చోట ననిచియు - న్నట్టివాలుఁ । గేలఁగైకొనిచయ్యన - నాలతాంగి
యతనికంఠంబు ఖండించె - నాక్షణమున । నచ్చియటనిల్చె నవ్వుచు-వనితయొకతె. 158

క. మతియొకపురుషుఁడు మిక్కిలి । యొఱపరి యెచ్చోటనుండి - యోధనచేతం
జెఱువాలుఁ బూనిదిగ్గనఁ । గుఱఁగటికరుదెంచినిలిచె - కుతుకముమీఱన్. 159

గీ. వారినిరువురఁగాంచి భూ-వరకుమారి । వరఁకుమాతిపుడేలాగు - పరఁగునొక్కొ
వీరలెవ్వారొచనుదెంచి - న్నారటంచు । భీతినొందుటయునుగాంచి ప్రియమెలర్ప. 160

చ. జయజయ కామినీమిగుల - సౌఖ్యము నొందఁగఁగంటినీదు స
త్క్రియయనని మెచ్చివచ్చిన స - తీమణిసంస్తుతిఁజేసెరానుతన్
జయజయకామినీ మిగుల - సౌఖ్యము నొందఁగఁగంటినీదు స
త్క్రియయనని మెచ్చివచ్చిన వరీయుఁడు సంస్తుతిఁజేసెరానుతన్. 161

వ. అనిచెప్పిన ననంతరవృత్తాంతంబు నెఱింగింపుమని యడుగుటయు. 162

చ. నరసఖ! దేహకాంతిజిత - నారద! నారదభావభావనా!
శరధిశయాన! భక్తజన - శంకర! శంకర మిత్ర! మిత్రభా

నర ! జగదీశ్వరా ! దళిత - సోమక ! సోమకళాస్య ! లాస్యకా
మ ! రహితపాప ! దీనతరు - మాధవ ! మాధవ ! నందనందనా ! 163

క. భువనాధిక సుఖభవనా ! భవనాశక ! కిల్బిషాభ్ర - పటలీపవనా !
పవనాశ్రయబల ! యవనా ! యవనారీ ! దుష్టదైత్య - హర ! ధృతభువనా ! 164

పంచచామరము.

క్షరాక్షరస్వరూప ! గోప - బాలపాల ! నీలసుం
దరాంగ ! పక్షిరాట్తురంగ ! శైవ్యసుగ్రీవాశ్వపూ
ర్ణ ! రాజతుల్యరాజితాన - నా ! యజా ! రమాహృదీ
శ్వరా ! పరాత్పరా ! సురేశ ! భక్తిముక్తిరక్తిదా ! 165

గద్య.

ఇది. శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధానర్గళచతుర్విధ కవిత్వమహత్త్వాభి
రామ, భూసురకుల క్షీరపారావారపర్వశర్వరీసోమ, శ్రీవత్సగోత్ర
పవిత్రాపస్తంబసూత్ర, సావిత్రీలక్ష్మీనృసింహార్యపుత్త్ర,
సుకవిజనవిధేయ, పిచ్చయనామధేయ ప్రణీతంబగు
విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబునందుఁ
బూర్వభాగంబునఁ జతుర్థాశ్వాసము
సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు.

శ్రీరస్తు.

విజయాశ్వ చరిత్రము

పూర్వభాగము

పంచమాశ్వాసము.

క. శ్రీరమణీయమణీమయ । హారకిరీటాదిశోభి - తాంగా ! విలస
త్స్మేరానన ! సుజనావన । భూరిగుణస్తోమ ! శేష - భూధరధామా ! 1

వ. దేవా ! అవధరింపుము. సద్గుణగణవిశారదులగు శౌనకాదులకు సన్నుతపుణ్యకథాళి తాఁగ
సూతుండగు సూతుండిట్లనియె. నవ్విధంబున కాళికాలయంబుననుండు యశోవతి యా
కస్మికంబుగాఁదోఁచిన తరుణీతరుణద్వయ ముత్తన్నగ్గించుటయు,నటఁదనచేఖండింపఁబడిన
సిద్ధునికళేబరఁబంతర్హితంబగుటయుంజూచి భయాశ్చర్యమగ్నమానసయై యెట్టకేలకు
నించుకధైర్యంబవలంబించి వారికినమస్కరించి సవినయంబున. 2

సీ. ఇంతకుమున్ను మీ - రిచ్చోటఁగానరా - రెందుండివచ్చితి - రింతలోన
దివ్యతేజంబున - దివ్యరూపములతో - మిగులనొప్పచునుండు - మీరలెవ్వ
రేమికార్యంబున - నేగుదెంచితిరొక్కొ - మనికియెచ్చోటనా - మంబులెవ్వి
మీకునావలననే - మేలుచేకూఱెమి - మ్మిపుడునునేఁజూచి - యెఱుఁగమున్ను

ఆ. దిక్కులేక పెక్కు - లిక్కట్టులొందితిఁ । గరముకరుణయుంచి - కలతెఱంగుఁ
జెప్పుఁడనిన నవ్వి - యప్పడంతినిఁగాంచి । వచ్చినట్టివనజ - వదనయనియె. 3

క. ననునింతలోన మఱచితె ? । వినిపింపనె మచ్చరితము - వివరముగాని
ట్లనుమాన మొందనగునే ? । యొసరఁగవిను మెవ్వరగుట - యునువచియింతున్. 4

క. సాంతముగా సిద్ధునికప । టాంతర్య క్రమముఁదెలిపి - యనిచినదాసన్
వింతయగు బొమ్మగానే । నింతకు మున్నచటనుంటి - నిపుడిట్లైతిన్. 5

క. నీవలనఁ దీఱెశాపం । బీవేళ లతాంగి ! నేను - హేమనుసుమ్మీ !
నావిని యావెలఁదుకనే । నీవలనంగాదె బ్రదుక - నేర్చితిననియెన్. 6

క. ఈవిధమున ననివింతల । పైవింతలు సంభవించెఁ - బరువడినిపుడిం
దీవచ్చియున్న పురుషుని । నీవెఱుఁగుదె ? యనినహేమ - నేనెఱుఁగననెన్. 7

ఆ. అంతనతనిఁ జూచి - యబలయశోవతి । యనఘ ! యెచటనుండి - యరుగుదెంచి
నాకలోకమీర - లూరనుఁ జేరను । వినికి జేయుఁడనుచు - వేఁడుకొనియె. 8

గీ. అటులఁ దనుఁగూర్చియడిగిన - నతఁడునవ్వి । సాహసం జొప్పఁగా నీవు - చంపినట్టి
సిద్ధుఁడను నేను శాపంబుఁ - జెందియిచటఁ । దిరుగుచుంటిని మర్త్యాకృతినివహించి. 9

వ. మదీయచిత్రంబగుచరిత్రంబు సావధానంబుగా నాలకించితివేని నేను శాపంబునొందినకార
ణంబును, తదితరంబులగు సమస్తవిషయంబులును, నీకుబోధపడుంగావున వివరించెద
వినుమని యిట్లనియె. 10

పుష్కరోపాఖ్యానము.

క. కలకాలము వైభవమున । నలకాపుర మేలుచుండు - యక్షేశునకున్
గలఁడొక్క తనయుఁడోజపరి । నలకూబరుఁ డతని పేరు - నళినదళాక్షీ ! 11

ఉ. వానిసభాగ సౌష్ఠవము - వర్ణనసేయనివారు వానిసా
ఖ్యానుభవంబుఁ గాంచి యహహా ! యని మెచ్చనివారు వాని సు
జ్ఞానగుణాదులెంచి యని - శంబునుతింపని యట్టివారలున్
వానికిసాటిగాఁదగిన - వారును గల్గరు విష్టపత్రయిన్. 12

ఆ. బాల్యమాదిపేమ - పాయనిసఖ్యంబుఁ । గలిగి మెలఁగుచుండు - మలరుబోణి
కనకవర్ణుఁడనెడు - గంధర్వనకుఁదన । యుండఁ బేరు పుష్కరుండటంద్రు. 13

క. నలకూబరుఁ గనుటకునై । యలకకుఁజని వచ్చుచుండు - వప్పుడప్పుడతఁడుం
బలిమార్గరుదెంచుటయుం । గలదునసుం జూచి పోవఁగా బింబోష్ఠీ ! 14

క. నానాటికి మా మైత్రియ । నూనంబై యొప్పుటయు దనువులన్యములే
గాని హృదయంబు లొక్కటి । గానుండెను యిటులగొంత - కాలముగడచెన్. 15

వ. నేనొక్కనాఁడు నలకూబరుం జూచి రాఁదలంచి యలకకుంబోవుచుండి యప్పుడు. 16

ఆ. ఇలనుగలుగు వింత - లీక్షించుచుంబోవ । వేడ్కవాడమిడిగితి - విన్నునుండి
చాలనట్టివేళఁ - జననిచ్చునేవిధి । యుండకఁబోదునన్న ; - యువిద ! చెప్పుమ. 17

క. ఆలాగు భువికిడిగినే । నాలోచనలేక విధిబ - లాధీనమతిన్
భూలోకవిశేషంబుల । నాలోకించుచుఁ జనంగ - నటనొకచోటన్. 18

శా. ఘోరంబైన యరణ్యమధ్యమున నా - తోటాగ్రమమందారజం
బీరాశ్వత్థతమాల సాలవటతా - ళీకుంభమాలూరవా
నీరేత్యాది మహీజములెవ్వలయఁగా - నీడోద్భవారావవి
స్ఫారంబైన వనంబొకండుఁగని నే - సంతోషమొప్పారఁగన్. 19

వ. తద్వనంబుఁ బ్రవేశించి విలోకించి యందలివిశేషంబు లశేషంబుగావర్ణించుచుఁ దరుబృందంబులచందంబును, విరిపొదలయందంబును, మనంబునకనూనంబగు ప్రమోదం బొనయింప నింపుఁ బెంపఁదగువాజీనికరంబులకలరవంబులాలించి మేలంచు వినుతించుచుఁ, గరంబువిలాసాకరంబులగు కమలాకరంబులపైనుండి వెడలి కుసుమవిసరామోదంబునలు దెసలం బ్రసరింపవిసరునాలిగాలిసోఁకునకుంజొక్కి యొక్కింతతడవక్కడక్కడనిలిచి యలసటంబాయుచు, సొగసగుమృగశాబకంబులుకుప్పించి దుముకునప్పుడు గుప్పుగుప్పున నెగయుపుప్పొడి దుమారంబుపైఁగప్పినఁ దప్పించుకొని యావలంబోవుచుపావనంబగు నావనంబుననటునిటుఁదిరుగుచుంటి నయ్యవసరంబున నటనొకకొలంకునకుఁ గెలంకునఁ దనరుదట్టంపుఁ బూవుటీరంబుచెంగట. 20

సీ. లలిమించుమించుచం - చలతనునిరసించు - తనులతకాంతులం - తటనుబర్వ
మారేడుబండ్లబం - గారుగిండ్లనుబూల - చెండ్లనుఁ గేరుపా - లిండ్లుదనర
నకలంకమగుపాంక - మమరియేణాంకుని - ముదలసేయనిముద్దు - మోముమెలయఁ
గొలుఁకులఁ గెంజాయఁ - గలిగినీరేజంబు - లనుమీఱఁజాలిన - కనులుపొసఁగ

గీ. సాటిలేనట్టి లావణ్య - పేటియనఁగ । సానఁబట్టిన మకరాంకు - శస్త్రమనఁగ
నెమ్మెగలిగిన రతనంపు-బొమ్మయనఁగఁ । గొమ్మయొక్కతె పూవులఁ-గోయుచుండె 21

శా. ఆలావణ్యసముజ్జ్వలాంగినటుఁ గ - న్నారంగఁ గన్గొంతలో
నాలోనెన్నఁడుఁ గల్గనట్టితమి యా - నాఁడుద్భవంబయ్యె నే
నాలోజింపక భీతివీడియటుడా - యంబోయి నీవెవ్వరిం
దేలాయొంటరివై చరించెదవునీ - దేయూరు పేరేమగున్. 22

ఆ. అనుచు నెన్నిమాఱు - లడిగినఁ గన్నెత్తి । చూడదయ్యెమాట - లాడదయ్యె
వనితసొబగునట్టె - కనికనిమదిజాలి । మించిమిగుల సంచ - లించినేను. 23

గీ. మఱలనిట్లంటినో మద - ద్విరదగమన ! । మాఱుమాటాడుటనునీవు - మానుకొనిన
మానుకొంటివిగాని నా-మనవివినుము । మెచ్చిమోహించి చెంతకు - వచ్చినాఁడ. 24

క. ఇదియేమి మాటయని నీ । మదినెంచెదవేమొ నిరుప - మానంబగునం
గదగాదె వలపుతలఁపున । నొదవినమునినైనఁగలఁచు - నొకనిముసమునన్. 25

ఆ. వనధులీఁదిదాఁట - వచ్చువజ్రాహతి । నైననోర్వవచ్చుఁ - గానిసైఁప
రాదుగాఢమగువి - రాళికినెంతటి । ధైర్యవంతుఁడైనఁ - దల్లడిల్లు. 26

క. కనికరము మీఱఁగాననుఁ । గనికరము ముదంబుదనరఁ - గానేలుముచ
య్యావఁదాళఁగఁ జాలఁజుమీ । యనఁదానున్నట్టియుండె - నదిమౌనమునన్. 27

చ. ఇదిగనసేయమాఁక యగు - నేమొకొ పల్కఁడటంచుఁదోఁల్తనే
నెదఁదలపోసి యంతనది - యేనిజమేని యనూనరూపసం
పదఁబొసఁగించియు న్వినఁగఁ - బల్కఁగశక్తి నొసంగకున్నయా
యదయుఁడు వేధచాలఁగలు - షాత్ముఁడటంచు దలంచిదూఱితిన్. 28

క. ఈరీతిఁ బలుచుచుండఁగ । నారీమణి కరుణఁగనక - నను మోహమహాం
భోరాశి లోనముంచివి । చారింపక నచటువాసి - చనఁగాఁదొడఁగెన్. 29

క. పోవుటఁ గనుఁగొనియుఁ కనే । నేవెఱవున నైఁపనేర్తు - నీయెలనాగన్
బోవిడిచి; యనుచునాలో । భావించి తెగించి మించు - బాళినివేగన్. 30

గీ. ఇంతికడ్డంబుసని చన - నీకనిలిపి । నన్నువిడనాడి నాదుమ - నంబుఁగొనుచు
నెందుబోయెదు నిలునిలు-మిందువదన! । వినుము నామాట నినుఁజాల-వేఁడుకొనెద. 31

క. ననుఁగూడి నేఁడు నావల । పునమాన్చితివేని నీవు - పొందెడిమేలిం
తనరాదు వసుఁధనైన । కనుసన్నల నెఱిఁగి మెలఁగఁ - గాఁగలవాఁడన్. 32

క. కూరిమి నెయ్యదికోరినఁ । గోరియుఁగోర కటుమున్నె - కొనివత్తుననున్
వారిధిలోఁ బడుమనినను । మారాడకఁ బడుదుపెక్కు - మాటలిఁకేలా ? 33

క. అని మేను పులకరింపఁగ । ననుమానముమాని మోహ-మనెడిపిశాచం
బెనపి ననువేగిరించినఁ । ననుపుననుప గూహనంబుబొ - నర్చితినతివన్. 34

గీ. కౌఁగలించిన యప్పుడైనఁ - గానితగును । తగవుకాదని పలుకక - తక్షణమున
దిచ్చు మెఁగమయ్యెనామది-దిగులువొడమె । నంతలోనొక్క సంయమి-యటకువచ్చె. 35

క. చానపయిందగిలిననా । మానసము మరల్పలేక - మ్రాన్పడివగతో
నేనతనినిఁ గన్గొనిన । మ్మానింపక యుంటినెంత - మత్తుఁడనొక్కొ. 36

క. వచ్చినమునివర్యుఁడనను । హెచ్చినకోపోగ్రదృష్టి - నీక్షించిమదిన్
మచ్చరముఁ బూనియెంతయు । నచ్చెరువుగ నప్పుడిట్టు - లనియెన్ బెలుచన్. 37

ఉ. ఓరిదురాత్మ ! యోగ్యమని - యోగ్యముగాదని తారతమ్యని
ర్ధారణసేయనేరక, వి-రాళివహించి మదించి మత్ప్రియన్
గోరికలేనిదాని నుప - గూహనమున్ బొనరింపనౌనె ? యౌ
రా ! రహిగానియిట్టి యప - రాధమొనర్చిన నైఁపవచ్చునే ? 38

ఉ. నీతిపథంబువీడి పెను - నేరమొనర్చితివోట, నోరి ! నీ
వీతనువుంద్యజించి తగ - నింకనరాకృతిఁదాల్చి నిర్దయన్
భూతలమందుఁ ద్రిమ్మరుము - పొమ్మని యమ్మునియోర్పులేకని
ర్ఘాతమువంటి శాపమును - గ్రక్కననిచ్చిన నొచ్చినేమదిన్. 39

ఉ. చాలభయంబుఁ జెంది ముని - చంద్రుని పాదములందటాలునన్
వ్రాలినుతించి యోవిమల - భావ! మహాయపరాధినైతినా
శీలముదప్పె నేఁడుకృపఁ - జేసి వివేకినిగానియట్టి న
న్బాలనసేయుఁడింక గరు - వంబడఁగెన్ దొలఁగెన్దురాశయున్. 40

క. కనుగానక దుర్మదమున । వనితావ్యామోహపార - వశ్యమతిం జే
సిన తప్పునకుందగుఫల । మనుభవమయ్యెను మహాత్మ! - యజ్ఞుఁడఁ జాలన్. 41

క. సుదతీమణి మీప్రియయను । నది తెలియమి వలచిగవియ - నాశించితి నే
నిదియెటిఁగి యొనర్చినత । ప్పిదముగఁ దలపోయవలదు - పెద్దలుమీరల్. 42

క. కోపముచే ద్వరపడిన । న్నీ పగిదిందిట్టినార - లిపుడకటా! త
చ్ఛాపావసానమెపుడో । రూపింపుఁడు కరుణయుంచి - రూఢిగననుచున్. 43

క. మునిమనసుఁ గరుఁగఁ బ్రార్థిం । చిన సుముఖుండై యతండు - చిత్తములోయో
జనఁజేసి కనికరంబున । ననుఁగని యిట్లనియెనపుడు - నయవాక్యములన్. 44

గీ. వినుమమోఘంబు నాశాప - మనుభవించి । తీఱవలెఁగాని యూరక - తెరలదరయ
నాశచే శాపమొందితి - వగుటఁజేసి । యాశవలననె శాపాంత - మగుననీకు. 45

వ. అదియెట్లనిన, మద్వచనప్రకారంబుగా మనుష్యరూపంబుఁదాల్చి, యీయరణ్యంబునం గలకాళికాలయంబునఁజేరి, పూర్వజ్ఞానశూన్యుండవై యుండి యాదేవినారాధించి, ప్రసన్నయైనతఱి, దుర్లభంబగువరంబునర్థించి, యుపహారరహితంబుగా వేఁడిన కారణంబున వాంఛితంబు లభింపదనుట దేవివలనఁదెలిసికొని తత్ఫలసిద్ధికై దుర్గయాదేశించినలాగున బలిపెట్టుటకుంగడంగి, యందునకుందగినరాజపుత్త్రికనుమాయోపాయంబులవంచించి, కొనితెచ్చి, కొలసేయఁగమకించుసమయంబున, తద్విధంబెఱింగి, యాకురంగనేత్రచాతుర్యంబేర్పడ నీకంఠంబుఁదానఖండింపఁగలదు. నీవవ్విధంబున నిహతుండవై, శాపవిముక్తుండవయ్యెదవు. నేటికిమూఁడవనాఁడు నీకీశాపంబుప్రాప్తించుంబొమ్మని నిర్దేశించి యతండు నిజేచ్ఛంజనియెనంత నేనధికంబగు సంతాపంబుఁ జెందిమదీయదుర్వర్తనంబుఁదలంచి పశ్చాత్తాపమునొంది యాత్మగతంబున. 46

క. కడుయోగ్యుఁడ ననికీర్తిని । వడసినుతింగన్న యట్టి-వాఁడను నాకీ
చెడుబుద్ధి నేఁడుగలుగుట । కడగండ్లిట్లొందవలసి - గాదే తలఁపన్. 47

సీ. నలకూబరునిఁజూడ - నలకకేగెదునేను - వసుధాతలమునకు - వచ్చుటేల?
వచ్చితిఁబోదారిఁ - బట్టిపోవకయిందు - చోద్యంబులరయఁగాఁ - జొచ్చుటేల?
చొచ్చితిఁబోవేడ్క - నూనంబులనుగోయు - మెఱఁతనుమోహించి - మెచ్చనేల?
మెచ్చితిఁబోచూడ - నిచ్చలేకుండిన - యింతిఁగూడఁగవాంఛ - హెచ్చనేల?

గీ. యాత్మ నెంచినదొక్కటి - యైనదొకటి । దైవతంత్రంబునకు నిరో - ధంబు గలదె?
బుద్ధికర్మానుగంబుగాఁ - బొసఁగుచుండు । వెనుకఁ జింతించు టెంతయు - వెఱ్ఱితనము. 48

ఉ. ఇప్పటి నా చరిత్రము కు - నేర్పడ నేను కుబేరసూతితోఁ
జెప్పిన నాలకించి మదిఁ - జింతవహించునో? లేక, నా యెడం
దప్పొనరించు టెంచి కడుం - దామసమొందునో జాలిఁ జెందునో?
యొప్పరికించి నీచుఁడవ - యోగ్యుఁడ వౌదు వటంచు దూఱునో? 49

క. మొగమెఱుక లేని యొల్లని । మగువను మోహించి దాని - మతి కెక్కనివాఁ
డగు పాని శపించిన యా । పగఁ జెడితినటంచు నెటులఁ - బలుకుదునకటా! 50

ఆ. స్తుతివహించి నేను - తెలిపినఁ దెలుపుదుఁ । గాని, యతఁడు చెలిమి - కతన విని న
వినుసు గాని, యొరులు - వీని కిసుంతైన । నాన లేదటంచు - నవ్వకొనరె? 51

చ. అనికడుఁ గొంకు, లజ్జయుఁ భ - యంబును నాత్మఁ బెనంగఁ జేయఁగ
ల్గినది పుడేమటంచుఁ గడ - లేని విషాదముఁ జెంది యట్టియో
జనలకుఁ జొచ్చి యుక్తమగు - చందము దోఁపమి నేమియైననాఁ
జనినలకూబరుం గనుట - చాలఁగ మేలని యెంచితిం దుదన్. 52

ఆ. ఆటులనిశ్చయించి - యటనుండి కదలినే । నలకకేగికంటి - యక్షరాజ
సుతుని నాదుహితుని - సురుచిరభర్మహ । ర్మ్యాంతరోపవిష్టుఁ - డైనవాని. 53

మ. నను జూడంగనె గద్దియం డిగియ నూ-నంబైన మైత్రిన్ రయం
బొక్కనిరారమ్మని చేయిఁబట్టుకొని వేఁ - గొంపోయి యర్ఘాసనం
బున నాసీనునిఁజేసి మేలడిగి స-మ్మోదంబు నిండారని
ట్లనె సచ్ఛేఁ గలవాని యాప్తులు హితు - ల్భాషించి యాలింపఁగన్. 54

ఉ. ఇందులకేల రావయితి - విన్ని దినంబులదే మొయంచు నే
వందురుచుంటిఁ జాలమది - వచ్చితి విప్పటికైన మేలు నా
యందము దోసంగు గల్గుటనో - యన్యుల మైత్రి శుభంబటంచు నీ
కుందలఁ బుచ్చవించుటనో - కొంకక దేమికతం బొవల్కుమా. 55

ఉ. నిక్కము నీకుఁ జెప్పెదను - నేఁడును రేపును నీ పురానికో
నక్కడికేను రావలయు - నంచు దృఢంబుగ నెంచియుంటిఁ జు
మ్మెక్కడికేగియుంటివొకో - పెచ్చగు కార్యము లెవ్వి చేసితో
యొక్క దినంబువచ్చి చన - నుండదె తీఱిక నీకుఁ బుష్కరా! 56

క. అనియడిగిన నప్పుడు నా । కనుఁగొలఁకుల శోకబాష్ప - కణములతోఁ గన్
దనువున దౌర్బల్యము నా । ననమున దైన్యంబువొడమె - నడుకొనెపదముల్. 57

గీ. అట్టిదశనొందెపలుకకు - న్నట్టినన్నుఁ । గాంచి నలకూబరుఁడు సంశయించి చాల
వెఱపు నాశ్చర్యమునుఁ జెంది - వేగఁ దెలుపు । మేమివాటిల్లె నీచింత - కేమికతము. 58

ఉ. ఇంతటిదుఃఖమెన్నఁడు వహించిన వాఁడవుకావు నీవును
స్వాంతుఁడవెన్నఁగాఁ బరమ - శాంతుఁడవాతత నీతిశాలివ
శ్శాంతదయాపరుండవు నిరస్తకుశీలుఁడవట్టినీకుఁగీ
డెంతటివాఁడొనర్చెనది - యెయ్యదివల్కుము వేగఁ బుష్కరా! 59

గీ. ఎప్పుడునుఁ జూచువచ్చిన - నెంతయేని । వేడ్కనుండుదు వరయని - వ్యథ మెఱుంగ
నిట్టివంతకుఁ గారణం - బట్టిదొక్కొ । యోర్చి వివరింపుమనిన నిట్టూర్చి నేను. 60

సీ. అలకకుఁ బైనవనాట మేఁద - లచ్చటఁ జేరిన యంతదాఁక నుం
గలిగిన మచ్చరిత్రము నొ - కండునువీడక లజ్జదోఁచియుం
బలికితి, నాలకించి యొక - భంగినిఁ గొండొక సేపతండుని
శ్చలతవహించియుండి కవి - షాదముఁ గాఁ దలయూఁచియిట్లనెన్. 61

క. భావింపక తూచనిపనిఁ । గావింపఁగఁ దగునె? చేదుఁ - గఱచితివి నుమీ!
దైవోపహతుఁడు మతిచెడి । పోవఁడిఁ గలిగించు పనుల - కాసక్తిఁ గొనున్. 62

చ. ఒఱపునుజవ్వనంబు పసోయ - లొప్పగు జాతియుఁ గల్గుకామినిం
దఱిసిననీవకాదు భువిఁ - దాపసులైనను చంచలాత్ములై
తెఱఁకువలేక వెంటఁబడి - ద్రిమ్మరుచుండుదురట్టె; కానినీ
కిఱుదగు దుర్దశానుభవ - ఖేదము నెంచి తలంకెదన్ మదిన్. 63

మ. అకటా! యెంతటిమాట వింటినివయస్యా! శాపమింకెన్ని నా
ళ్లకుఁ దీఱంగలదొక్కొ? నీవెటులనాలాగన్యరూపంబుతో
సకలంబున్ విడిభీకరాటవుల సం - చారంబుఁ గావింతువో?
యొకనాఁడో యొక పక్షమో నెలయొ బాయున్ నాటికంచెన్నఁగన్. 64

వ. దైవకృతంబిట్టిదయ్యె. వగచినఁ బ్రయోజనంబుగలుగదు. యీయడరుననుభవింపకతప్ప దది యట్లుండె. నీచరిత్రంబునకు సంబంధించినదియు నే నెఱింగినదియు నగువిశేషం బొకటిఁ జెప్పెద. నందువలన నీకుశాపంబుగలుగుటకు నిమిత్తంబైన యాసుందరాంగి యొక్కయు నమ్మునియొక్కయు వృత్తాంతంబు బోధపడఁగల దాకర్ణింపుము. 65

ఆ. జటిలుఁడనెడి తపసి - యటవిలో వింధ్యాద్రి । చెంతనిష్ఠఁ దపముఁ - జేయుచుండు
నతఁడె నిన్నుఁ దిట్టి - నట్టిమునీశ్వరుం । డావనంబె వాని - యాశ్రమంబు, 66

చ. అతనితపోగ్నిధూమశిఖ - లంతటదిక్కులునిండి మింటికు
త్ప్లుతములైనఁ గన్గొనిను - పర్వవిభుండు నిజాధిపత్యమా

ప్రతిగొనునేమొ మీఁదటఁ - పఃపరిపూర్తి యొనర్చియుంచుఁడా
మతివెలఁగంది మానినియు - మంబును భంగమొనర్చు యోజనన్. 67

క. అంగుగలదేవతావే । శ్యాంగనయును నేర్పుతోయును - నగు హేమాఖ్యన్
భంగంబుఁ జేయుమమ్ముని । పుంగవుని తపంబు వేగఁ - బొమ్మని పనిచెన్. 68

చ. అనిన మానివల్లభున - కంగజతాపమెసంగఁ జేసిన
మ్మదమునఁ గూడి శీలపరి - ముక్తినొనర్చి చనందలంపఁగా
నదమలమానసుండతఁడు - సంశయమంది లతాంగిచిత్కలన్
గదలిక మోగదృష్టిఁ గని - కన్నెఁ జనేసి శపించె తాయిఁగాన్. 69

వ. ఆజటిలుని యాశ్రమంబునకు సమీపంబునఁ బురాతనంబగు దుర్గాలయంబు గలదది మున్ను మాయావియను దనుజునికుమారుండును లోకకంటకుండును నగు కంటకుండను రాక్షసుండు నిలింపుల జయింపఁ దలంపుఁగొని కలహాశనునియుపదేశంబున దేవినారాధించి వరంబుఁ గైకొన నిశ్చయించి యవ్వాటినాలయంబు నిర్మించి యందు కాళికను బ్రతిష్ఠించి పూజించుచు కల్పోక్తవిధింబప్పి వర్తించినకతంబున యామహాశక్తివలన నిహతుండయ్యె. నది మొదలుగా నవ్వాటునకుం బోవ ప్రజకఁ జనులు భీతిల్లుచుండుదురు. నీకు మునివరుండు నిర్దేశించిన కాళికాలయంబిదియె యతనిచే శపింపఁబడిన హేమయు గుడియందు శిలావిగ్రహంబై యున్నయది. పుష్కరా! యింక నటుమీఁద జటిలునివృత్తాంతంబు నంతఁ దెలిపెద వినుము. 70

గీ. అటుల జటిలునిచే శాప - మంది హేమ । యుపలమగుటయుఁ జెలులేగి - యపుడు దివిజ
భర్తకెఱిఁగించి రదివిని - పాకవైరి । వగచి విధికృతమనుచు భావమునఁ దలఁచె. 71

క. అంతట వెండియు జటిలుఁడు । వింతగఁ గడునిష్ఠఁ బూని - విష్టపములకున్
సంతాపము వాటిల్లఁగ । నెంతయుఁ దప మాచరింప - నెఱిఁగి భయమునన్. 72

క. రంభను బనిచిన నదిముని । జంభారితపంబుఁ జెఱుపఁ - జాలునటని యా
జంభారిదానికాయా । రంభఁ జెఱిఁగింపఁ దలఁచి - రావించుటయున్. 73

గీ. సురుచు చద్వయ నిర్జిత - కుంభికుంభ । దంభ ప్రారంభ యతులన - ద్వాగ్విజృంభ
బంభరాలకమాని భా - వప్రలంభ । రంభ సనుదెంచె మిగులసం - రంభ మొప్ప. 74

క. ఆరంభను విరతాభిమ । తారంభను గాంచి జిష్ణుఁ - డువతిరో! నేవిం
ధ్యారణ్యంబునకుం జని । నేరిమి జటిలుని తపంబు - నెఱిఁ జెఱుపుమనన్. 75

క. అంగీకరించి వేగ య । వంగుని సమ్మోహనాస్త్ర - మగు ననఁ దగియా
యంగన సని జటిలునిఁ దన । కుంగడు వశ్యునిగఁ జేసి - కొనియెన్ గడఁకన్. 76

వ. అవ్విధంబు వివరంబుగాఁ జెప్పెద నాకర్ణింపుము. 77

క. ప్రకటవ్యామోహప్రద । సకటాక్ష నిరీక్షణముల - సారించుచుమా
నికినికటంబున నటునిటు । సకియ మెలఁగుచున్నఁ గాంచి - సంశయ మొదవన్. 78

ఆ. జ్ఞానదృష్టిఁ గాంచి - తానుసర్వ మెఱింగి । కోమలాంగిఁ జేరి - కోపగింప
కతఁడుతమియనిస్పృహాయునాత్మఁ బెనఁగొన । లపము మోనర్చునట్టి-తలఁపువిడిచి. 79

క. అప్పుడేర్పడఁగా రంభకు । విపులముగా హేమకథను - వివరించియనున్
చపలాక్షి ! నీవునటువలె । కృపగలుగని దానవేని - కీడగుఁజుమ్మా ! 80

చ. వనరుహగంధి ! నీవిటకు - వచ్చిన కార్య మెఱుంగనైన నేఁ
గనలువహింప నీపయినిఁ - గల్గినమాట నెఱుంగఁ జెప్పెదన్
విను, మిఁక నీవ్రతుంగడును - వేశ్యవు హేమనుబోలె; నమ్మఁగాఁ
జనదుమిముఁ, దలంపగుణ - సంపదమీరయెడఁ గల్గ దెప్పుడున్. 81

క. ఏజాతికైనఁ గానియు । నాజాతిగుణంబులేక - దాయొదవుభువిన్
రాజిల్ల రాగిఁ జల్లిన । రాజసములు పండునటవె - రంభా! చెపుమా. 82

ఉ. జంతలుగారెమీరు నిము - సంబున నెంతటివానినైన స
త్వాంతము నంకరైమెలఁగు - నట్లొనరించుకొనంగ నేర్తురా
నంతియకాని కూర్మియిను - మంతయుఁ గల్గదుమీకు, హేమము
న్నింతటికంటెఁ జెప్పి తుద- నెల్లనుఁ గల్లునేసెఁ దాఁ జెడెన్. 83

గీ. కానమిము నమ్మరాదన్నఁ - గాంతనవ్వి । యటులనెంచంగవలదు మీ - యాజ్ఞరీతి
మెలఁగఁగలదాన ననుచున-మ్మిఁ చెనతని । నతఁడు మెచ్చి లతాంగికిట్లనియెనపుడు. 84

వ. ఇంద్రుండు నాతపోభంగంబుఁ జేయుటకై నిన్నుఁబుత్తెంచుట నే నెఱింగియు నీపైఁగల ప్రేమకతంబున భవద్వచనంబులునమ్మి కినియక నిన్నుఁగూడిసుఖింపనెంచితిఁ గాన మదీయశీలంబు విడిచెద నింక నీవువర్తింపవలసిన విధంబుఁ జెప్పెదవినుము. 85

సీ. అశ్వమేధాదిమ - హాయాగములుచేసి - పరమపుణ్యాత్ములై - పరఁగువారు
నస్తోకదానస - ర్మాదిసత్క్రియలుగా - వించితత్ఫలమొంది - వెలయువారు
నిష్ఠాగరిష్ఠులై - నిశ్చలమతిఁ దపం - బొనరించియనఘులై - యున్నవారు
సురధరాసురభక్తి - పరులై వ్రతంబులఁ - జేసినిర్మలమతిఁ - జెలఁగువారు

గీ. నంటఁదగుఁగాని నినునింక - నన్యులెపుడు । నంటఁగారాదు ననువీడి - యరుగరాదు
పరులఁగనులెత్తి కనరాదు - పలుకరాదు । చెలువ ! యిదినీకుఁగట్టడ - చెప్పినాఁడ 86

క. ఈరీతి నుండినన్నున్ । గూరిమి మీఱంగనేలు - కొనఁగల్గినహా
గారవమున నీమాటకు । మారాడక మెలఁగుచుండు - మానుదుఁదపమున్. 87

క. తమవాంఛా సిద్ధికినై । సమయోచితముగ వచించు - చానలనుడువుల్
భ్రమపడినమ్మిన మనుజుఁడు । తమిగాలము మ్రింగుమీను - దశఁదాఁజెందున్. 88

ఉ. ఏడుచునవ్వుకోపము వహించు వగల్పచరించుభీతిలున్
వేడుకనొందుసోలుఁగడు - వేదనఁజెందుఁ జలంబుఁగైకొనున్
వీడనివంతఁదిట్టుదరు - ణీమణి నేర్పునవాంఛితాప్తికై
యోడకలొంగఁజేయు సమ - యోచితభంగి మెలంగిపూరుషున్. 89

ఆ. కాంత! మిమ్ము నమ్మఁ - గాఁజనదైనను । నొకట రెంట నెఱిఁగి - యుడుగుటొప్పఁ
జెడితిమున్నె కర్త - చెప్పినమాటల । నాలకించి నీవు - నటులనైన. 90

క. శాపంబు నొసఁగుదునునీ । వీపద్ధతులెంచి యిచ్చ - యించి నిలువఁగా
నోపిననుండుము నికిది । యాపదగాఁ దోఁచెనేని - యరుగుముదివికిన్. 91

వ. అనిచెప్పిన. 92

గీ. పడతి యామాటలకు నొప్పఁబడకయున్నఁ । గార్యభంగంబు వాటిల్లఁగదయటంచుఁ
జిత్తమునఁ నెంచి యందెదఁ - జెప్పినటుల । ననియె, విడిచెదపోనిష్ఠమునివరుండు. 93

క. ఆదిమొదలు మునినాథుఁడు । వదలని కారణము వలన - వనజాక్షినన్
గదియంగరాక మసలిన । నిదియేమని సంశయించి - నే నెఱుఁగమిచేన్. 94

మ. చిరకాలంబుననుండి నాయెడల సత్క్షీణానురాగంబు ని
బ్బరమాశాళియు గల్గియుండునదియే - భంగిన్ నిరోధంబొ తా
స్థిరచిత్తంబున రాకయున్నది, మహో - చిత్రంబు మున్నిన్ని నా
శ్లిరయంగాఁ జనుదేరకుండు తెలుఁగన్ - హాళిన్ విసర్జించెనే. 95

క. నాపైని వలపుతొలఁగెనొ । కోపించి బిడౌజుఁడెరుగఁ - గూడదనుచు నా
జ్ఞాపించెనొ పుణ్యాత్ముల । దాపుననున్నదియొ వీడి - తాఁజనరామిన్. 96

గీ. అనివిచారించి తగువారి - ననిచి యునికిఁ । దెలిసికొనిపోయి మానిని - ద్రించువేళ
నతివనెడగల్గఁ బిలిచిన - యరుగుదెంచి । యలమి ననుఁగౌఁగిటంజేర్చి - యాసదీఱ. 97

వ. సమీపంబునంగల పూవుఁటీరంబునకుంగొనిపోయి యసమశరుని కేళిఁదేలించి, యనురాగంబు తేటపడ బహువిధసంభాషణంబులు నెఱపిన తదనంతరంబున, నీవిచ్చటి కేలవచ్చితి వని యడిగిన. 98

క. అసారస ముఖినాతో । నీసందేశంబుఁ దెలిపి - యిది నిర్జరరా
ట్ఛాసనముగాన కినియకు । మీసరణిని వచ్చుచుండు - మిటకనుదినమున్. 99

ఉ. స్నానము సేయఁ జన్నపుడు - సంధ్యయొనర్చెడివేళ దేవపూ
జానియతిన్ మెలంగుతఱి - సత్ఫలముల్గొనివత్తునంచుఁ దాఁ

గానమందుఁ గ్రుమ్మరెడు - కాలమునన్ నిదురించుజామునం
గాని విడంబుపూనినను - కావున రమ్మ పుడిందువేడుకన్. 100

వ. మునివరుండు నన్ను పరులంగాంచి భాషింపఁగూడదని యాజ్ఞాపించియున్నవాఁడు. కావున నతండిప్పటిమనయుదంతం బెఱింగిన మిన్నకుండువాఁడుకాఁడు. మనమిచ్చోటఁ దడవు సేయఁదగదు. నేనింక నతనిచెంతకుం బోయెదనని పునరాలింగనంబుఁ గావించి మఱియుం గొన్ని రహస్యంబు లెఱింగించి యాశ్రమంబునకుం బోవుటయు, నంత నేనటనుండి చనుదెంచి నాఁడు మొదలారమణీమణికి ఆపినచందంబునఁ బ్రతిదివసంబునను నచటికిం బోయి వచ్చుచున్నవాఁడ నేతద్వృత్తాంతంబు నీకుం జెప్పవలయునను కుతూహలంబుతో నెపుడు వత్తువోయని నీరాకం బ్రతీక్షించుచుంటిఁ బుష్కరా! యిపుడువచ్చితివని సంతసించితిఁగాని నాకంతోషంబు వితయగులాగునభయంకరోదంతంబుఁ జెప్పితివి. నామనంబునఁ గర్తవ్యంబుతోఁపకున్న యదియని విశేషంబులన్నియుం జెప్పి కొంతదడవు మిన్నకుండి పిమ్మట. 101

చ. కడచినదానికై వగచి - కార్యము లేదికఁ గాన నీవిటన్
దడవుగనుండకేగి గహ - నంబున మానివచించినట్టి యా
గుడినివసించికాళికన - కుంతితభక్తి భజించుచుండు మి
య్యుడుమలుదీఱునంచు వచి - యించి మదింగడుజాలిఁ జెందినన్. 102

వ. నేను సురపురనివాసుండనై యుండియు తత్పూర్వం బెపుడును రంభనుజూచియుండని కతంబునఁ దెలియక నేవలచి కవియనెంచినది నాప్రియమిత్రుండగు నలకూబరుని నేస్త కత్తెయగు రంభయేయని యతఁడుచెప్పినయుదంతంబువలన నెఱింగినవాఁడనై యట్టి సఖునివిషయంబున నేనుకావించిన యవజ్ఞ తలంచి లజ్జయుఁ బశ్చాత్తాపంబును మనంబునఁ బొడమి, యంతటియపకృతిఁ దనపట్లఁ గావించిన నాయందుకినుకవహింపక మదీయ దుర్దశకువగచుచున్న యతనిసద్భావంబునకు మెచ్చి యించుకధైర్యంబుఁ బూని యప్పుడు.

చ. విధికృతమా టెఱింగియు వి - వేకివినీవు ననున్ గురించి యి
వ్విధిఁ బరితాపమొందుటన - వేత్తితనంబు గుణాఢ్య! నీమనో
వ్యధవిడుమంచు శాంతమగు - వాక్యములన్ ధృతిఁబూనఁజేసి నే
నధికరయంబుతో నతని - యానతిఁగైకొని యెట్టకేలకున్. 104

క. అటనుండికదలి విధినా । కిటువంటిది పోయటంచు - నెంతయువగతో
నిటకరుగుదెంచి యాగుడి । నటునిటుఁ జరియించుచుండ - నాసమయమునన్. 105

క. ఆశరీరివలికెఁ బుష్కర ।। కుశలంబగు మాటవినుము - గొబ్బునగుడి ప్రా
గ్దిశనీకన్నులకుందోఁ । చుశమీమూలమునఁ ద్రవ్వి - చూడుము, యచటన్. 106

గీ. అద్భుతంబగునట్టి యోగాశ్వ మొకటి । కజ్జలకరండ మొకటియుఁ - గానుపించు
సిద్ధుఁడొక్కండు మునుసిద్ధిఁ జెందువేళ । నచటఁ బూడిచియుంచెఁ దా - వదియు నదియు. 107

చ. తలఁచిన చోటికిం గొనుచుఁ - దక్షణమేగఁగ నేర్చు వాజిక
జ్జలమునుఁ గంటరాచికొని - చక్కఁగఁ జూచిన నెంతదవ్వునం
గలుగు విశేషమైనఁ దగఁ - గానఁగవచ్చుఁ జుమీ యటంతె కా
దిల నెట నెవ్వరేమి పచి - యించినవే వినవచ్చు వింతగన్. 108

క. కైకొనుము పోయి వానిని । నీకు శుభంబగును దైవ - నిర్ణయమునకున్
వ్యాకులపడఁగా రాదెద । లోకము సుఖదుఃఖమయ మ - లుకుదురె ధీరుల్. 109

క. అని తెలిపిన నచ్చోటికిఁ । జని పుడమినిఁ ద్రవ్వి వినిన - చందంబున నం
డినఁ గని యా రెంటిని మె । ల్లనఁ గొని నేమరల దేవ - శమ్ముఁ జేరుటయున్. 110

క. తనువు వివర్ణంబయ్యెన్ । సను నే నెఱుఁగమి ఘటిల్లె - నయనంబులకుం
దనరెను సనిమేషతయుం । తనెమనుజాకార మొదవె - తత్వము మారెన్. 111

క. శ్రమవోఁచె నేదెసం బర । గమన ప్రజ్ఞయును బలముఁ - గడునాకలి ద
ప్పి మొదవె నొగిపూర్వజ్ఞా । నము సెడె దేవత్వ మెడలి - నరుఁడనగుటచేన్. 112

ఉ. అంతట నేమి సేయుఁదు న - టంచు వివేచన సేయుచుండి నా
స్వాంతము శాంతినొందమి వి - చారసముద్రములో మునింగి నేఁ
గొంత ధృతిన్ వహించి యిటు - గుందగ నెవ్వరు మాన్పువారు ని
శ్చింతనిటన్ వసించి నుతి - సేయుచునుండెద దుర్గ నెప్పుడున్. 113

క. భాగ్యాను సారముగ భువి । భోగ్యములగు మేలుకీళ్లు - పొడము తలంపుల్
భాగ్యము మూలం బెంతటి । యోగ్యులకేనియును దొలఁగ - దొనగూడంతజేన్. 114

మ. జనకుం డంబుజనాభుఁ డంబ సిరి య - స్త్రంబుల్ సరోజాదులై
దనిరుద్ధుండు సుతుండు మామ శశి దు - గ్ధాంభోధి మాతామహుం
డనివార్య సమశక్తియుక్తుఁ డగుఁదా - నయ్యున్ మరుం డుగ్రులో
చనవహ్నిన్ సమసెన్ వృథా చనవ - శ్యం బేర్చుఁ బూర్వాఘముల్. 115

ఉ. వర్జితదోషుఁ డెంతయును - వైభవశాలి మహాధ్వరార్చితుం
డూర్జితశక్తి సంకలితుఁ - డుగ్రతరాశనిధారి నిత్య వి
స్ఫూర్జిత తేజుఁ డింద్రుఁడును - బూర్వ మొకప్పుడు కోలుపోయెఁ దా
నిర్జరరాజ్య భోగమును - నేరరు పో విధిదాట నెవ్వరున్. 116

ఉ. అంతటివారలే యొదవి - నట్టి విపద్దశలం దొలంపలే
కెంతయు వంతనొందిరను - నెంచిన నేనన నెంత ? దీనికై

చింతిలనేమి గల్గుభువిఁ-జేసినవారికిఁ జేసినంతయా
నంతియకాని మిక్కిలిను-ఖానుభవంబదియేల చేకుఱుఙ్. 117

ఆ. అనుచునిశ్చయించి - యదిమొదల్గొన్నాళ్లు । దుర్గనధిక భక్తి - తోడనమ్మి
పూజసేయుచుండఁ-బొడసూపి యాదేవి । తెలుపుమేమి వరము - వలయుననియె. 118

వ. కాళికాదేవి నన్నట్లడుగుటయు. 119

క. ఎదియెట్లు కావలయునని । మదిఁదలఁచినఁ దలఁచుకొన్న - మాడ్కినపుడెనా
కదియట్లొదవెడు వరమీ । గదనమ్మా ! జనని యనిన - కాళికనగుచుఙ్. 120

క. ఈవరమును నీవింకటి । తీవరమునఁ బడయలేవు - తెగియొకయువిదఙ్
గావిడిన నొసఁగుదును నీ । కావిధమెఱిఁగింతు వినుమ - యదియెట్లన్నఙ్. 121

క. అవివాహితయుంజవ్వని । యువివేకియు రూపవతియు - నుర్వీశ్వర సం
భవయునసహోదరియునా । యువిదనుగై కొందుఁగాని - యొల్లనితరులఙ్. 122

వ. అనితిరోధానయగుటయు, నాటఁగోలెదేవియానతిచ్చిన లక్షణంబులుగల జవరాలెచ్చటఁ గలుగునోయని యంజనప్రభావంబున నప్పుడప్పుడచ్చటచ్చటవిలోకించుచుండి నేటిది నంబు మదీయదృష్టిమీ పురంబునఁ బ్రసరించిన నీయందంతఁబంతయుం దెలిసికొని దుర్గ కుఁబ్రియంబగు సర్వలక్షణంబులును నీయందమరియుండుటఁగని సంతసించి కపటవేషం బునమాయాసైంధవంబారోహించి నీయొద్దకుఁజనుదెంచి భవదిచ్ఛానుగుణ్యంబుగాఁ బ్రసక్తినడిపి నమ్మికఁబుట్టించి బలిఁబెట్టుతలంపున నిలింపమార్గంబున నిన్నిటంకుంగొని వచ్చితి నటుమీఁద జరిగినవృత్తాంతము నీవెఱింగినదియ యనిపలికి మఱల నిట్లనియె. 123

శా. ఓశాతోదరి ! నీవునన్నటులనేఁ-డుగ్రాసిచేఁద్రుంపఁగా
నాశాపంబు తొలంగిపోయెఁగలిగెఙ్ - నాస్వస్వరూపంబుమ
న్లోకంబేదఁగఁ గంటినిప్పటికి; నిఙ్-గీర్తించియీచిత్రసం
దేశంబేర్పడఁ బల్కిపోవుటకునై - నేవచ్చినాఁడంబుమీ! 124

ఆ. ఇదిమదీయ చరిత - మిపుడు పూర్వజ్ఞాన । మొదవెగాన నెఱిఁగి - కొదువలేక
చెప్పినాఁడనీకుఁ - జెలువ ! యింకేమైన । నడుగవలసియున్న - నడుగుమనిన. 125

గీ. ఊబిపుట్టువు రేకుల - కుపమలైన । కనులనానంద బాష్పంపు - కణములొలుక
వింతయగుపుష్కరుని కథ - వినివెలంది । యబ్బురంబంది యతనికిట్లనియెనపుడు. 126

క. అటులనిరువుర శపించిన । జటిలుండెటువోయెనొక్కొ - చర్చింపఁగ నిం
తటిదనుక బ్రతికియుండునె ? । దిటముగ నీకతనిపోక - దెలియునె చెపుమా. 127

ఆ. నావుఁడతఁడు బెక్కు - నాళ్లకుముందున్న । వాఁడుగాననిపుడు - పలుకఁజాల
నెటులనయ్యెనొక్కొ - యతనిమీఁదదైవంబె । ఱుంగుఁగానినే నె - ఱుంగనబల! 128

గీ. అనుచువదియుంచె గంధర్వు - డంతలోన । నచటికొకమాని సనుదెంచి - యల్లనగుచు
నేమియనుచుఁగాక యున్నాడ - నింతదనుక । జటిలుఁడను నేన; మీ కేల-సంశయంబు.

వ. ఇపుశోకరోపషధికొఱకరుదెంచి యీగుడికిసమీపంబునఁగ్రుమ్మరుచుండి ప్రస్తావవశం బున మీరునన్నుఁజేర్కొని మాటలాడుచుండుటనాలించి మీసందియంబునారించి పోవఁదలంచి వచ్చితింజుమీ! యనినఁ బరమాశ్చర్యసంభరితాంతరంగులై తత్పూర్వుం బతని నెఱింగియున్న హేమయుంబుష్కరుండును సాష్టాంగదండప్రణామంబులాచరిం చిరి. రాజపుత్త్రియునమస్కరించిభక్తివినయంబులెసంగ నమ్మునిపతికిట్లనియె. 130

మ. ఇపుడీహేమయుఁ బుష్కరాఖ్యుఁడును దా-మెన్నాళ్లకో పూర్వము
గ్రశాపంబుల నొందినారమని వ-ల్కన్వింటిమీరీమహా
విపినక్షోణిని నాటనుండియును ని-ర్విఘ్నంబుగా నెవ్విధిం
దపముంజేయుచు నుంటిరో నోకోమునినా-థా! చిత్రమైతోఁచెడిన్. 131

క. హేమను శపించినంతట । నామఖపుఁడు వీతపోమ-హత్త్వముఁ జెఱుపం
గామరల రంభనునుచుట । నీమాన్యుఁడు సెప్పె రంభ - యిపుడెట కేగెన్? 132

ఉ. నావుఁడునవ్వి నీకిదిమ-సంబున వింతగఁదోఁచెనే? లతాం
గీ! వినుపల్కెదంజెరయుఁ - గ్లేశముదుర్భల క్షుత్పిపాసలుం
బోవఁగఁజేయఁజాలు గుణ - ముల్గలయోషధులన్ భుజించి మే
మావడిలేక యోగమహి - మాతిశయంబున నుందుమిద్దరన్. 133

గీ. బ్రదుకదలఁచిన యన్నాళ్లు - బ్రదుకుటకును । నెపుడుమదిలోవిరక్తి వ-హింతుమపుడు
తనువువిడుచుటకును శక్తి-తనరుమాకుఁ।దరుణి! కనలేరు మామహ-త్త్వంబుఁబరులు.134

ఉ. ఎంతటికైనఁజాలరె ము-నీంద్రులుకాంచి యెఱుంగవొటచే
వింతగఁదోఁచెనీకు విను-వింగడ మేమియు లేదునమ్మియ
త్యంతగుణ ప్రదంబులగు - నట్టిమహౌషధులన్ భుజించియ
శ్రాంతము నిచ్చమైఁదపము - సల్పుచునుండుదు జీవధారినై. 135

వ. మాబోంట్లుపెక్కునాళ్లుజీవించుటకుం దగినకారణంబెఱింగించితి నింక నీవడిగినరెండవది యగు రంభవృత్తాంతంబుఁజెప్పెదవిను మవ్విధంబున హేమశాపంబునొందివనినపిమ్మట సంక్రందనుండు మరల నాచెంతకు రంభనుబనుచుటయు, నది మొదలు తనశాపంబుతీ ఱువరకును సమస్తవిషయంబులనుఁ బుష్కరునివలనవినియున్న దానవు, కావున దాని మరలఁదడవంబనిలేదు. నావలనఁబుష్కరుండవ్విధంబునఁదిట్టువడిపోయినంతట. 136

క. నాకుం దెలియఁగనీయక । నాకేవజనించుభంగి - నలకూబరునిం
జేకొనియుండుటయునునతఁ । డీకానకువచ్చిచనుట - నెఱిఁగితలఁపునన్. 137

వ. రంభదుశ్శీలంబునకుం గినిసి, యోషీ! నీపైమక్కువఁ జేసి తపంబుఁ జాలించి నీతోడిదియలోకంబని తలంచి నమ్మియున్న నన్నుఁ గికురించి ప్రియంబున మఱియొకనిం గలిసి వర్తించుచు నిరపరాధినియుంబోలె నటించుచున్నదానవు. నీప్రవర్తనంబు సర్వంబును గోచరంబయ్యె. ఇంతటియకార్యం బొనరించితివి గావున భూలోకంబున మానవయోనిం బుట్టుమని శపించితి నయ్యవసరంబున రంభాసంగమవాంఛం జనుదెంచి చెంగటికుడుంగంబునఁ డాఁగియున్న నలకూబరుండు నుద్యద్గోచరుండగుటయు వానిం జేరంజని యాగ్రహంబున. 138

గీ. నన్నుఁ గికురించి నేఁగోరి-కొన్నదానిఁ । గవయఁదలకొంటి వగుటచే - భువి నిరంభ మాడ్కిఁ బుట్టుము నీవును - మనుజయోని । ననుచుఁ దిట్టినవారు భయంబుఁ జెందె. 139

క. కామోద్రేకంబునఁ గా । గాములు యోచింపలేక - కడుమీయెడలన్ మేమపచార మొనర్చితి । మౌనివరేణ్యా యింత - యనువిధికృతపకా. 140

వ. కరుణించి శాపావసానసమయంబు నను గ్రహింపుఁ డాయని ప్రార్థించిన వారియందు జాలిఁ జెందినవాఁడనై మీరిరువురును బాహుజకులసంభవులరై యనూనరూపలావణ్యాది శుభలక్షణంబులఁ బ్రసిద్ధివడసి సమస్తభోగంబులనుభవించుచుం బెద్దకాలంబుండి యనంతరంబున స్వస్వరూపంబుల నొంది మీమీస్థానంబులకుఁ జేరఁగలరు. మఱియొక విశేషంబు వినుండు. 141

గీ. మీరలొండొరులనయంబు - మిగులవలచి । యుండువారలు గావున - నుర్వి మీరు సతియుఁ బతియును నై లోక-సమ్మతముగ । సిరియు రాజ్యభోగంబులుఁ - జెందఁగలరు. 142

క. సత్యమున నొకరుబాతి । ప్రత్యంబున నొకరుమించి - వర్తింతురు మీ కత్యంతకరుణ విష్ణుఁడు । ప్రత్యక్షంబగును పిదప - భావుక మొదవున్. 143

వ. మీరు మనుజులై జన్మించుటకు నిమిత్తంబైన యీవృత్తాంతంబు త్రిమూర్తులకుఁ దక్క తక్కిన వారికెఱుఁగఁబడక యుండఁగలదు. చయ్యన నింకఁ బని వినుండని వారల ననిచి, యప్పటికిఁ దప్పని తోఁచిన మదనుచిత్రప్రవర్తనమునకు వగచి యంతనట్టి దుర్వ్యవసాయంబునకుఁ జిత్తంబు నాయిత్తపఱనీయక యోగ్యంబగురీతిని కాలంబు గడపుచుఁ దపంబొనర్చుచున్నవాఁడ నీయడిగినప్రశ్నంబులకు సదుత్తరంబు లిచ్చితి ననిపలికి యాచిలుకలకొలికి కతఁడు మరల నిట్లనియెను. ఆప్రకారంబున నావలన శపింపఁబడిన రంభానలకూబరులు మారాడ నొరరాక కటకటంబడి పోయి యిరువురు నిరుదేశంబుల భూభర్తలకుఁ బుత్త్రిండును బుత్త్రికయు నై జన్మించి దినదినాభివృద్ధిఁ జెందుచుండ వారికి యౌవనం బంకురించె నప్పుడు. 144

సీ. దైవికంబుగ నొక్క - తఱివారలిరువురు - నొకచోటఁ జేరితా - మొకరి నొకరు వీక్షించుకొనుటకు - వేళ చేకూరుట - యున్న మదమలోవమా-నని విరాళి

నొందిరంతటిలోవి - యోగంబువాటిల్లె - నది మొదలొండొరు-లున్మదముతో లఁగి
రేలుంబనల్లునా - ర్తినిఁజెందివెతవడు - చున్నవారింక మే - లొందగలరు

ఆ. వన్నెలాడి! వింటె - కొన్నినాళ్లకులోన । నామనుష్యజనిత - కాముకులకు
జరుగఁగలదనుమ్ము - పరిణయంబటుమీఁదఁ । బొసఁగు నెల్లగతుల- భోగములును. 145

గీ. చానరో! మఱియొక రహ-స్యంబుగలదు । గానియది చెప్పరాదింక - పైనిఁగొంత
కాలమరిగినఁ దెలియఁగాఁ-గలవునీవు । పోయెదతపంబునకు నేను-బ్రొద్దువోయె. 146

చ. అనవుఁడు నబ్బురంబొదవ - నంగన యిట్లను నో మునీంద్ర! మీ
కనమతి గల్గరిద్ధరణి - నింతటినన్నుత యోగసత్త్వసా
ధనులగుటే నెఱుంగకమ - దంబున నిన్నిటిఁ జెప్పనంటిలోఁ
గినియక తప్పుగాఁదలఁచి - కేకక మన్ననఁజేయుఁడాదయన్. 147

వ. అనిపలికిన యాకలికి పలుకులకు జటిలుండునగి, చాలుఁజాలుమావంటివారికిఁగోపమెక్క-
డిది; సందియంబుగల యర్థంబు నెఱిఁగినవారినడిగి తెలిసికొనుట నేరంబేలయగు దీనికింగిని
యుదు నే; నావలన నీకుఁ బెక్కుసంకటంబులు తటస్థించెఁగదా! యని నేనుమనంబున
వగచుచున్న వాఁడ పుష్కరునిశపింపకుంటినేని నీకీకష్టంబులు సంప్రాప్తింపనేరవు. ధ్యానం
జేసి యిపుడిన్నిచిత్రంబులు పుట్టె. కడచినపనికివిచారించుట ప్రయోజనంబుకాదు. నీచరి
త్రంబంతయు నేనెఱుంగుదును. 148

శా. ఓబింబాధర! దైవచిత్రమిదిని - న్నోలాకునొందించెని
ట్లాబన్నంబు తొలంగె సౌఖ్యపమయం-బాపన్న మానింకగా
రాబంబొప్పఁగ నీప్రియుంగలిసి యా-రా! యంచు ధాత్రీజనుల్
నీబంధుల్ నుతియింపవర్ధిలుము రా-ణించుచున్ భవ్యభోగముల్. 149

చ. అలఘుతర ప్రవీణ లర - యన్మన హేమయుఁబుష్కరుండు నే
యలజడినొంద నీకనిమి - షార్ధములో నినునీదురమ్యని
ర్మలమణి హర్మ్యసీమనిడి - రాఁగలరంతట వేలువాటిలం
గలదు నిజంబునీకుఁ దల-కంబనిలేదికనేనువోయెదన్. 150

క. అల్లిచెప్పి పుష్కరుని హే । మునుగని మారీక్షణమున - మదపతినిరయం
బునఁగొనిచని హర్మ్యముపై । ననువొందఁగఁజేర్చి యరుగుఁ-డనిశాసించెన్. 151

గీ. మంచిదాలాగుగావింతు - మంచువారు । మ్రొక్కిరతనికిఁ దానును - మ్రొక్కె రాజ
తనయయందఱదీవించి-చనియెజటిలుఁ । డాశ్రమమునకుఁ గడుఁదడ-వయ్యెననుచు. 152

క. అంతట హేమాపుష్కరు । లెంతయు సంతోషమును వ-హించిధరిత్రీ
కాంతాత్మజ నిలునేర్పఁగ । మంతనమొనరించి యపుడు - మహామదలిర్పన్. 153

చ. జలరుహగంధి! నీవు నిను - సంబుకనుంగవమోడ్చియుండుమా
వలఁగనవచ్చునన్న నర - పాలకపుత్త్రిక యట్లనేసె; యా
వెలఁదుక హేమ పుష్కరుఁడు - వెంబడిరాఁగొని పోయివే యథా
స్థలమునడించి చూడుమిఁకఁ - జక్కఁగఁగన్నులు విచ్చినావుఁడున్. 154

క. కనకనిభాంగి యశోవతి । తనమేడం జేర బెటేఁగి - తగవారికివం
దనములొనరించె నంతట । వనితను దీవించిచనిరి - వారుముదముతోన్. 155

ఉ. అంతటఁదాను వీడిచని - నప్పటినుండియు వర్తమానమొ
క్కింతయుఁ దామెఱుఁగక యి - దేమియశోవతి కానరాదు నేఁ
డింతటిలోన నెందరిగె - నేర్పడదంచుఁ దలంచు నెచ్చెలుల్
సంతసమొందఁజేరఁ జని - సర్వము వారికిఁ జెప్పెఁదప్పకన్. 156

క. వినివారలు నివ్వెఱపడి । మునువినియుం గనియు నెఱుఁగ - ముబళీ! యీవిం
తనుమించిన వింతను, యే । మనఁగాదగు వినినగుండె - లదరెడుమాకున్. 157

క. తలఁపఁగఁ బసిదానవు వెఱఁ । దలఁగిమమున్ విడిచియెటుల - ధైర్యంబున న
ప్పులుగాకి మాయసిద్ధుని । పలుకులువిని పోయితమ్మ - భ్రమపడితరుణీ! 158

క. కమ్మనిమాటలు సెప్పిన । నమ్మంగాఁజనునె? పరజ-నంబులనుడువుల్
మమ్మేమరించి యెవ్విధిఁ । గిమ్మనకరిగితివి చెపుమ-కృత్యముగాదే? 159

వ. అనిపలుకుచుండ నందుమతికొందఱు కప్పురగంధు లాపుష్పంధయవేణిం జూచి యిట్లనిరి.

సీ. ఎంతసాహసమేమా - కిదియిట్టిదని తెల్పు - కరుగఁగఁ జగునెనీ - వనియెనొకతె
భూకాంతుఁడేమను - నోకదా తెలిసియం - చడలుచుంటిమిగదే - యనియెనొకతె
క్షణములోనందటి - కనులుమూసితి వెంత - కైనఁజాలుదువునీ - వనియెనొకతె
మాయసిద్ధునికల్ల - మాటలునమ్మఁగా - నగునెయాలోచింప - కనియెనొకతె

గీ. యూరనీకింత ధైర్యమే-యనియె నొకతె । యబల! యింకెన్నఁడిటు సేయ-కనియెనొకతె
వనటఁగొంటిమిగదవె మే-మనియెనొకతె । నినుఁగనుటచేత బ్రతికితి-మనియెనొకతె. 161

క. ఈరీతి సఖులుతోఁచిన । తీరునవచియించుచుండఁ - దిన్ననుడువ్రల
న్వారల వైరస్యంబును । వారించి ముదంబుఁబూన్చి - వనితామణితాన్. 162

ఉ. మంచిగ వారిమూలమున - మాతకుఁదచ్చరితంబు నాత్మలో
మించినకోర్కెయు న్వలపు - మీఁదటి కార్యవిధానశక్తిఁ జె
ప్పించిన నాలకించికడు - భీతియు నచ్చెరుపాటునొంది తె
ల్పించెను భర్తకుం దగు వి-వేకులనయ్యెడఁ బంచిసర్వమున్. 163

శా. ఆవృత్తాంతము భూవిభుండువిని య - త్యాశ్చర్యమగ్నాత్ముఁడై
కావింపందగు నట్టికార్యమును సం - కల్పించి శీఘ్రంబుగా

దైవజ్ఞోత్తములన్ సుధీవరుల నా - ప్తవ్రాతమున్ బంధులన్
దావేఁబిల్వఁగఁబంచి తెల్పఁగడుచి - త్రంబైన యావృత్తమున్. 164

క. అదివిని వారందఱు మే । మిదివఱకును వినియెఱుంగ - మిట్టివిశేషం
బిది నూతనమనిరి విభుం । డెదికర్తవ్యంబు తెలుపుఁడీ! యనియడిగెన్. 165

చ. అడిగినవారిలోన ఘను - లైనసుధీమణులో నరేంద్ర! మ
మ్మడుగఁగనేల? నీకుభవ - దాత్మజగోరిన రాజపుత్త్రిని
ప్పుడు దడవంగనేమిటికి - భూరియశుండవు గావెనీవుయా
పడఁతుక వాంఛఁదీర్చుట కుపాయము లెవ్వియులేవెచూడఁగన్. 166

చ. తరుణికిఁబెండ్లిసేయుటుచి - తంబగుకార్యముగానఁబూని స
త్వరముగదేశదేశములఁ - దప్పకసద్భటకోటిచేస్వయం
వరమునుజాటఁబంపుమిఁక - వత్తురుభూవరులెల్లనందు సుం
దరివరియించుఁదానలదు - ధాత్రిపునింబ్రమదంబు మీరఁగన్. 167

క. వారలలోఁ దనమానస । చోరుఁడు లేకున్నఁదగిన - శుభమూర్తినిఁదా
వేరొకని వరించున్ మది । వారిజముఖి నతనికొసఁగి - వడయుముకీర్తిన్. 168

క. ఇదితగుయోచన యటులైన । మదిఁదోఁచిన లాగొనర్పుమా! యనుటయు రా
జిదియేమేలని చారుల । ముదమునఁ జాటంగదేశములకుంబనిచెన్. 169

ఆ. సకలదేశములకుఁ - జనిరాజసేవకు । లచటనచటఁదత్స్వ - యంవరంబు
జరుగఁబోవునట్టి - సమయంబుఁదెలియంగఁ । జాటివచ్చిరపుడు - సంతసమున. 170

వ. అంత. 171

చ. సారదనిలోకులెల్లను య - శోవతిరూపవిలాససద్గుణో
త్కరములు సన్నుతింపవిని - కన్గొనఁగాఁదటివేచియున్నభూ
వరులుచెలంగి యచ్చటికి - వచ్చిరనేకులు కాంతనారయన్
బొరసెను పుణ్యమిప్పుడని - భోరనఁగా విభవప్రయుక్తులై. 172

సీ. ఎచ్చోటఁగనినమ - త్తేభదానోదకా - ర్ద్రితక్ష్మాపరాగక - ర్దమతలంబు
లెచ్చోటఁగనినబా - హ్లీకదేశజాతాశ్వ - సంబద్ధరమ్యకాం - చనరథంబు
లెచ్చోటఁగనినంద్ర - యాతనుద్యుతినిరో - ధశ్వేతకేతుచ - త్రవ్రజంబు
లెచ్చోటఁగనినన - రేంద్రసందోహాభి - రామవిభూషణ - రత్నరుచులు

గీ. నతిశయించెను తత్పురి - నాస్వయంవ । రావలోకనకుతుకయు - తాగతావ
నీశస్తోమ విభవప్ర - భావసిద్ధిఁ । బెరఁగుటనుజేసి కన్నుల - పండువుగను. 173

వ. ఆసమయంబున. 174

ఉ. ఏలలితాంగి రాజసుత - నింటికిఁజేర్చెనో యాలతాంగితా
మేలొనరింప నెంచి తటి-మేకొనె నేఁడని పృచ్ఛ్యాఖ్యఁడౌ
వేలుపుగాణకా విధము - వేచని తెల్పె నతండుఁదద్ర్కియా
లాలసుఁడై యశోవతిత - లంపొదఁగూర్తును పొమ్మనీవనెన్. 175

వ. అనిచెప్పిన ననంతర వృత్తాంతంబునుఁ జెప్పుమని యడుగుటయును. 176

శా. జ్ఞానానంద మయస్వరూప ! ఫణిరా - జన్మాగ్రశైలోత్తుంగ శృం
గానూనో పరిభాగనిర్మితమనో - జ్ఞాగారమధ్యోన్నత
స్థానస్థాపిత రత్నపీఠ ! పరిశు - ద్ధస్వాంత ! శాంతిప్రదా !
మానీంద్రార్చిత ! పద్మనాభ ! యలమే - ల్మంగామనోవల్లభా ! 177

క. వనజ వనజావతారా ! । ఘనరస ఘనరస సుపర్వ - గజరుచిరయశా !
ధనద ! ధనదసఖవందిత ! । యనఘా ! యనఘాంగ ! శార్ఙ్గ - హస్త ! సమస్తా ! 178

సుగంధివృత్తము.

కేసరీంద్రవిక్రమా ! నృ - కేసరీస్వరూప ! గో
త్రానుపర్వసేవ్య ! భవ్య ! - దాసవాంఛితప్రదో
ల్లాస ! సుస్మితాస్య ! రాస - లాసకప్రధాన ! మం
గాసమేత ! పావనా ! సు - గాత్ర ! లోకజీవనా ! 179

గద్య.

ఇది. శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధానర్గళచతుర్విధ కవిత్వమహాత్త్వాభి
రామ, భూసురకుల క్షీరపారావారపర్వశర్వరీసోమ, శ్రీవత్సగోత్ర
పవిత్రాప స్తంబసూత్ర, సావిత్రీలక్ష్మీనృసింహార్యపుత్త్ర,
సుకవిజనవిధేయ, పిచ్చయనామధేయ ప్రణీతంబగు
విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబునందుఁ
బూర్వభాగంబునఁ బంచమాశ్వాసము
సంపూర్ణము.
శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు.



శ్రీరస్తు.

విజయాశ్వ చరిత్రము

పూర్వభాగము



షష్ఠాశ్వాసము.

క. శ్రీ లోకత్రయపూజిత ! పౌలస్త్యసమాశ్రితాంఘ్రి - పంకజయుగళా !
లీలావతార ! వేంకట । శైలోపరివాస ! భక్త - జాలోల్లాసా ! 1

వ. దేవా యవధరింపుము—సద్గుణగణవిశారదులగు శౌనకాదులకున్నుతపుణ్యకథాశతాంగ సూతుండగు సూతుండిట్లనియె. నవ్విధంబునఁ గనకపురాధీశ్వరుండు నిజాత్మజా స్వయంవరంబుఁ బ్రకటించి, తదుత్సవవిలోకనాగతరాజలోకంబునకుఁ బ్రియంబెసఁగఁ దగినవిడుదులు చూపి, విడియింపనర్హులగువారిని నియోగించిన, వారలత్తెఱంగునఁ గావించుచుండి రట్టిసమయంబున నట శ్రీపురంబున. 2

క. తటుకున నాఁడొకసంయమి । నిటలాక్షుఁడనంగఁదగిన - నిర్మలతరవి
స్ఫుటతేజోమయదేహుం । డెటనుండియొ పిలిచినటుల- నేతెంచి పురిన్. 3

మ. రమణీయోపవనాంతరంబునఁ గడున్ - రాజిల్లు కాసారతీ
రమునం బ్రోదిగ నొప్పు రమ్యసహకా - రక్ష్మాజపార్శ్వంబునన్
గ్రముకస్తోమము చెంత మేలగు కుడుం - గశ్రేణికిన్ మధ్యభా
గమునం జొంపపుఁ బొన్ననీడఁ జలువల్ - గావించు పూఁబాన్పునన్. 4

క. నిరశనుఁడై పంచశర । జ్వరతాపమ్లానవదన - జలరుహుఁడగుచుం
బొరలుచుఁ బలుమరును మనో । హరియగు ముద్దియనుదలఁచి-యతిదైన్యమునన్. 5

ఉ. ప్రక్కను పుష్పతల్పమునఁ - బండినవీన మనోహరాకృతిం
జక్కనికన్నులన్ మొగిచి - శాంతముగా నిదురించు వేళ నే
నక్కునఁ జేర్చి ముద్దుగొన - నైతిని మేల్కొనఁ జేయనైతిఁ జేఁ
జిక్కినదక్కనే ప్రియముఁ - జెందికొనంగ ననర్హుఁ డెంచినన్. 6

క. అనివగచి మాటిమాటికిఁ । దనవలచిన సుందరాంగి - తగఁగన్నులఁ దోఁ
చిన భంగినైన కలవర । మునుఁ జెందుచు జాలిమించి - ముద మేదిమదిన్. 7

సీ. తననర్మసఖుఁడుమం - దటుఁ జేరి తాల్మికి - మూలమౌ విషయము - లుమ్మచ్చటింపఁ
గడుఁ గూర్చుచెలికాఁడొ - కండు మెల్లఁగఁ దాళ - వృంతంబుఁ జేకొని - విసరుచుండ

విడువక నిరతంబు - వెంటనుండు హితుండు - తాపోపశమనకృ - త్యములొనర్పఁ
బ్రేమ వెట్టించి వ-ర్తించు మిత్రుఁడు వేంద్ర - మెక్కి వాడిన పాన్పుఁ - జక్క సేయ
గీ. యట్టి కార్యంబు లెల్ల నిక్కట్టుగాఁగ | బుద్ధిఁ దోఁచిన నొల్లక - పూర్వవిరహ
వేదనార్ణవ భీకర - వీచికాప | రంపరలనుఱియుచునుండు - రాజసుతుని. 8

క. స్థితిఁ గన్గొని యమ్ముని మది | నతని శుభాకృతిని మెచ్చి - యంగజు మహిమన్
నుతియించుచు నటకుం జని | చతురత నాశీర్వదించి - చక్కని నిలిచెన్. 9

చ. నిలుచు టెఱుంగక క్షణము-నిబ్బరపుం దమి మోడ్చియుండియా
వలఁ గనువిచ్చి చూచి ముని - వచ్చినయప్పుడె మీరలిందఱుఁ
దెలుపక యుంటి రేల? యని - దిగ్గన లేచి నమస్కరించి మి
త్రులయపరాధ మిప్పుడిది - దూరకుఁడా తడవయ్యె నంచనన్. 10

క. కోపంబు లేదు మాకున్ | నీపయిఁ బంచాస్త్రబాణ - నికరానలకీ
లాపరితప్తుఁడవగుటన్ | బ్రాపింపదు బుద్ధియొండు - పనుల కెఱుఁగుదున్. 11

క. అని నగుచుం బలికిన ముని | తనలాగుం దెలిసెనని వితర్కించి రయం
బున నుపవిష్టునిఁ జేసి స | వినయోక్తుల నిట్టులనియె - విజయాశ్వుఁ డొగిన్. 12

శా. ఓయయ్యా! యెటనుండి వచ్చెదరొ యెం - దో యాశ్రమం బిత్తఱిన్
మా యోగంబున దర్శనం బొదవె బ్ర - హ్మప్రాయులౌ మీకు నేఁ
జేయంగాఁగల కార్యమెయ్యదియొకో - శీఘ్రంబుగాఁ బల్కుఁడా
హేయంబైన నసాధ్యమైన నగుమీ - యిష్టంబుఁ దీర్తున్ వడిన్. 13

క. నావుఁడు విని యాసంయమి | నీ వెంతటి కైనఁ జాలు - నేర్పరివై నన్
లేవడినే నడిగెడిదియుఁ | గావింపఁగ వలసినదియుఁ - గలుగదొకండున్. 14

క. నాయాశ్రమస్థలంబును | నాయోగ్యతయుఁ బ్రతిష్ఠ - నడపెడి నీ కే
లా? యడుగ; జెప్పినంతనె | చేయంగల దేమికలదు - చెప్పుమ! కుమారా! 15

వ. అనిన విజయాశ్వుం డతనిం గని యనఘా! సత్యంబది యట్టిదియ, యని పలికి యడుగుటఁ జాలించి సముచితంబులగు నితరవిషయంబులఁ గొంతవడి సంభాషించుచుండి, ప్రస్తావవశంబునఁ దనచరిత్రంబును సాంతంబుగా వివరించి, నేనిట్టి దుర్దశ ననుభవించుచున్నవాఁడ నేమి సేయుదు నని దైన్యంబుగాఁ బలికిన నతనికి మునివరుం డిట్లనియె. 16

క. నేనాత్మదృష్టిచే ము | న్నే నీచరితంబుఁ జక్క - నెఱిఁగితిఁ జెప్పం
గా నేల నీదు దైన్యము | మానిచి పో వచ్చితిం గు - మారా! వినుమా! 17

వ. మదీయ తపోమహత్త్వంబుచే నంబరమార్గంబున హిమవంతంబుఁ జూచుకోరికం జనుచుండి నీయుపవనోపరిభాగంబున కరుదెంచి నీ విచ్చోటఁ బల్లవతల్పంబున శయనించి యలయుచుం

డుటయుఁ బెక్కుక్రొంబెక్కువిధంబుల నీకుపచారంబు లొనరించుచుండుటయుం గాంచి, నిమిత్తం బెయ్యదియోయని యోచించి యోగదృష్టిప్రభావంబున వృత్తాంతంబు నెఱింగికొని, నామనంబునఁ గనికరంబు జనించుటం జేసి నీయడరుమాన్పఁ బోవఁదలంచి నేనిపుడిటకుం జనుదెంచితి. రాజపుత్త్రికా! నీవింక శుభంబు నొందఁగలవు. వగపు వీడి ధైర్యంబవలంబింపుము. 18

చ. అనికకపాలనుండి యొక - యద్భుత సౌరభపుష్పమాలికన్
గొని, యిది దేవసూనతతిఁ - గూర్చినదామము కంఠమందుఁ దా
ల్చిన శుభములొప్పఁగను మఱిఁ - జింతలడంగు మహాత్ముఁడొక్కరుం
డనుపమమంచుఁ జెప్పి ప్రియ - మారఁగ నిచ్చెను సుమ్ము దీనినిన్. 19

గీ. చేనినమ్ముల కొసఁగరా - దైన నిపుడు । కనికరము మించె నీయెడఁ - గాననిచ్చి
పోఁదలంచితి నాకిట్లు - బుద్ధి వొడమె । నిదిగొ! కైకొను మొదవునీ - కష్టసిద్ధి. 20

వ. దీనిం దాలుతఁ ధరించునపుడొకనియమంబు గలదు. ఎట్టనిన, శుచియైకాని తాల్పరాదు. కావున శీఘ్రంబుగా నీవిచ్చోటఁ గలకమలాకరంబున శిరస్స్నానంబుఁ గావించి ధౌత వస్త్రంబుఁ గట్టి భక్తియుక్తుండవై సూర్యునకు నమస్కరించి యటుపిమ్మట నీదండను కంఠంబునన లంకరించుకొనుము. దీనిప్రభావవిశేషంబువలన యభీష్టంబు సిద్ధించు నిది సత్యంబని యాశీర్వాదపూర్వకంబుగా కుసుమహారము నతని కొసంగి చాలఁ దడవయ్యె నేనింకఁ బోయెదనని చెప్పి దిగ్గన మింటికుద్గమించి నిజేచ్ఛం జనియె నంత. 21

చ. సరగున నుండుచోటున నె - సంగడికాండ్రను నిల్పి యొక్కఁడే
యరిగి ముఖంబు మీఱ ముని - యానతిలాగునఁ జేసి దండఁగం
ధరమునఁ దాల్పనెంచి యటఁ - దామరసాకరమందుఁ జొచ్చి భా
స్కరుని మదిన్ స్మరించి యుద - కంబులలో మునిఁగెం దటాలునన్. 22

మ. అతఁడభ్యంగిమునింగి లేచి కనఁగా - నాశ్చర్యమాశ్చర్యమా
తతదివ్యాభరణాంబర ప్రసవసద్దామాంగ రాగాద్యలం
కృతుఁడై సవ్యనుగంధబంధురమనః - క్లేశాపనోదానిలా
ద్భుతమా నొక్క మహామనోజ్ఞ మగు క్రొం-బూఁదోఁటయందుండె తాన్. 23

గీ. అంతలోనవ్విధమున న - బ్జాకరంబు । తనయెఱుంగని యొకపురం - బునకుఁ గేలని
పుష్పవాటికయగుటయు-భూషణాదు । లపుడు తనకొదవుటయును-నతఁడు కాంచి. 24

క. ఇదియేమిమాయమో తెలి । యదు వాఁడంగననుఁ గూర్చి - యలయించినలా
గొదవెనిపుడు నాకీమా । రెది సేయుదునో దైవగతికి - నేమనవచ్చున్. 25

క. పిలువని పేరంటమునకు । వలెమునియరుదెంచె నతఁడు - వచ్చినదారిం
దొలఁగిచనక నాకొకపూ । పులదండన్ జేకొసంగి - పోవఁగనేలా ? 26

ఉ. మాయతఁడింపుగఁబల్కినట్టియా
వ్యాయత భాషణంబులకు - హర్షముఁ జెందితి నమ్మి నేమదిన్
మాయురె! యెంతఁజేసెఁ జనె - మార్గమునం బయిఁబోవువాఁడు తా
నీయెడ కేగుదెంచి ; యిఁక - నెట్టి విచిత్రములావహిల్లునో ? 27

క. మునిరూపంబుననాదగు | మనుపటి దురదృష్టదైవ - మకటా ! ననుఁదా
రొక్కనిమరల నలంపఁగఁబూ | నెనుగాఁబోలుం దలఁప - నేఁడీభంగిన్. 28

క. అతఁడే కారణమింతటి | వెతకును; జేయంగఁదగిన - విధితోఁచదుయియా
ప్రతిలేని భూషణాంబర | తతులాదప్పట మాయగాక - తథ్యంబగునే ? 29

క. అనినివ్వెఱయును సంశయ | మును దనమానసములోన - ముప్పిరిగొనఁగా
మనుజేంద్రనందనుఁడునిలి | చినచోటనె నిలిచియేమి - సేయుదుననితాన్. 30

క. అటునిటు దిక్కులుగనుఁగొని | నటఁబుష్పంబులను గోయ - నరుదెంచిన యు
త్కటగజయానలు కొందఱ | దుటఁదోఁచినఁ జేరి వారి - తోనిట్లనియెన్. 31

ఆ. ఇంతులార ! మీర - లెవ్వరెవ్వరిసెయా | ప్రాప్తుఁబోటి? యిచటి - పురికినామ
మెద్ది? దీనికధిపు - డెవ్వఁడు ? పేరేమి ? | తెలియఁబలుకుఁడెల్లఁ - దేటపడఁగ. 32

చ. అనవుఁడువారు వింతపడి - యారె ! యిదేమి విచిత్రమమ్మ ! యీ
తనివచనంబు; లిట్టుకల - దా ! యిపుడీపురికేగుదెంచి తా
మనలఁబురంబు పేరడుగ - మారిఁక నేమనవచ్చు నిట్టి వా
రునుఁగలరే ? ధరిత్రిఁజతు - రుండితఁడెన్నఁగ నెల్లభంగులన్. 33

వ. ఇవిచాతుర్యంపుమాటలుగాక మఱియేమగు ? మనలఁబలుకరించుటకిదియొక సాకుఁగల్పించుకొనియెంగాఁబోలుననియొండొరులు మొగంబులుజూచుకొని ముసిముసినగవులునగుచున్న వారియందొక్క టెక్కులాఁడితక్కుఁబూఁబోఁడులంగని యితఁడుకడుసౌందర్యంబుఁ గలవాఁడు. మిక్కిలియోగ్యుండై కనుపట్టుచున్నవాఁడు. ఇతనిశుభలక్షణంబులుచూడ రాజపుత్త్రుండుగాఁదోఁచుచున్నది. యెట్లైనసయ్యోఁదానై మనలఁబలుకరించియడిగినపుడు చెప్పకుండుటపాడిగాదని, యతనింజూచియిట్లనియె. 34

క. వినుఁడీపట్టణమునకుం | గనకపురాహ్వయముదనరు - ఘనుఁడగు శశిబిం
దునరేంద్రుఁ డేలుదీనిన్ | జనవందితుఁ డతఁడురాజ - చంద్రులలోనన్. 35

క. అతనికిఁగల దొకపుత్త్రిక | శతపత్త్రాంబకుని సతికి - సరియగులోక
స్తుతరూప భవ్యలక్షణ | యుతయది లేరెందునట్టి - యువతులుజగతిన్. 36

మ. ఇదియాజవ్వని పూవుఁదోఁటసుమి ! తానిచ్చోటికిన్ వచ్చి స
మ్మదలీలన్ విహరించుచుండుఁ జెలిమి - న్మమ్మందఱంగూడి యా

మదిరాక్షీమణి సుస్వయంవరమహా - మ్యాంబై ప్రవర్తిల్లునేఁ
డిది మీకుం దెలియంగరాదె? నృపులిం - దేతెంచుచున్నారొగిన్. 37

ఆ. ఆమహోత్సవమున - కేమేము సరవులు । గూర్చఁబూలఁగోసి - కొనుటకిచటి
కరుగుదెంచి నార - మెఱుఁగలిందుఁ జొరరాదు । తెలియరే మొమీరు - తొలఁగిచనుఁడు. 38

వ. ఇదిభూపాలునిశాసనంబనిచెప్పి, యశోవతిలావణ్యవిలాసవిశేషంబులును, విచిత్రంబైన యాకుసుమగాత్రిచరిత్రంబునువివరించియాయెమ్మెలాఁడియతనితోమఱియునిట్లనియె. 39

గీ. ఈవిదకోరినపురుషుఁడెం-దుండుటయును । నెఱుఁగఁజాలక శశిబిందు - నృపతిదాస్వ
యంవరముఁ జాటఁబంచెత-దర్థమిటకు । రాఁగలఁడు చూచివరియించు-రమణియనుచు. 40

క. జాగయ్యెను మాకిచ్చట । వేగమహోవలయు మేము - విరులంగొనియిం
దోఁగితము కాదుమెలఁగుట । బాగగువిచ్చేయుఁడటకు - పరువడిమీరున్. 41

వ. అనిపలికి వారతనిచే ననుజ్ఞంగొని పురంబుఁజొచ్చి యరుగుసమయంబున నొండొరులు తమలోన. 42

ఉ. ఈనవమన్మథాంగుని మ - హీస్థలిలో సృజియించియొక్కొ-బ్ర
జ్ఞానిధియంచు నెంతయును - సన్నుతిఁగాంచె విధాతృఁడింతితా
వీనివరింపఁగాఁ దగదె? -వీనినిమించిన సుందరాంగుఁడెం
దైననుగల్గునే? యితఁడె - యానొకొయంగనకన్నదానికిన్. 43

గీ. దైవమీతని నేదయఁ - దలఁచియిపుడు । మన నరేశ్వరుపుత్త్రికి - మగనిఁజేయ
నలయు, నట్లయెనేని సు - వర్ణమునకుఁ । బరిమళంబు ఘటిల్లిన - భంగినొప్పు. 44

వ. అనిప్రశంసాలాపంబులు బలుకుకొనుచుండనిక్కయ్యవసరంబున విజయాశ్వుండాయువతులవలనఁ దానువినినవృత్తాంతంబంతయుందనకుసంబంధంబగుయుదంతంబుగాఁదోఁచిన, యోజించి, తలఁపనితలంపుగా మునియొకండరుదెంచి పుష్పమాలికనిచ్చుటయు, జలాశయంబునిమిషకాలంబునకుసుమవాటికయగుటయుఁ, దానుకనకపురంబనుపట్టణముచెంత నుండుటయునిత్యాదివిశేషంబులుతలంచి, దైవమాయకుమిగులనాశ్చర్యమొందుచు నింక నెట్టివిశేషంబులువొడమునోచూచెదంగాకయనినిశ్చయించిసందర్భంబులంబట్టి తానువలచిన యెమ్మెలాఁడియమ్మహీకాంతాత్మజయైయుండునొకో, యనిసంశయించి, తదీయస్వయంవరమహోత్స వాలోకనాభిలాషయతిశయింపనచ్చోటువిడిచినగరంబునఁ బ్రవేశించియప్పుడు. 45

మ. కనియెన్ వాసవ నీలకల్పితగవా - క్షస్తంభ మాణిక్యకు
డ్య నభోమండలచుంబితాగ్రమణి హ - ర్మ్యగ్లౌశిలాగోపు రా

భినుతానూనసువర్ణమంటప లస - ద్విఖ్యాతనానాసుర
త్న నికాయస్థగితాభిరామ గృహయు - క్తంబై నయామేల్పురిక్. 46

గీ. కాంచివిజయాఖ్యుఁడానంద - కలితుఁడగుచు । నచ్చెసుపునొందదైవమా - యాప్రభావ
మనవలయుఁగానియొండుగా - దన్యమైన । నింతలోనిచ్చటికిఁజేర - నెవ్వఁడోపు. 47

ఉ. హెచ్చినమోహవేదన స - హింపఁగలేక తపించుచుండెన
న్జెచ్చెరఁగావఁగాఁదలఁచి - నేఁడిటుదైవము మానివోలెఁదా
వచ్చి నిమేషమాత్రమున - వాంఛనుదీర్పఁగనేమొతెచ్చె న
న్నిచ్చటికిక్ ఫలాఫలము - లెప్పటికెట్టివొ కానవచ్చునే? 48

వ. అని తనలోదానుతలపోయుచు, సద్భోటంగల విశేషంబులఁబరికింపుచుఁ గొంతవడి యటునిటుంబరిక్రమింపుచుండె, పిమ్మట స్వయంవరోత్సవాలోకనకౌతుకాయత్తచిత్తులై, ముహూర్తసమయంబు సమీపించెనని బహువిధాలంకృతదేహులై కడువడిం జనుచున్న రాజసమూహంబుతోడంగలిసియరిగి, యనల్పశిల్పికల్పనాభిరామంబును, మణిగణస్థగితశాతకుంభకుంభసంభృతస్తంభశోభితంబును, రమణీయగారుత్మతమణికీలితమకరతోరణాలంకృతంబును, సురుచిరహరినీలనికరనిర్మితతరాంతరవాతాయనసముదయవిరాజితంబును, మనోహ్లాదకరపరిమళమిళిత మందమారుతప్రసారణకలితంబును, నరేశ్వరసముదయోపవేశార్హ వివిధరూపప్రకల్పితరత్నపీఠవితానభాసురంబును, రాజన్యసందోహాలంకృతవిభూషణజాలజాతనిరుపమానప్రభా పరిపూర్ణంబును, విశాలంబునునగు కల్యాణమహాకూటంబుం బ్రవేశించి, యటవేచియున్న సచివపుంగవుండు రాజానుమతింబూని భయభక్తివినయవిధేయత లెసంగనొనరించిన సత్కారంబులఁబరితృప్తినొంది తోడనుండు వారలుందానును నుచితాసనంబులనలంకరించియున్నంతఁ భేరీమృదంగాదినానావిధవాద్య ఘోషంబులుమిన్నుముట్టుచుండె. నాసమయంబునఁ గనకపురాధీశ్వరుండుసంతసం బెసంగఁ దనపుత్రికం దోడితేరఁ దగువారలఁబుత్తెంచిన. 49

చ. సులలితమందగామిని య-శోవతియత్తఱిఁ జిత్తమందు నే
వలచిన రాజనందనుడె - వల్లభుఁడౌనిపట్లె మానిము
న్నలఘుతర ప్రభావయుతుఁ - డమ్మహనీయుఁడు సెప్పినట్టియా
పలుకుఁదలంపఁ బొల్లగునె? - భానువిధుల్గతిఁ దప్పిపోయినన్. 50

ఆ. సకలదేశవరులుఁ - జనుదెంచియున్నవా । రిచటికంచుపంటి - నిపుడురాజు
లెల్లరరుగుదేర - వ్యాదయేశ్వరుండేల । రాకయుండు? తెలియ - రాదునిజము. 51

ఆ. వచ్చియుండెనేని - వరియింతుఁగనుఁగొని । మనుజపతులయందు - మత్ప్రియుండు
గానరాకయున్నఁ - గామాగ్నికర్పింతుఁ । దనువు, నొరులనొల్ల - నముచుఁదలఁచి. 52

వ. మనోజ్ఞానర్ఘాంబరరత్నాభరణంబులుధరియించి పరిమళకలితాంగరాగప్రసూనమాలికాదు లంగై చేసికొని, మేఘంబులనుండివెలువడు క్రొక్కారుమెఱుంగుదీఁగెయుంబోలె నిజహర్మ్యంబునసుండివెలువడియలంకృతాంగులైనసఖీజనంబులుపరివేష్టించిచను దేరనృపాల సందోహంబున్న రమణీయకూటంబునకుంజనుదెంచుచున్న సమయంబున. 53

సీ. తెలితెక్కతుదనాటి - నెలనుమించఁగఁజాలు - గోముఁగల్గినముద్దు - మోముతోడ
దేనెచేతులగుంపు - తోనెనయైమెప్పు - కొమరైనయట్టిముం - గురులుదనర
నైదుకన్నులవాని - యాలినిఁబోలిన - సుందరాకారంబు - శోభిలంగ
నిరుపండ్లనిరసించి - పరిహసింపఁగఁజాలు - జెడఁగుఁగల్గినచిఱునగవులుపొసఁగ

గీ. నొక్కపిరిబోఁడి యెటనుండి - యొక్కయపుడు । వనితముందట డిగ్గన - వచ్చినిలిచె
మేదినికిడిగివచ్చిన - మించుభాతిఁ । గరమురాజిల్లు మణిశిలా - కయునువోలె. 54

చ. అటుచనుదెంచి పింతపడి - యట్టికనుంగొనుచున్నయట్టియా
కుటిలవినీలకుంతలను - గొబ్బునఁగౌఁగిటఁజేర్చి కాంత ! నీ
విటులనెఱుంగనట్లుకనె - జేల ? ననుజ్ఞమఱవంగనౌనె ? ప్రా
కటవిభవప్రమత్తులకుఁ - గల్గవొ పూర్వవివేకసఖ్యముల్. 55

క. దుర్గగుడినుండి యంబర । మార్గంబునఁదెచ్చి నిముస - మాత్రములో నీ
దుర్గతిఁదొలంచి యీయం । తగ్గేహముఁజేర్చినట్టి - దాననుహేమన్. 56

క. అడయాలముఁ జెప్పితిఁగద । పడతీ ! యిప్పుడైనగుఱుతుఁ - బట్టితివెనన్
నుడువుమనుటయు యశోవతి । కడుసంతసమొంది యపుడు-గారవమొప్పన్. 57

క. వదనముఁజేసి తొల్లిటి । చందముగా కిపుడునీదు - సౌందర్యము మిం
చెందెలియలేక నాలో । సందేహము గదిరిపలుకఁ - జాలకయుంటిన్. 58

క. నేరముగ నెంచకనవుఁడు । నారా ! నీమీఁదగోప - మడరునె ? మదిఁబూ
జారిపయిఁ గినియుదేవత । కేరీతింజరుగుఁబూజ - లిల ? ననినగియెన్. 59

మ. నగినంచానును నవ్వి రాజసుత, పుణ్యంబెట్టిదోకానినేఁ
డగువేళంగనుఁగొంటినిన్ను నినుసంచర్చించుభాగ్యంబుయే
వగఁజేకూరునొ యింకనంచుమదిలో - భావించుచుంటింజుమీ !
భగవంతుండిపుడిందుఁదెచ్చెను తగం - బ్రాప్తించె నాకోరికల్. 60

క. కృపవీడకు మనిపలికిన । నిపుడెచటికిఁ బయనమైతి - వెఱఁగింపవెయో
చపలాక్షీ ! యనియచ్చర । విపులాధరకుచయడిగెను - వేడుకమీఱన్. 61

వ. ఇట్లడిగిన యచ్చరమచ్చకంటింజూచి విలాసవతియగుయశోవతి "తానుకాళికాలయంబున నుండి గృహంబునకుంజేరిన పిమ్మటంజరిగినవృత్తాంతంబంతయుందెలిపి, మదీయజన

కుండు నేఁడుస్వయంవరముహూర్తంబు నిర్ణయించియున్నకతంబున సకలదేశాధీశ్వరు
లును జనుదెంచి తదర్థంబు నిర్మింపఁబడిన రమణీయంబగుకూటంబున సమావేశమై యున్న
వారు. తండ్రియానతినిపుడచ్చోటికిఁబోవుచున్నదానను. ప్రయాణంబైనసమయంబు
నం దొలుత నీసందర్శనంబుగలుగుటఁజేసి యింకనాయభీష్టసిద్ధి కాఁగలదు. 62

క. అనిపలికిన హేమలతన్ । విని మోదముఁ జెందియనియె - వెలఁదీ! యిదినే
నును నెఱుఁగుదునైనను నే । మనియెదవో చూతమనుచు - నడిగితినిన్నున్. 63

వ. నేఁడు నీస్వయంవరముహూర్తంబు నిశ్చయింపఁబడియుండుట నెఱింగి నేను త్వరితంబు
గాఁ బుష్కరునిపాలికిం జని, యతనికీవృత్తాంతంబుఁ దేటపఱచి, భవత్ప్రియుండగు రాజ
కుమారునిచ్చోటం జేర్పుమనియు, నాలస్యం బొనరించిన మిక్కిలిదవ్వునుండువాఁడగుటం
జేసి యింతటిసమీపకాలంబున నిర్ణయింపఁబడియున్న లగ్నమునకు రాఁజాలక యతం
డొకవేళఁ బ్రయాణంబు గాకుండునేమో యనియు నటులనయ్యె నేని యతనికై నానాకష్టం
బులుం జెందిన యశోవతియభీష్టసిద్ధి గాకపోవుననియు, కోరికసమకూఱకున్నఁ బ్రాణంబు
లఁ బాయుఁగాని యాచాంచయాన్యులవరింపదనియు, సుగుణవతియైన యాయశోవతికిం
బ్రియంబొనర్చుట మనకుఁ గర్తవ్యంబనియుఁ బ్రబోధించిన, నతండు నామాటలాలించి,
యేతత్కార్యంబు నొనర్చుట నీకుం బోలె నాకును నావశ్యకంబగుం గావున, సదుపాయం
బుఁ జింతించి రాజపుత్త్రునిఁ దప్పక లగ్నకాలంబునకుం గనకపురంబుఁ జేర్చెద మదీయ
ప్రభావంబును నీవెఱుంగనిదానవు కావుగదా! నామాట నమ్ముమని పలికిచని, విచిత్రం
బగు నొకతంత్రంబున నీమనోహరుని చటికిం జేర్చి, యావింత యుదంతంబంతయు
నాతోఁడవచియించిచనియె. నీకీవిషయంబుఁ దేటపఱచిపోవఁ దలంచి నేనిపుడిచ్చోటికిం
జనుదెంచితి నిపుడు రాజపుత్త్రుండు స్వయంవరకూటంబునన్నవాఁడు. నీయందు మాకుం
గల ప్రియంబు కతంబున నీకుం బ్రత్యుపకారంబుగా మేమిరువురము నిట్టి కార్యంబుఁ
జేయ సమకట్టితిమి. నీకింక శుభంబు గలుగుఁగాక. 64

క. ద్విరదనిభయానచనికని । వరియింపుము వలచియున్న - వానిం బ్రీతిన్
బరిణయమై నీవతనినిఁ । గరమొప్పఁగఁ గూడిసుఖము - గనుమనయంబున్. 65

క. అనిచెప్పి మోదమున దీ । వనలొసఁగి వియచ్చరప్ర - వాళాధరత
త్క్షణమతిరోహితయయ్యెం । జనియె యశోవతియు రాజ - సభకున్ వేడ్కన్. 66

సీ. హంసయానలతాంగి - యనిచూచువారలే - కరిరాజగామినిఁ - గాఁదలంప
వనజాతముఖికాంత - యనిచూచువారలే - పూర్ణచంద్రాస్యఁగా - బుద్ధినెంచ
నబ్జలోచనలేమ - యనిచూచువారలే - సారంగనేత్రఁగా - సంశయింప
నళికులాలకభామ - యనిచూచువారలే - హరినీలకురుళఁగాఁ - బరిగణింప

గీ. వినుతఫక్కి నిమూర్తి భ-వించివచ్చు । రమ్యతరమైన శృంగార - రసమసంగ
సఖులుసేవింప నెఱనీటు - సౌరుమీఱ । నొనరఁగావచ్చె భూపతు-లున్నయెడకు. 67

క. ఆయువిద చక్కఁదనముం । బ్రాయమ్మును హొయలుఁగాంచి - భ్రమఁగొనియకారా
రాయని మెచ్చుచుఁ గడుమో । హాయత్తస్వాంతులైరి - యటఁగలరాజుల్. 68

సీ. మెలఁతయోఁ గ్రొక్కాఱు-మెఱుఁగొక్కొ-నిక్కంబుఁ-దెలియంగరాదని-పలుకువారు
నతివయోసమ్మోహ - నాస్త్రమోనిక్కంబుఁ - దెలియంగరాదని - పలుకువారు
ముదితయోస్మరశిలీ - ముఖమొక్కొనిక్కంబుఁ - దెలియంగరాదని - పలుకువారు
గాంతయోద్విజరాజ - కళయొకోనిక్కంబుఁ - దెలియంగరాదని - పలుకువారు

గీ. నట్టికనువారు నిర్విణ్ణు - లైనవారు । సంచలించెడివారు వ - ర్ణించువారు
నుస్సురనువారలునుఁదల - లూఁచువారు । నగుచుఁగలవరమందెర - య్యవనిపతులు. 69

ఉ. చంచలవీక్షణంబులును - జక్కనిముద్దుమొగంబువిస్ఫురి
న్మించు శరీరకాంతియును - మెల్లనియానము మీఁదికిస్మిటా
రించినచన్నుదోయి యతి - రేకములైన పిఱుందులున్నిరీ
క్షించి శుభాంగిపైవలపుఁ - జెందనివాఁడొకఁడైనలేఁడటన్. 70

గీ. అపుడువిజయాశ్వుఁ డాయింతి - నట్టెచూచి । యానిసినినేగనుంగొన్న-యదియునాదు
మదినిహరియించి కొనిపోయి-నదియునిదియ । సందియములేదుకలవుల - క్షణములెల్ల. 71

గీ. మాయముని నన్నునిటఁజేర్చె - మంచిదయ్యె । నంచుఁబొంగితి నీమంద - యాననన్ను
దావరించునో యొండ్లపైఁ-దలఁపుఁగొనునో । దైవతంత్రమెట్టిదో యని-తలఁచుచుండె. 72

క. అత్తటిజనకుని యానతి । నత్తలిరుంబోణి సకియ - యప్పుడిచ్చినయ
త్యుత్తమ సుమదామముఁగొని - చిత్తజుసామ్రాజ్యలక్ష్మి చెలువునవేడ్కన్. 73

క. కైదండయొసఁగి యొక్కత । లోదరిపార్శ్వమున వచ్చు - చుండఁగసుల స
మ్మోదంబును నానయునా । పాదిల్లంగులుకునడలు - పరఁగహొయలుగాన్. 74

వ. రాజసమూహమధ్యంబునం బ్రవేశించి, నిజమనోహరావలోకనకౌతూహలాయత్తచిత్తయై క్రమక్రమంబుగా నందఱంగనుంగొనుచు మెల్లమెల్లగాఁజనుచున్న సమయంబున. 75

ఉ. ఎవ్వనిఁగోరునో చెలువ - యెవ్వనిపైఁ దనచూడ్కి నిల్పునో
యెవ్వనిమీఁద నిచ్చయొకో - యెవ్వనికిం బ్రియపత్నియౌనోయిం
దెవ్వనిపూర్వపుణ్య ఫల - మిత్తటిఁజేకుఱునోయటంచుఁదా
నవ్విజయాశ్వుఁడప్డు మది - యందున సంశయమొందిచూడఁగన్. 76

సీ. అదెనన్నుఁగాంచుచు - న్నదివరించునటంచు - లేనిగాంభీర్యంబుఁ - బూనెనొక్కఁ
డదెనన్నుఁడాయుచు - న్నదివరించునటంచు - తొడవులసవరింపఁ - దొడఁగెనొక్కఁ

డదెనన్నుఁజూపుచు - న్నదివరించునటంచు - నీటుగామీసలు - దీటెనొక్కఁ
డదెనన్ను మెచ్చుచు - న్నదివరించునటంచు - హొయలుగాఁగనుచుఁగూర్చుండెనొక్కఁ
ఆ. డిటులనచటఁగలమ - హీపతులందఱు । ననుసరించునబల - ననుసరించు
ననుసరించుననుచు - నమ్మిఁవీక్షింపఁగా । వారినెల్లఁగడచి - వారిజాక్షి. 77

ఉ. కేరళశూరసేన కురు - కేకయ మత్స్యవరాటలాటగాం
ధారసురాష్ట్రబర్బర వి - దర్భకిరాత కళింగవంగకా
శ్మీరపుళిందపారసిక - సింహళబాహ్లికముఖ్యదేశపృ
థ్వీరమణావళిందనమ - దింగణుతింపకపోయియొక్కఁడన్. 78

క. తానంతటఁగనియె సతీ । మానసమానసభవున్ సమంజసవిభవున్
ధీనిర్జిత సురగురువున్ । భూనాథతనూభవున్ సుముఖుమ్యాత్రప్రభువున్. 79

మ. కనిసంతోషములజ్జయుం బ్రియమునం - గ్రభంశ మొప్పారమో
హనపుంజూడ్కులు సొంపుఁబెంప మునివా - క్యంబాత్మలోనెంచి యొ
య్యనడాయంజనఁగాఁ దలంచుమదిధై - ర్యంబేది శంకించుఁ గ్రీఁ
గనులన్ మాటికిఁజూచుఁ దత్తఱపడున్ - గాఢానురాగంబునన్. 80

ఉ. కాంచనగాత్రి చూడ్కిత్రుటి - కాలములోఁ బ్రసరించెవింతగా
నెంచఁగవేయిమాఱులు హ్యాదీశునికంఠము పైఁగరస్థిర
మ్యాంచితసౌరభప్రసవహారము పైనటఁగాంచువారికిం
జంచలనేత్రయాటపుడు - సత్యముగాఁ గనుపట్టుచుండఁగన్. 81

సీ. తారకానికరమ - ధ్యంబునఁజెలువొందు - పూర్ణచంద్రునిభంగిఁ - బొలుపుమించి
విబుధబృందములోన - విష్టరశ్రవుపోల్కి - నిరుపమానోత్సాహ - గరిమఁదనరి
గ్రహములయందుభా - స్కరునిచందంబున - వినుతతేజస్ఫూర్తి - విస్తరిల్లి
మృగసమూహంబున - మేటిసింగముమాడ్కి - గాంభీర్యధైర్యాల - క్షణములెసఁగి
గీ. యచటినరపతులకునెల్ల నధికుఁడగుచు । మిగులఁజెలువొందు విజయాశ్వమీఁదిదృష్టి
మరలిరాకున్నఁ ద్రిప్పఁగ మనసువోయి । తానునటుండి రాలేకఁ దగులువడియె. 82

వ. అప్పుడాకర్పూరగంధి యొట్టకేలకునొక్కింతధైర్యంబు నవలంబించి తత్క్షణంబున. 83

క. డాయఁగజనుటయు మరుఁడో హో । హోయని పెల్లార్చి పేర్చి - యుగ్మలి పెనుచం
దోయికి నడుమన్ నాటిగ । నేయంగాఁదొడఁగెఁగడిమి - నిషుపంచకమున్. 84

క. ఆయలివిపానిశితనుమ । సాయకపాతికిందలంకి - సఖియంసము పైఁ
జేయూఁదియొఱిగెనపుడా । హా! యని నిమసంబుసోలి - యంగవః యంతన్. 85

ఆ. మనసుదృఢముఁజేసి - తనలాగునవ్వోటి । వా రెఱుంగకుండు - వగనటించి
మంపగమన మెప్పు - మదహంసిచాడ్పునఁ । జిత్తచోరు మెచ్చి - చేరఁబోయి. 86

సీ. వీఁడెకదా! లోక - వినుతసుందరమూర్తి - యైననాహృదయాప - హారకుండు
వీఁడెకదా! నిసి - వేళనాశయ్యపైఁ - బవళించియుండిన - ప్రమదకరుఁడు
వీఁడెకదా! మోహ - వివశాత్మనగునన్ను - విడిచిపోయినయట్టి - విధుముఖుండు
వీఁడెకదా! పెక్కు - విధములవేడినఁ - గనువిచ్చికనకున్న - వినుతయశుఁడు

గీ. వీఁడెకద! నేనువలచిన - విభవశాలి । వీఁడెకద! మానిచెప్పిన - విమలగుణుఁడు
వీఁడెకద! సర్వలక్షణాన్వితుఁడుఁబ్రియుఁడు । కంటినిప్పుడు కన్నులకఱవుదీఱ. 87

క. అనితనమం బెన్నిధియ । బ్బినగతిఁగోల్పడినమణిల - భించినభంగిన్
మనమున నుప్పొంగుచుమో । మునమందాక్షంబువలపు - ముడివడి పెనఁగన్. 88

చ. ప్రియమెసఁగఁగఁబైఁట సవ - రించుమసాధ్వసమొప్పలోకవి
స్మయకరమంగళాంగవిల - సత్రప్వళీలుల్లసిలంగలోచన
ద్వయిఁబరితోషవారి కణ - వర్గముజాఱనొయారిచేతులన్
రయమునఁజాఁచి యచ్చటిగ - రావరులందఱుఁ జూచుచుండఁగన్. 89

క. చరణములువణఁక బులకాం । కురములుమైమొనయఁజెమట - గుబ్బతిలఁగని
బ్బరపుఁదమి నతనిగళమునఁ । దరుణీమణి వేడ్కఁబుష్ప - దామమువైచెన్. 90

గీ. వైచిసిగ్గొనరఁగఁదల - వాంచిచెంత । నిలిచెనపుడొక నూత్నమా - చెలువుదోఁచెఁ
జెలువముఖమున విజయాశ్వుఁడలరెఁజాలఁ । జిత్తజునిరాజ్య రమనుఁదాఁజెందినట్లు.

ఉ. ఆవిరిబోణియందమును - నాఱుచిరాస్య కుమారురూపమున్
భూవరులట్టిచూచి తగుఁ - బోజతవీరలకుంగడానికిం
దావిపొసంగినట్లగు వి-ధాతృనికూర్పిదియంచుమెచ్చిసం
భావనఁజేసి రీర్ష్యతమ - భావములందు వహింపకత్తఱిన్. 92

వ. అంతఁ గనకపురాధీశ్వరుండు విజయాశ్వుని మిక్కిలిగౌరవించి, యతనివలన వలయు విషయంబులెఱింగికొని, విధ్యుక్తంబుగావివాహంబుఁగావింపనెంచి యకార్యంబు నెఱవేరునంతదనుక రాజులనెల్లనిలువుండనిప్రార్థించి యొప్పించుకొని, తద్వృత్తాంతం బురుచిరాస్యమహీపతికిం దెలిపి, బంధుమిత్రపరివారసమేతంబుగాఁనతనిదోడ్కొనివచ్చుటకుందగినవారింబుత్తెంచిన, వారును శీఘ్రగమనంబున శ్రీపురంబునకుంబోయి, తనపుత్త్రిండుపోయినజాడనెఱుంగఁజాలక జాలఖిన్నుండై వనరుచున్న యన్నరపతిని యుచితభంగిసందర్శించి నడచినయుదంతంబును సాంతంబుగానివేదించి ముహూర్తంబు సమీపముగానుండుటంజేసిత్వరితంబవయనంబుసాగించుటయుక్తంబనిచెప్పిన; నతండు తద్విష

యంబు నాలించి సంభ్రమాశ్చర్యానందమగ్నమానసుండై దైవఘటనం బిట్టిదయ్యెనని నిశ్చ
యించి, ప్రయాణసన్నాహంబుం గావించి యప్పుడు. 93

చ. ప్రియసుతు పెండ్లి కిందగిన - పెద్దల నాప్తుల బంధుమిత్రసం
చయమును బిల్వఁబంచి తగు - సందముగాఁ బయనంబుఁ జేసి ని
ర్ణయమగు లగ్నవాసరము - నాటికిఁ దప్పకఁ జేరఁబోఁగఁ జన్
నయమున నేగుదెంచె ఘన - సన్న చతుష్కల సంయుతంబుగన్. 94

ఉ. కనకపురీశ్వరుం డతని - గౌరవ మొప్పఁగఁ గోడి తెచ్చి తా
విసయ మెలర్ప వేలవిగె - వేడుకతోఁ దగు బోటఁ దక్షణం
బున విడియించె సంతగుణ - భూషణుఁ డా విజయాఖ్యుఁ డుబ్బునన్
జనకునకుం బ్రణామములు - సల్పి వచించె సుపంతమఁ జేయుచున్. 95

ఆ. అతఁడు సుతుఁడు సెప్పు - వట్టివృత్తాంతంబు । వినిమనంబులోన - వింతపడుచు
నిదివిధాతచెయిద-మెవరేమి చేయుదు । రనుచు పరికి పెండ్లి - కనుమతించె. 96

క. ఆనాఁడె పెండ్లిలగ్నము । గాన నొసర్పంగఁ దగిన - కార్యము లెల్లన్
బూనిసువర్ణపురీశుని । యానతిఁ గావించి తెలిపి - రపుడు నియుక్తుల్. 97

ఉ. పిమ్మటఁ గార్య వేదులగు - పెద్దలయానతి నింపుమీఱ వే
గమ్మన నున్నవారినిడఁ - గాజలకంబొనరించి మంచియో
గ్యమ్మగు వస్త్రభూషణ ను - గంధవిలేపనమాలికాదులన్
సమ్మతిమైఁ ధరించి హరి - చందముగా విజయాఖ్యుఁ డొప్పఁగన్. 98

వ. అపుడు కొందఱు మందయానలు నృపనందనం బెండ్లికూతుం జేయఁ బూని సంతసంబున
నయ్యంబుజాక్షిం దోడ్కొనివచ్చి పసిండిగద్దియపైఁ గూర్చుండఁజేసి రట్టియెడ. 99

గీ. తరుణి కొకలేమ సంపంగి - తైలమంటి । మేనపరిమళయుతమైన - మెఱుఁగురాచి
పలుకు లెసఁగిననునిబిండి - నలుగుఁ బెట్టి । కలియ నటికలి నిడితోమి - జలక మార్చె. 100

క. వడఁతుక కొక్కతె నెరులం । దడి యొత్తెను చిక్కుఁ దల్చెఁ - దగనొక్కతెయే
గృహధూపమిడియె నొక్కతె । కడుసొంపుగ నొకతె కీలు - గంటుగ ముడిచెన్. 101

మ. చెలువౌ బంగరు వన్నెచీర నొకరా - జీవాక్షి కట్టెన్ సము
జ్జ్వలరత్నాభరణంబు లొక్కతె యిడెన్ - శౌరొప్పఁగాఁ గాటుకం
దిలకంబున్ మతి యొక్కతె దిద్దెఁ దొడిగెన్ - బెట్టెం దువైతాళికం
చెలి యొక్కర్తుక యొర్తుపూవులనుగై - నే సెన్ ముడిన్ గాంతకున్. 102

గీ. పునుఁగు సత్తరుఁ గుంకుమ - పూజవాజి । మేళనముఁ జేసి పన్నీట - మెదిపి పచ్చ
కప్పురముఁ గూర్చి నూరిన-గంధమలఁదె । భావకొకలేమ ఘుమఘుమ-పరిమళింప. 103

వ. ఇట్లు సర్వాలంకారశోభితులై, యశోవతీవిజయాశ్వులు రతీమన్మథులో యని చూపరు
లకు సంశయము పొడమం దగులాగున నొప్పుచున్న యయ్యవసరంబున. 104

చ. తడవొనరింపఁగాఁ దగదు - దాకొనె లగ్నమటంచు పెద్దల
ప్పుడు విజయాశ్వునిన్ నృపవర - పుత్త్రిని రమ్యవివాహవేదికన్
బడిబడి రుక్మపీఠముల-పై నుపవిష్టులఁ జేసి తొల్తనే
ర్పడఁగ గణేశ్వరార్చనము - భక్తి నొనర్చిరి భావుకాప్తికిన్. 105

చ. వెలయఁ బురోహితార్య ప్రభృతి - వీసురవర్యులు కూడి యంతఁద
త్కల మరియాదలం దసవి - గొబ్బున శాస్త్రవిధిన్ బొసప్పఁగా
వలసిన కార్యముల్ సలిపి - వావిరి సందడి మంగళాష్టకం
బులఁ బఠియించిరైదువులు - పూవులు సల్లిరి సంతసంబునన్. 106

క. మంగళతూర్య రవంబులు । నింగిఁ బ్రతిధ్వనులనీన - నిలువక మొఱసెన్
సంగీత నినదములు గణి । కాంగనల విలాసనర్త - నాదులు మించెన్. 107

క. ప్రాకట వస్త్రాభరణా । స్తోకాలంకారరుచులు -తోలఁకఁ గంబికా
శ్రీకల నాదంబులగా । రీకల్యాణంబుఁ బాడిరి సరోజాస్యల్. 108

వ. తదనంతరంబున విప్రజనానుమతిం గొని సుముహూర్తంబునఁ బురోహితుండు గృహ
దేవతార్చనంబు నిర్వర్తించి పెద్దలాశీర్వదించి యొసంగిన మాంగల్యంబును, తండులఫలపుష్ప
హరిద్రాకుంకుమసహితంబైన పసిఁడి పళ్లెరంబున నిడి పూజించి, యోగ్యులగు పెద్దలచే స్పృశిం
పఁజేసి, తడవొనరింపక విజయాశ్వునిచే నొసంగిన. 109

క. పొంగుచు శుభలగ్నంబున । నంగజసామ్రాజ్యలక్ష్మి - నల మెననఁగస
న్మంగళ సూత్రముఁ గట్టెను । భృంగాలక గళమునందు - విజయాశ్వుఁడు తాన్. 110

గీ. అటుల మాంగల్యమును గట్టు - నట్టి వేళ । భూపతుల జయధ్వనులును - బుధజనముల
దీవనల యారవంబును - దిశలు ముట్టెఁ । జాలఁగా వాద్యనిచయఘోషంబు లెసఁగె. 111

క. చెలువుండును జెలువయు శిర । ములపై నొండొరులు మంచి - ముత్తెంబులు దో
యిళులఁ గొని యాసలూరఁగఁ । దలఁబ్రాలం బోసికొనిరి- తద్దయు వేడ్కన్. 112

గీ. పంచశరనీపటిమ యింక - భగ్నమగును । పొమ్మటని ధూళిఁ దూర్పునఁ బోసెననఁగ
గందవడి దోయిటం గొని - సుందరాంగి । నగుచుఁ బతిమీఁద నొయ్యన - నెగయఁ జల్లె. 113

క. పటుగ విజయాశ్వుఁడును దా । నటువలెఁ గావించెఁ జూచి - యటఁగల జవరాం
డ్రిటు తగునని గురుకుచములు । కిటకిట నొరయంగ నొరిగి - కిలకిల నవ్వన్. 114

గీ. విప్రసాధ్వీమణులు చాల - వేడ్క మీఱ । భాసురంబైన ముత్యాల - పళ్లెరములఁ
బూని మంగళములు బాడి - పొసఁగ వారి । తులను బట్టిరి వేడ్కవ - ధూవరులకు. 115

గీ. పొగడిరందఱు నృపులును - భూమిసురులు । చెలఁగియాశీర్వదించిరి - కులజులిష్టు
లెంతయును సమ్మదమునొందిరెల్లజనులుఁ । దృప్తిఁగొని హర్షవార్ధిలోఁ-దేలిరంత. 116

వ. శశిబిందునరేంద్రుం డిట్లమందానందకందళితహృదయారవిందుండై, భూసురబృందంబులకును సర్థిజనసందోహంబులకును, జాంబూనదాంబరాభరణంబులును, ధనధాన్యమణిగణచ్ఛత్ర సుందరమందిరసముదయంబులును రథగజతురంగగోనిచయాగ్రహారంబులును యథేష్టంబుగా నొసంగి, మృష్టాన్నపరితుష్టులం గావించి మించినప్రియంబున దేశాంతరాగతమహీవర నికరంబులఁ గరంబు గౌరవించి, సముచితసత్కారంబు లొనరించి యందఱఁ దగువిధంబున వీడ్కొలిపె, నయ్యవసరంబున రుచిరాస్యుండు తానును స్వపురంబునకుం బ్రయాణంబగు టయుఁగనక పురీశుం డతని వారించి కొన్నిదినంబులందు నిలువఁ బ్రార్థించిన నతం డియ్యకొని యచ్చోట నిలిచె, నిట్లు వివాహమహోత్సవంబు నిర్విఘ్నంబుగా నెరవేరుటయు నటుపిమ్మట. 117

శా. నేఁడేమంచిముహూర్తమంచు చెలులే - ణీనేత్రనారానుతుక్
సాఁదేకూర్చఁదలంచి యాపవలువి - న్నాణంపు భావోక్తులన్
తేఁటబ్బేక మనమేలనింకఁ బనితీ - అక బల్కఁగాఁ బోదుతాఁ
దేఁడుక్ బోఁ ప్రియుఁగూడి నేఁటినిసి సం - తృప్తిన్ గడున్నెమ్మలగుక్. 118

గీ. పోదమింకేమిమాటలీ-పాలఁతితోడ । పకులతోఁ బల్కదని సఖుల్ - బరిహసింపఁ
బులుకుపులుకునఁ గనుచుఁ గన్నులను నీరు । నించుటీక్షించి నగికొఁగ - లించివారు. 119

క. కాంచనగాత్రికి మదిలోఁ । గించఁదొలంగంగ బుజ్జ - గించిముదముఁగ
ల్గించి నినుఁబరిహసింపను । టంచు వినోదించుచుండ - హరిగ్రుంకుటయున్. 120

క. వారుతగఁ బడకటిలు సిం । గారింపఁగఁ బూనిసేయఁ - గాఁదగినపనుల్
నేరిమి నొనరించి యలం । కారము కడు నొప్పుచుండఁ - గానచ్చోటన్. 121

గీ. పటములను గట్టిసొగసైన - పైఁడికోళ్ల । పట్టెమంచముపైమెత్తఁ - బఱచినాల్గు
ప్రక్కలను గొప్పరత్న దీపములు వెలుఁగు । పగడపుం బెద్దదివ్వెగం - బములు నిలిపి. 122

గీ. తీరుఁగాఁ జుట్టు నాణిము - త్తైపుసరములు । ప్రేలఁగాఁ గట్టి శయ్యపై - విరులు నెరపి
దెసలనిలువుటద్దంబులఁ - దెచ్చియునిచి । పరిమళోదకములు సల్లి - పద్మముఖులు. 123

చ. అమరఁగ మంచిపోఁక పొడి - యాకులు మెత్తని ముత్తియంపుసు
న్నమును మణిగల్లు వీడియపు - నాలుగు వస్తువులున్ సుగంధభే
పములును బాలుఁ జక్కెరయుఁ - బక్వఫలంబులుఁ బిండివంటలున్
గ్రమమునఁ దెచ్చియుంచిరటఁ - గన్నులకింపగు పైఁడితట్టలన్. 124

గీ. అపుడచటఁ గలవస్తువు - లట్టెచూచి । యన్నియును జేర్చితిమిఁగద - యనుచునొక్క
మగువ పెరవారి నడిగిన - మఱచినార । మనుచుఁ గొనివచ్చి యునిచె పీ-జనము నొకతె. 125

వ. ఇట్లుపడకటిల్లుసింగారించుచున్నతఱిఁ దద్విధంబంతయుంగాంచిలోలోననుబ్బుచుఁ దన సంతసంబుఁబయలుపడనీయక సిగ్గునందలవాంచిమిన్నకున్నయశోవతింజూచి ముసిముసి నగవులునగుచు సఖీజనంబులాబింబోష్ఠింజేరంజని. 126

సీ. ఇవినీకుఁగావున - మ్మేమ్మలచూచెదవుమా - రాజపుత్త్రినకనె - రామయొకతె
రాజపుత్త్రిసొమ్ము - రమణిదిగాకున్నె - యదియేమిమాటనె - సతివయొకతె
మాటయెట్టిదొచూడ - మాయింకగడియలో - నిప్రదేమిసొమ్మనె - నింతియొకతె
వెఱపించెదేలనే - బిబోణియంతనే - రనికూనగాదనె - రమణియొకతె

గీ. మగనిలోఁ గొనఁగాగల - తెగువదారి । గానిమాచానమనెశంకఁ-బూనదనియెఁ
గాంతయొక్కతెసఖులిట్లు - సంతసమునఁబలువిధంబులవచియింపఁ - దలనువాంఛి. 127

క. మారాడకున్ననృపసుత । తీరుఁగనియొక్కతేమ - స్మృతివీడకువో
నారీలలామరాజకు । మారుఁడునిన్నేమిసేయుఁ? - మానుముకోఁపున్. 128

వ. అనిపలికియాకలికిందనకౌఁగిటంబొదివిపట్టియిట్లనియె. 129

చ. సురతసుఖానుభోగములఁ - జొక్కినిజేసునినిందుగౌఁగిలిన్
మరగియలక్ష్యభావమున - మమ్మ్రపలంపకయుండకమ్మ! నీ
స్మరదరవింపపత్రనిభ - సుందరలోచనసత్కటాక్షను
స్థిరపరితోషితాత్ములను - జేయుచువేడ్కభరింపుమీచెలీ! 130

మ. కలికీ! మంచిమగండుగల్గెనని త - త్కౌతూహలోద్రేకసం
కలితోత్సవ్రౌత్తినిజేసి మారెపల స - క్తంబైననీబుద్ధియా
పలనెట్లైననునయ్యొఁగానప్రియమెు - ప్పం బెంచుచున్నట్టియా
చెలువౌముద్దులకీరశారికలపైఁ - జింతన్మదిన్నిల్పుమా. 131

క. అనియొకసక్కెపుమాటలు । వనితలువచియింపమాఱు - పలుకకయున్నన్
గినియఁగనవ్వుచునందఱు । వనరుహగంధినిఁగలంచ - వలెననువాంఛన్. 132

సీ. అదెవచ్చెనీవిభుం - డనిపల్కిబెదరియా - గజయానయాదెసఁ - గన్నవ్వ
నేఁడుమున్నటికన్న - నీమోముచెలువొందె - ననఁగసరిసఁజాల-ననునయించి
మావంకఁగనుటనీ - వీవేళనేతదే - యున్నవ్వలిమొగం - బగుడుఁజీరి
మంచిదికానిమ్ము - మాన్పింతునీబిగు - వనఁజిన్నబోవఁబ్రి - యంబువలికి

గీ. కేలిసేయుచుమజ్జన - శాలఁజేర్చి । జలకమార్చియర్ఘాంబరో - జ్జ్వలవిభూష
ణాంగరాగాద్యలంకృతు - లపుడొనర్చి । షడ్రసోదనమిడిచాల - సంతసమున. 133

క. బతిమాలి మంచిమాటలఁ । జతురత్వతమెలర్పఁబలికి - జవ్వనినాసన్
గొతుకఁగఁగడు యత్నంబున । వెతఁబడి పడికింటఁదెచ్చి - విడిచిరిచానన్. 134

ఉ. అంతటవేఁకమీఁదవిజ - యాశ్వుఁడు మజ్జనభోజనాదుల
త్యంతరయంబునం దగిన - యట్లొనరించి యలంకృతాంగుఁడై
కాంతలు దారివెట్టుమణి - కల్పితభూషణ సద్రుచుల్ గృహా
భ్యంతరసీమఁ బర్వనపు - డచ్చటికింజనుదెంచి సమ్మతిన్. 135

క. ఆసంస్కృతమృదులప్రప | వాసేచననిబిడసౌర - భాసాదకర
మ్యాసమతల్పము పైఁదా | నాసీనుండయ్యెఁ దనసు - నాసమయమునన్. 136

శా. క్రేగంటన్ బతిఁజూచి సంభ్రమమును - ద్రేకంబు మందాక్షమున్
రాగంబుం బొరయన్ శరీరముగగు - ర్పన్ రాజసంభూతసం
భోగోత్సాహము వేగిరింపఁగ ముఖం - బున్ వాంచి యత్యంతమా
ప్రాగల్భ్యంబున సొంపుమీఱ నొకయో - రన్ నిల్చియున్నం దటన్. 137

క. చెలులా సుందరితీరుం | దిలకించియిదేమియలుకొ - తెలియుండనియా
వ్వలిమోమైనగుమసతీ | తిలకంబును జేరవచ్చి - దిగులుడుపుటకై. 138

క. అటుతోడ్కొనిచని యందఱుఁ | బటువటుమాటలను పలువి-ధంబులమరిగిం
చుటకుం బలుకఁగఁ దనగోఁ | గిటఁ గాంతనుఁ జేర్చి యొకస - కియ యిట్లనియెన్. 139

సీ. అబ్బఁ జెన్నిధివంటి - యాత్మప్రియుఁడు నీకు - మనసుదీఱఁగఁగూడి - పెనఁగ వేల ?
నీచెంతమును శయ - నించియుండినవాని - వీక్షింపఁగా నిట్లు - వెఱచెదేల ?
సరసకుఁ బోయి ము - చ్చటదీరనతనితో - సరసల్లాపము-ల్సలుపవేల ?
వీనికై కడపెక్కు - వెతలొందితివి కైవ - శంబయ్యెనిఁక సం - శయమదేల ?
గీ. సుందరాంగునిఁ గన్నెత్తి-చూడవేల ? | మాకుఁ జెప్పినమాటలు - మరచితేల ?
తలఁగి యొక యోరగాఁ బోయి-నిలువనేల? | ముద్దుగుమ్మరో ! నీకింత-మోడియేల? 140

క. అనిపలికిన పలుకులుదా | వినియును విననట్లు పెడచె-విని బెట్టి మొగం
బును ద్రిప్పి మిన్నకుండినఁ | గనితక్కుంగలుగుచెలులు - కదిసివినుగునన్. 141

క. కడుగడుసుదానవే నీ | నడుగడుగున కింతమూర్ఖ - మటవే ! యిట్లె
క్కడనైనఁ గలదె ? నాథుని | కడకుం జనవొల్లవేమి - గాఁదలఁచితివో. 142

క. మనమెంత తెలియఁ జెప్పిన | వినదిఁక పిరిబోణి నిచట - విడిచి తొలఁగి క
న్గొనకేగుదమతఁడే చ | క్కనసేయును గాక మనకుఁ - గష్టంబేలా ? 143

వ. అనిపలికి యంతఁ బోక మాటలయుతవతిం జూచి యిట్లనిరి. 144

సీ. ఇటుమోడిసేయుదు - రటె పతిచెంతకుఁ - జనక నీవలె నెంతు - లని యొకర్తె
వలచినిద్రాహార - ములుమాని యీతని-కై కాదె వెతఁగొంటి - వని యొకర్తె
మనమిట్టివాగల - మది నెఱుంగుట కష్ట - మాసలేకుండు నే - యని యొకర్తె
పడఁతుక కడు వెఱ - పడియున్నదూరకే - యదలించి పలుకకుఁ - డని యొకర్తె

గీ. చాలుఁజాలును బాగాయె - మేలుమేలు । కలరుబోయిట్టి బూమెక-త్తెలుఁజగమున
నోరెఱుంగని కూనయె ?-యోరమంచి । మాటలను వినదిదియేమి-మతమొకాని. 145

ఆ. ఇంతసిగ్గువెఱపు - నింతలో నెటువచ్చె । మున్నుతానెఱుంగ కున్నవాఁడె
యతఁడఁటంచుఁ బలికె - నందొకభామిని । వెగటునొందెనొక్క - విద్రుమోష్ఠి. 146

ఉ. సారెకువార లిట్లుపలు - చందములన్ వచియించుచుండఁగా
వారినవల్చియొక్కరిత - వాయపుఁబల్కులు మానుఁడింక మీ
కోరిమిలేదు సిగ్గుపడి - యున్నదిచిన్నది తాళుఁడంచుఁదాఁ
జేరఁగఁదీసి యిట్లనుచుఁ - జెప్పెరహస్యముగాఁ బ్రియోక్తులన్. 147

చ. ఒకనిసినొక్క జామరత - నుండెనితండెలనాఁడు ముగ్ధవై
యొకటియునెన్నఁడుం దెలిసి - యుండని నీవడియాదిగాఁగనో
పికమదిమాని యొక్కమొగిఁ - బెన్వలపుంగొని వెట్టిదాని పో
లికఁదపియించుచుంటివి ఫ - లించెను గోరికనేఁడుకోమలీ! 148

వ. మదిలోనశంక విడిచి । మ్మదముసవల్లభునిగూఁడి - మోహము నీఱన్
గదెయించి యుక్తమురమ్మనఁ । బదకభోగింపవమ్మ - బంగరుబొమ్మా ! 149

క. పతిచెంగట మెలఁగఁగఁదగు । వితమునుదెలిపెదను నీకు - వినుముగ్ధవునీ
వతివరో! యుచితంబుననను । చితమును బాగుగనెఱుంగు - చెలువసుఖించున్. 150

సీ. పతిమోహమునవిన్నుఁ - బజ్జకుంజేర్చినఁ - దొలఁగకఁగాఁగలీ - వలయునమ్మ
విభుఁడుతాఁగౌఁగిలికిన - వీడెంబొసంగిన - వలఁతివై కైకొన - వలయునమ్మ
యాత్మేశ్వరుండల్క - నందిపల్కకయున్న - వలపించియదిమాన్ప - వలయునమ్మ
ప్రియుఁడురతిశ్రమ - బెరసిసోలినవేళఁ - దొలఁగించిపైకొన - వలయునమ్మ

గీ. చెలఁగిమురిపెంబు సూపంగ - వలయునమ్మ । తలఁపులొక్కటి సేయంగ-వలయునమ్మ
వగలుపచరించిమెప్పింప - వలయునమ్మ । వల్లభునికూర్మిగడియింప - వలయునమ్మ 151

క. పొమ్మాయటుచెంగటికని । కొమ్మకుబోధించి పట్టు - కొనియుండినచే
లమ్మచెఱంగును సదుపా । యమ్మనవిడిపించికొనియె - నంగనయంతన్. 152

సీ. చిలుకలకెరఁజెట్ట - వలయుంజ మీనేఁడు - తడవాయెననియొక్క - తరుణిచనియె
నచ్చోటనిడికంఠ - హారంబుఁగైకొన - మరచితిననియొక్క - మగువయరిగె
మృగశాబకముచాల - దగదొట్టియుండునీ - రిడనైతిననియొక్క - పడఁతిపోయె
నిదొవత్తుమరలన - న్నెవ్వరోపిలుచుచు - న్నారిపుడనియొక్క - నాతియేగె

గీ. పూవుటెత్తులు గొనివత్తుఁ - బోలఁతులార । వేగముననియందొక్క - వెలఁదితొలఁగె
నందఱునుమాయమై రిదే-మనుచుఁదలుపు । దిగ్గనను గొళ్లెమిడియొక-తెలవపలుకె. 153

క. ఈలాగున సఖులరిగిన । నీలాలకమునెనిసిగ్గు - నిండారవిలా
సాలోకనమాలానిక । రాలంకృతుఁజేసి విభుని - నటువీక్షించెన్. 154

గీ. అటులఁ గ్రేగంట నొక్కమా - రాత్మపతినిఁ । జూచినంత నెసమయంబు - వేచియున్న
శంబరద్వేషియట్టహా - సంబొనర్చి । వరుసనైదమ్ములేసియు - ర్వరఁగలంచె. 155

చ. కలఁచినసైఁపకలేకతమ - కంబున నవ్విజయాశ్వుఁడేల నే
చిలుకలకొల్కి ! యీతపవు - చెంతకు రమ్మనిచీరి యట్టితా
నిలిచినచోటనే నిలిచి - నేలఁగనుంగొను కాంతకిట్లనున్
బిలిచినఁబల్కవేల ? వెతఁ - బెట్టఁగనానెనన్ మనోహరీ! 156

క. ఔరా ! యనితల్పముడిగి । చేరంగాఁబోయియెంత - చెప్పినవినవీ
తీరేమి? నన్నెఱుంగవె । నారీమణి ! నీకువెఱపు-నానయు నేలా ? 157

క. ఇటుమోడిచేసి నను నే । చుటనాయమె ? సైఁపఁజాల-సుమశరతాపో
త్కటసంకటమతినైనే । కటకటపడుచున్నఁ గరుణ - గల్గదనీకున్. 158

క. ఒవ్వనివాఁడనె చెపుమా ! । పువ్విలుతుని కేళిసుఖము - పొసఁగెననుచులో
నువ్విళ్లూరుచునుండఁగఁ । జివ్వనిపించెదవుమనసుఁ - జెలువా ! చెలువా ! 159

క. శుకవాణీ ! నినునిఁకనూ । రకవిడుతునె ? కోర్కెదీఱ - రతికేళిఁగూ
డక; నోహకురారమ్మే । చకనని పయ్యెదనుబట్టి - శయ్యకుఁదార్చెన్. 160

ఉ. తారిచికౌఁగిటంబొదివి - తామరసాక్షినిఁగుస్తరించి తాఁ
గోరికదీఱముద్దుఁగొని - కొంకునులజ్జయువీడి వేడ్కచే
కూరెడిలాగునందగిన - కోడిగపుంబనులొక్కకొన్ని యెం
తేరహిమీఱఁజేసి యెల - యింపఁగఁబూనినఁదక్షణంబునన్. 161

ఉ. నిక్కకుచంబులింతికవ - నీవరనందనుమీఁది యగ్గమా
మక్కువఁజేసి కంచుకము - మాకిటనొక్కనిరోధమాయటం
చుక్కునగర్కశత్వమును - నొప్పదటాలునఁజించిమించి ; యా
నెక్కుఁడునూత్నసంపద మ - హిన్ దొరంగనె పుట్టుగర్వమున్. 162

ఆ. విభునిఁగనఁగసిగ్గు - వీక్షింపకుండిన । మరులిసాయకముల - చురుకువేటు
లేమిసేయునబల - కిటునటునైమది । యుయ్యెలయునువోలె - నూగఁదొడఁగె. 163

క. విజయాశ్వుఁడంగనామణి । గజిబిజిపాటుపడుచక్కఁ - గాఁగనుఁగొనియో
రజనీచరాస్య ! యిఁకనం । గజతాపముసైఁపతరము - గాదనుచుఁదమిన్. 164

సీ. కదిసికౌఁగిటఁజేర్పఁ - గాఁజేయిపాఁచినఁ - జేరరాకటుద్రోసి- యొరగిల్లి
నిద్దంపుజెక్కిలి - ల్మొద్దాడఁబూనిన - బిగువుమీఱఁగమాఱు - మొగముపెట్టి

ననమోవిసోక్కనో - య్యాన మెపయొగ్గిన - నళికిహ స్తంబుల - నడ్డగించి
తమిమించినీవిప - దల్పఁగాఁదొడరినఁ - బెనుసిగ్గుపహియించి - బిగియఁబట్టి

గీ. కోరిచనులంటవచ్చినఁ - గొంగుఁదార్చి । యపరి పైకొనఁ గపఁగిన - యవలకరిగి
చెలఁగి వేఁడినఁదాఁబెడ - చెవిని బెట్టి । కాంతయలయించెఁ గాంతునిఁ-గొంత సేపు. 165

గీ. అతులనలయింపఁదమిమించి - యనునయించి। కదిసివెఱనడఁగించిప - య్యెదఁదొలంచి
కొంచకింపైన చనులప్పు- ళించిమరుని। పొగడుపుప వెంచియుగమునం-గఁ గఁ నెంచె. 166

ఆ. ముదితకప్రమపోక - ముదిజాణెదనయంతెఁ । గొంకుతోఁ పెనిగ్గ - కొంతజాణ
నతులందుపమ్మ - దాత్రుపుల్ పెగజాణ । నపనుచేతబాణ - మప్రడుజాణ. 167

ఉ. ఇంతివిముగ్ధచేష్టితము - లెంతయునింపుజనింపఁజేయఁదా
సంతసమందియుక్తమగు - చందమునన్ పరసంపుమాటలం
గొంతఁదలంకుమాన్చి యను - రాగ సతిం బొనరించెవల్లభుం
డంతనితాంతమోహకలి - తాత్మకయైన్నృపపుత్త్రియుండగన్. 168

చ. జతపడనల్కలోఁబడఁగఁ - జాతురిపైఁబతి సేయుచేష్టలన్
మతిఁగడుమెచ్చియుంకనీటు - మల్లశిఁగొల్పఁగరాదు మానక్షి
గతినెరఁబెట్టుమన్నఁగిను - కన్నను నెట్లుపలంచునోయసం
గతమునుపంగతెం బెటిఁగి - కార్యములంబొనరింపఁగావలెన్. 169

గీ. కొలఁదిగానట్టి పెనువెతల్ - గుడిచికుడిచి । వలచివరియించినట్టి నా - వల్లభువకుఁ
బ్రియమురెట్టింపఁగాఁగూడి - పెనఁగకున్న । నేమిఫలమనితలపోసి-కోమలాంగి. 170

క. స్మితముఖియైనిజపతి యభి । మతమున కనుకూలముగాఁగ - మసకొనుటయు స
మ్మతిసలరియతఁడుదనక । బ్రతిమానశ్రీపొసఁగిన - భంగిఁదలఁచుచున్. 171

శా. చాతుర్యంబునదేశకాలములని - చ్చాజాతిభేదంబులున్
ధాతుస్సత్త్వకళావిశేషములుఁద - త్తత్తారతమ్యంబులున్
రీతుల్దంతనఖక్షతక్రియలు సం - శ్లేషంబులున్ బంధచా
తీతిన్ జుంబనధర్మముం దెలిసిరా - జిల్లంగఁగూడెన్ సతిన్. 172

క. అప్పటివారలభోగముఁ । జెప్పంగాఁదరముగాదు - చెలువయునతఁడున్
ముప్పిరిగొనుమోహంబున । నొప్పుగఁబెనఁగిరి యథేచ్ఛ-నుత్సేకమునన్. 173

చ. ఒనరఁగనొండొరుల్వలచి - యుండినవారఁట జాలరూపయౌ
వనముల నిర్వురుందగిన - వారఁట భోగములన్ గుణంబులం
దునుగొదలేనివారలఁట - నూతనసంగమమయ్యెనంటయు
ల్లనియుఁకవారి సౌఖ్యమహా-హా! విధికైన గణింపశక్యమే? 174

క. ఈరీతిని విజయాశ్వుఁడు । నారీమణితోడఁగూడి - నానాగతులం
గూరిమిభోగించుచు నొగి । వారత్రయమప్పురమున - వసియించెఁబయిన్. 175

ఆ. నిజపురమునకరుగ - నిశ్చయంబొనరించి । తండ్రికెఱుఁగఁజేసెఁ - దనకపంక
సంతసమున నతఁడు - చయ్యనశిబికను । ధరణిపతికిఁదెలిపెఁ - దక్షణమున. 176

మ. అనుమానింపకతండ్రుసంతసిలి మేఁ - లౌఁగాక యంచప్పుడా
య్యానవియ్యంకునిచిత్తముం దెలిసియో - గ్యంబైనలగ్నంబునం
దనువొందన్ బయనంబుఁజేయుటకునై - యత్నంబుగావించె హా
ర్ద్రీసంప్రీతిని బంధుపుల్గుపనుల్ - శీఘ్రంబుగాఁదీర్పఁగన్. 177

వ. ఇట్లుసన్నాహంబుఁగావించి వియ్యంకునిండగువిధంబునంబూజించి చీనాంబరమణివిభూషణాదులగుకానుకలొసంగి, యల్లునింగూఁతుఁ బిలిపించియప్పుడు. 178

చ. వినుతయశోధనుండు శశిబిందుమహీపతి మోదమొప్పఁగా
ననుపమభూషణాంబరగ - జాశ్వచయంబులఁ జాలనిచ్చియ
ల్లునిఁదగఁగారవించిమృగ - లోచనయాతనపుత్త్రికన్ బ్రియం
బునఁబయనంబు సేయుతఱి - ముఖ్యులుబంధులుఁజాల మెచ్చఁగన్. 179

చ. హయలోకలక్షయన్నియహ - యంబులునన్నియ తేర్లుకాల్బలం
బరయతదర్ధమాడిగపు - టంగనలందఱునింక భూషణాం
బరములు శయ్యలున్ శిబిర - వర్గమునొక్కొకవేయివేయితా
నరణమొసంగెఁగూఁతునకు - హర్షమెలర్పఁగ, వేడ్కనత్తఱిన్. 180

చ. అలరినిజాంగనాసహితుఁడై విజయాశ్వుఁడుభక్తి నత్తమా
మలకు నమస్కరించి హిత - మంత్రిపురోహిత బంధువర్గమున్
సలలితభాషణంబులఁ బ్ర - సన్నులఁజేసి యనుజ్ఞనొందివే
విలసితభర్మహర్మ్యమును - వెల్వడివచ్చెడి వేళనాదటన్. 181

శా. వైనంబై పతివెంటఁబోవఁగనిచె - ప్పంగల్గుసద్బుద్ధులం
దానొయ్యారికుమారికిం దెలుపఁగాఁ - దర్కించితన్మాతయెం
తేనింగూరిమిమీఱఁగాఁబిలిచి, పుత్త్రీ! నాహితోక్తుల్ శుభం
బౌనీకుందగనాలకింపుమనియా - ప్యాయంబుగానిట్లనున్. 182

గీ. అత్తవారియింటి - కరిగినచోఁజేట । మెలఁగఁదగినరీతిఁ - దెలియవలయు
నిచ్చవచ్చినటుల - నితరస్థలంబుల । యందువోలెనడచు - టచటఁదగదు. 183

క. నన్నెడఁబాసియెఱుంగవు । మున్నెన్నఁడుఁగానినిక్క - ముగనేనీమే
లెన్నెడి దానను గావునఁ । గొన్నివిధుల్ నీకుఁదెలుపఁ - గోరితినబలా! 184

క. హానియువృద్ధియుఁదెలియని । దానవుపసిదానవే వి-ధంబునఁబతిభా
వానుగుణవిహితరీతులఁ । బూని మెలంగుదువొ కానఁ - బోలదు నాకున్. 185

క. పతిమాటల కెదురాడకు । మతనిని నీపాలిదైవ - మనితలఁపుము స
మ్మతిసేవఁ జేయుమపెప । ద్గతిమార్గము పతియయేడు - గడయగుసతికిన్. 186

ఉ. వేసరకత్తమామలను - వేల్పులభంగిఁదలంచివారికా
యాసముఁగల్గనీక విన-యంబునసేవయొనర్పు మెప్పుడున్.
పూసలలోని దారమును - బోలె మెలంగుము బంధుకోటిలోఁ
నీసరివారు మేలని గ-ణింపఁగఁ గీర్తిగడింపు మేర్పడన్. 187

చ. పతిమతికెక్కనట్టియతి - వంగనిబంధువులీసడింతుకి
క్షితిజను లెల్లదూఱుదురు - చెంతకుఁగమ్మని పిల్వరెవ్వరుం
గొతుకుదురిచ్చలేకతగఁ - గొల్వరుసుమ్ముడిగంపుటింతులుం
బ్రతిహతిగాఁగఁగైకొనక - పల్కుదు రల్పులు నోడరెంతయున్. 188

గీ. ఎల్లభఁడుచాల మన్నించు - వారితోడ । నైననేకాంతమునమాట - లాడరాదు
దానననుమాన మొదవుఖే-దంబునగడు । సంభవించును నిజమిది - జలజనయన ! 189

సీ. ప్రాణేశ్వరుండునీ - భవనంబునకువచ్చె - నేనిచయ్యన నెదు - రేగుమమ్మ
వినమెదు రేగితో - డ్కొనివచ్చి పీఠంబుఁ - బెట్టించిపూజగా - వింపవమ్మ
పూజించియతనికిం - పుగవినయోక్తులు - వలుకుచుఁదగు సేవ - సలుపవమ్మ
సేవించిమనసురం - జిల్లఁగా మెలఁగియుం - పడిరించి కరుణను - వడయుమమ్మ

గీ. యొరులఁదిట్టకు మమ్మవా - యొడకమ్మ । దీనజనములపైఁగిన్కఁ - బూనకమ్మ
యాప్తులను నిరసించియో-గ్గాడకమ్మ । దయయుసత్యంబు విడువఁగా-దలఁపకమ్మ. 190

క. చెడుభామలమైత్రి కడుం । జెడుగుంగావించుఁ దెలియఁ-జెప్పితి నెపుడున్
గొడవయదనీకు నిప్పుక । లొడిఁగట్టినఁజేలఁగాల్ప - కుండునె చెపుమా? 191

క. నామాటలు మఱువకతగ । నీమదిలోనిలిపిచాల - నేర్పునబంధు
స్తోమంబు మెచ్చి మేలనఁ । గా మెలఁగుము మాకుఁగీర్తిఁ - గలిగింపు మొగిన్. 192

క. అనిమఱియును దెల్పఁగఁగల్గిన సద్బుద్ధులను దెలిపి - కృపమీఱఁగనా
య్యనఁగూతునలమి కౌఁగిట । ననువొందఁగఁజేర్చి కనుల - నశ్రువులొలుకన్. 193

వ. కూరిమి పెంపున నెడఁబాయఁజాలక కొంతవడి పరితాపంబునొంది యెట్టకేలకు ధైర్యం బవలంబించియించుకతొలఁగి నిలిచియున్న యల్లునిం జేరబిలిచి రాజమహిషి యిట్లనియె. 194

చ. ఒనరఁగగీడు మేల్దెలిపి - యున్నదిగాదు లతాంగిమున్ను, గో
మునఁ దెలిసెన్ గడుంబసరు - మొగ్గయగున్నను బాసియొంటినీ

దనకను సన్యభామలకుఁ - దాజనివచ్చు వెఱుఁగదిప్డునా
తనమిఁదిగాన మేలగువిధంబునఁ గూరిమి నేలుకొ మ్మొగిన్. 195

వ. అనిపలికి పుత్త్రికకరం బతనికరంబునఁ బెట్టి యప్పగించిన; జననింబాయలేక యశోవతి కనులం గ్రమ్మి తొఱంగు బాష్పంబులఁ బైఁటచెఱంగున నొత్తుకొనుచుఁ బలవాంచి నిలిచి యుండె నయ్యవసరంబున. 196

క. అత్తకు విజయాశ్వుఁడు కడు । బత్తిని వందన మొనర్చి - ప్రమదము మదిరే
కెత్తఁగ బిత్తరిఁ దోడ్కొని । క్రొత్తవిలాసంబు దనరఁ - గొంచక వెడలెన్. 197

మ. సుతుఁడుం గోడలు వెంటఁ రాఁగ రుచిరా - స్యుం డెంతయున్ సమ్మదా
న్వితుఁడై వైభవ మొప్పఁ గాఁ బయనమై - వియ్యంకుఁడున్ భార్గవ
ప్రతతుల్ ప్రెద్దలు సాగనంపఁ జనుదే - రన్ వారలన్ జాలస
మ్మతమా నెయ్యపు మాటలం దనిపి భ - ద్రస్యందనారూఢుఁడై. 198

వ. కనకపురంబు విడిచి కొంతదవ్వరిగి యంతదనుక వెంటనంటి వచ్చుచున్న నృపప్రముఖులం జూచి ప్రియంబు మీఱ, నింక మీరందఱును నిలువుండు చాలదూరంబు చనుదెంచితిరి. చాలును రావలదు మరల మనకు శీఘ్రంబునఁ బునర్దర్శనం బయ్యెడు మేము పోయివచ్చెద మని సముచితంబుగా వలికి నిలువరించి చనుచున్న సమయంబున. 199

ఉ. పిన్నటనాటనుండియును - వీడక కూడి మెలంగు నెచ్చెలుల్
విన్ననిమోము లొప్పఁ బృథి - వీవరపుత్త్రినిఁ గూడి పోవు యా
పన్నగవేణి రానుతను - బాయఁగఁ జాలక చింతచేఁ గడున్
గన్నుల నశ్రువుల్ దొరఁగ - గద్గదకంఠరవంబు లొప్పఁగన్. 200

క. ఓపంకజాతలోచన ! । మాపైఁగల కూర్మి మఱచి. - మము నిట విడి నేఁ
డేపగిది నేఁగెదమ్మా ! । యోపుదుమే నిన్ను బాసి - యుండఁగఁ దలఁపన్. 201

శా. నీతోఁ గూడి మెలంగుచున్న విధముల్ - నీయాటలుం బాటలున్
నీతియ్యంబును నెయ్యముల్ గుణములున్ - నీమాటలున్ జేష్టలే
రీతిన్ మేమిఁక మీఁదటన్ మఱచి వర్తింపఁగ నౌనమ్మ ! మా
కేతద్వ్యాకుల మెవ్విధిం దొలఁగు మే - మెబ్భంగి నైరింతుమో ? 202

క. నీవెంటం గొనిచనుమ । మ్మా ! వచ్చెద మిందఱమును - మాపైఁ బ్రేమన్
బోవిడిచి చనిన నిలువం । గావో మేమాకు బాయఁ - గా శేమనినన్. 203

వ. వారి దీనాలాపంబులు విని యాకనకాంగి దుఃఖాంబుపూరలు కన్నులనుండి జారుచున్నలఁ బంటుం బడుచుండఁ గొంత చింతించి ధైర్యం బవలంబించి యిట్లనియె. 204

క. చెలులార! మిమ్ము మఱువం | గలనే? కలలోననైనఁ - గానియు నాపై
నలుగకుఁ డెడఁబాసితినని | నిలుపుఁడు నాపైని మీరు - నెయ్యము నెపుడున్. 205

మ. పతివెంటం జనకుంట ధర్మమగునే? - భాపింపఁగాఁ గాంతకున్
క్షితిలో భర్తయె దైవమాటనతనిన్ - సేవింపకున్నట్టియా
సతికిన్ గల్గవు సద్గతుల్ దురితముల్ - సంధిల్లునం డ్రార్యులీ
వితమాత్మన్ దలపోయఁగా నలయు సాధ్వీత్వంబిదే స్త్రీలకున్. 206

వ. కావున నేనిపుడు వల్లభునిం గూడి చనుట పరమధర్మంబు. 207

గీ. వగవకుఁడు మీరు మఱల నే - వత్తు నిటకు | శీఘ్రముగ నింక చనుఁడెదఁ - జింతమాని
మఱువ నెపుడును నేను మీ - మంచిచెలిమి | ననుచు నోదార్చి వెండియు - నబల యనియె. 208

సీ. ప్రేమతో నెఱఁ బెట్టి - పెంచిన మనముద్దు - చిలుకల విడక ర - క్షింపరమ్మ
యడుగుల వెంటఁ బా - యక సంచరించు రా - యంచల బ్రియమున - నరయుఁడమ్మ
తడియారనీకని - రిడి వృద్ధినొందఁ జే - సిన యట్టి లతలఁ బో - షింపరమ్మ
చిగురు బచ్చిక మేఁతఁ - దగ నుంచి మృగశాబ - కంబులఁ గరుణతోఁ - గావరమ్మ
గీ. రంగురంగుల పుష్పకు - డుంగజాల | బాలకర్పూరకదళీర - సాలనిర్జ
లారవిందాదులందన - యంబుఁ గన్నుఁ | గలిగి వర్తింపరమ్మ యో - కాంతలార! 209

గీ. మరువవలదు వానిని మీరు - మఱలుఁడిఁకఁ | బోయివచ్చెద ననుచుఁ నా - బోటులెల్ల
రెట్టకేలకు శాంతిన - హించి మంచి | పరిగిరావమ్మ సుఖమున - నంబుజాక్షి! 210

చ. మరువకుమమ్మ! మమ్ము - మది మాపయిఁ గల్గిన కూర్మి నేనియున్
సరగున రాగదమ్మ యొక - సారి భవత్పతితో డనీడకున్
దరుణిరో! నీదు రాకడము - దంబునఁ గోరుచు నుందుమమ్మ! నీ
స్మరణను వీడమమ్మ! యిఁక - సమ్మతి నేగెదమమ్మ! తాలిమిన్. 211

ఆ. అనియనుజ్ఞ వడసి - యంపఁబడు నుందరు | లరుగ మనసు రాక - యడుగులిడుచు
మరల వెనుకఁ దిరిగి - మాటిమాటికి నిల్చి | కనుచు నెట్టకేలఁ - జనిరి పురికి. 212

వ. అంత. 213

ఉ. బంధులఁ గూడి వెంటపడు - భంగి జనీసుతు లేగుదేరఁగా
సింధురయోధవాజిరథ - సేవకబృంద సమన్వితంబుగా
సింధువు పొంగి వేపారలి - సీమలమీఁదికి వచ్చినట్లుగ
ర్వాంధరిపుప్రభేదిరుచి - రాస్యమహీపతి పోవుచుండఁగన్. 214

ఆ. అటునటు మార్గ - మందు వఁగలదేశ | పతులు కానుకలొసంగి - మతులొనర్ప
వారి వెల్లఁ గుశల - వార్తలమన్నించి | యతఁడు కొన్నినాళ్లఁ - గరిగెఁ బురికి. 215

ఆ. అటుల నేఁగి యమ్మఁ - జటకుటీరములలోఁ | బురబహిఃప్రదేశ-మున వసించి
విభవ మెప్ప నొక్క - శుభముహూర్తంబున | నగరు సొచ్చె పరిజ-నములతోడ. 216

క. అంతటఁ గొన్ని దినంబులు | సంతోషము మీఱఁ బౌర - జనులు నుతింపన్
వింతగ విందులు వేడుక | లెంతయుఁ గావించి చాల - హృష్టిం డైతాన్. 217

ఉ. వచ్చినవారి కెల్లనున - వారిగ మేలగు భూషణంబులున్
బచ్చడముల్ సువర్ణమును - వాహనముల్ మణులిష్టవస్తువుల్
మచ్చిక మీఱ నిచ్చి తగు - మాడ్కిని మన్ననఁ జేసి పంచె నిం
పెచ్చఁగ నిట్టులున్న నృపుఁ - డెవ్వఁడొ సంగ నటంచు మెచ్చఁగన్. 218

మ. అటుపైఁ గొన్ని దినంబు లెంతయును సౌ-ఖ్యంబొప్పఁ దా రాజ్యమె
ప్పటిభంగిన్ సరివారలబ్బురపడం - బాలించి తద్వాంఛదీ
రటయున్ సర్వవిధంబులం దనకుమా-రుం డొప్పు టంగాంచి యా
దటమీఱన్ దగ వీని కిచ్చెదఁ బ్రభు-త్వం బర్హుఁ డైయుండెడిన్. 219

క. వీనికిఁ బట్టముఁ గట్టెద | వానప్రస్థాశ్రమంబు - వడిఁ గొని యిఁక నే
కానలలో మునివృత్తిన్ | బూని వసించెదను రా-జ్యభోగము చాలున్. 220

క. అని నిశ్చయించి తగువా | రిని బిల్వఁగఁ బంచి సత్క-రించి యభీష్టం
బును దెలిపి వారియనుమతి | ననువగు నొక లగ్నమునఁ బ్ర-యత్న మొనర్చెన్. 221

వ. అపుడు రాజశాసనానువర్తులై సేవకులు నియమిత కార్యంబు లొనర్పం దొడంగి రాత్రంబున.

శా. మాలిన్యం బెడలించి వీధులను స - మ్మార్జించి గంధాంబువుల్
ధూళిం బాయఁగఁ జల్లి ముత్తెముల మేల్ - ముగ్గుల్ రహిం దీర్చియు
త్తాల స్తంభచయంబు నిల్పి యనువొం - దం బాదిలుల్ వెట్టి హృ
ద్యాలంకార మెలర్పఁ దోరణములం - దండంబురిం గట్టియున్. 223

క. కావలసిన కార్యంబులఁ | గావించిరి రెఱింగి మనుజ - కాంతుం డంతన్
సేవకులఁ బనిచి యత్తటిఁ | దేవలసిన వస్తుచయముఁ - దెప్పించి యొగిన్. 224

వ. బుధజనచోదితంబగు శుభలగ్నంబున బంధుమిత్రపురోహిత సామంతపౌరజానపదాదుల మందానందపరవశులై విలోకింప, విజయాశ్వంబగు విజయాశ్వుని నవరత్నఖచితసింహాసనాధిష్ఠితునిం జేసి యథావిధింబుణ్యోదకంబులచే నభిషిక్తుం గావించి పట్టంబుఁ గట్టి రుచిరాస్యుండు నిజకరస్థంబైన రాజముద్రిక నతని కరాంగుళిం గీలించె నయ్యవసరంబున మంగళతూర్యనినాదంబులును, విలోకనవాంఛాసమాగత జనసముదయకోలాహలస్వనములును, మహీనాయకవికరజయజయధ్వానంబులును, భూసురసందోహాశీర్వాదరవంబులును నింగిముట్టె దదనంతరంబున. 225

గీ. అటులసుతునకు వేడ్కరా - జ్యంబొసంగి । యచటివారెల్లవినరుచి - రాస్యనృపతి
మీక్షితండొడయండిఁక - మీఁదఁగాన । భక్తిసేవింపుఁడనుచునే - ర్పడఁగఁబలికె. 226

క. ధనకనకవస్తుచయవా । హనగోభూదానములన - నంతంబుగఁగో
రినభంగినిచ్చె విప్రుల । కునుఁబేదలకర్థిజనుల - కుంబ్రియమెసఁగన్. 227

శా. శ్రీనిండారఁగ రాజకోటిపరివే - ష్టింపంగసింహాసనా
సీనుండై గ్రహబృంద మధ్యమునరా - జీవాప్తుఁడుంబోలె తే
జోనిష్పాదితమూర్తినొప్ప విజయా - శ్వున్ రాజరాజంచుస
న్మానంబేర్పడఁబల్కి మ్రొక్కిరొగిసా - మంతప్రభుల్ మంత్రులున్. 228

ఉ. అందఱగౌరవించి, విజయాశ్వుఁడు శాంతరసప్రపూర్ణసా
నందకటాక్షదృష్టిలజ - నంబులఁగన్గొని మంజులోక్తులన్
ముందటిభంగిమీకు సుఖముల్ ముదముల్ గలిగింతునింకపై
సందియమొందఁబోకుఁడని - సమ్మదచిత్తులఁజేసె నెంతయున్. 229

క. క్రమముగరుచిరాస్యుండును । సముచితసమ్మానవిధుల - సరవిన్నృపాలో
త్తములాదియైనయందఱి । విమలోక్తులనాదరించి - వీడ్కొలిపెతగన్. 230

ఉ. ఇట్లు నిజాధిపత్యము వహించినపుత్త్రునిఁజేరఁబిల్చినీ
వెట్లునుబిన్నవాఁడవు మహీజనపాలన లాగెఱుంగవిం
కట్లగునేనిమేల్ పొసఁగ - దోటవచించెద నాలకింపుమే
పట్లనురాజువై ప్రజల - భావముచిట్లఁగరాదు పుత్త్రకా ! 231

క. అనియానీతులురీతులు । ననువుగఁదెలుపంగనెంచి - యపుడిట్లనియెన్
జనములును జనవిభుండును । దనువుంబ్రాణంబునుమ్మ - దర్కింపంగన్. 232

క. చెడునుశరీరముజీవం । బెడఁబాసిన, జీవమునురహితదేహంబై
పుడమిఁజరింపఁగఁజాలదు । కడునివియొండొంటిఁగూడి - కనుసౌఖ్యంబున్. 233

చ. కరుణయు శీలమున్ ధృతియుఁ - గౌతుకమున్ క్షమయున్ వివేకమున్
పరహితబుద్ధిసత్యమును - పాయమునీవియు సాహసంబుభూ
సురసురసేవనప్రియముఁ - జొప్పడునే నృపునందువాఁడును
స్థిరతరసౌఖ్యవంతుఁడగుఁ - దేజముమీఱఁగఁ గీర్తిఁగైకొనున్. 234

క. న్యాయంబెఱింగిచతురో । పాయంబులఁ దెలిసివలయు - భంగిందత్త
ద్వ్యాయామంబులమెలఁగుట । శ్రేయముభూవిభునకనుచుఁ - జెప్పుదురార్యుల్. 235

క. అపరాధమునకుమిక్కిలి । కృపవిడిదండింపరాదు - కించులనెపుడుం
గృపఁజూడరాదు సజ్జనుల । కపకారమొనర్పరాద - హంకృతిఁబుత్త్రా! 236

మ. ప్రజలం గ్రూరముగా వధించుటమహా - పాపంబునుంగీడుభూ
భుజుఁడెబ్భంగి నొనర్పఁగూడదనయం - బుక్తషష్ఠమాంశంబునే
నిజశుల్కంబుగఁ గైకొనంగవలయున్ - నిర్దోషులందుష్క్రియా
వృజినాయత్తులఁజేయుటొప్పదదివి - ద్వేషంబుఁబుట్టించెడిన్. 237

క. ఎదిరిబలంబును నిజబల | మదనునుయోజించి యెఱిఁగి - యనువగుతఱిఁగా
నెదిరింపఁదగును రిపులం | గొదువైనన్ సంధిఁజేసి - కొనుటొప్పనుతా ! 238

ఆ. దేశకాలములను - దెలిసియేకార్యంబు | నైనఁజేయుటుచిత - మవనివిభుఁడు
శక్తిగలదటంచు - సంరంభమునఁబూని | సేయుపనులు చెడును - జెడునతఁడును. 239

క. ఱాఁగినయపుడభియాతిన్ | భంగింపఁగఁ దగదు - కడునపాయము వానిం
బొంగొప్ప కుపేక్షించుట | యుఁగాపునఁ దగినరీతి-నొనరింపనగున్. 240

క. అమరనరేంద్రులకెల్లను | గ్రమముగఁ గలుగంగవలయుఁ - బ్రభుమంత్రోత్సా
హములనియెడిశక్తిత్రయ | మమరనిభుఁడు వానిఁగలుగు - నతఁడుకుమారా ! 241

క. దుండగమున సస్యులచే | దండుగఁగొనఁబూనిసట్టి - ధరణీశుండా
ఖండలునంతటివాఁడై | యుండినను బ్రాణహాని - నొందుందనయా ! 242

క. దుష్టుండగు వానికిఁగడు | నిష్టుండనియాధిపత్య - మిచ్చినపతికిం
గష్టంబులుచేకూర్చును | స్పష్టంబీమాటమరువఁ - జనదేవేళన్. 243

గీ. క్రూరుఁడగువానిహితునిఁగాఁ - గొనుటహాని | కాస్పదంబదియెన్నని - యట్టినృపతి
కడకుఁజెడువానిచేఁగీట - కక్షతావ | నీజముంబోలెఁ దెవులొంది - నిశ్చయంబు. 244

క. దానమునఁదనకులోకమ | ధీనంబగుదానిచేఁ బ్రతిష్ఠఘటిల్లున్
గానఁదగులాగుభూపతి | దానముసేయంగనొప్పు - తగుకాలములన్. 245

చ. ధనపతియైనను జెడువృథాకలయర్థము దుర్వ్యయంబు స
ల్పిన, నతనిన్ హసింపఁగల - వృద్ధియొసంగు నిజాయతిన్ మనం
బునఁదగ నెంచివెచ్చమును - బూనియొనర్చినఁ, గాననేర్పుతో
నొనరఁగఁజేయుటొప్పువిని - యోగము నెంతటి కల్మిగల్గినన్. 246

క. తగువిధమున ధనమార్జిం | పఁగఁబూనుట శుభముకాని - భంగిదురాశా
నుగతమతియై యకార్యము | లోగివాఁగావించి కూర్చుటొప్పదుపతికిన్. 247

ఆ. ప్రజలనేమరించి - నిజసుఖంబునకునై | చెడుగుకార్యములను - జేయరాదు
కంచెచేను మేయఁ - గాఁగాంచివారింప | నెవ్వఁడోపు ? ధర్మ - మెన్నవలయు. 248

సీ. క్రమముగా ధర్మార్థ - కామమోక్షంబు - ననుచతుర్విధపురు - షార్థములకు
నాస్పదంబగుటఁ దద్ధర్మమైయర్థంబుఁ - దాసంగ్రహించిత - త్తద్విధముల

వినియోగ మొనరించి - విజ్ఞుఁడౌ భూపతి - కాంచు సత్కీర్తి లో - కంబునందు
విపరీతముగఁ గల్గు - విత్తంబు వెచ్చించు - నట్టివాఁడనరున - కర్గమగును

గీ. ఇట్టినీతి నెఱింగి మహీవిభుండు । మెలఁగవలయును లేకున్న - మేలుగలుగు
టరిదియంతియ కాదు దుర్యశము నొందు । నిచ్చమజ్జువకు మీఁదిని - నెపుడుఁ దనయ ! 249

క. నిందింపఁదగదు భూనుత । బృందంబును సుజనగురులఁ - బేదల వెతలన్
నొందించుట దోషంబీ । చందంబును భూవిభుండు - చర్చింపవలెన్. 250

క. శరణాగతులను నార్తుల । దరిద్రులఁ దరిఁజేసె జనులఁ - జాలిమి మైఁదా
నిరసింపక కాచుటయది । ధరణీనాథులకుఁ బరమధర్మంబరయన్. 251

క. మన్నింపఁదగినవారల । మన్నింపక తగనివారి - మన్నించుటదా
వెన్నఁదినుటకు డిగి మేలని । సున్నంబును దినుటఁబోలు - సుమ్మాత్మభవా! 252

క. హితమతియగు మంత్రినిఁ బ । మ్మతిఁ జేకొను టొప్పఁగుమతి - మనుజేశుఁ బడ
చ్యుతుఁ జేయు నిజమభిజ్ఞుల । మతమిది యోజింపవలయు - మంచియుఁ జెడుగన్. 253

క. మతకరితోఁ జెలిమి కడున్ । వెతఁగూర్చుఁ బ్రాణహాని - వేగలిగించున్
బ్రతమని విషముం గ్రోలిన । మృతునిం గావింపకిట్లు - మేలొసరించున్? 254

ఉ. వీరలు సత్యవంతులు వివేకులు సౌభటులెల్లభంగులన్
జేరిమిఁ గూర్తురెన్నఁ బృథ్వీపతికిం దమనేర్పు పెంపునన్
భీరులు దుర్బలుల్ జడులు - వృద్ధులునైన జయంబునున్నదు
ర్వారతరోగ్రవైరిపరి - వారమహోద్ధతి నోటుచేకుఱున్. 255

క. శుభలక్షణాన్వితములై । ప్రభవించిన యట్టిగజతు - రంగోష్ట్రములున్
సుభటులు రథములు నృపతుల । కభయప్రదసత్వదంబు - లండ్రు మనీషుల్. 256

ఉ. లావరియైనన్ విషయ - లంపటుఁడై పతిరాజ్యతంత్రముల్
భావనఁజేయకుండిన నపాయము గల్గుట నిక్కమెన్నఁగా
యావిధముగ్రశాత్రవజ - నాభిమతాప్తికిఁ గారణంబగుం
జూవె, వివేకికిట్టినెగ - నుల్ నిరతంబును వర్జనీయముల్. 257

వ. అని చెప్పి, మఱియు దండయాత్రానుకూల సమయంబులును, సైన్యనిర్ణయప్రకారం
బును, వ్యూహనిర్మాణభేదంబులును, వైరిభేదనోపాయంబులును, విత్తసంపాదననియ
మంబులును, ధర్మాధర్మఫలంబులును, పాత్రాపాత్రస్వరూపవిమర్శన విధానంబును,
క్రియాయోగశాస్త్రవిషయాది విశేషంబులును జనవశీకరణతంత్రంబులును నాదియగు
రాజనీతులన్నియుం బ్రబోధించి వెండియు నిట్లనియె. 258

ఉ. ఇట్టుల మైనశక్తి నిపు - డేను వచించిన రాజధర్మము
లొట్టుగఁ బూని యేమఱక - బాగుగ యోజనఁ జేసి సాటివా
రెట్టిఁడు లేఁడు లోకమున - నింక ననందగు భంగి నీవు చేఁ
బట్టిన రాజ్యముం బ్రజలఁ - బాలన సేయుము వైభవంబునన్. 259

మ. అని శాసించి కృతార్థుఁడై నగతిఁ దా - హర్షించి విప్రావళిన్
ఘనులం బెద్దల బంధులన్ సచివవ - ర్గంబుం బురీవాసులన్
జనులన్ బ్రోదిలకించి వారికి నిజే - చ్ఛం జెప్పి సంప్రీతిఁ బు
త్త్రుని రాజ్యంబున నప్పగించి కడుసం - తుష్టాత్ముఁడై యంతటన్. 260

క. వాలయమున మతిఁ గైకొని | పౌరజనుల్ తేఱిచూడ - పత్నీయుతుఁడై
కూరిమి సుతు దీవించియు | హారణ్యంబునకుఁ దపసి - యగుటకుఁ జనియెన్. 261

ఉ. అంతననంత వైభవస - మన్వితుఁడా విజయాశ్వుఁ డెల్లభూ
కాంతులు మెచ్చఁగా రిపుల - గర్వమడంచి నిజాధిపత్యమ
త్యంత మొనర్చి నేర్పునని - రంకుశుఁడై ధర నేలుచుండెనా
శాంతగతాతి నిర్మలత - రాక్షయకీర్తి గడించియున్నతిన్. 262

గీ. అమరసాధ్వీమతల్లియై - సత్త్రిపత్ని | మిగుల ననుకూలవతిగాఁగ - మెలఁగుచుండ
నతఁడు సత్యవ్రతముఁ బూని - యాచరించె | సజ్జనులు మెచ్చఁగా హరి-శ్చంద్రుపగిది. 263

వ. అని చెప్పిన నటు మీఁది వృత్తాంతంబు నెఱింగింపు మని యడుగుటయు. 264

పుష్పమాలికాబంధము

చ. శరచర ! మారవైరిసఖ ! - సర్వసమాన ! యమేయగాయకా !
ధరధర ! ధీర ! సంతతను - తస్మితవక్త్ర ! మహామతీ ! మఖో
ద్ధర ! నరసారథీ ! - సదయ ! - దస్యుదళక్షయ ! శ్రేయదాయకా !
మురహర ! నీరజాక్ష ! ముని - ముఖ్యముదప్రద ! నందనందనా ! 265

హంసగమనవృత్త, కోకరుతవృత్త, మేఘరంజనీవృత్తసంఘీకృత
శార్దూలవిక్రీడితవృత్తము.

శా. గోపాలప్రముఖా ! దయాజలనిధీ ! - గోవర్ధనోద్ధారకా !
పాపధ్వంస ! యజా ! జయానుజనుతా ! - భావస్వరూపా ! హరీ !
యాపన్నాభయదా ! స్మయాదిరహితా ! - జ్యావల్లభా ! పావనా !
చాపాబ్జారిధరా ! పయోధిశయనా ! - జైవాతృకార్కాంబకా ! 266

చ. వ్రజరమణీ మనోహర ! ప - రాత్పర ! సర్వచరాచరాత్మకా !
ద్విజకులపాల ! శైలసమ - ధీర ! చతుర్భుజ ! దేవదేవ ! నీ

రజదళసన్నిభాక్ష! కరి - రక్షక! కౌతుకభావ! సజ్జన
వ్రజపరిపోషణా! పరమ - భాగవతాశ్రయ! రమ్యభూషణా! 267

క. భూభవహరణ! శుభప్రద! । భూభుజసందోహనాశ! - భుజగేంద్రాగ
శ్రీభవనవాస! శౌరీ! । వైభవజితనిర్జరేంద్ర! - వరగుణసాంద్రా! 268

తోదకవృత్తము.

పరమ! సుఖప్రద! - పావననామా!
గరుడతురంగ! జ - గన్నుతధామా!
శరధిగభీర! ని - శాచరశోషా!
నిరుపమతేజ! ము - నిస్తుతవేషా! 269

గద్య.

ఇది. శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధానర్ఘళచతుర్విధ కవిత్వమహాత్త్వాభిరామ, భూసురకుల క్షీరపారావారపర్వశర్వరీసోమ, శ్రీవత్సగోత్ర పవిత్రాపస్తంబసూత్ర, సావిత్రీలక్ష్మీనృసింహార్యపుత్త్రి, సుకవిజనవిధేయ, పిచ్చయనామధేయ ప్రణీతంబగు విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబునఁ బూర్వ భాగంబునందు సర్వంబును సప్తమాశ్వాసము సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు.



శ్రీరస్తు.

విజయాశ్వ చరిత్రము

ఉత్తరభాగము

ప్రథమాశ్వాసము.

క. శ్రీభవన! భువనవందిత! వైభవ! పరిపూర్ణ! రుక్మ - వసన! మహార
మ్యాభరణ! వజ్రకవచ ధ! రా! భుజగేంద్రాద్రిధామ! - రమణీకామా! 1

వ. దేవా! అవధరింపుము. సద్గుణగణవిశారదులగు శౌనకాదులకుసన్నుతపుణ్యకథాశ
తాంగ సూతుండగు సూతుండిట్లనియె. పూర్వోక్తప్రకారంబునవిజయాశ్వమహీశ్వ
రుండునిజతేజంబున నెల్లరాజులనుజయించి మించినవైభవంబున సత్యంబును ధర్మంబు
నుందోడుగాసకలజనరంజకుండై, యనేకజన్మంబులొనరించికీర్తిఁగాంచిపతివ్రతాశిరోమ
ణియు నర్ధాంగలక్ష్మియునగుయశోవతింగూడిసమస్తసుఖంబులననుభవించుచు, రాజ్య
పాలనంబొనర్చుచుండెనప్పుడు. 2

క. కలనైనఁబలికిబొంకం। దలఁపనివిజయాశ్వనృప - తవ్రతగరిమం
బలివేణియశోవతి ని। శ్చలమగు సాధ్వీత్వమహిమ - జాలఁగనెలసెన్. 3

క. సత్యంబునందుఁబాతి। వ్రత్యంబునవీరిఁ బోలు - వారలుగలరే?
యత్యుత్తమదంపతులని। ప్రత్యహముంజనులువొగడఁ - బరఁగెడువేళన్. 4

క. ఒకనాఁడంబుజనాభుఁడు! సకలచరాచరవితాన - సంయుక్త జగ
త్త్రికసంరక్షణకార్యో। త్సుకుఁడై వైకుంఠమందు - శుభకరలీలన్. 5

సీ. శ్రీదేవియొకవంక - భూదేవియొకవంకఁ - జెలఁగివింజామరం - బులనువీవ
యజుఁడుముందటనిల్చి - నిజకల్పితంబైన - సృష్టిక్రమంబెల్లఁ - జెప్పుచుండ,
మ్రొక్కి కరంబులు - ముకుళించి శక్రుండు - దనకష్టసుఖములు - మనవిఁజేయ
నెప్పుడెయ్యదియాన - తిచ్చునోయనిభక్తిఁ - గదిసిమాయాకాంత - గాచియుండ

గీ. సన్నిధినిసద్దుమైయూఁగి - యున్నసురల। సన్నగావించిదిక్పతు - ల్చాటుఁదొలఁగ
నపుడపుడును విష్వక్సేనుఁ - డచటమించు। గందడినడంపనటునిటు - సంచరింప. 6

సీ. ఓంనమస్తే పుర - షోత్తమకాంచనాం - బరపాహియనిమునుల్ - ప్రస్తుతింప
వందేచిదానంద - వాసుదేవముకుంద - రక్షింపుమనుచు ని - ర్జరులుపొగడ

జయజయపద్మాక్ష - సర్వలోకాధార - దయఁజూడుమనిభక్త - తతులు వేఁడ
సాష్టాంగములు శంఖ - చక్రధరాచ్యుత - పాలింపుమని పుణ్య - పరులు మ్రొక్క

గీ. ప్రవిమలానర్ఘ భూషణ - ప్రకరరత్న । కాంతు లెంతయు మించిన - ల్గడలఁ బర్వ
శేషతల్పంబు మీఁదనా - సీనుఁడగుచు । నొనరఁ జేరోలగంబున - నుండు వేళ. 7

సీ. తనకుఁ దానై హస్త - మున నుండు మహతి యిం - పలర సప్తస్వరం - బులను వలుక
నీరహీరతుషార - తారాభ్రముల మించు - దేహకాంతులు నలు - దిశలఁ బర్వఁ
బెనఁచి జాఱఁగనీక - బిగియ జుట్టినయట్టి - జడ ముడి శిరమునఁ - జాల నొప్ప
పొలుపుగాఁ దులసిపూ - సల పేరు లురమున - నోలి విజ్జోడులై - వ్రేలుచుండ

గీ. తగ ముఖంబున గోపీచం - దనము మెఱయ । మదిని హరిచింతనాసక్తి - పొదలుచుండ
వేగఁ జనుదెంచె భక్తి సే - వింపఁ దలఁచి । నయగుణవిశారదుండగు - నారదుండు. 8

చ. ముదమున నట్లు వచ్చు ముని - పుంగవు నింగని పౌరులెల్లన
ల్లదె గనుఁ డేగుదెంచెఁ గల - హాశనుఁ డెంతటి వింతమాటలిం
పొదవఁగ నింకఁ దెల్పెడినొ - యూరక రాఁడటె నువ్వగింజనా
నడుతఁగ నోట నీతనికి - నారదు శక్తి నెఱుంగ శక్యమే ? 9

ఆ. ఎచటనైన నెవరి - కేనియు వాదుగ । ల్పించుటొండె యొట్టి - విషయమైన
మదిని నిల్పుకొనక - పదుగురికిం దెల్పు । టొండె వృత్తి మిన్న - కుండఁ డితఁడు. 10

చ. అని తనుఁ జూచి పల్కుకొను - చంతల నింతల నిల్చి భక్తి వం
దన మొనరించువారలము - దంబునఁ గన్గొని చేయి సాఁచి దీ
వనలొనరించుచుం జనిను - వర్ణమణీమయమైన యబ్జనా
భుని మొగసాలఁ జేరి కర - ముల్ముకుళించి నమస్కరించి తాన్. 11

వ. ద్వారంబుఁ బ్రవేశించి చనునప్పు డచ్చట మధుసూదన సందర్శనాసక్తచిత్తులై యరుదెంచి యున్న దేవర్షి సముదయంబులు సమ్మర్దబాహుళ్యంబు కతంబునఁ దెఱపిఁగని యావలం జనవలను గాక యుపాయంబు నరయుచుం ద్రోద్రోపులాడి యలసట పెంపునం జిక్కి సొక్కి ప్రక్కలకొదిగి త్రొక్కులంబడి నొక్కి కడచిచన నుక్కు లేక గ్రుక్కిళ్లు మ్రింగుచు నిక్కి నిక్కి యట్టులెత్తి చూచువారును, చూచువారికిం గోచరింపక తిపు డేచందంబున నైన నుంద్రోచికొని పోవలయునని యోజించి పీచుగోచుల బిగియఁగట్టి యొండొరులు రాచికొనుచు మైచమటలు దిగజాఱ లాఁచిలాఁచి సందారసి యరుగుచు వెంటరాక నిలిచినవారిం జేవీచి పిలుచువారును, పిలుచువారల యెలుంగు నాలించి యెక్కడెక్కడనని నలుకెలంకులం దిలకించుచు నిఱుకటంబులం దవిలియు సరకు సేయక బిరుసుదనంబున ముంగలం గలవారలం దల కడచి యరుగు బలవంతుల పిరుందం దవిలి పదపదండని కదిపి కదిపి యదలింపుచు మెల్ల మెల్లగా నడుగులిడువారును, కదిసినవారిం గదలనీక వెనుబడం గదిమి కోహంబులు పదరనిది యేమి మొత్తెతనంబని కోపించి

కటంబులదరదనంబులఁగీఁటుచు దాఁటి విడక మోచేతులం బొడిచి పోరాడువారును, పోరాడు
వారిం దూఱుచు వారిం బరాఁజాలక దూరంబుననుండి కారణం బడిగి నేరంబు లెంచు తరు
ణంబుగా మూరకుండుండని సారెసారెకుం జీరి పలుకువారును, పలుకువారలకూఁకలు విని
మూఁకఁగడచి వీఁక మీఱనే కరణి నైనం బోకున్న కాదని డీకొని ముందుండువారల చీకా
కుపఱచి తలతలంపని యటునిటుం ద్రోసి వాకిలి దాటి పోవ నుంకించువారును నై, వారు
వారు తాము ముందఱనరుగ గమకించుచు గజిబిజిం బడి సందడించు చందంబుం దిలకించుచుం
గొంతతడవు నిలిచియుండుతఱిం బనరాక యెఱింగి దౌవారికులు మహాప్రయాసంబున
నచటి గుంపు నెడపి యొక్కింత పాయువఁ జేసి దారిఁ గలిగించి సమించిన సంతసంబున నట
నుండి కదలి నలుగుడు లంబడి తప్పించుకొని ద్వారంబు దాటి లోపలఁ జొచ్చి క్రమక్రమంబుగా
ననేకకక్ష్యాంతరంబులు గడచి పోయిపోయి ముందట త్రిజగన్నాథుండును, త్రిగుణప్రధా
నుండును, ప్రముదిత చంద్రబింబవదనుండును, పరమపురుషుండును, భక్తవత్సలుండును,
శాంతస్వరూపుండును, నీలవర్ణుండును, కరుణామయుండును నగు నళిననాభుం డున్న నగరుఁ
బ్రవేశించి, యచటి మనోజ్ఞతరానల్పచిత్రకల్పనంబులకును, నిరుపమానాలంకారసౌభా
గ్యశోభావిశేషంబులకును, నాశ్చర్యంబునొంది వర్ణించుచుం జేరంజని యప్పుడు. 12

సీ. నిత్యయోగాభ్యాస - నిష్ఠాగరిష్ఠులై - యొప్పుమానులఁ బ్రియఁ - బొసఁగమనిచి
యనయంబు నేమర - కాశ్రయించి నుతించు దేవతలనుఁ గృపా - దృష్టిఁ జూచి
యనుపమపుణ్యాశ్రి - యాఫలసంసిద్ధి - నలరుసత్పురుషుల - నాదరించి
గతియనినమ్మిన - స్మృతిని బ్రార్థనఁ జేయు - భక్తసంతతులకా - పదలుమాన్పి

గీ. సకలలోకములకు - శాంతినిఁ జేకూర్చి । నిర్వికారబుద్ధి - నెఱయ మెఱయు
భానుకోటితేజుఁ - బరమాత్ము నీశ్వరు । సర్వసమునిఁ గుశలుఁ - జక్రిఁ గనిరి. 13

మ. కనిసాష్టాంగ నమస్కృతుల్పలు మరుం - గావించి తామోదుప్పకే
లును ఫాలంబునఁ గీలుకొల్పి యజునం - శ్లోకుం జిదానందపా
వనమూర్తిన్ జగదీశ్వరున్ వరదుస - ర్వవ్యాపకున్ భక్తిని
ట్లనిభావించినుతించె సంయమివరుం - డామ్నాయవాక్యంబులన్. 14

చ. జయజయ! చక్రహస్త! సుర - సన్నుతభవ్యపదాంబుజద్వయా!
జయజయ! విశ్వరూపధర -! శాశ్వత! శాంతగుణప్రవర్ధనా!
జయజయ! సజ్జనాశ్రయ! ని - శాటవినాశ! ఖగేంద్రవాహనా!
జయజయ! ఘోరకిల్బిషతు - షారవికర్తన! పుణ్యవర్తనా! 15

మ. జయ! లోకైకశరణ్యా! శార్ఙ్గధర! దు - ష్టధ్వంస! గోపీజన
ప్రియ! సంపూజ్యచరిత్ర! సర్వసమ! యు - ర్వీభృద్ధరా! సిద్ధని

శ్చయ! సర్వజ్ఞ! వికారదూర! కరుణా - సంపూర్ణ! తేజోనిధీ!
భయవిధ్వంస! విపన్నపాల! ఫణిరా - ట్పర్యంక! భద్రాత్మకా! 16

క॥ మందరధర! నందకకర! । సుందరవదనారవింద! - శుభకర! పరమా
నంద! శతానందనుతా! । నందనుతా! నీకువంద - నంబుముకుందా! 17

క. సింధురసంరక్షక! దర । కంధర! కంధరనిభాంగ! - కలుషవిభంగా!
కంధిగభీర! హరీ! గ । ర్వాంధారివినాశకా! జో - హారజనకా! 18

ఉ. వారిజనాభ! భక్తజన - వర్ధన! పాండవపాల! దీనమం
దార! పురాణపూరుష! గ - దాధర! వర్ణితరమ్యవేష! సం
సారమహార్ణవోత్తరణ - సాధన రూప! జగన్మయా! నమ
స్కారమునీకునన్నుఁగృపఁ - గాంచికృతార్థునిఁజేయుమీశ్వరా! 19

సమ్మిళితనాగబంధకల్పిత పద్యద్వయము.

క. నారాయణ! దేవేశా! । శౌరీ! మురముఖ్యరాక్ష - సక్షయ! సకలా
ధార! వరద! యజరా! శ్రీ । గారాంగా! శుభనివేశ! - నాగారాధ్యా! 20

క. ధీరా! పరమ! వివేకద । మారామాకాంత! భాస - మానాస్యా! శా
ర్ఙ్గారంభప్రీణన! య । జ్ఞారాధ్య! జలజధరణ! వి - శారయతత్త్వ! 21

క. అనిమతిఁజేయుఁ బెక్కుభంగుల । వినుతించి భయంబు భక్తి-వినయంబును నె
మ్మనమునఁ గదురంగఁబునః । పునరభివందనము లతఁడు-పుడుఁజేసితగన్. 22

క. ఒకరోరర నిలుచుటయు నా । సకలజ్ఞుండైన హరిప్రస-న్నముఖుండై
నుకృపారయుతవీక్షణమా । లికలలముకొనంగ నర్థి-లికఁగనెనతనిన్. 23

క. కనియుప విష్టుండవు క । మ్మనికనుసంజ్ఞన్ బౌనర్పు - నదితెలిసిఁయటన్
తనకొసఁగిన యర్హాసన । మున మునిగూర్చుండెమదిఁబ్ర - మోదముమీఱన్. 24

క. అసురమునినిఁ గనుంగొని । యాసురహరుఁడపుడు మందహాసము తనరం
గాసత్ప్రసంగగోష్ఠీ । వ్యాసంగము మీఱనిట్టు - లనియెన్ మునితోన్. 25

ఉ. ఓమునివంశ భూషణ! స-ముజ్జ్వలతేజ! వివేకపూర్ణ! నీ
వేమరకెల్లలోకములు - నిచ్చమెయింజని సంచరింతువే
మేమివిశేషముల్గలుగు - నిత్తఱినెచ్చటనుండిరాక నా
తోమొగిఁబల్కుమా వినఁగు-తూహలమయ్యెడునేఁడునామదిన్. 26

క. నీకుం దెలియని విషయము । లోకంబుల నెందునుంగ-లుగ దొకటియున
స్తోకాభిలాషమై ని । ర్వ్యాకులమతి సంచరింతు - వఖిలజగములన్. 27

క. ఇంతకుమును వినియుండని । వింతగమదిఁదోఁచు నూత్న - వృత్తాంతమునా
లింతుంగలిగినఁ దెలుపుము । సంతసమొప్పంగ వలదు-శంక మునీంద్రా! 28

వ. అనియడిగిన మధుసూదనునిమధురభాషణంబులకలరితనయం దాజగదీశ్వరునకుంగలకరుణా
విశేషంబునకు మంతనంబునసంతుష్టివహించి మించినభక్తిఁగరంబులుముకుళించివినయం
బెనయ సద్గుణగణవిశారదుండగు నారదుండిట్లనియె. 29

మ. జగదోద్ధారక! నీవెఱుంగని విశే - షంబుల్వినోదంబులుం
దగ నెందేనియుఁగల్గునే? సకలవృ - త్తంబుల్ విచిత్రంబులో
ప్పఁగఁగల్గించెడివాఁడ వీవ నినుఁదృ - ప్తుంజేయఁగా నేర్తునే?
నిగమాధార! సురేశ్వరేశ్వర! హరీ! - నే నెంత? సామాన్యుఁడన్. 30

క. లోకంబులు పదునాల్గును । నీకుక్షింగలిగియుండ - నీరజనాభా!
నీకుం దెలియనివింతలు । నేకరణిం దెలుపనేర్తు - నివికలవనుచున్. 31

క. సకలమున నిండియుందువు । సకలము నీయందగలుగు - సర్వము నీవే
యకలంక భవ్యమూర్తీ! । యొకవైనను నీవెఱుంగ - కున్నది కలదే? 32

క. తెలియుదువన్నియు నెదియునుఁ । దెలియని యట్లుందువజ్ఞు - తీరున నీకుం
దెలుపఁగఁగల నేర్పరియుం । గలఁడే? ముల్లోకముల నొ-కండింక నజా! 33

ఆ. అఖిలభూత సముద - యాశ్రయంబైనట్టి । విష్టపత్రయంబు - నెలయఁజేయ
నడఁపనీవ నేర్తు - వజహరాదులకైన । నీప్రభావ మెఱుఁగ - నేర్పుకలదె? 34

సీ. అలయశోదకుక్షి - యందులోకములెల్ల - నిమిడియుండుటనోట - నెవఁడుసూపె
స్తంభంబులోఁబుట్టి - దైత్యబాలునిపల్కు - నెఱవేర్చికృపమీఱ - నెవఁడుప్రోచె
సభలోనఁబరులువ - స్త్రములూడ్చుతఱినార్తి-నెదఁదలంచినకాంత - నెవఁడుగాచె
గ్రాహంబునకుజిక్కి - కడుభక్తివేఁడిన - నేగియాగజరాజు - నెవఁడువిడిచె

ఆ. నీవకాదె? వరద! నీమహత్త్వంబెన్న । మమ్మువంటి యల్ప - మతులతరమె?
పరమపురుష! భక్త-పాల! మురాంతక । వందిత ప్రభావ! - వాసుదేవ! 35

ఉ. అజ్ఞుఁడు నీజగన్నుత మ-హత్త్వముగానఁగలేఁడు, శాంతుఁడై
విజ్ఞుఁడుయోగపద్ధతి వి-వేచనసేయు, భవత్ప్రసిద్ధమౌ
ప్రజ్ఞ నెఱుంగగామదిని - భావనఁజేసి కలంగుఁజాలకా
ప్రజ్ఞుఁడు, సత్యముం దెలియఁ - జాలరు తాఁగొకరుం జనార్దనా! 36

చ. ఘనగుణపూర్ణ! నీవఖిల - కారణకర్త వెఱుంగనట్లుగా
ననునొకపెద్దఁజేసి తగ - నావలనం బ్రియమౌ విశేషముల్
వినఁగఁదలంపు సేయుటిది - వేడుకమాత్రమెకాని నీవెఱుం
గని కతన న్వచింపుమని - కాదిపుడివ్విధిఁగోరుటీశ్వరా! 37

చ. ఘనుఁడవునీవు నేనుడువఁగా వినవెంచిన యట్టివేళఁగా
దనుటుచితంబుగాదెఱిఁగి - సంతసమించుట మేలుగానఁ గ

న్గొనివవిశేషమొక్కటి వి-నోదముగావచియించెదం బ్రియం
బున నదియాలకింపుము సు-భూషణ ! పేశలమంజుభాషణా ! 38

గీ. అనిననవిరియెట్టిదోఁ దెల్పు-మనుచు మోద । మమరఁబద్మాక్షుఁడమ్మని-నడుగుటయును
వినయమొప్పఁగ నిట్లని-విన్నవింపఁ। దొడఁగెనతఁడు సంతోషంబు-గడలుకొనఁగ. 39

చ. అవనిగలండు పార్థివకు - లార్ణవ పూర్ణసుధాంశుఁడోయనం
గువలయ నాయకుండొకఁడ - కుంఠిత శౌర్యధనుండు దుష్టశా
త్రవమదకుంభిమస్తకవి - దారణదారుణ ఖడ్గపాణి దు
శ్చ్యవనసమానవైభవ స-మన్వితుఁడెన్న నతండుమాధవా ! 40

చ. అతులితలోకసన్నుత గు-ణాకరుఁడిందు వసంతకంతులం
దతనికి రూపమందు సరి-యౌటకొకండును జాలఁడెన్నఁగా
శ్రితజనకల్పశాఖి బుధ-జీవనుఁడార్తశరణ్యుఁడెంతయుం
జతురుఁడు ధైర్యవంతుఁడు వి-చారుఁడు దారుఁడు శూరుఁడాజులన్. 41

గీ. ఆముష్యాయణుఁ డుత్తముఁ । డామానవ విభునకు విజ-యాఖ్యుండనఁగా
నామము కరుణాపూర్ణుఁడు । సామాన్యుఁడుగాఁ డతండు - శాంతాకారా ! 42

గీ. మృదులమాధుర్యభాషి స-మీక్ష్యకారి । సురధరానురభక్తియు - సూనృతంబు
నతనికిం దోడఁబుట్టువు - లనినయెడల । నతిశయోక్తిగా నేరదో - యబ్జనాభ ! 43

చ. అడిగిననెద్దియైనను బ్రి-యంబున లేదనికిచ్చుఁగాని తా
జడియఁడు కోపముంగొనఁడు - సంకటమొందఁడు సత్యమార్గమున్
విడువఁడు దైన్యమొందఁడెద - వేసటఁబూనఁడు వానిబుద్ధియున్
నడవడియున్ వచించుటకు - నాదగునేరుపు చాలదచ్యుతా ! 44

ఉ. ఇంద్రునకున్ స్వకీకసము - నిచ్చినయట్టిదధీచినాహరి
శ్చంద్రునిఁ గర్ణునింజయయు ని-శాటపతిన్ శిబిముఖ్యులైన యా
రుంద్రవిసర్జన ప్రియుల - రూఢిగమించఁగఁ జాలు దాతభో
గీంద్రశయానయానృపున - కెవ్వనినేసరిఁబోల్చి చెప్పుదున్ ? 45

సీ. తనివినొందఁగనిజ - దానధారావృష్టి - నర్థిసందోహస-స్యములఁదడపి
ప్రాకటకరుణావ - లోకనామృతమున - నార్తులసంకట - వ్యాధులడఁచి
యసమానబాహుబ - లాటోపగరిమచే - రిపులగర్వధనంబు - లపహరించి
సత్యవ్రతానూన - సంకల్పమహిమాప్తి - ననృతవాదులకుని - గ్గడరఁజేసి
గీ. నిఖిలదిక్కులఁదనకీర్తి - నిండివెలయ । సంతతాక్షీణ సౌఖ్యభా-జననిరంకు
శాధికారాభివృద్ధి రా - జ్యంబునేలు । నతఁడు వైకుంఠధామ! లో-కాభిరామ! 46

గీ. అతనిధర్మపత్నికి యశో-వతియనంగ । దనరు నాహ్వాయమాయింతి - కెనయనుటకుఁ
దగినమానిని లేదు భూ-తలమునందు । నిక్కమీమాటనమ్ముము - నీలవర్ణ! 47

గీ. అఖిలశుభలక్షణములు న-య్యతివయందు । మించికాన్పించు మూర్తిభ-వించినటుల
నామెలావణ్య మెన్న నా-యట్టివాని । కలవిగాదింక వేయేల - కలుషదూర! 48

క. సతియు నరుంధతియును జా । హ్నవియు సరస్వతియు నిర్జ - రప్రభుసతియున్
జతగారనఁగను యశో । వతికిం బతిభక్తినో వి-భావసుతేజా! 49

క. అమరదు వారలదాంప । త్యము సర్వవిషయంబులన్ ము-దంబెనయఁగను
త్తమలీలవారు మెలఁగెడి । క్రమమంతయుఁ జూచితీఱఁ - గావలయుహరీ! 50

క. సతియుం బతిగావారల । జతగూర్చిన యట్టిపద్మ - సంభవు నేర్పుం
కితరులకుఁ గలదె? యహహా! । నుతియింపందగును వారి-నోరారంగన్. 51

క. శ్రీపురమనియెడి యాధర । ణీపతి పట్టణమునుండి - నేనిపుడు భవ
చ్ఛ్రీపాదాబ్జద్వయసే । వాపేక్షజనించివచ్చి - తల్లననిటకున్. 52

చ. విలసితభంగి నేఁడు పృథి - వీసురయాచకకోటికోలిను
జ్వలమణిభూషణాంబర స - వత్సగవీద్విపసైంధవాదులిం
పొలయ నొసంగెనొక్కొకని - కొక్కొకవేయిటినిట్లు నిత్యముం
దలఁకకతండుసేయు వివి-ధంబులుదానము లిందిరాప్రియా! 53

గీ. అతనిపరమార్థచింతయు - నతనియీవి । యతనిదృఢనిశ్చయంబును - నతని నియతి
యరసి ముదమందుచుండుదు-నప్పుడపుడు । నిపుడునుంగాంచివచ్చితి-నిరుపమాంగ. 54

గీ. రాత్రియనరాదు పగలన - రాదుకనిన । గడియసేపైనఁగానియు - నెడముఁదెఱపి
యొదవదతనిహజారంబు-నొద్దమూఁగి । యుండు యాచకజనకోటి-యోముకుంద! 55

గీ. నిరతమునువాని మొగసాల - నిల్పియున్న । భూరిదానధ్వజాగ్రమం - టారవంబు
లతఁడొనర్చుదానముల సం-ఖ్యనుసర్వ । పరునకెఱిఁగించుచాడ్పున-మెఱయుచుండు. 56

క. ఇదినేనెఱింగిచూచిన । యది మున్నే తెలుపవలయు - ననుకోరిక నా
మదిఁగలిగియు నీవెఱుఁగని । యదికలదా! యని తలంచి - యననైతిహరీ! 57

ఉ. ఇంతకుమించు చిత్రమిఁక-నెందును గల్గదుజూచిచూచినే
నెంతయు సంతసింపుదు మ-హీస్థలినంతటివానిఁగాంచి నే
నింతకుమున్నెఱుంగఁ గడు-నెక్కుడుమాకిసె, యంతెకానియో
దంతివరేణ్యపాల! శుభ-దాయక! వింతగ నీకుఁదోఁచునే? 58

క. అడిగినఁ దెలిసిన విషయము । నుడువంగావలయుఁగాన - నుడివితి నేఁ జొ
ప్పడినను జొప్పడకున్నను । గడమకు వింటేవిదళయంద-గఁగ నదిచాలున్. 59

చ. అనిమిషసంయమిప్రవరుఁ - డద్భుతమౌ విజయాశ్వధారుణీ
శునిచరితంబువిన్చి హరి - సూక్తముభక్తిఁ బఠించి మ్రొక్కినన్
గనికనకాంబరుండతని - గారవమొప్పఁగ నాదరించి నె
మ్మనమున సమ్మదంబడర - మంజులమృదూక్తుల నిట్లనెన్ దగన్. 60

చ. విను మొకమాటఁ జెప్పెదవి - వేకము మీఱఁగ నెవ్వఁడుర్విప
జ్జనహితమైన కృత్యములు - సల్పుచు ధర్మము నాచరించు న
య్యనఘుఁడు నాదయంబడయ నర్హుఁడుసుమ్మనయంబునట్టివా
నినిఁ దగుభంగిఁ గాతును మునీ! యిది నామత మెల్లభంగులన్. 61

మ. జలజాతోదరపుత్ర! నేఁడు విజయాశ్వక్ష్మావరాఖ్యక్షపెం
పలఘుప్రజ్ఞయు ధర్మబుద్ధియును సత్యప్రీతియున్ శీలమున్
దెలియంగా వచియించి నాఁడవు కడుం దృప్తుండ నైతిన్ మదిం
గలరే! క్రొత్తవిశేషముల్ దెలియఁ బల్కన్నేర్పునీ బోంట్లిఁకన్. 62

క. వినఁదగిన మంచివిషయము । వినిపించితివయ్య! నీప్రవీణతమతి యే
మునికింగలుగదు తెలియని । వినుతంబగు చరిత మొకటి - వింటినిదనివిన్. 63

సీ. కలఁగక వేదసా - దులుసంతసింపఁగాఁ - జెలఁగి సత్కార్యము - ల్జేయువారు
సురలయందనుగరా - సురలయందనుభక్తి - నలిగి సత్పథమున - మెలఁగువారు
పరమార్థబుద్ధిని బాయకతగురీతి - శిష్టులవేడ్కఁ బూ - జించువారు
విత్తశాఠ్యము వీడి - నెగడొందకతిథులఁ - దృప్తినొందఁగ నాదరించువారు

ఆ. ప్రియులు నాకు వారి - విడువక రక్షింతుఁ । గుజనతతి నలంతుఁ - గ్రూరఘణితిఁ
బలుకులేల సాదు - భక్తసంతతికిల । నందరాని సుఖము - లెందులేవు. 64

శా. సుజ్ఞానంబు సమించి తత్త్వమును సం - శోధించు వేదాంతశా
స్త్రజ్ఞుల్గాని, తపఃప్రభావమున మోక్షంబొందఁగా సర్వలా
ప్రాజ్ఞుల్గాని, కసంగఁజాలరనసున్ - భక్తుల్ మదీయాకృతిన్
బ్రజ్ఞాచాతురిచే నెఱింగితనివిన్ - వర్ణింతుర శ్రాంతమున్. 65

క. సుజనుల రక్షించుటకును । గుజనుల శిక్షించుటకును - గోరుదునగుటన్
వృజినంబు లుడిపి నేనా । విజయాశ్వునిఁ బ్రోతు నెల్ల - విధముల ననఘా! 66

ఆ. వానిచిత్తశుద్ధి - వానియౌదార్యంబు । వానిధర్మవాంఛ - వానిసత్య
భాషణవ్రతంబుఁ - బరిశీలనముఁ జేయ । దలఁపుగలిగె నాకుఁ - దాపసేంద్ర! 67

ఉ. నేనుధరాసురాకృతిని - నేఁడటకుం జని మాయమాటలన్
వీనులకింపుగాఁ బలికి - పెద్దనదానము వేఁడి నేర్పుమై

వానిసలంతునీవిపుడు - వల్కసభంగిని సత్యధర్మముల్
మానకయుండెనేనియును - మానశుభంబులొసంగుదుఁగృపన్. 68

క. నీవునురమ్మచ్చోటికి । నావెంటంబోయిచూచి - నంగానిమదీ
యావేగముదీఱదును । మ్మేమ్మవిగ్రహమునన్నైనఁగలఁత - మిరువురమతనిన్. 69

వ. అనిపలికినవనజనాభునిపలుకులువినినారదుండుతనమనంబునయ్యిందిరాపతికిసుజనులయె
డంగలయనురాగంబునుఁ, దనపైమించువాత్సల్యంబునుఁదలఁచి, సంతసించి కరంబులు
ముకుళించినమస్కరించి, స్వామీ ! మహాప్రసాదంబు దేవరచిత్తాను సారంబుగాఁబ్రవర్తిం
చుటకు సంసిద్ధుడనైయున్నవాఁడనని విన్నవించియప్పుడు. 70

ఉ. ఇట్టిపనుల్గదా! సతత - మిచ్ఛఁదలంపుదు రాజశీలముల్
గట్టితనంబువెంటఁజని - కాంచెదనేనును, మానవుండుదాఁ
బట్టినకార్యముల్ విడఁడు - పాఱనియాకృతిఁ దాల్చునంత నేఁ
జట్టనశిష్యురూపముఁ బొ-సంగవహించెద, నంచునెంచఁగన్. 71

సీ. ఒనరమోమునఁదీర్చి - యుండినగీరునా-మంబు మేలగు గంగ - మట్టిగాఁగఁ
గటిసీమఁజెలువారఁ - గట్టినయట్టికౌ - శేయవస్త్రమునార - చీరగాఁగ
రాజిల్లురత్నహా - రంబులన్నియుఁదుల - సీదారువూసల - చేర్లుగాఁగ
నమరఁగానెమ్మేన - నలఁదినగందంబు - పొలుపుమించువిభూతి-పూఁతగాఁగ

గీ. హస్తములఁబట్టియుండెడి-యబ్జమరియు । నంబుకలితకుండియును దం - డంబుగాఁగ
సౌరుమించినముంగురు - లొటలుగాఁగఁ । దపసివేషంబుఁదాల్చెనం-బోధరుండు. 72

క. ఆపుణ్యమూర్తివందిత । తాపసరూపంబుఁజూచి - తనలోనముదం
బాపాదిల్లఁగనెదితఁగ । దీపరమేశ్వరుఁనకొప్పు - నేయాకృతియున్. 73

ఉ. తాపసభావవీథులను - దాఁప్రియమొప్ప మెలంగువానికీ
తాపసవేషమెంతపని - దానవవీరులఁగూల్పనెన్నియో
రూపములంధరింపఁడె ? ని - రూఢముగాఁద్రుటిలోనసీప్రతి
జ్ఞాపరుఁడంచుమెచ్చి సుర - సంయమిశిష్యునిపోల్కినయ్యెఁదాన్. 74

క. వారిరువురునత్తఱిఁగా । ర్యారంభమెలర్పనిలిచి - రజ్ఞాత్ముఁడునా
పేరిశవిశ్వంభరుఁడనె । నారదుఁడునునుగ్రశర్మ - నాపేరనియెన్. 75

గీ. అటులమునియును శిష్యుండు - నైమరాంత ! కాబ్జభవనందనులువేగ-నచటుగదలి
క్షితికిఁజనుదెంచిరమ్యావా - శ్రీపురంబుఁ । జొచ్చిరాజమార్గంబున - వచ్చుచుండ. 76

క. వాదలతేజముఁగనుఁగొని । పౌరజనుల్మిగులవెఱఁగు - పడియటునిటువే
దూరముగఁదొలఁగినిలుచుచు । వీరెవరోపెద్దలనుచు - వీక్షింపంగన్. 77

వ. అప్పుడప్పుద్మావల్లభపద్మసంభవ సంభవులుతత్పురాలంకారంబుఁగాంచి మెచ్చుచు మెల్ల
మెల్లగానడిచి రాజద్వారంబుఁజేరంజనుదెంచి యచ్చట. 78

శా. మాతంగంబులు గోవులశ్వతతులు - న్మాణిక్యమంజూషలు
న్నాతిశ్రీ మించువిభూషణంబులు మణుల్ - వస్త్రంబులున్ విత్తమున్
బ్రీతిన్ భూపుఁడొసంగఁగైకొని మహా - వేడ్కన్ ధరాదేవసం
ఘాతంబుల్సనుదెంచుచున్నఁగనిజో - కన్ మెచ్చివర్ణింపుచున్. 79

సీ. భారమైమోయంగ - నేరకయొకకొంత - పడసిన విత్తంబుఁ - బాఱవైచి
వలదన్ననిచ్చె నీ - వారునంబులనునా - కిన్నియేల? నటంచుఁ - గొన్నివిడిచి
యొసఁగినమణులలో - నుకవగుకొన్నిటి - నేతికైకొనిశేష - మెగయఁజల్లి
తమకెదురైన పే - దలకునర్థులకుఁ దె - చ్చినధనంబున సగం - బునునొసంగి

ఆ. వచ్చువిప్రవరుల - వారలుఘనముపైఁ । గలయలక్ష్యబుద్ధి - కతనఁజేయు
కార్యములనుగాంచి - కడునబ్బురముఁజెంది । రిదెవిచిత్రమెందు - నెఱుఁగమనుచు. 80

క. ఈసరణిఁగనుచుఁగైతవ । భూసురయుగళంబుజనులు - పొగడఁగనిపొగడం
గాసుందరమగురాజస । భాసదనద్వారమునకు - వచ్చినిలిచినన్. 81

క. అటఁగాచియుండు భూపతి । భటసమరీక్షించియపుడు - వారలదగువి
స్ఫుటతేజోత్కటమహిమకు । విటతాటముఁజెందిసభకు - వేజనిభక్తిన్. 82

చ. అటఁగొలువున్నభూవరుకు - లాగ్రణికిట్లనిరో నరేంద్ర! నేఁ
డిటకొకమానిశిష్యయుతుఁ - డెచ్చటనుండియొవచ్చెవచ్చి వాఁ
కిటనదెయున్నవాఁడతని - కిన్ సరివారినిఁజూడ మెందుఁదె
ల్పుటకరుదెంచినారమరి - భూవరగర్వహరా! మహాప్రభో! 83

గీ. అనిహజారపు కాపరు - లైనయట్టి । భటులుదెల్పినవిని యాన్ఱ - పాలమౌళి
దిగ్గనమృగేంద్ర పీఠంబు - డిగ్గిసభ్యు । లిరుగడలఁగొల్చిరా నెదు - రేగివేగ. 84

క. ద్వారమునభటులు సెప్పిన । తీరుననసమానవిమల - తేజోన్నతిఁజె
ల్వారంగనిలిచియుండెడి । వారలఁబొడఁగాంచిభక్తి - పర్థిల్లంగన్. 85

వ. సాష్టాంగదండప్రణామంబులాచరించితోడితెచ్చియర్హాసనాశీనులగావించియర్ఘ్యపాద్యా
దివిధులంబూజించిసవినయంబుగాఁ బ్రార్థించి మేలడిగివారలయనుమంగొనిసమీపంబున
నొకపీఠంబుపైనుపవిష్టుండైయున్న విజయాశ్వమహీవల్లభతల్లజునింజూచిచేయిసాచిము
నీశ్వరుండప్పుడు. 86

క. స్వస్తినిరస్తవిచారస । మస్తగుణాధార! నిరుప - మాన! ధరాభృ
న్మస్తకమకుటస్థగితము । శాస్త్రోక్తవిరాజితాంఘ్రి । నిష్ఠితపీఠా! 87

క. అనిదీవించియతండో । యనఘా! కుశలం బెనీకు - నాశ్రితులకుస
జ్జనులకుబంధువులకు నెం । దును మీకుంగొఱంతగల్గదుగదా! యనుఁడుం౯. 88

క. మీకరుణవలన నెపుడును । మాకేకొఱతలునులేవు - మానీంద్రా! ని
ర్వ్యాకులహృదయులమై య । స్తోకప్రమదమున నుండు - దుము సిరిమీఱ౯. 89

చ. ఘనులగుమిమ్ముఁబోంట్లుతగు - కారణమెద్దియులేక రారు వ
చ్చినసది మాదృశుల్గొసరి - చేసినపూర్వఫలానుభోగమే
యనఁదగునొండుగాదు భవ - దంఘ్రులు సోఁకిమదాలయంబు మే
ల్వినుతిఁగనెం బొసంగెనఘ - వృద్ధి తొలంగె నఘంబులన్నియు౯. 90

క. పనిలేకురకపక్షిశ్రమ । మునకోరిచి యింతదూరి - మున్నాథామీఁదల్
సను దేరరుకద! మీవ । చ్చినకార్యంబెద్ది యొక్కొ - చెపుడా! నాతో౯. 91

ఉ. ఓవసుధామరాన్వయమ - హోదధిచంద్ర! మునీంద్ర! నేనుమీ
భావమునందు జేకుఱిన - వాంఛనుదీర్చెదమిమ్ముఁబోంట్ల కే
మేవిధనైన సత్కృతుల - నేర్పడఁజేయుట యొప్పుమాకిల౯
దైవసముల్భవాదృశులు - తావకదాసుల మాదుమించఁగు౯. 92

క. మహనీయులైన మీకు౯ । విహితములగు పనులొనర్చి - వెలయంగా మే
ము హాపరసౌఖ్యానందము । వహియించుట యొప్పునదెకు - ధంబగుమాకు౯. 93

క. ఇదితగునిదితగదనిమీ । మదిలోశంకింపవలదు - మానీశ్వర! స
మ్మదమునఁ దెలుపుఁడ! కోరికి । నదియెట్టిదియైన దీర్తు - ననిపల్కుటయు౯. 94

ఉ. సంతసమంది యిట్లనియెఁ - సంయమినాథుఁడు రాజచంద్ర! నీ
శాంతియుధైర్యముంద్రియము - శక్తియునన్యులకెక్కనెందు లే
దెంతయుదృప్తిగల్గెనవి - యించెదనాదగు కోర్కెనైనయొ
క్కింతతలంకుసుంగొదుకు - నిత్తఁటినామదిఁదోఁచెనెట్లన౯. 95

గీ. వినుముకష్టంబుయాచనా - వృత్తి యడిగి । నపుడు లేదన్నయాదుఃఖ-మర్థి యొఱుఁగు
నన్యుఁడెఱుఁగునె? చావుమే - లంతకంటెఁ । గానదేహీతివచనంబు-కష్టతరము. 96

ఉ. ఈ త్తలపాటుశంక వెఱ - యుక్తవగ దైన్య మధైర్యమూర్పు డ
గ్గుత్తికదుర్బలంబు వినుఁ - గుఁదడవెల్లదనంబులజ్జయుం
దత్తఱముంజనించు విక్ర - తంబగునాస్యము నీచయాచనా
వృత్తికిఁబూని యన్యులను - వేఁడఁగఁబోయిన వేళనర్థికి౯. 97

క. కావున వేఁడుట కష్టము । నావాంఛకు బలికినంత - నలుగురువిననేఁ
గావింప నేరనీపని । నావలనంగాదటన్న - నగుబాటధిపా! 98

ఆ. ఆసఁజెందివచ్చి - యడిగిలేడను పించు । కొనుటవలననేమి - గొప్పగలుగు
నట్టియాజ్ఞమిగుల - హాస్యాస్పదంబగు । నడుగకుంటయుక్త - మంతకంటె. 99

క. ఈసందేహమునామది । లోసంధిల్లినకతనదె - లుప వెఱచెదఁ జూ
మ్మాసందిర్చెదననితగు । బాసయొసర్చినవచింతుఁ - బార్థివముఖ్యా! 100

ఆ. మొదటసనినమాటఁ - బిదపఁదప్పితివేనిఁ । గిల్బిషంబుగలుగుఁ - గీర్తితొలఁగు
నొరులఘంగిసైఁచి - యుండువాఁడనుగాను । నేనునినుశపింతు - నిశ్చయంబు. 101

క. నామదిఁగోరికిఁదీర్చెడు । సామర్థ్యముగలిగియున్న - సమకూర్పుము లే
దామానుమునిక్షంశం । బేమాత్రము లేదు తెలుపు - మేమనియెదవో. 102

క. సంశయముబొపెమినపుడా । యంశముఁదాఁదొలుతఁదెలియ - నడుగుట మేలో
భ్రంశవిహారా! రాజస । ఘాశా! నేనిటులనంటి - నసికినియకుమా! 103

గీ. అనినదరహాసమొనరించి - యవనివిభుఁడు । హానికిట్లను, నయ్యా! యే - మైననయ్యెఁ
గానిమదిననుమానంబుఁ - బూనవలదు । తెలుపుఁడా! కోర్కి వెఱపింప - వలదునన్ను

క. ఖలునివలెపలికి బొంకుటఁ । గలనైనదెఱుంగనేను - గైకొనుఁడాకా
వలసినరాజ్యమునైననుఁ । దలనైననొసంగుదుకొము - దంబునఁదలఁకకె. 105

సీ. అపరదిక్తటమున - నర్కుండువొడిచిన - దిగ్గజంబులుగ్రుంగ - తిలఁగఁబడిన
భూమియునంబరం - బునునటునిటునైనఁ - గులశిలోచ్చయములు - గ్రుంగిచన్నఁ
దడిలేకయబ్ధిసం - ద్రంబులువట్టినఁ - వలవాంఛిఫణిరాజు - దద్దరిలిన
తారకానివహంబు - ధాత్రిపైడుల్లిన - బహుభయంకరముగా - ప్రళయమైన

ఆ. నెట్టిసంకటంబు - లెన్నిపొసంగినఁ । బారికాంక్షిపర్య! - పలికిబొంకఁ
జాలనేనునాదు - సత్యవ్రతంబును । విడువనునుఖులైన - విడుతుఁగాని. 106

క. మీరెద్దిగోరిననుజే । కూరుతునని యఁటిమున్నె - కొంకేలా? నో
రారఁగఁబలికితిఁదిరుగ । న్నేరదునాజిహ్వయింక - నిర్మలభావా! 107

గీ. స్థిరము నామాటమీకోర్కిఁ - దీర్తునెట్టి । దైనఁగానిమమీపాద-మానసనిజము
తెలుపుఁడా!యన్నమదమొందె-తొలఁగెశంక!యధిప!ఏనుమింకననుచుని-ట్లనిమొహాని.

శా. దూరీభూతమనోవికారులును ని - ర్దోషుల్మనుల్వారుసం
సారక్లేశమునొందనొల్లరదిమో - క్షప్రాప్తికింపవ్వగుణ్
దారల్పుత్త్రులుసంపదల్గననని - త్యంబుల్గడాయంచుదా
మారూఢిందలపోసివానిఁదమలో - నాసింపరెకాలముణ్. 109

మునులమతమట్టిదైనను । వినుతింపఁగనొప్పుతపసి - వృత్తినివిడకుం
డినవాఁడవైననుజనిం । చెనుమదిసంసారవాంఛ - నృపవరనాకుణ్. 110

సీ. వెలఁదికంఠధ్వని - వినవచ్చెనా కర్ణ - ములు రెంటఁ జేతుల - మూసికొనుచుఁ
గాంతల నెందైనఁ - గంటినా కోపంబు - మించి దిగ్గనఁ దల - వాంచుకొనుచు
ముదితతనుస్పర్శ - మొదవెనా మైదద్ది - రిల్లి మంత్రాంబువు - ల్జల్లుకొనుచుఁ
బొలఁతిగూపము దలఁ - పునఁ దోఁచెనా దోస - మెపలఁ గామవిహారి - నెన్నుకొనుచు
ఆ. పడఁతులన్న సేవ - పడుచుండు నేముందు । పసపు గొనినఁ జూచుఁ - బ్రస్తుతింతు
నఖిలమునులు నన్ను - నట్టి శీలము వీడి । కామసుఖము నొందఁ - గలిగె బుద్ధి. 111

చ. కటకటా! నాకిదేమి భ్రమ - గల్గెనొ కాని యచింపఁజాలని
స్ఫుటికెఱుఁగంగవచ్చెనిది - బాగని మోసని నా వివేకమె
చ్చటలయమయ్యెనో కొఱలు - సంసృతివాంఛ జనించె విడెఁ జెతో
ల్లిటువగ మోక్షకాంక్ష మది - లేమ గృహస్థుఁడ నౌట కెంచితిన్. 112

ఉ. మేనుఁ గృశింపఁగా సిరులు - మెచ్చక భోగములుజ్జగించి పె
న్గానలలోన భీకరమ్ము - గఁబులు గొని యుండి వేఁడికిన్
వానకు నోర్చి మానవుల - వాసన యైనను లేని పోటునన్
మానముఁ బూని పండ్లు తిని - మక్కుటయుక్తమె? మోక్షమబ్బునే? 113

ఉ. ఎచ్చటనో కొఱమోక్షమిఁక - నెన్నటికో సమకూడునంచు లో
నచ్చిగ మీఱఁగా దపము - సల్పఁగఁ బూని గృహస్థసత్క్రమం
దొచ్చము లేని సౌఖ్యముల - నొందక పోని నటంచు వీడఁగా
వచ్చునె? చేతిపండుఁ బడ - వైచి కుజంబునఁ బ్రాకఁ బోవునన్. 114

చ. వినుము నృపాలశేఖర! వి - వేకవిహీనుఁడనై తపంబొన
ర్చిన సుఖమబ్బునంచు నిర - సించితి సంసృతి నిన్నినాళ్లు నా
కనరుసుటిల్లఁగా నితప - మందొక మేలును గల్గదయ్యె జ
వ్వనము వృథాచనెం దుదకు - వార్ధకమిప్విధి నాకుఁ జేకుఱెన్. 115

క. ఈతీరుం దలపోసియు । చీ! తగదీ తపము గిపముఁ - జెడినఁ జెడుదుం
బోతివిరి గృహస్థుఁడనై । ఖ్యాతిగ మనుటొప్పు నిటుల - నలయఁగనేలా? 116

క. అనితలఁచి వినుగుఁ గొనినే । వనవాసము ఘోరతపము - వయ్యంబని యొ
య్యనవిడిచి గృహస్థాశ్రమ । మున నుండఁగ వచ్చితిం బ్ర - మోదము మీఱన్. 117

గీ. వయసు వృధఁ జేసి సతులపై - వాంఛ మాని । కూడు నీళ్లకు వాచి పె - న్గహాలనుండి
తనువు కృశియింపఁగా ఘోర - తపమొనర్చు । వాఁడు సంసారిఁ బోలఁగా - లేఁడు సుమ్ము!

ఉ. చేరువ యాకొలంకు విడి - చెచ్చెర దవ్వననుండు వాహినీ
వారినిఁ గ్రోలఁగాఁ జనెడి - వానివిధంబునఁ దృష్టిఁ గూర్చు సం

పారసుఖంబు మెచ్చకయ - సాస్యము ముక్తిఫలానురక్తిచే 119
వారనిసంకటంబులను - వాడుచు మేనుసలంచుటొప్పునే?

ఉ. బాగిది మేలుగల్గునని - భస్మవిలిప్తశరీరుఁడై నరుం
డేగిరిగహ్వరంబులనొ - యేగహనాంతర సీమనో మహా
యోగముఁబూని బక్కఁబడి - యుగ్రపిశాచము వోలెనెన్ని నా
ళ్లీగతిఁగూరుచుండినను - నేమియు లేదు ఫలంబు వానికిన్. 120

చ. మతినిడియాలకింపుము సు - మంజుల మోయసమంజసంబొని
శ్చితమునునీకుఁజెప్పెదఁ బ్ర - సిద్ధిగనొప్పు గృహస్థధర్మమే
హితవెంచరించుచునిష్ఠసుఖ - హేతువునోయదియంచునేదలం
చితినిఁకవేయునేమిటికి - సీ! మునివృత్తియనర్థమెన్నఁగన్. 121

వ. కావున నెందేనియునొకసుందరాంగిఁబడసి కామసుఖంబులం బరితృప్తిఁ బొందఁదలంచి తదర్థంబుగా నేతెంచితి. 122

గీ. అనుచుబల్కిన సర్వాప - హాపభుండు | వింతపడివాని మాటలా - క్కింపసేపు
తనమనంబునఁ జింతించి - సన్మశాస్త్రి | హితనుతోక్తులనతనితో - నిట్టులనియె. 123

క. ఇదియేమిమాటమునివర! | యదవదయగు కోర్కిఁగలుగు - టరయఁగమీకుం
గాదువగదా! ధర్మజ్ఞులు | గదెయింతురెమదిని బాప - కార్యచయమునన్. 124

క. బాగనుచు సర్వసంగ | త్యాగులునాగాము వెఱఁగి - నట్టియనఘులున్
రాగరహితులునునగు మీ | రీగతినిదురాశమదివ - హింతురె? చెప్పుఁడా! 125

క. నామతమెట్టిదోయని మీ | రీమాడ్కిఁబలికితెలియ - నెంచితిరేమో
యోమునివర! కాదనని | ప్లేమానియపేక్షనొందు - నిహసుఖమునకున్. 126

గీ. అనినవది యెట్టిదైనను - నయ్యెఁగాని | వినుము నా నిశ్చయంబిది - యనియెఁదపసి
యతనిదృఢవాంఛవినివిజ - యాశ్వనృపతి | మఱియునబ్బురపడియిట్లు - మరలననియె.

క. ప్రాపించుసంకటంబుల | నోపికమైఁగడచిచింత - లొందకధృతిఁగాం
తాపరుఁడుగాక వర్తిలు | తాపసముఖ్యుండు మిగుల - ధన్యుండుగదా! 128

క. అనిశంబునీషణత్రయ | మునకుండగులై వికారములం జెందితలం
పునఁ గామక్రోధాదుల | నెనయింతురెమిమ్ముఁ బోంట్ల - హీనగుణాఢ్యా! 129

క. స్మయరహితులనఘమతులిం | ద్రియనిగ్రహశక్తిమించు - దృఢచిత్తులున
క్షయసమ్మదయుతులు జగ | త్ప్రియమునను మునులఁబోలు - ధన్యులుగలరే? 130

క. సకలక్లేశాంకురవ్ర | ద్ధికిఁగారణమగుట నెంచి - తెఱకువఁగలవా
రొకనాఁడును మనముల్నై | హికవాంఛం జెందరేల - యీభ్రమగలిగెన్. 131

ఆ. తెలియఁగలనెమీకుఁ - దెలియనిధర్మంబు । లెందుఁగలవు ? పలుక - నెంతవాఁడఁ ?
బుణ్యచరిత ! గ్రుడ్డు - పోయికూననువెక్కి । రించినటులనగుఁద - లంచిచూడ. 132

చ. అనినఁజియింపభూవరుని - యర్థపుమాటల కిచ్చమెచ్చివా
మునఁజెలునవ్వుదోఁపఁదన - పూనికఁదీర్చుకొనంగనెంచియి
ట్లనియెనుమౌని నీనుడువు - లన్నియు సత్యములైనబుద్ధినా
కెనయదుకష్టపాటఁదప - మింకనొనర్పఁగఁ జాలమానితిన్. 133

గీ. ఇప్పిరో! సర్వభోగంబు - లీటువోవ । నెల్లకాలంబుఁగష్టించు - టేమిబ్రదుకు ?
తపముచేఁ బడసెడుమేలు - దైవమెఱుఁగుఁ । గానియామాటవలదింక - మానవేంద్ర ! 184

చ. ఇడుమలు సెందికుందిఫల - మిందునఁగల్గదటంచు నెంచినే
విడిచినకార్యమున్మరల - వెట్టిపథంబునఁ జేయనెంచుటె
క్కడినుడి; నిష్ఠయుంచపము - గానలలోన నె పోయె, నీతులం
దడవఁగనిందువచ్చితినె ? - ధర్మవిచారమదేల నాకిటన్ ? 185

ఉ. కోరిననెట్టిదైన నొడఁ - గూర్తువుయాచక కోటికింబ్రియం
బాడఁగసత్యశీలుఁడవ - టంచుజనుల్ నినుఁజాలమెచ్చువి
స్ఫారముదాత్మలై వినుతి - సల్పఁగనేవిని వేడ్కనీప్సితం
బేరహిమైననొందఁగల - నింకనటంచుఁదలంచి వచ్చితిన్. 136

ఉ. వ్యర్థపుమాటలేల? మను - జాధిప! దాతవుగాననీవునా
ప్రార్థనమాలకించిమది - బాగనియోగనిశంకఁబూనకి
ష్టార్థమొసంగు మెంతయుఁ బ్రి - యంబదినామదికింబరోపకా
రార్థమిదంశరీరమను - నార్యజనోక్తిఁదలంపు సేయుమా. 137

క. అనవుఁడువినికైతవ వి । ప్రునకిట్లను నృపతిదేవ ! - పూజ్యులుమీరె
ట్లు నమీకుం దెలియని దెం । దును నేధర్మమును లేదు - దురితంబనుచున్. 138

క. మునివరులుపలుకుచుండఁగ । వినియుండినకతనఁదపము - విడువందగదం
టినిగానియన్యభావం । బునఁజెప్పినవాఁడఁగాను - పుణ్యచరిత్రా ! 139

క. మాకేలయీప్రసంగము । మీకోరికఁదెలుపుఁడీక స - మీచీనగుణా
ఢ్యా ! కష్టసాధ్యమైనను । వ్యాకులమొందక యొసంగి - యనిచెదమిమ్మున్. 140

క. తడవోనరింపకుఁడెద్దియొ । యడుగుఁడ ! యనవచటి సభ్యు - లాలోచనలే
కడుగుమనియెనృపుఁడతఁడే । మడుగునోయనితలఁకుచుండ - నమ్మునివేడ్కన్. 141

ఉ. ఇచ్చెదనంటివేదయిన - నింకమదీప్సితమబ్బినట్లను
మెచ్చెమహాత్మ నేసుఖము - నొందఁగఁగంటి నొసంగుదేనినీ

నెచ్చటనైన సద్గుణము - లెల్లనుగల్గినసుందరాంగినిం
పెచ్చుగఁ దెచ్చియిమ్ము ప్రియ - మేర్పడనంతియచాలు భూవరా! 142

ఆ. సకలలక్షణములు - సమకూరియుండెడు । తరుణిమైనఁ గొంచు - నొరులనొల్లఁ
దొడరితగినదాని - తోడసంసారంబు । సేయుటొప్పుగడియ - సేపదైన. 143

క. ఇదిదప్ప వేఱుకోరిక । మదిఁగలుగదునాకురాజ - మార్తాండా! పెం
పొదవఁగనిమ్మని యడిగిన । నదివిని యిట్లనియెభూపుఁ - డాశ్చర్యమునన్. 144

క. ఓయయ్య! తగునె? మీరిపు । డీయల్పంబైనదాని - నేలావేడన్
నాయట్టివాఁడుమీకుం । జేయంగాఁదగినమేలు - నేఁతయె? యిదియున్. 145

చ. ఘనకనకాంబరాభరణ - దంతితురంగమ గోవితానముల్
ఘనముగ వేఁడకిట్లలతిఁ - గాంతను వేఁడిన నాదుగౌరవం
బునకుఁ గొఱంతగాదె? తగు - పోల్కిని యోజన సేయరైతిరే
మనగలసర్వముం దెలిసి - నట్టిభవాదృశు లిట్లుకోరినన్. 146

ఆ. పైఁడికొండకేగి - పలుకురాలేరఁగాఁ । దొడఁగినట్లుమీరు - తుచ్ఛమైన
కోర్కెఁగోరఁదగునె? - గొప్పగానడుగుఁడే । నిచ్చువాఁడనుండ - నేమికొఱత? 147

క. అనినన్ నగి మునియిట్లను । విను మొకధర్మంబునీకు - వివరించెదయా
చననేయువేళనత్యా । శనుబూనుట యాచకునకుఁ - జనదండ్రుబుధుల్. 148

చ. అడిగినదాని నిమ్ముదయ - నంతియచాలును మానసంబునం
బొడమెడియాశ కేపతుది - భూవర! సర్వమునిచ్చినట్లు నే
నెపదఁదలంచుకొందునిది - హీనముగాదు వివేకిలీవుదం
దడివచియింప నేటికిన్ను - ధాతపవిట్లొనరింప నేటికిన్. 149

వ. అనిపలికిన యాని మాటలకు మారాజనోడి విజయాశ్వమహీశ్వరుండతనికి భయభక్తివినయం
బులెసంగ నమస్కరించి మహాత్మా! మీరు సర్వజ్ఞులరు మాదృశులగువారు మీతోడనిట్ట
ట్టని పచియించుటకర్హంబుగాదు. మీరిచ్చయించుమచ్చకంటికిఁగలిగియుండఁదగినలక్ష
ణంబులెతింగింపుడు. విచారించికొనివచ్చి సమర్పించి కృతార్థుండనయ్యెదనని సంతసించి
యామనస్వికిఁ దపస్వి యిట్లనియె. 150

మ. వినురాజేంద్ర దురాశయుం గపటముల్ - ద్వేషంబుగోపంబువం
చనయుం జింతయు గర్వముల్ విరసభా - షల్ దుష్క్రియారక్తియున్
ఘనమాభక్తియు నిర్దయామతియుదుః - ఖక్రార్యముల్లేనిదౌ
వనితారత్నముఁ దెమ్ము వేగమున మద్వాంఛానుసారంబుగన్. 151

క. అనయంబును దుర్మతమునఁ । దనయొడయనికప్రియంబుఁ - దగఁజేసిసదా
దునుకొదవించెడిదానిం । గొనుటకడుంగీడు తెలిసి - కొనిరావలయున్. 152

వ. అని నిరూపించిచెప్పిన నట్లయగుంగాక యని విజయాశ్వుండు శిష్యయుతంబుగా మునీంద్రునిం దగిన స్థలంబున విడియించి వారికుపచరింపఁదగువారలనియమించి కాంతాన్వేషణ కార్యంబునకుపక్రమించి సాముద్రికశాస్త్రజ్ఞులరావించి యావద్వృత్తాంతంబు నెఱింగించి సకలశుభలక్షణ సమన్వితయగు మగువను విచారించికొని రండు పొండని వలసిన ధనంబు నొసంగి పంచిన. 153

క. వారెల్లవోట్లకరిగి వి । చారించియనూనశాస్త్ర - సమ్మతరమ్యా
కారశుభలక్షణాదుల । నారూఢిగ నొప్పుతరుణి - నధిపతికడకున్. 154

క. తెచ్చినఁగనిరాజెంతయు । మెచ్చిమునీంద్రుండుదీని - మెచ్చకయున్నే ?
యెచ్చంబులేదొకింతయు । నచ్చెరవలెయున్నదనుచు - నగ్గించివడిన్. 155

ఆ. కొలువుకూటమునకుఁ - గొనివచ్చి సంయమి । వరునకెఱుఁగఁజేసె - నరుగుదెంచి
దానినట్లెజూచి - తగినదిగాదిది । యనినిరాకరించి - కనలుమించి. 156

క. పటపటపండ్లంగీటుచు । కుటిలభ్రూకుటిభయంబుఁ - గొలుపఁగఁజాలం
గటములదరఁగా నృపుఁడెదఁ । గటకటపడినిట్టులనియెఁ - గడుమైబడరన్ 157

గీ. మంచిలక్షణములుగల - మగువఁదెచ్చి । ప్రియమురెట్టింపఁగా సమ-ర్పింతుమీకు
ననుచువాగ్దానమొనరించి - నట్టివాఁడ । వీచెడిపెఁదెచ్చికొనుమను - టేమిఘనత ? 158

క. ముదివగ్గునకున్ మేలగు । నుదతీరత్నంబ దేల ? - సుగుణములెల్లన్
వెదుకఁగనేలా ? వీనికి । నిదిచాలునటంచుబుద్ధి - నెంచితివే? బళీ! 159

చ: తొలుత నెఱిఁగించితిన్ సతుల - దోషగుణంబులు సద్గుణంబులున్
బలుమఱు, నీవుతద్విధము - భావనఁజేయక నష్టలక్షణం
బులుగల రూపహీనయగు - బోటినిఁదెచ్చి పరిగ్రహింపఁగాఁ
గలననినమ్మి నాకొసఁగ-గాఁదలపంపగునే? క్షితీశ్వరా! 160

గీ. ఎంత సౌందర్యవతియైన - నెట్టిదైనఁ । గానిదీనినినేనొల్ల - మానవేంద్ర !
యున్న వెదకించి తెచ్చి వే - రొకతెనిమ్ము । లేకయొసఁగలేనను మెచ్చు-లేదుమాకు. 161

మ. అనిమౌనీంద్రుఁడునాదరించెఁదగదీ - యజ్ఞాక్షియంచంతదా-
వినయంబొప్పఁగభూపుఁడిట్లనియెనో - విప్రాన్వయాధ్యక్షయీ
వనితారత్నమునొల్లకున్ననుడిఁ ద - ప్పన్ వేగవేరొక్కతెం
గొని తెప్పించెద నిష్టసిద్ధియగుసం - కోచింపఁగానేటికిన్. 162

వ. కనలువీడి శాంతచిత్తులరై యుండుండని యమ్మగువనని చివిజయాశ్వుఁడది మొదలుగానచ్చటచ్చట వెదకించి రూపలావణ్యానుగుణశీలంబులఁ బేరువడసిన కాంతామణులం బెక్కండ్రరావించి క్రమంబుగా మునివరునకుం గానిపించినఁ జూచి యతండువారల లక్షణంబులు విమర్శించి యెవ్వకనిరాకరించి విజయాశ్వునకిట్లనియె. 163

సీ. మైచాయయేగాని - మర్గంబు హర్షంబుఁ - గలుగదుర్వీశ ! యీ - కాంతయందు
మోమందమేగాని - ప్రేమంబుఁగామంబుఁ - గలుగదుర్వీశ ! యీ - కాంతయందు
నడలజగ్గేగాని - యడకంబునోడికంబుఁ - గలుగదుర్వీశ ! యీ - కాంతయందు
పగలపెంపేగాని - పరువంబుగరువంబుఁ - గలుగదుర్వీశ ! యీ - కాంతయందు

గీ. సుందరాంగులయ్యు - శుభగుణంబులేవు । వీరిలోఁ దగిన - వెలఁదిగలుగ
జెలఁగినాఁడ యోగ - దృష్టిచే నేనుయీ । లలనలందుగలుగు - లక్షణములు. 164

క. అనిచెప్పిమఱియు నెందఱఁ । గొనితెచ్చిన నొల్లకున్నఁ - గొంకుగదిరియా
జనపాలుఁడుకర్తవ్యం । బునుఁగానకయున్నఁగాంచి - మునియిట్లనియెన్. 165

క. కలిగినఁబొగడఁగఁదగుగుణ । ములుగలముద్దియను దెమ్ము - భూవర కోనిరా
గలవోలేవో పలుకుము । వెలవెలనైదీనికింత - వెఱచెదవేలా ? 166

క. అప్పటిస్థైర్యముఁజెంపును । నిప్పుడుగాన్పింపవయ్యె - నెటువోయెనొకో
చెప్పినలాగునఁజేయక । దప్పినదియేమిగొప్ప - తనము ? నరేంద్రా ! 167

క. అగునోకాదోచెప్పినఁ । దగువారలనాశ్రయించె - దంజనినీదౌ
తెగువనెఱింగితిఁగద; యని । నగియెంబృథ్వీశ్వరుఁడు - నానగదురఁగన్. 168

గీ. అపుడుమానిశిష్యుఁ - డైనయుగ్రాఖ్యుఁడి । ట్లనియెగురునకింత - తవనిలేద ?
తేరెదాత లెందు ? - లేలెందుపోదము । మనలఁగొనడితండు - మాయకాఁడు. 169

క. మొన్నజనులనుకోనఁగనే । విన్నదితారార్కాణమయ్యె - వృథయగుతుద మీ
రెన్నాళ్లిటనుండిననితఁ । డన్నవిగలవెన్నియేని-యహితవచనముల్. 170

వ. ఆవిచారంబిపుడేల ? ఇతనివలనమీకభీష్టసిద్ధియగుటదుర్లభంబు. మఱియెందేనియుంబోయి తగినవారలనాశ్రయించుటలగ్గనిచెప్పిన, మునివరుండుశిష్యునిజూచి, యుగ్రా ! నీవువిన్న మాటలు వివరింపుమవియెట్టివో యాలకించిపిమ్మటకర్తవ్యంబునుయోజించెదననినుగ్రుం డిట్లనియె. మునీంద్రా! మొన్నమీరువిశ్రమించియున్నసమయంబునఁ బురాలంకారావలోకనకుతూహలాయత్తచిత్తుండనై వెడలి నేనచటనచటంగలుగువిశేషంబులఁగనుచుఁ గ్రుమ్మరుచుండి యటనొక్కచోటం గొందఱుగుమియైమాటలాడుచుంబ్రస్తావవశంబున మీనామంబునుచ్చరించిపలుకుచుండవిని నిమిత్తంబెఱుంగనెంచి చేరంజనివారలకెఱుకపడకయుండులాగు నొకయోరఁగుడ్యంబునకుం జేరగిలి నిలిచివినుచుంటినపుడాగుంపునందొకఁడుతక్కినవారింజూచియీనృపాలుండు మనపరోక్షంబునమంతనంబుఁగావించి నిశ్చయించియున్న పద్ధతిం దెలుపుచున్న విని వచ్చితి నితనియందుసదభిప్రాయంబుంగలిగియున్న మీతోడనట్టిమాటలుచెప్పుట యుక్తంబుగాదనితలంచియింతదనుక నెఱిఁగింపనైతి. సమయంబుతటస్థించినపుడు తెలుపకుండుటమేలుగాదు. కావునఁజెప్పెద నామాటలు వినుండు.

ఉ. కాయలునాకులుందినుచుఁ - గాననమందుసదాతపంబుఁదాఁ
జేయఁగలేకనిష్ఠవిడి - చెల్లునటంచుగృహస్థధర్మకాం
క్షాయుతబుద్ధినొక్కతెను - జవ్వనినిమ్మనివేఁడవచ్చినాఁ
డీయవివేకివిప్రుఁడఁట - యేలనొకో మది వానికీభ్రమల్. 172

క. ఆశఁగొనియలయునఁటియ | పో, శక్తివిహీనుఁడెట్లు - పొందునుసుఖముఁదా
నీశుంఠనతివవలచునె ? | కీశముదినఁగలదె ? నారి - కేళఫలంబుల్. 173

క. పెగ్గతిమిక్కిలిముదిసిన | వగ్గయ్యానురతవాంఛ - వదలఁడుమదిలో
లగ్గాయిదివీనికిఁ ? దప | మెగ్గఁట; యీతులువనిఁక - నేమనవచ్చున్. 174

ఆ. మంచిగాఁగనేన - టించిదుర్లక్షణ | కలితలైనభామి - నులనుదెచ్చి
కానిపించితోరి - కైకొమ్మటినివీనిఁ | బరిహాసించివెడలఁ - బనుతునిఁక. 175

క. అనితగువారలతోమం | తనమెనరఁగఁజేసియిపుడు-ధరణీశ్వరుఁడా
మునినేపఁదోపఁగెనవెనిజ | మనియతఁడున్నాఁడెఱుంగఁ - డాతంత్రంబుల్. 176

వ. అనిచెప్పినందక్కినవారుపకపకనగుచున్నపాలునిచాతుర్యంబుఁబలువిధంబుల మెచ్చియచ్చో
టువిడిచిపోయిరంతటనటనుండి కదిలివచ్చియది మొదలు నేనువినినమాటలందలంచి పెక్కు
విధంబులందలపోయుచు నెట్లగునోచూతమనియింతదనుకమీకెఱింగింపకుంటిని. 177

క. అచ్చటవిన్నవిధంబున | నిచ్చటనీరాజుచర్య - లెల్లనుగంటిన్
మ్రుచ్చితఁడు నమ్మకుఁడుమీ | కిచ్చెడివారికిఁ లేరె? - యింతినొకర్తున్. 178

క. పోదముపదఁడని తనకప | వాదముఁగల్పించి కల్ల - పలికిమునిమదిన్
భేదిల్లఁజేయఁబూనిన | భూదేవకుమారునేర - పుంగనిభీతిన్. 179

ఆ. నృపతియిట్టులనియె - నిరపరాధినినేను | వటువుమాటనమ్మ - వలవదయ్య!
కల్లఁజెప్పెనిజము - గాదువీఁకపకృతిఁ | జేయుఖలుఁడఁగాను - సిద్ధశీల! 180

వ. అనిపలికిన నతనిమాటలనాదరింపక యుగ్రునిఁజూచి. 181

క. పసగానిసగవునగియా | వసుధామరుఁడనియె నెట్టి - వచనంబహహా!
యసమీక్ష్యకారినగుటఁ | బొసఁగదుపోశుభమునాకు - బుద్ధితొలంగెన్. 182

క. వేలయ్యేఁజాలుఁజాలును | లేలెమ్మిఁక, మున్నెయొసఁగ - లేనవరాదో
నేలేకినగుదునవరా | దోలలనందెచ్చుశక్తి - తొడరకయున్నన్. 183

ఆ. ఇతనికపటతంత్ర - మిట్టిదౌటెఱుఁగఁగా | నేరమైతిమహహ! - నీళ్ళలోఁతు
మనుజునందుఁగలుగు - మర్మంబుఁదెలియరా | దండ్రుసత్యమైన - దావచనము. 184

వ. అని విజయాశ్వనరేశ్వరుని కభిముఖుండై కోపాతిరేకంబున మొగంబుజేగురింపతీక్ష్ణ
దృష్టింజూచియిట్లనియె. 185

క. ననుఁబరిహాసింపఁబూనుట । ఘనతయగునె? నీకునోరి - కపటాత్మా! న
మ్మినమా బోఁట్లనలంచెడి । నిను నెట్టిఁడవనఁగవచ్చు - నృపుఁడవె నీవున్. 186

ఆ. నేనుముచ్చటపడి - నెలఁతనొక్కతెనిమ్మ । టనుచునిన్ను వేఁడు - కొనినవల్ల
యనియనర్హులైన - యతివలఁగాన్పించి । చిట్టకంపుఁబనులు - సేయఁదగునె ? 187

క. పోలుంబోలదనుచుఁదగ । నాలోచింపకలతాంగి - నర్పింపకమ
మ్మేలాగేలిమొనర్పఁగ । నేలిదమైతివె ? దయావి - హీనా ! నీకున్. 188

గీ. ఇటులనోలాకుఁబెట్టువా - రెందుగలరు ? । క్రూరుఁడవునీ మొగముఁగనుఁ - గొనఁగరాదు
చెప్పలేదనిబొంకు మీ - చేష్టలేల ? । ననినవెఱఁగొంది విజయాశ్వుఁ - డిట్టులనియె. 189

క. ఈవటుకునిపలుకులువినఁ । గావలదోమునికులేంద్ర ! - కల్లవచించెన్
దైవముసాక్షిగనెపుడును । భావంబుననటులఁదలఁచి - పలికియెఱుంగన్. 190

క. మీవంటివారికెగ్గుఁ । గావింపఁగఁదలఁచునట్టి - ఖలుఁడుంగలఁడే ?
దేవా ! తానెవఁడనఁగా । నేవిధినీమాటలెల్ల - నీతఁడువినెనో. 191

ఆ. మీపసంబులాన - మిముగేలిసేయఁగఁ । దలఁపలేదు నేను - తలఁచియున్నఁ
జెడుదుఁగాకయనుచుఁ - జేదోయిమోడిచి । మ్రొక్కి మ్రొక్కుటయును - మునియదల్చి. 192

క. కలిమికొలందినివిభవము । బలిమికొలందినిచలంబు - భక్తికొలందిన్
ఫలముఘటముకొలఁదినిజల । ములుకులముకొలందిశీల - మునుసంధిల్లున్. 193

క. వేయేలవలుకనీకున్ । మాయెడలన్ లేదుభక్తి - మము నేఁచుటకై
చేయఁగఁదలఁచినదంతయుఁ । జేయుముతత్ఫలమునీవు - నెందెదవుతుదిన్. 194

ఉ. వాదము ఖేదమేమిటికి - వాలకమెల్ల నెఱుంగవచ్చె నీ
యాదరమింకఁజాలువిను - మంగననిచ్చెదనంచుఁబల్కఁగా
లేదె ? వచింపుమా ! కొఱఁత - లేదటువల్కినమాకు, నీకు స
మ్మోదమె కాదె బొంకనిన ? - మల్లెమునుంగునె కల్లలాడినన్ ? 195

ఉ. ఆడినఁదప్పవంచువిని - యంగననొక్కతెనిమ్మటంచు నే
వేఁడుకఁగోరినాఁడనవి - వేకివటంచుఁదలంపలేదు నీ
వేసబమెల్లనిప్పుడువి - వేచనసేయఁగఁదెల్లమయ్యెనిం
కోడక చెప్పలేదనుము - యోజనఁజేసి యలంపనేటికిన్. 196

క. నీలావరితనము మడి. । యాలోడన మడఁపఁజాల - దడియాసటుమా
కేల్లా ? చాలా వేఁలగు । వైశమవివరింపుమేమి - వచియించెదవో. 197

వ. [illegible] మునికిసదుత్తరంబునొసంగగమకించిన విజయాశ్వునివారించియుగ్రుండుగురునిం
జూచి నిర్దాక్షిణ్యంబ[illegible]ల నిట్లనియె. 198

గీ. కపటమెఱుఁగనివారలు - గానమీరు । మానరింకను నడిమాస - మానసమున
వీనినమ్మంగవలదు దు - ర్వాదుఁడు వీఁడు । కాంతసర్పించునమాట - కల్లకల్ల: 199

క. తిపిరితలఁదఱుగవచ్చినఁ । జెవులకు మందడిగెనన్న - చెన్నిది, మిమువీఁ
డవమానించుట నెంచక । యువిదనొసఁగుననుచు నమ్మి - యుండంజనునే ? 200

ఉ. వేడుకఁగొల్వులోఁ బుకత - వీసభోనక యుండునట్లు తా
నాడినమాటలంపలఁచి - యన్యవిధంబుగఁ బల్కలేక మో
మోడివితాకుఁ జెందిచెడు - యుక్తులఁబన్నఁ దోషంగఁజాలకి
గ్గాడినపుండువీఁడిపుడు - కాంక్షితముల్ సమకూర్చనేర్చునే ? 201

మ. జననాథుండిటులైననింకఁ బ్రజలే - చందానవర్తింతు, రీ
తనిసమ్మానమెఱుంగనయ్యెనిటుస - త్యంబేడిజొఁకేవి, యౌ
ప్పనిదూఱందగునెవ్వనింబొగడనా - బాగాయెనీపాటియ
ల్పునిసర్థించుటయేయసంగతము మీ - బుద్ధిన్ విచారింపుఁడా ! 202

ఆ. పూనిత్రాగనీరు - లేనివోటునసీఁదఁ । బోయినట్లుమీకుఁ - బొలఁతినొసఁగ
మనసుగలుగకున్న - మతకరినిభ్వాధి । వేఁడుచుండదగునె? - విడువుఁడాస. 203

ఆ. కనులుచెడినవానిఁ - గంటికివైద్యంబు । నడుగుభంగిసత్య - మందుబుద్ధి
లేనివానినడుగఁ - గానేమిఫలము మీ । కొదవు ? నదిఁదలంప - కున్నవారు. 204

క. ఇతఁడేనారాజిద్దర । బ్రతిమాలుకొనంగ, సత్యవంతులునుగుణా
న్వితులెంద ఱెందఱోఁగల । రతివనుగొనఁదగదెవారి - నడిగి మునీంద్రా ! 205

వ. అనినవతనిమాటలువిని కటకటంబడిమునివరుంజూచి విజయాశ్వుండిట్లనియె. 206

చ. సకలమెఱుంగువారుఁదొలి - జాతినిఁబుట్టినవారుఁబెద్దలో
పికవిడిమీరునన్ను వెతఁ - బెట్టఁగనాత్మఁదలంచియిట్లు మె
చ్చకయొకనిందమోపి యప - చారమొనర్చితినంచునెంచినే
నకలుషమానసుండనగు - టాత్మఁదలంపకమూఱుటొప్పునే ! 207

క. ఏదుష్టుఁడేచట నెందున । కో, దబ్బరలాడవినియె - గోలవటుప్రమీ
కాదుర్వాక్యంబులనా । వేసించెను విక్కమని వి - వేచింపకతాన్. 208

క. ఇందునకై నావైనలు । గందగదుమునీంద్రయొంత - కష్టమొదవినన్
నిందింతువెమిము ? నావ్రత । ముందెలియఁగలేరె ? సర్వ - మునకమిమీరల్. 209

ఉ. ఈకొనరై తిరంగనల - నెందఱిదోడ్కొని వచ్చిచూపినన్
మీకురుచించుభామినులు - మేదినినెచ్చటనున్నవారలో

మాకెఱుఁగంగరాదుకల - మాటవచించితి యోగదృష్టిమీ
ఱేకనిపల్కఁజెయ్యియుప - దేశని వోఁగొని వచ్చియిచ్చెదన్. 210

ఆ. అనినశాంతినొంది - యామునియతనికి । ట్లనియె, మంచిదటుల - నైననేన
దెలియఁజేతుయోగ - దృష్టిచేఁగనుఁగొని । మెచ్చుకొనినదానిఁ - దెచ్చియిమ్మ. 211

వ. అనిపలికి యొక్కింతతడవు కన్నులుమూసికొనియుండి మరలవిచ్చియానృపాలునింజూచి యిట్లనియె. 212

మ. కనుఁగొంటిన్ నరనాథ నేనిపుడు లో - కంబెల్ల నాబుద్ధికే
వనజాతాక్షియు నెక్కడయ్యె నువృథా - వాంఛించితిన్ నిష్ప్రియో
జనసారేప్సదెఁ గష్టమొందితివినన్ - సంతృప్తినొందింపనెం
చినవిప్రన్, మహిలోదరిద్రునకు సం - సిద్ధించునే సంపదల్? 213

ఆ. ధాతయొకనినుదుట - దౌర్భాగ్యుఁడగును వీఁ । డనిలిఖించియున్న - యట్టివానిఁ
దివిరిమంచిదశకుఁ - దేనేర్చునట్టివాఁ । డెవఁడుగలఁడు? తప్ప - నెవనితరము? 214

ఉ. కోరినకోర్కెఁదీర్చుటకుఁ - గోరికఁగల్గిన వాఁడవీవు నే
నూరకచన్న నీయతిశ - యోన్నతికింగడులోటు సజ్జనుల్
నేరమునాయదేయనిగ - ణింపుదురాటను దీనికొక్కని
ర్ధారణఁజేసినాఁడను ధ-రావర! చెల్పెదనాలకింపుమా! 215

చ. అడిగితి నేనొసంగెదన - టంటివినీవును నింతమాత్రముం
బడయఁగలేమి యున్నమియుఁ - బాపముగావున యున్న వారిలో
యడఁకువఁగల్గు దానిఁబ్రియ - మారనొకర్తుకనిమ్ము తెల్పెదం
జెడినను సౌఖ్యమొందినను - చిత్తమునంగొఱలేదు పిమ్మటన్. 216

ఆ. తామసంబొనర్పఁ - దగదుకల్గినమాటఁ । దెలుపుమిపుడుకోర్కెఁ - దీర్పఁగలవొ
కాదుపొమ్మనెదవొ - కానరాదయ్యెనీ । తలఁపటన్న విభుఁడు - తపసిఁజూచి. 217

క. కాదనివలుకుదునే? యోరా । భూదేవకులాగ్రగణ్య! - పొలఁతుకయునికిన్
మోదముమీఱఁగఁదెలుపుఁడ । యాదరకంధరనుఁదెచ్చి - యర్పింతుపడిన్. 218

క. చెప్పిననిప్పుడచని నే । నప్పడఁతినిఁబిలువఁబనిచి - యాడినమాటం
దప్పకమీకొప్పించెద । మెప్పించెదమిమ్ము నిజము - మృడనిభమూర్తీ! 219

చ. అనివిజయాశ్వభూపతి మ-హావినయంబునఁ బల్కెమౌనియా
జనపతిఁజూచిదామరల - శాస్త్రమునందలయూఁచినవ్వి ఁప
ల్కెనఫలమేమి? కానిపని - కింబ్రియమేటికి? యెవ్వరైనన
య్యోనువివరింపనొల్లఁగడు - పోళనమంగుదురాదుఁజెప్పినన్ 220

క. వినిపించినసీవుమదిం । గనలొందుదువిదినిజంబు - కావునసీకుక్
వినిపింపనేల ? యదికా । దనిపించుకొనంగనేల ? - యధమునిపోల్కిన్. 221

ఉ. ప్రాప్తముగల్గునేనిజవ - రాలులభింపదె లోకమందు ? నే
సప్తసముద్రముల్గడచి - చన్నను నొవ్వనివేళఁజిక్కునే ?
వ్యాప్తినిమించుమెచ్చుఁదగు - వాఁడవుదాతవు నీవునిట్లుసం
తృప్తియొనర్పఁజాలక మ - దిన్వెతనొందెదవేమిసేయుదుక్. 222

క. నావినిభూపాలుండో । దేవా ! నేనేశుభాంగిఁ - దెత్తు? దెలుపుఁడే
లావిసుగుఁజెందఁగానిపు । డావెలఁదుకయెచ్చటనుండు - నమరఁగఁజెప్పుఁడా. 223

వ. అనియడిగిననిట్టూర్చిమునివరుండా జనవరునకిట్లనియె. 224

ఉ. ఎవ్వతెయంచునీవడిగె - దేమనిచెప్పుదుమానవేంద్ర ! యా
జవ్వనియింతెయుండుఁగడు - సౌఖ్యములొప్పఁగనిర్విచారయై
పువ్విలుకానిపూములికి - పోయిదినాఁదగుదానిమించువా
రెవ్వరునింక లేరుమది - కింపగుచానలు కోరివేఁడఁగన్. 225

క. దానినొసంగినఁజాలుం । బో! నామదిఁజాలఁద్పప్తిఁ - బొందెదనన
మ్మౌనిఁగనిమానవపతి । యానెలఁతుకయెవ్వరెచట - నదియుండుఁబురిన్. 226

క. వచియింపుఁడనినఁ దాపసుఁ । డచలుండై పలుకవెఱచి - యటునిటుఁగనె, మీ
కిచటభయమొందనేటికి । యుచితంబగుఁదెలుపుఁడనియె - నుగ్రుఁడు వేడ్కన్. 227

గీ. అంతధైర్యంబునొందిన - ట్లభినయించి । యతఁడురాజునుగనిపల్కె - నైననయ్యెఁ
గాకయుండినఁగాకుండుఁ - గానిదాని । నెఱుఁగఁజెప్పెదవినుము మహీశచంద్ర! 228

చ. పొసరఁగనెందుఁ జల్లఁగొనఁ - బోయినచోటున మంతదాపఁగాఁ
జనదఁటచెప్పఁగాఁదలఁచి - జాగదియేటికి ? యోగదృష్టిచేఁ
గనుఁగొని మెచ్చియిమ్మనిన - కంజదళాయతనేత్ర యొప్పలో
యనిమదిసంశయింపకుమ - స్వర్గమొయర్థమొకాని తెల్పెదన్. 229

క. సర్వశుభలక్షణంబుల । నుర్విఁగడుఁజేరఁగొన్న - యువతులలోనన్
సర్వోత్తమగుణయుతయగు । పర్వేందునిభాస్యనీదు - భార్యంచనుమీ ! 230

క. ఆలలనకం టెభువిమతి । మేలగువారెందులేరు - మెచ్చితిదానిం
జాలునని, లేనియువతుల । నేలాగున నెందుదెత్తు - వేనడిగినచోన్. 231

ఆ. తగినకాంతగాదు - మగువయటన్న, లే । రధికులంతకన్న - నగుట్ర గుడ్డి
యుండు మెల్లమేల - టంచుఁదలంచినే । మదిని-గోరినాఁడఁ - దుద్ధతుదాని. 232

ఉ. భూవరయొన్నఁడుంబలికి - బొంకనివాఁడవుగానయాప్రతం
జేవిధినైనఁగాచుకొన - నిచ్చదలంపుము దీనికాత్మయం
దేవముఁజెందఁగావలద - భీష్టముఁదీర్పుము వేగనీయశ
శ్రీవిలసిల్లులోకమునఁ - జేకుఱునీకు సమస్తసంపదల్. 233

క. తగుఁదగదని యెంచకుమే । లగుఁగీడగునసుభవింతు - నరమరనీలో
శిగవిడిచియిమ్మునీసతి । నగడైననువర్యోఁగొంచు - నంతియచాలున్. 234

క. అని తెలిపి వకానివరుఁడా । జినమాటలనాలకించి - డీప్పడినృపుఁడెం
దునుమున్ను విని యెఱుంగని । చనపితనికిఁ గలిగెననివి - షాదాత్ముకుఁడై. 235

మ. తనలోఁదత్తఱపాటుభీతియును సం - తాపంబు హెచ్చంగయి
ట్లనియోచించెఁదొడంగె నీద్విజుఁడన - ర్థంబంచుఁజింతింపకే
మనిపత్నిన్ దనకిమ్మటంచిపుడుదా - నర్థించెనో కానియె
ట్లొనరింపందగు నీయకార్యమును? న - న్నుర్వీజనుల్ దూఱరే ? 236

ఉ. అర్థులువస్త్రవాహన గృ - హార్థవిభూషణరత్నజాలరు
కార్థము లిష్టవస్తువులు - నడుగఁగోరుదురంతెకాని యీ
ప్రార్థకునట్లయోగ్యమగు - భంగిఁగులాంగన నిమ్మటందురే ?
వ్యర్థపువాంఛనొందె నితఁ - డైన ? యొసంగుటనాకుఁబాడియే ? 237

క. కులకాంత నడుగనని నేఁ । దలఁపఁగలే దీతఁడిది యు-ధర్మంబని తాఁ
దెలిసియు వేఁడుటచిత్రము । కలరా యిటువంటియాచ - కజనులునుర్విన్... 238

చ. అడుగుము దేనినైననుఁ బ్రి - యంబున నిచ్చెదనంటిఁగానఁ దా
నడిగెనితండు, లేదితని - యందపరాధము నంతయేనియుం
గడిదిగనెంచి నేనిపుడు - కాదనవచ్చునె ? మానికోరికన్
విడువఁడు వేఁడఁడన్యమును - భీతిలఁడించుకయైన నిందకున్. 239

మ. సతినర్పించుట ధర్మమా ? మిగుల దూ - ష్యంబింక నేదేని స
మ్మతినీకిచ్చెదవేఁడుమన్న నదిధ - ర్మంబౌనె ? యట్లన్న నా
వ్రతభంగంబగు నేమి సేయుదునవా - ర్యంబై నకష్టంపుదు
స్థితికింబాల్పడికుందఁగావల సెనే - జింతింపఁగా నేమగున్ ? 240

ఉ. ఏమివచింతునే తపసి - కీలువుఁదప్పనిదైనమత్సతిన్
నేమమువీడకిచ్చుటయొ - నేనుడిఁదప్పుటొయొండుగాక నిం
కేమొగిఁ దీఱునీయడరు - హీనుని భంగినిఁబల్కిబొంకఁగా
నామతియొల్లకున్న దవ - నాయపుకార్యము నెట్లుసేయుదున్ ? 241

క. యాచకుఁడు తగునతగదని । యాచిల్యము ననుచితంబు - నాత్మ నెఱిఁగి దా
యాచించునె? మునమునసం । కోచింపక వేఁడుఁగాని - కోరినభంగిన్. 242

ఆ. అనుచు పెక్కుగతులఁ - దనలోనఁ దలపోసి । తత్తఱించుచున్న - ధరణిపతినిఁ
గాంచిమునివరుండు - కన్నులెఱ్ఱఁగఁజేసి । బెట్టిదంబుగాఁగ - నిట్టులనియె. 243

శా. ఏరా ! యోరివివేకదూర ! మును నీ - వెద్దానినర్థించినన్
ధారాళంబుగ నిచ్చువానివలె వా - గ్దానంబుఁగావించి నీ
దారన్ గోరితినిమ్మటన్నఁ గడుచిం - తన్ బూని మారాడవె
వ్వారైనన్ నినుమెత్తురే ? కపటపు - ర్వాచాట ! నీచాత్మకా ! 244

చ. గుడసరి ! యోజనల్ విడిచి - కోమలినిమ్మనలేక సత్యమున్
విడువనివాఁడవైన విను - వెంగలివై సతిమీఁది యాసచే
నుడివిన మాటఁదప్పిన ని - నున్ బహుళాఘమలంచు నీయశం
బడఁగును సంపదల్దొలఁగు - నాత్మఁదలంపుము హానివృద్ధులన్. 245

మ. మరుమాటాడకయున్నఁ బోదునె ? వృథా - మాకేలనీతోడయీ
పరుషోక్తుల్ తగ వర్థితంబొసఁగినీ - ప్రఖ్యాతిరక్షించుకో
మ్మరవాయింగొను టొప్పదింకనిముసం - బైనన్ బ్రతీక్షింపనో
ధరణీశా! తడయంగనేమిటికి? కాంతన్ వేగనర్పింపుమా ! 246

క. లేకున్న నినుశపించెద । నాకుంగోపంబుమించె - నా? యటుపైనే
నేకీడొదవిననొదవుం । గాకవిచారించువాఁడఁ - గానుకతినుఁడన్. 247

మ. అనిగద్దించిమహోగ్రుఁడై పలుకయు - గ్రాఖ్యుండుదానొజ్జకి
ట్లను, నోమానివరేణ్య ! కూలుఁడును మా - యాశీలుఁడున్ వీఁడుసాం
త్వనయోక్తుల్తగ నీఖలుండువినునే ? - తర్కింపుఁడా ! యెంతచె
ల్పిన భస్మంబున నేయుహోమమును వో - లెన్ వ్యర్థమానెంచఁగన్. 248

శా. సందేహించిన నేమిమేలొదవు ? మీ - శాంతంబుపట్టెయ్యొ వీఁ
డిందాకన్ మునిమెచ్చులాడుటకు ము - న్నేగంటినీతత్త్వమున్
విందోమిత్రుఁడొ వియ్యమందినతఁడో - విశ్వాసపాత్రుండొ యీ
నిందార్హుండెవ్వఁడొ శపింపఁదగదే ? - నిస్త్రింశభావంబునన్. 249

చ. ఘనతరదారుఖండపఙ్క్తి - కల్పితమూర్తపరంజమధ్యమం
దునిచి, తదీయమైన రస - మెల్లఁగనొత్తడిగల్గుభంగిఁద్రి
ప్పినతఱిఁగాని, యోచెలఁక ! - బెల్లముఁబెట్టుమటన్నఁబెట్టునే ?
మనసుడి వీనికింపగునె ? - మంచితనంబున నెంతఁజెప్పినన్. 250

క. నుడివిననుడువుం దప్పిన । చెడుగునుఁగని కరముమాని - చెడఁదిట్టినఁగ
ల్గెడిదోషమేమి గలదీ । వడువున దైన్యమునవేఁడ - వలయునె ? వీనిన్. 251

మ. తరువా ! నాకొకపండుని మ్ముడుపమా ! - దాటింపుమీ వాహినిన్
సురభీ ! క్షీరములిమ్ముటన్న యవియా - శోకంబ్రసాదించునే ?
ధరమీఁదంబడ రాల్పకున్నను నరి - త్రద్వంద్వముల్ బూనితాల్
జరుగన్ ద్రోయకయున్ననుం బిదుకవు - న్నన్ మానివంశాగ్రణీ ! 252

ఆ. కాంతనిచ్చెననుట - కల్లమీరడియాస । మానిచనుట మేలు - మార్గమింక
నుచితమైనచోట - సువిదనార్జింపఁగాఁ । దగుని దేటిగొడప - ధన్యచరిత ! 253

చ. అనవ్రఁడు నోరి ! మెచ్చితియ - ధార్థముఁబల్కితి వింతమంచి శి
ష్యునిఁగలనాకుఁ జేకుఱదె ? - సుందరియొక్కతె, యైనవీఁడుమ
న్ననుమతిమాటలం బలికి - యంజికనిత్తటి మారుఁబల్కకుం
డిన విడువంగనౌనె ? మన - నేర్పుకొలంతయె ? వీనిశక్తికిన్. 254

క. వైదలి నర్పించుటయో । లేదనుటయొరెంటనొకటి - లెస్సవినకనేఁ
బోదునె ? యూరక, యిఁకనా । వైదగ్ధ్యము నీకుఁదెలియ - వచ్చుంగనుమా ! 255

క. అనిమోము జేవురింపఁగఁ । దనకభిముఖుఁడై వచింపఁ - దలఁచినమానిన్
గనుఁగొని విజయాశ్వుఁడుగడు । వినయంబున నిట్టులనియె - వెఱమదిఁగదురన్. 256

ఉ. పూజ్యచరిత్ర నేఁ బలికి - బొంకెడువాఁడనుగాను మీకు నా
రాజ్యము నైననిచ్చెదను - రజ్జులుగావు భవత్కృపాప్తిసా
యుజ్య ఫలప్రదాయకము - యోగ్యముగా దనియెంచ కివ్విధిన్
త్యాజ్యము సేయఁగాఁదగిన - దానము వేఁడితిరాటఁ గొంకెదన్. 257

క. పరసతినిఁ గోరుటెంతయు । దురితంబని బుధులుపల్కు - దురుసర్వజ్ఞు
ల్పరికింపఁగమీరొకరుని । తరుణిన పేక్షించుటేమి - ధర్మంబనఘా ! 258

క. ధనకనక విభూషణవా । హనచయములఁ గోరియడుగ - కన్యాంగనని
మ్మనివేఁడుదురే ? యెందై । నను, దారినెఱింగిమడువు - నంబోరఁదగునే ? 259

క. కలుగవెపురములు భూములుఁ । గలుగరె లావణ్యమొదవు - కామినులింకం
గలుగవె వేఁడఁగఁదగునవి । కులకాంతనొసంగుమనుచుఁ - గోరుటుచితమే ? 260

క. అనఘా ! శాస్త్రనిషిద్ధం । బును కిల్బిషకరమునసుట - బుద్ధినిఁదగరో
జనసేయకన్యసతియగు । వనితనుఁగైకొనఁదలంప - వచ్చునె ? చెపుఁడా ! 261

శా. అశ్వానేకములో శతాంగమయగే - హారామసౌధంబులో
విశ్వంబోపరివారమో పటములో - విత్తంబొరత్నంబులో

విశ్వేశాకృతి నొప్పమీకిపుడే య - ర్పింతుం గొనుండయ్యా ! యి
ట్లైశ్వర్యంబును వేఁడలేకఁదగునే - యర్థింపఁగా మత్సతిన్. 262

ఆ. తారతమ్య మెఱిఁగి - దానంబునడుగఁగా | వలయునర్థియనుచుఁ - బలుకవినమె ?
తగనివస్తువైన - దత్తంబుఁ జేయరా | దటవదాన్యుఁడెపుడు - యాచకునకు. 263

గీ. అవని నేదానమున నస్సం - బవఘులించు | నట్టిదానంబుఁ జేయరా - దండ్రుబుధులు
కొదుకకొసఁగినవాఁడునుఁ-గొనినవాఁడు | మేలుఁ జెందర నెడు సుద్ది-మీరువినరె ? 264

క. కావునఁగూడని కార్యముఁ | గావింపఁగనేటికెన్ని - గలుగవుకొనఁగా
దేవా ! యర్థంబగునది | గావేఱొకటడుగుఁడనినఁ - గడుకోపమునన్. 265

ఆ. ఉగ్రదృష్టిఁ జూచి - యుర్వీశునదలించి | పూనియిట్టులనియె - మదిచలింపఁ
దలిసెనోరి ! నీదు - తెగువరి తనమెల్లఁ | గల్లరేఁడవీవు - కలుషహృదయ ! 266

క. అడుగు మనెయెట్టిదైనం | గడువడినిచ్చెద నటంచు - ఘనులువినంగా
నుడువఁగలేదే ? యిపుడీ | చెడుమతమును బూననీకుఁ - జెల్లునె చెపుమా ! 267

క. పుడమిని మానఘనుల్ తా | మొడఁబడికంబలికి బొంక - నోడుదు రెపుడున్
జెడిననుఁ జెడుదురు యేకీ | డపరిన సైఁపుదురు విడువ - రలసత్యంబున్. 268

క. కోరినయర్థంబొసఁగఁగ | నేరకయీలాగునీవు - నీతులువలుకం
గా రాజధర్మమగునే? | యోరీ! నీవంటికుటిలుఁ - డుర్విం గలఁడే? 269

చ. వలసినదానిఁగైకొనక - వాంఛనుగొందునె యన్యవస్తువుల్
గలవనినీవు మాకొసఁగఁ - గాఁదలపోసిన, మున్నె దెల్పనే?
పలుమఱు, వేఁడినంతనిది - బాగదియోగనరాదు నీమదిం
దలఁచివచింపుమీయనుచు; - దప్పిదమెవ్వని దెంచిచూడుమా! 270

క. కులకాంతనుఁ గోరుటకడుఁ | గలుషంబగునంటివెందుఁ - గలధర్మంబోఁ
దొలుత నెదియడుగునోయని | తలపోయని నేరమెవని - తలపైఁగలదో. 271

క. తెలివి చెడిపోనివృద్ధులఁ | దలఁపకఁగావించుకొనిన-తప్పన్యులదా ?
జలచరముమిట్టిధాత్రీ | స్థలమునఁబడియాలయుతప్పు - సలిలముదగునే ? 272

క. సతినర్పించుటకున్నీ | మతియొప్పమిననెదవిట్టి - మర్మపుమాటల్
కితవుఁడవునీవుసత్య | వ్రతముంబాలించుకొనఁగ - వశమానీకున్. 273

క. వినువాగ్దత్తంబునుదే | సినదాదిగమాధనంబు - చెలువముఁగలనీ
కులకాంతగాన తగువిధ | మునమాకొప్పింపుమింక - మోమోటేలన్. 274

క. ఒకనిమిషమైననీకపై | నకియనుఘాకొసఁగకున్న - నైఁపనునిన్నున్
ముకుఁబట్టిలాగుదుంగని | పకపకనీపాటుఁజూచి - పదుగురునవ్వన్. 275

క. అనిలేచినిలిచి బిరబిరఁ । దనపైఁగలనారచేలఁ - దగఁగెటిసీమన్
జెనవెట్టిచుట్టిసభ్యులు । గనుఁగొని వెఱఁగందఁగోప - కలితాననుఁడై. 276

ఆ. రాజుచేయిఁబట్టి - రమణినర్పింపుము । తడవుసేయుచున్న - విడువనిన్ను
సంశయింతువేని - శపియింతునిపుడని । యార్చిపండ్లుగీఁటి - యట్టితిగిచి. 277

శా. రారమ్మింతినిఁ బిల్వఁబొమ్మనుచుని - ర్బంధింపరాజిట్లనున్
దారాదత్తమొనర్చినాఁడెనెమహా - త్మా! మీకు? మీరింతని
ష్కారుణ్యంబుగఁ బల్కనొప్పునె? నమ - స్కారంబుఁగావించెదన్
నేరంపెద్దియులేదు నాయెడవృథా - నిర్మింపఁగానేటికిన్. 278

క. కోరినయదియొసఁగెదనని । నేరూఢిగననినమాట - నేరంబగునే?
ధారుణినెవరైననుఁబర । దారంగోరుదురె? చెపుమ - ధర్మవిచారా! 279

క. మీకుందెలియనిధర్మము । లోకంబుననెందుఁగలదు? - లోఁజూపుఁగలా
రీకీలునెఱుఁగకుందురె? । సాకొక్కటిగలిగెఁగాని - సంకటపెట్టన్. 280

వ. అనినమతియుఁ గినిసివెగటుగానగి తపసియిట్లనియె. 281

క. అడిగినదిచ్చెదనంటివి । యడిగినవన్నియునుదత్త - మైనట్లెగదా!
యొడఁబడకున్నదిఱునె? । వెడఁగా! నీభార్యయైన - వేడందగదో. 282

క. మటుమాయలచేగికురిం । చుటకుంజూచెదవునీదు - చొప్పెఱుఁగుదునేఁ
గుటిలుఁడవసత్యవాదివి । కటకటనీమోముఁజూడఁ - గాదోసమగున్. 283

క. లేదనుముపోయెదనుము । ఖేదమునీకేలనోరి! - కృపణుఁడవునరి
త్రీదేవ్రులతరమెఱుఁగవు । ప్రాదేశనమిట్టిదగునె? - పాపస్వాంతా! 284

ఉ. న్యాయములన్ వచించెదవు - నానయొకింతయులేక యొప్పదీ
ప్రాయిఁడిచేష్టమానుమున - రావర! యాడినమాటఁదప్పినన్
శ్రేయముగాదు మాదృశులు - చేకొనరిట్టివివేకహీనునిన్
న్యాయుఁడనాటఁగాంచియొక - సక్కముఁజేయఁదలంచినాఁడవే? 285

క. నీవలెనింతకుమున్నే । భూవల్లభులెచటఁబలికి - బొంకిరి? తామే
నొవ్వెతలొందియు విడిచిరె? । పావనమగునట్టిసత్య - భాషావ్రతమున్. 286

సీ. చండాలునకుమారి - శ్చంద్రుఁడమ్ముడువోఁడె - ధనమునకైయాఁడి - తప్పలేకఁ
బుత్రునిఁగాననం - బునకుఁబంపఁడెయజా - త్మజుఁడుచెప్పినమాటఁ - దప్పలేక
సర్వస్వమునుబ్రహ్మ - చారికివ్వఁడెబలి - ముప్పెఱింగియునుడిఁ - దప్పలేక
రుక్మాంగదుఁడుకుమా - రునిఁజంపఁబూనఁడే - తరుణికిచ్చినబాసఁ - దప్పలేక. 287

గీ. మఱియునిలఁ బెందబో సత్య - మతులుమున్ను । పలికిబొంకఁగఁజాలక - పడఁగరాని
కష్టములనొందిసత్కీర్తిఁ - గాంచినారు । వారునీవంటివారలు - గారొ చెపుమ! 288

క. అనిరోషకషాయితలో । చనుఁడైముష్కరముగాఁగ - సతినిమ్మనుచ
మ్మునియుద్ధతిఁగనివగరిచి । మనుజేశ్వరుఁడిట్టులనియె - మర్షముమీఱన్. 289

క. ఇపుడేమిపలికిబొంకితి? । విపులానురవంశభూష! - వివరింపుఁడ! యీ
విపరీతమైనయాచన । యపకృష్టమువేఁడరాద - టంటినినుండీ! 290

క. ఆదిష్టోదనపరదా । రాదులుగోరరానివగుట - నవిగోరంగా
రాదందురభిజ్ఞులుమీ । రాదుష్టయమెంచకుఁడు - టబ్రమునాకున్. 291

ఆ. ఇంతకంటెమించు - కాంతగల్గదెమీకు । వసుధ, మననుగలుగ - వలయుఁగాని
యరసితగిననుంద - రాంగినిరావించి । యొప్పగింతుమాటఁ - దప్పఁజాల. 292

క. నావుఁడు పకపకనగిధా । త్రీపరునింగాంచియట్టె - తెక్కలిముని క్రో
ధావిష్టుఁడగుచునిట్లను । నీవలెనే నెఱుఁగనేర్తు - నే? ధర్మంబున్. 293

చ. పలుకకుమప్రయోజకపుఁ - బల్కులునీకడధర్మశాస్త్రముల్
దెలిసికొనంగవచ్చితె నె? - నేరక, నీసతినిమ్మటన్న నా
తలఁపునుదీర్పఁబూనక వృ - థాతడవిట్లొనరించినేఁడు మ
మ్మలఁచుటకెంచినాఁడెవ్వదు - రాత్మక ! నీవొక తృప్తియుండవే ? 294

ఆ. దత్తమైననీదు - దారనుమాకిమ్ము । మననుగలుగకున్న - మాటదప్పి
నాఁడెననుమువిడుచు - వాఁడెఁగానంతటి । దనుక వేయిమాట - లనఁగనేల. 295

గీ. భ్రూణహత్యాదిపాతకం-బులనొనర్చు । వానికంటెనునన్నృతంబు - వలుకువాఁడు
కరముఘోరంబుతనకని - ధరణిమున్ను । విధినిఁగనిపల్కెనసుగాథ - వినఁగలేద ? 296

వ. అసత్యదోషంబుబొరయకుండువిధంబునబోటినొసంగిమాటంగాచుకొనుము. నీకుసత్యవం
తుఁడవనువిఖ్యాతియతిశయింపఁగలదు. కాదేనియపారంబగుపాపంబునునావలనశాపం
బుననుభవింపఁబాత్రుండవగుదువనినయాతనిమాటకుమారాడఁజాలకనిజసత్యవ్రతభంగంబు
నకువెఱచి,యెట్టకేలకుమనంబునధైర్యంబుఁబాదుకొలిపి, మాటదప్పక యత్తపసియభీష్టం
బుఁ దీర్పుటయుత్తమపక్షంబని నిశ్చయించియతనినీక్షించి యిట్లనియె. 297

క. ఓపుణ్యమూర్తి ! నాపైఁ । గోపింపఁగవలదుమీరు - కోరినభంగిన్
నాపడఁతినిచ్చెదనుకృపఁ । జేపట్టిసుఖింపుఁడాస - జెందితిరగుటన్. 298

వ. అనిపలికినమస్కరించినమునివరుండుసంతసించియతనిదీవించిపరమానందనిమగ్నుండయ్యె
ననిచెప్పిన, యవ్వలివృత్తాంతంబు నెఱింగింపుఁడనియడుగుటయు. 299

ఆశ్వాసాంతము.

శా. శేషక్ష్మాధరగేహ ! శాంతహృదయా ! - సిద్ధౌఘసంరక్ష ! సం
తోషాధార ! చిరా ! సురేశ్వర ! మహా - స్థూలాణుచిద్రూప ! వి
ద్వేషిధ్వంస ! యశేషదోషహరణా ! - విశ్వాత్మ ! రత్నోల్లస
ద్భూషా ! నిర్మల ! దేవదేవ ! వికచాం - భోజాతపత్రేక్షణా ! 300

క. వేదాంతవేద్య ! భయవి
చ్ఛేద ! జగత్త్రియవినోద ! - సింధురపతి స
మ్మోదప్రద ! నృహరీ ! ప్ర
హ్లాదావన ! మునివిహార ! - యబ్ధిగభీరా ! 301

తరళావృత్తము

భువనరక్షక ! కైటభాంతక ! - భోగితల్ప ! ధనంజయ
స్తవ ! శివంకర ! పంకజాసన - జప్రసన్న ! బుధాశ్రయా !
ప్రవిమలాంగ గుణత్రయాకర ! - భక్తవత్సల ! మాధవా !
పవనభుక్ప్రియవైరివాహన ! - భామినీజనమోహనా ! 302

గద్య.

ఇది. శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధానర్ఘళచతుర్విధ కవిత్వమహత్త్వాభి
రామ, భూసురకుల క్షీరపారావారపర్వశర్వరీసోమ, శ్రీవత్సగోత్ర
పవిత్రాపస్తంబసూత్ర, సావిత్రీలక్ష్మీనృసింహార్యపుత్త్రి,
సుకవిజనవిధేయ, పిచ్చయనామధేయ ప్రణీతంబగు
విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబున నుత్తర
భాగంబునందు ప్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు.



శ్రీరస్తు.

విజయాశ్వ చరిత్రము

ఉత్తరభాగము

ద్వితీయాశ్వాసము.

క. శ్రీమత్పయఃపయోధిసు । తామంజులతరకపోల - దర్పణవిలస
చ్ఛ్రీముఖబింబ ! వరాంబర ! । శామిత్రోద్ధార ! శేష - శైలవిహారా ! 1

వ. దేవా ! అవధరింపుము సద్గుణగణవిశారదులగు శౌనకాదులకు సన్నుతపుణ్యకథాశతాంగ
సూతుండగు సూతుండిట్లనియె. నవ్విధంబున విజయాశ్వమహీశ్వరుండు విశ్వంభరాహ్వ
యతాపసోత్తమునకు నిజదారనర్పింపయత్నించుటయు నయ్యవసరంబున నించుకసేపుయో
జించి తత్పూర్వంబు నొందినసంతోషంబుమానిఋషివర్యుండతనితో నిట్లనియె. 2

క. వినువిజయాశ్వనరేశ్వర !। నినునడిగెదనొకటినీవు - నిర్మలబుద్ధిన్
వనితనొసంగెదనంటివొ । యనరునఁ జెప్పితివొ తెలియ - దయ్యెం జెపుమా. 3

చ. అఱిగొఱగాఁగనీవుయిపు - డాడినమాటనుఁదప్పలేక, నే
నెఱఁగొనుటన్ మదిందలఁచి - యిచ్చెదపత్నినిఁగొండటంచుఁ బె
న్వెఱపునఁబల్కినట్లుగ వి-వేచనఁజేయఁగఁదోఁచెబుద్ధి క
త్తెఱఁగునన్నైన నేనుపరి - తృప్తినిఁ జెందను గైకొనం జుమీ ! 4

క. అప్రియదానపరిగ్రహ । ణప్రియులముగాము మేము - నలకువతోనరన్
విప్రునకెవఁడెదిరొసఁగిన ! నా ప్రతిపాదనము వ్యర్థ - మండ్రుమనీషుల్. 5

ఆ. మనసుకలుగకున్న - మాకేమిటికికాంత । చనెదనేగ్రహింపఁ - జాలఃనిన
నంతయైనఁగొంకుఁ-జింతయునామదిఁ । గలుగదనఘ ! యనుచుఁ - బలికెనృపుఁడు. 6

ఉ. అంతటతాపసుండునగి - యట్లగు నేనిపరిగ్రహించెదన్
సంతసమొప్ప, నింకొకవి-చారము నామదిలోనఁగల్గె నీ
యంతటివారుగాక మఱి - యన్యులుదానినిఁదీర్పలేరెఱిం
గింతును, కోర్కిదీఱఁగను - ఖింపఁగనెంచితలంకనేటికిన్ ? 7

మ. వినుమాచింతనుసావధానమతివై - విశ్వంభరాధీశ ! యో
జనఁగావింపకనీసతింగొనుట యే - సౌఖ్యంబుగా నే మదిం

దనివిం జెందితి యొసంగుమం చెనిఁక మీ ! - తప్పయ్యె నా యాసయిం
దున నొక్కింతయుఁ దృప్తి సేయుదు సంతోషంబుగా డెందఁగన్. 8

ఉ. సర్వ విధంబులన్ మిగుల - సంతస మొప్పఁగ సంతతంబుదా
నిర్వృతి మీఱఁ జేటికలు - నేర్పున సేవయొనర్ప నొప్పున
పర్వను నాకరానను - భాగ్యవిహీనుఁడనైన నేమహా
గర్వ మెలర్పఁగ గైకొనిరఁ - గల్గునె సౌఖ్యము నుంచ నేమియున్. 9

క. ఊరకఁ బోవక నేనై । నోరక పైఁబెట్టుకొనిన - నేరంబిదియో
భూరమణి ! విచారించక । కోరంగాఁ దగని కోర్కిఁ - గోరితినకటా ! 10

ఆ. కాపురంబు ఘోర - కాంతారమందున । నుండునట్టి పెద్ద - కొండ చెంత
పులులు సింగములును - మెలఁగుచుండెడిచోట । వెలఁదిగని నమ్మెనని - వెఱవకున్నె ? 11

సీ. అనయంబుఁ గందమూ - లాహార మేకాని - షడ్రసోపేత భో - జనము లేదు
పరిసరాశ్వత్థప్రత్న - పర్ణశాలయె కాని - సౌధిష్ఠరమ్యవే - శ్మంబు లేదు
చటులభీకరమృగ - సందోహమే కాని - పరిచారికాజన - ప్రతతి లేదు
ప్రవిమలతరభూర్జ - పత్రంబులే కాని - రాజిల్లు చీనాంబ - రంబు లేదు
ఆ. కుడువఁగా వసింపఁ - గొలువంగ సరియింప । లేని పేదతపసి - నైన నేను
కాపురంబు నెట్లు - కావింతు భోగంబు । లనుభవించుచున్న - యతివఁ గూడి. 12

సీ. మృదులతల్పంబుపై - మేను సేర్చెడి లేమ - కటికి నేలఁ బరుండి - గాసిఁబడునె ?
పరిచారికలచేత - పనిఁగొను కోమలి - యింటిపనుల్ నిర్వ - హింపఁగలదె ?
యొక్కింత నడువంగ - నోఁపని సుకుమారి - గృతిమీఱ ముండ్లలోఁ - దిరుగవశమె ?
వేడ్క భుజియించి - విహరించు సుందరి - యుపవాసములఁ గ్రుక్కి - యుండఁదరమె ?
గీ. వఱలు వెన్నెలవేఁడికి - వాడిపోవు । చాన శీతాతపములకు - సైఁచియున్నె ?
చాలఁగాఁ గలవిట్టిక - ష్టంబులచట । వెతలుగుడువంగఁ గోరునె ? - విద్రుమోష్ఠి. 13

గీ. తెల్లవాఱినదాదిగా - దినదినంబు । నింట నెయ్యది లేకున్నఁ - గంటగించి
తెమ్ము పొమ్మని నన్ను వే - ధించుఁగాని । తరుణి సైరించునే పేద - తనముఁ దెలిసి. 14

చ. అతులితమైన భోగముల - హర్నిశముల్ గొఱలేకఁ గల్గి వే
వితములఁ గోరినట్లనుభ - వించు లతాంగి నసూనసంకట
స్థితిని లయించి చూచుటకుఁ - జిత్త మొడంబడదయ్యెఁ గాననీ
సతియును నేను జక్కఁ వడు - చందముగల్గినఁ దెల్పు మేర్పడన్. 15

క. మతిహీనుని వలె మీఁదటి । గతి సెంచక నీదు సతినిఁ - గైకొని చనిదు
స్థితికిం బాల్పడఁ జేసిన । క్షితిలో ప్రజ లెల్ల నింద - సేయరె ? యన్నన్. 16

క. కావ్రనసీదానము మా । కేవిధమునఁగనిసఁజాల - నెగ్గైతోఁచెన్
భావంబున, నేనొల్లను । నీవేసుఖమొందుమింతి - నింగూడిన్నృపా. 17

క. కపటపుఁదా నేవలదను । జడిసితపసి, యనుచు నెంచి - సమ్మతిపడినే
నడిగియునడుగకమున్నే । పడతుకనర్పింతుననుచుఁ - బలికితివహహా! 18

శా. ఈకాపట్యమెఱుంగలేకయిపుడిం - దీసభ్యులాలింపఁగా
మీకుందారనొసంగుచున్నదదియే - మేలంచుభావించితిన్
గైకొన్నం జెడుఁబో? భరింపఁగలఁడే? - కాంతామణిన్ విప్రుఁడా
లోకింతున్ ద్వరయేలనంచుమదినా - లోచించితే? దుర్మతీ! 19

క. కాదెఱుఁగనివారమురయొ । ట్లాడినసమ్మదుము సత్య - మని, మేఁ మెదలో
కీడును మేలునుదలఁపము । బాడబులముగిక్కురింపఁ - బాడియెమమ్మున్. 20

క. తలఁపోకటియుఁబలుకొకటియుఁ । గలవారలనాశ్రయింపఁ - గారాదటయీ
వలవనిదానముదానమె? । పలుకంగాఁదగదె? కాని - పనియడియనుచున్. 21

గీ. జాయనర్పించినంతట - సంభవించు । చెట్టలన్నియు నెఱిఁగియుఁ - జెప్పవైతి
వించుకైనను నార! నీ - సంచుమాకుఁ । దెలిసెసరిసరి! నీకాంత - వలదువలదు. 22

గీ. పడరివాగ్దానమొనరించి - పిదపనాయ । భీష్టసంపూర్తిఁగావింప - కిట్లుకపట
తంత్రములుచేసితివిగాన - దానివలనఁ । బలికిబొంకినదోషంబు - గలుగునీకు. 23

వ. అని పలికిన. 24

ఉ. నిర్మలమానసుండు ధర - ణీవిభుఁడిట్లనియెన్ యిదేమయా!
ధర్మమిదెట్లగున్? వెలయ - దత్తముఁజేసినకాంత నొల్లకి
ట్లర్మిలినీవయేలుకొను - మంచువచింపఁగఁబాడియే? భువిన్
శర్మితొలంగుకార్యమును - నేనొనరింపఁదలంతునే? మదిన్. 25

ఆ. కోరియొసఁగుమనిన - దారనర్పించెద । నంటిమఱలవలవ - దనుటకడున
ధర్మమైనమాట - దత్తాపహారంబుఁ । జేయఁజాలనేను - శిష్టచరిత! 26

మ. అమరబ్రాహ్మణవృత్తి సంగ్రహణదు - ర్వ్యాపారులన్యాపకా
రమతుల్గోగణ జాలహంతకులు ధ - ర్మధ్వంసకుల్ సంతతా
క్రమకార్యప్రియు లాదిగాఁగలుగువా - రల్మేలుదత్తాపహా
రముఁగావించినవానికంటె ననిశా - స్త్రంబుల్ప్రబోధింపవే? 27

గీ. చానసుకుమారి కష్టసం - సారమెట్లు । జరుపుకొననేర్తు? ననియెడు - జడుపువలవ
దద్దిరైననునిచ్చెద - నిపుడుమీకు । వేఁడుఁడా! వాంఛగలవాని - విమలభావ! 28

ఉ. నావుఁడుభూసురుండునగి - నల్లవొమెచ్చితొసంగరాదె? ని
న్నాపటమైననీనుడువు - లర్థము లెంతయు రాజచంద్ర! యీ

భావము పూర్వపుణ్యపరి - పాకసముద్భవమౌను కోరితోఁ
గావలెనన్నఁగల్గదుజ - గంబునఁజేకుఱ దెల్లవారికిన్. 29

ఉ. ఇంతినొసంగి, 'వాంఛితము - నిచ్చితిబొమ్మనకింకనున్ 'సమ
ర్పింతునుమీకుఁగోరినది - తృప్తిగ' నంటివిచాలమేలును
మ్మెంతయుసంతసంబొదవె - నింకవచించెదఁగాని 'మానియ
త్యంతముగాఁగవేఁడెనుదు - రాశఁగలాఁ' డనియెంచకాత్మలోన్. 30

చ. తిపుటనుఁదీర్పఁగాననుమ - తించితివోటమదీయవాక్యముల్
దెపటకవేశ్మతోధనద - క్షీణమునంగలవారణోష్ట్రసైం
ధవరథయానభూషణ - ధాన్యములాదిగఁ గల్గుసర్వమున్
బ్రబవిమలబుద్ధినిమ్మ్రజన - పాలక! యంతియ చాలువేఁడితిన్. 31

మ. అటులైనన్ ధనదంగనన్ బడసిసౌ - ఖ్యంబొందుచుంజుమ్మనే
నటవీవాసముమాని సర్వజనస - న్మాన్యార్థమైనట్టి యీ
పుటభేదంబునసుండెదన్ దనివిమై - భూయిష్ఠభోగంబు లోఁ
దుటకీమాత్రము చాలఁజాలునిదియెం - తో గొప్పనాబోటికిన్. 32

క. అత్యాశతగదుగానయ । గత్యముఁగలవఱకు మితము - గానడిగితినో
సత్యవ్రత! యల్పంబన । కత్యర్థముగాఁగనెంచి - యవినాకిమ్మా! 33

క. ఇచ్చెదనంటివి వెఱచిన । మెచ్చరునినుసాటివారు - మేకొనునీకున్
హెచ్చగుపాపమువినుమా! । రచ్చకుపాలగుదుమవల - రాజన్యమణీ! 34

క. కీర్తిఁగొననెంచుఘనుఁడవ । కీర్తికిమదివెఱపుఁగొనఁడు - కింజూఁడుధరణీ
భర్తవుధర్మపథంబున । వర్తించుటమేలునీకు - వరగుణశీలా! 35

క. భక్తియువినయంబునునను । రక్తియుసౌజన్యమొరిమ - రాజులకు పరి
త్యక్తము సేయఁగఁదగనివ । యుక్తంబగునట్టి నడత - యెప్పుదెవనికిన్. 36

వ. కావున సత్యంబుఁదప్పకప్రవర్తింపుమనినదరహాసితవదనుండై విజయాశ్వుండతనికిట్లనియె

శా. భూగీర్వాణవరేణ్యా! మీరలుమహా - పూజ్యార్హప్రాయు లా
భోగజ్ఞాన విరాజితుల్ సుగుణ రూ - పుల్ గాన నన్నెంతయుం
డ్యాగింగా మదినెంచివేఁడితిరి మే - లయ్యెంగడున్నీకునా
వైగారాబము సంఘటిల్లెనగుటన్ - ప్రాకామ్యముల్ చేసితిన్. 38

గీ. ద్వాపరమునొంద కొసఁగితిఁ-దాపసేంద్ర! । యడిగినవియెల్ల, నసుఁడు మే-లయ్యెమాకు
మెచ్చితిని నిన్నునీవలె - నిచ్చినట్టి । పార్థివుఁడులేఁడు భువినిన్న - పాల! నిజము. 39

ఉ. కోరినవెల్ల నిచ్చితివి - కొంటి నసౌఖ్యతపః ప్రవృత్తికిం
దూరుఁడనైతి నాత్మఁగల - దుఃఖము నేఁటికిఁ దీఱెనింకసం

సారమహాసుఖానుభవ - సక్తి మెలంగెదనంచుఁ బల్కి యా
గారడపుం దపస్వి త్రుటి - కాలమునియోజనఁ జేసి యంతటన్. 40

క. బెగడొందిమానసంబున । వగగదిరిన వానివలె వి - వర్ణముఖుండై
జగతీవరుఁగనియిట్లను । సెగయార్పులునిగుడ, నోయి! - చెడితిం జెడితిన్. 41

క. నేజడమతినై బాగుగ । యోజనఁగావింపనైతి - నోహో! తెలిసెన్
వ్యాజము, వెతనొందుటకున్ । భాజనునిగఁ జేయనీవు - పాల్పడితివరో! 42

క. అనిపలికిననదియెల్లం । దునఁగీడుఁ పొసంగునొక్క - తోఁచదునాకున్
వినిపింపుఁడయ్య! యనియడి । గినన్నృపతింగాంచిమౌని - కినుకయొసంగన్. 43

క. అతనికినిట్లను, నోరీ! । మతిహీనుఁడ! యెఱుగనట్లు - మమ్మడిగెదవీ
చతురతకేమందును? నీ । సతినొల్లను సిరులుఁనొల్లఁ - జాలుఁజాలున్. 44

చ. మముఁజెఱుపంగ నెంచితగు - మాటలచేఁగడు జేలుపుచ్చి నా
ర్మమునునధర్మమాత్మనణః - మాత్రము నెంచక యిట్లుపుణ్యపా
పములవిచారమున్ విడిచి - ప్రాపని వేరఁగ వచ్చినంతన
క్రమమగుదుష్క్రియావిధులఁ - గారియ పెట్టియలంపఁ బాడియే? 45

ఉ. ఇచ్చెదనంటివన్నియును - నిందఱునున్ వినగొప్పగాఁగనీ
విచ్చిను వేఱుగాఁదలఁచు - టెప్పు డెఱింగితినోరి! నేవృథా
మెచ్చితిగానలేకనిను - మిక్కిలి యోగ్యుఁడ వంచునమ్మి, యీ
తచ్చనమాటలంగ్రియలు - తాపసవర్యులచెంతఁ జెల్లునే? 46

ఉ. వృద్ధుఁడనాట బాగుగవి - వేచనఁజేయఁగలేమిఁజేసినే
వృద్ధియుహానియుం దెలిసి - వేఁడకపోయితి, నైన? నోరి! య
శ్రద్ధనసర్వదానము నొ - సంగుటయొప్పునెనీకు మేలు మే
లిద్ధరలోననీచెయిద - మెవ్వరమెత్తురు? పార్థివాధమా! 47

క. నేనడుగుటకున్ మరచిన । వానిని నీవైనఁదెలుప - వలదే? మమునే
ల్లెనియుఁగికురించుటకుం । బూనిననీకెటులబుద్ధి - బుట్టెనవలుకఁగన్ 48

క. తమమాటలు మృదుమధురము । లమితకఠోరంబుహృదయ - మఱజాతులని
క్కముగఁదృణాచ్ఛాదితకూ । పములున్నపుల్ నమ్మరాదు - వారలనెపుడున్. 49

క. భూవరులతీరు వేఱొక । భావంబునునొక్కమాట, - పలుకరునిజమిం
తేవిధమునఁగావింపఁగ । నీవెంచితివో యెఱుంగ - నేరంబామ్మా! 50

క. పలదుపలదునీదానము । వలనంబొలిలేదుమాకు - వసుధామరుఁజి
క్కులు నెట్టెదగునె? యివ్వఁగఁ । దలపొదనకయున్నఁజెప్పఁ - దగదేమాతోన్. 51

క. అఱమఱతగదిఁకఁగదనఁ । క్కఱఁగొని వేఁడితినొసంగఁ - గలవని, నీకుం
గఱదజనింపకయుండిన । మఱియొక్కనినాశ్రయింతు - మర్మముఁ జెపుమా! 52

క. ఒవ్వనియీవియునీవియె? । నవ్వులపాలగుటె కాని - నలఁకుపవమాకీ
చివ్వవలదింక ననవిని । నివ్వెఱపడి యతనితోడ - నృపుఁడిట్లనియెన్. 53

క. అయ్యా! నానేరంబిపు । డెయ్యది? యడిగినవివేడ్క - నిచ్చెదనంటిన్
జెయ్యంబుమానియివ్విధి । నయ్యాముగానిందసేయ - వచ్చునె? నన్నున్. 54

మ. అనుఁడున్నానివకేణ్యాఁశోరి! వినుస - రై శ్వర్య ముల్లైందినే
ఘనతన్ బొందుదు నన్ననన్నునుసిరిన్ - గావంగ సైన్యంబుగ
ల్గినఁగాదే? సుఖముల్పొసంగునకటా! - లేకున్న విప్రుండువీఁ
డెనమాకెంతనికొల్లలాపెనె? మరా - హంకారుబౌదుర్జనుల్. 55

శా. ఏమోమాటలసందడిన్ మఱచినే - నీకోరికం జెప్పలే
దామూలంబుగ సర్వసంపదలుఁదా - నర్పించెనింకీభట
స్తోమంబీతనికేమిసేయుటకు? యి - చ్చ్యంగాపుగానుంటకం
చామోదించితి, సేనమీదనక నీ - వాసింపఁగాఁజెల్లునే? 56

చ "పదుగురిలోనొసంగనని - పల్కుటగొప్పతనంబుగాదుయి
చ్చెదననిచెప్పెదన్ మునికిఁ - జిత్తములోఁదమకించి యింతలోఁ
నెదవడరాదుకైకొనిన - నెల్లనుఁగైకొనుఁగాక సైన్యమున్
వదలెనితండుచాలుబల - వంతునకున్ సిరిగల్గకుండునే? 57

చ. పదరకయుండిపిమ్మటనె - పంబులు కొన్నివచించియెట్లునీ
ముదుకనిఁబారఁదోలిసిరిఁ - బొందుదుఁగాక బలంబులున్న నా
కిదియొకలెక్కగా" యనుచు - నెంచియెఱుంగనివానిభంగిస
మ్మదమునఁజెప్పవై తివిటు - మాయెడఁజేయఁ దలంచుటొప్పునే? 58

క. కరిఁగొన్న నంకుశంబె । వ్వరిదోరి వచింపుమిపుడు - ప్రకటంబుగనీ
సిరినంతయునిచ్చియుభట । వరులనొసఁగవలయుననుచు - భావింపవొకో? 59

ఆ. అనుచుఁగనలిపలికె, - నతనిఁగన్గొని విజ । యాశ్వుఁడిచ్చినాఁడ - ననియెసైన్య
ములను, మరలతపసి-తలయూఁచియోజించి । యాడుఁగఱచిసంశ- యంబుఁజెంది. 60

క. గజిబిజిపడియిట్లనునో । యిజనాధిప! నామనమున - నింకనునొకయు
క్కజమగుశంకయొదవెనది । నిజముగఁగావింతుననిన - నీకితెఁగింతున్. 61

క. ఆలోపమపనయింపవి । చోలేదుసుఖంబుమాకు - నుడివోవును నీ
చేలబ్ధమైనదంతయుఁ । జాలఁగసంకటములొదవు - సత్యమునుమ్మా! 62

వ. దీనికేమియుపాయంబుఁ జెప్పెదవో యెఱింగింపుము. నేనడిగిన విధంబునఁ జేయఁజా
లవేని దత్తంబొనరించిన సర్వంబునుం బెట్టుకొని నీవే సుఖంబుల ననుభవింపుము. నే నెందేని
యుంజని యోగ్యులగు వదాన్యుల నాశ్రయించి వేఁడి వాంఛితార్థంబుఁ గొని సుఖంబున నుం
డెద, ననినఁ దనమాటలకుఁ దలంకక రాజిట్లనియె. 63

క. మునినాథ మీ కెయ్యది యై | ననునిచ్చెద శంకమాని - సన్నుడుగఁ గెం
చినదియు నేఁ జేయఁగవల | సినదియునుం జెప్పుఁడీ ! తాపస - సింపకనింకన్. 64

గీ. అనినవాచంయమీశ్వరుం - డవనివిభునిఁ | జూచియిట్లను మోజించి - లోఁ జెయిపడి
పలుకుమడిగిన - విమ్మాట కలతఁబడకఁ | దగదు నీయిష్టమింక నా - తప్పు లేదు. 65

క. అనిగట్టిగఁ జెప్పిననగి | యనుమానం జేల నోమ - హాత్మా ! యేమై
ననునయ్యెనడుగుఁడిచ్చెద | నని చెప్పితి నిన్నిమాట - లననేమిటికిన్ ? 66

క. అతిమతిపడి మదిలోనే | మఱియొక విధమెంచికినుదు - మాటాడుదునే ?
వెఱవను పలుకుఁడ ! యనవుఁడు | నెఱిఁగెద నీమతము వినుము - హీవర ! కోర్కెన్. 67

వ. అనిపలికి వరానీశ్వరుండొక్కింత తడవు ప్రయోజనఁగా విచారించి. 68

క. మాటికి మాటికి నొక్కొక | సేటికి వేఁడుటయుఁ గొనుట - హీనంబది నే
నోటిల్లక పలసినయవి | ధాటిగ నొకమారె యడిగె - దన్ వినుమధిపా ! 69

మ. గృహదారా ధనవస్తువాహనభట - క్రీడావనాదుల్ కృపన్
స్పృహదీఱంగ నొసంగినాఁడవిఁకన - క్షీణోన్నతిం గొంటినే
మహదైశ్వర్యముఁ గల్గువాఁడఁగద ! నీ - మాడ్కిన్ మహీశత్వమున్
వహియింపందగునంచు నెంచితిఁగదుం - బ్రఖ్యాతిశోభిల్లగన్. 70

ఆ. రాజుగాకయున్న - రక్షించుకొను పెట్లు | బహుళమైనయట్టి - భాగ్యలక్ష్మి
నాధిపత్యమొసఁగి - యలరఁజేయుమనన్ను | ననిన, నిచ్చినాఁడ - నదియుమీకు. 71

క. మీరే నేఁడు మొదల్కొని | నారాజ్యంబంతటికిని - నాయకులనఘా !
కోరినవన్నియునిచ్చితి | గారవమున నెద్ది చేయఁ - గలదిఁక నముఁడున్. 72

క. సంతసమునన్నృపుఁగని యొ | క్కింత విచారించి విప్రుఁ - డిట్లనియెను నీ
యంతటివారలఁ గలరే ? | యంతయునొసఁగితివి వేఁడి - నంత నెభూపా. 73

క. కొఱలేక సర్వమును జే | కుఱగానియొకింత తలఁపుఁ - గొని తలఁకకయి
త్తఱి నీవు సేయవలసిన | చిఱుపనులొకకొన్నిగలవు - చెప్పెద వినుమా. 74

సీ. సర్వసర్వంసహా - చక్రప్రభుత్వప - యుక్తమామ్రదిక - నొసఁగవలయు
నొసఁగుటేకాకన - న్నొడయనిఁగాఁబ్రజ - ల్చేకొనులాగున - నేయవలయుఁ

జేయు టేకాకయే - చెట్టియుమనుఁ జెంద - కుండులాగునఁగాచి - యుండవలయు
నుండు టేకాకమా - యొద్దనే సేవకా - వృత్తినినీవు జీ - వింపవలయు

ఆ. నిదియనాయభీష్ట - మింతమాత్రముచాలు। నింకమీఁదనడుగ । నెదియునిన్నుఁ
బొసఁగునెల్లగతుల - భోగంబులట్లైన । నీమతంబదేమొ - నిజముఁ జెపుమ ! 75

క. అనినిర్బంధముగానడి । గినమునికోరికలనాల - కించినరేంద్రుం
డనుమానముమదిఁగదురఁగఁ । దనలోనిట్లనుచునపుడు - దలఁపఁగఁదొడఁగెన్. 76

క. ఇవ్వసుధామరవర్యుని । నవ్వడిఁగననిక్కమైన - సంయమియనరా
దొవ్వనికోర్కులఁగోరుట । నువ్వాడమెగానియెందు - కొఱకివితనకున్. 77

మ. ఇతఁడాకైటభదైత్యమర్దనుఁడొ భూ - తేశుండొ చండాంశువో
శతమన్యుండొ ధరాసురాకృతిని మ - త్సత్యంబునాదార్యమున్
ధృతియుంభక్తియుఁగన్గొనంగనిటకే - తెంచెన్ నిజంబింతయుం
కితరుండైన నసర్వమానసకదా - నిష్ఫంగివాంఛించునే? 78

ఉ. ఆకులుకాయలుందినివ - నాంతరభూములనుండి కోరిక
లొప్పికడఁబెట్టిసంతతము - బుద్ధిఁజలింపఁగనీకనిల్పియ
స్తోకతపఃక్రియానియతిఁ - జొక్కుమునీంద్రుఁడు బాహ్యకాంక్షచే
వ్యాకులమొందనెంచియిటు - యాచనఁజేయఁగనిందువచ్చునే ? 79

క. ఏతపసిమున్న రాజ్యం । బీతనివలెనేలుకొనెద - నిమ్మనితానే
భూతలపతినడిగె? నిదే । మోతంత్రముగాఁగఁదోఁచు - చున్నదినాకున్. 80

క. అడిగినవన్నియుఁదలఁకక । యొడఁబడియర్పింతువ్రతము - నుడుగఁగఁజాలన్
జెడుగొదవినమేలొదవినఁ । గడపటనేదైనదైవి - కంబదితలఁపన్. 81

మ. అనియోజించిధృతిన్ వహించితన స - త్యాచారదాతృత్వము
ల్జనముల్మెచ్చఁగ సంశయింపకపుడా - సర్వంసహాభర్తయ
మ్మునినాథుంగని, యోమహాత్మ! కొనుఁడా ! - మోదంబుతో మీకుస
ర్పణముంజేసినవాఁడ రాజ్యమును స - ర్వస్వంబునుందృప్తిగాన్. 82

క. వినుఁడా! మఱియునుమీరడి । గిననాలుగువిధములైన - క్రియలనుఁగావిం
తునుతప్పకమదిసంశయ । మునుఁజెందఁగవలదుసత్య - మునువీడుదునే ? 83

క. అనిపలికియించుకేనియుఁ । దనలోలోశంకింపకతఁడు - తత్క్షణమునఁబూ
జనమొనరించెను మునిఁబరి । జననికరానీతవస్తు - సమితింగొనితాన్. 84

క. పూతాక్షతాంబువులఁగొని । త్రాతారంమాంమదీయ - దానేనహరి
ప్రీతోభవతనియమ్మని । చేతులలోధారవోసె - స్థిరమగుభక్తిన్. 85

క. ఈరీతిని నిజరాజ్య । శ్రీరూఢిఁ గన్పణంబుఁ - జేసితపస్విన్
గౌరవమున నిజపీఠస । మారూఢుం గొనర్చి ప్రేమెక్కి - యపుడిట్లనియెన్. 86

క. జయలోకచక్రవర్తీ! । జయ తేజోకలితమూర్తి! - జయనుతకీర్తీ!
జయపుణ్యాభాన! పావన! । జయ సద్గుణభవన! దోష - జలధరపవనా! 87

క. దేవా! కోరినభంగిం । గావించితి మేలునొందఁ - గంటిని నేమీ
సేవకుఁడనై మెలంగెద । నావనిత యుమిమ్ముఁ గొలుచు - నయవినయములన్. 88

ఆ. సాధ్వి యగుమదీయ - జాయబాలకజాలఁ । బ్రియ మెసంగ నుపచ - రింపుచుండ
నెందుఁ గొఱఁతలేని - యిచ్ఛాసుఖంబుల । ననుభవింపుఁడిఁక - మునివరేణ్య! 89

క. మీరేయాజ్ఞ యొసంగిన । గౌరమునఁ దలఁ ధరించి - కావింపుదు నా
తీరునఁ గనిమరలనము । స్కారంబొనరించి మిగుల - సంతోషమునన్. 90

క. ధరణీపాలకుఁ డీముని । వరుఁడిటు మెదలితనిఁ గొలువ - నలయుచు మీఁదల్
నిరతంబు ననుచు సంతటఁ । బరువడిఁ జాటంగఁ బనిచెఁ - బ్రజలకుఁ దెలియన్. 91

ఉ. పౌరుల నెల్లరాఁ బనిచి - భక్తియుఁ గీర్తియు నగ్గలింపఁగా
మేరమెఱింగి మానినుఁడి - మీరక నాయెడ సోలె సంతతం
బారడి మొప్పఁ గొల్చివిన - యంబెసఁగంగ మెలంగఁగావలెన్
మీరలు మీరు మీరనుచు - మేకొనఁ జెప్పి నృపాలుఁ డేర్పడన్. 92

క. వారపుడు రాజుమాటకు । మారుంబలుకంగ లేక - మర్యాదితులై
యూరకతలలూఁచిసరే! । యారీతిగ మెలఁగువార - మనిర ప్రీతిన్. 93

గీ. ఇటుల సంయమివరుఁ డామ - హీశు నేఁచి । యతనిపత్నిని మఱి యును - నతిశయించు
సకలసామ్రాజ్యపదవిని - సంగ్రహించి । యుగ్రకౌశికుచివత్వంబు - నొసఁగి వేడ్క. 94

క. తనయిచ్ఛ లాగుదుశ్శా । సనములఁ గావింపఁ గాంచి - జను లెప్పుడు నె
క్కనివాఁడు గుజ్జు మెక్కిన । వెనుకయ్యో నుముందటంచు - వికవికనవ్వన్. 95

క. వారలపరిహాసోక్తుల । తీరున్ బరికించి యట్టి - తెక్కలిముని తా
పౌరులఁ గనికలుగని గం । భీరత వహియించి తిట్టి - వెఱపించుటయున్. 96

క. ఊఱువెఱుంగడు రాజనుటకు । గుఱుతా? యిదివీనికింత - కోపమదగునే?
యఱజాతియనుచుఁ జిట్టిన్ । జిఱచిఱలాడుచుఁ గలంగి - చీరికిఁ గొనకన్. 97

క. వీనికి వెఱచెడివారి । చ్చోనెవ్వరుగాని రాజు - చూచినఁ గినియున్
బోనిండఁ నిశాధక । మానంబున నుండిరచటి - మాన్యులనుఘమల్. 98

క. ఆసమయంబున మాయా । భూసురుఁ డుల్లాసమెదమ - బొదలఁగ దనకున్
దాసుండై నిజకల్పిత । శాసనసంబద్ధుఁ డైన - జనపతిఁ గని తాన్. 99

వ. మందహాసవదనారవిందుండై యతనిఁజేకంజేరి యిట్లనియె. 100

ఉ. ఓవిజయాశ్వ! నీప్రమది - నోపక వేఁడినవాని నెల్లని
చ్చావిధి నిచ్చి లోకమున - శాశ్వతకీర్తికిఁ గర్తవైతివి
ట్లీవియు భక్తియుం స్మృతియు - నెందును జూచియెఱుంగ నెప్పుడున్
నీవలె నిమ్మహిం గలుగ - నేతయొనండొగెంగులాంగనన్. 101

ఉ. సంతసమయ్యె నాకుమది - సర్వముఁ జేకుఱినట్లుగాఁగనూ
హించితును గాని, యైన నిపు - డింకొక యోజనఁ గల్గె వింటె? నీ
కాంతయనన్యయత్రావనవి - కర్థసుందరమూర్తియంతెగా
గొంగసముఁగోమలాంగినిజ - మెన్నఁగ నేజగంబునఁ జాలఁగన్. 102

గీ. వయసుఁగలదానికినిముది - వస్తునకును | నెటులపొత్తగు నెద్దుతా - నెండలోని
కీడఁజచనుదున్న నీపల - కీడ్చునెడి | జాపసరిపపదంతరం - చేవకేల. 103

క. వినుమా! నాదేహస్థితి | మునుపటిలాగనఁగరాదు - మదిసితిచాలన్
ననుఁజిప్రకునను చులెక్కఁకుఁ | గొనరెవరును నీకుభక్తి - కుదిరెను నాపై. 104

క. వయసుఁగలకాలమంతయు | వ్యయమె నరించితి నినుమ్ము - వ్యర్థంబుగ నేఁ
బ్రియమున నేఁటికినీదగు | దయనొకసంసారినయ్యుఁ - దలఁకెద జరకున్. 105

సీ. బారెమునడిచినఁ - బాదములు తపంబడు - సడలెమైబిగిసుంత - శక్తిలేదు
గట్టిగామాటాడి - నట్టిశయులపట - జనియించు మునువలె - వినవు చెవులు
దూరపుదృష్టి నశించెఁ - దొరకొనెఁ బెనుకాస - వికృతిగాత్రములు - వెలికిఁదోఁచెఁ
దంచలింపఁగ సాగె - దవడలు వ్రేలెను - దంతపటుత్వంబు - దప్పిపోయె.
గీ. క్రమముగాయిట్లు ముదుకల-క్షణములెల్ల నొక్కటొకటిగఁ బొడమిన - నొప్పిపదొడఁగె
నింతెజవమునశకాటఁదా - నేలిగొనక | నేయునేకాపురంబునీ - జూయ చెపుమ! 106

క. ఇంతటివృద్ధుఁడనయ్యును | నింతులపై మమతమాత్ర - మెపుడును విడద
త్యంతంబది యగుటనెయి | ట్లింతయు నిను వేఁడికొంటి - నిపుడాసక్తిన్. 107

గీ. కోరియైశ్వర్యమంతయుఁ - గొనియునిష్ట | సిద్ధిగాఁజాలదనియెదు - చింతదోఁచె
వనితనను మెచ్చదగుటనీ - వైభవంబు | లెల్లవలదింక మరలనీ - కిచ్చివనెద. 108

గీ. అటులఁగైకొనఁగావొల్ల - నందువేని | యడఁపుమెట్లైన వామనో - వ్యథయుఁగొంకుఁ
జెట్టునాటితివవివృద్ధిఁ - జెందునటుల | నీరుఁబోయకమానుట - నీకుదగదు. 109

ఉ. పంబినవేడ్క వేఁడితివి - భంబనినీబహుళార్థ రాజ్యభో
గంబులుసర్వముల్, మిగుల - గౌరవమొప్పఁగనిచ్చినాఁడనై.

వంబోలిలేదునమ్మా! జన - నాయక! బోఁగనఁజేసి మేము హా
ర్షంబునజెందుభఁగినివ - శంబొనరింపుము మాకునీసతిన్. 110

క. ఆరీతిఁజేయకుండిన । నారీమణివలచుననుచు - నమ్మఁగఁజాలన్.
భూరమణ కోరినాతోఁ । జేరివిడకఁగాపురంబుఁ - జేయ దలంచున్. 111

క. ఎంతటినేర్పరియైనను । నింతికిమనసెగలుగకున్న - నెట్టంగినిఁగా
వింతునుసంసారమునొక । సుంతైనసుఁ గలదెచెపుము - సుఖమట్టితతిన్. 112

గీ. ఒల్లకలయించుచుండెడి - యువిదతోడఁ । గాపురముఁజేయుటెంతయుఁ - గష్టతరము
కొఱవిఁగొనినడితలగోకు-కొనినయట్లు । గాదె? సంతృప్తియెవ్వధిఁ-గలుగుగృహికి. 113

సీ. ముదితరో! నాకొక - ముద్దుపెట్టుమటన్న - ముదుకకేమిటికంచు - మోముఁద్రిప్పి
కాంతాశిరోమణీ! - కౌఁగలీవేయన్న - నదలించిబెదరించి - యవలికేగి
సకియనీమోవిపా - నకమానిమ్మన్న - చుఱచుఱచూపులఁ - జూచితెగడి
చెలువనీగబ్బిచ - న్నులనంటనిమ్మన్న - వెగటొందినెటికలు - విఱిచి నవ్వి

ఆ. పలుకవేయటన్న - నలిగిమానముఁబూని । సరసముగవచింప - విరసమొంది
యలఁచుబోటిఁగూడి-యక్కటా! సంసార । మెవఁడొనర్పనేర్చు?-నేమిసుఖము! 114

ఆ. సతికిబుఁరుషునకును - మతిమతిగలియక । యుండెనేనికష్ట - మొదవునిజము
చుట్టుకొనెడిచాప - కట్టడియాలునై । యున్నఁదృప్తినెటుల - నొందుమగఁడు. 115

వ. కావున. 116

ఉ. వంచనవీడినీవుసని - వారిజగంధికిమత్ప్రభావమ
గ్గించివచించిరక్తిమదిఁ - గీల్కొనురీతిననీతులంబ్రబో
ధించికలంకమాన్చితగు - తీరుగనఁదోడ్కొనిరమ్మునీనుడిన్
మించిననేన వచ్చెదను - మీఁదటనెవ్విధినైననయ్యెడన్. 117

క. ఏమనునో, నీవువినం । గామానినితోడనేమ - ఖాముఖిఁదెలియం
గామాటలాడవలయున్ । మోమోటంబేల? యింక - మదమదయేలా? 118

క. ఆధవళాబ్జనయనమా । స్వాధీనంబై మదాజ్ఞ - జవదాటకని
ప్రౌఢమతివెలఁగుతత్వము । సాధించెడిదనుకనీవు - చనరాదెందున్. 119

క. అనియాజ్ఞాపించినమా । యనుమతిఁదలఁదాల్చిపోయి - హరిమధ్యనువే
గొనివచ్చెదమీచెంతకుఁ ! గనుడికనమకూలవతినిఁ - గానొరింతున్. 120

క. అనిపలికిపిలువఁబనిచెన్ । మనుజేంద్రుండపలనేగి - మంజులవాణిన్
ఘనవేణిన్సుశ్రోణిన్ । వనరుహసంకాశరమ్య - పాణిన్రాణిన్. 121

చ. పతిపిలువంగఁబంచుటయు - భామినిచాలఁగసంశయించియీ
గతిఁబనరాణివాసమునుఁ - గాదనకొయ్యనఁదాసభాంతర
క్షితికిపుడేలరమ్మనియెం? - శీఘ్రముగా, నటసంతసంకట
స్థితియదియేమిచేకుఱెను - దింగడుచిత్రముగాఁగఁదోఁచెడిన్. 122

క. కారణములేకపత్నికే । లారావించున్ ? విభుండు - లంఘ్యంబగును
ర్వ్యారమణానిశాసనమున్ । మీరిచరింపంగఁదగునె ? - మృదునకునైనన్. 123

క. తెలియనివాఁడాతానే । తలఁపునరమ్మనియెనొక్కొ - తగదీకార్యం
బలఁతియసర్వంబనినేఁ । దలఁకినఫలమేమిగలదు ? - తప్పదుచనకన్. 124

ఆ. అనుచునిశ్చయించి - యంతఃపురమునుండి । వెడలెఁగొలువుకరుగ - విద్రుమోష్ఠి
తనదువేషమప్పు - మునునుండివెలువడి । మెఱయునట్టికాంతి - మెఱుఁగువోలె. 125

మ. పతియాజ్ఞన్ శిరసావహించినపుడుం - బ్రహ్లాదమొప్పన్ యశో
వతియవ్వేళకువచ్చెమత్తకరిచే - నన్మందయానంబునన్
సతులెవ్వంకలఁగూడిరాగవిలస - త్సౌందర్యసౌభాగ్యసం
యుతసమ్మోహనవిగ్రహంబనఁగఁదా - నొయ్యారమొప్పారఁగన్. 126

క. ఆరమణీమణిదివ్యా । కారంబునుజగ్గునిగ్గుఁ - గనుఁగొనిసభ్యుల్
దారునతనువ్రెలుంగఁగ । నేరకఁగూర్చుండిరట్టె - నిశ్చేష్టితులై. 127

చ. అతివనుఁగాంచిహానియహా - హా ! యిదిజూడఁగ మేఘమధ్యని
ర్గతమగుచంచలాలతయొ - కైరవబాణునిసాయకంబొయా
రతియొకొ జీవముల్గలుగు - రత్నపుబొమ్మయొలేకయామినీ
పతికళయోయటంచుమదిఁ - భావనఁజేయఁదొడంగె మెచ్చితాన్. 128

మ. అపుడాసుందరపూర్ణచంద్రముఖిదా - యన్ వచ్చి సందేహమున్
ద్రపయున్ భక్తియుసంభ్రమంబు వెఱయున్ - దైవాఱ తేజంబుచే
త్రిపురధ్వంసినిఁబోలుహానికినిబ్రు - ధ్వీభర్తకున్ మ్రొక్కిగా
ఢ్యపురీతిన్ వినమించిచెంతనొక యో - రన్ నిల్చియున్నంతటన్. 129

ఉ. రాజటుచూచియోమదమ - రాళసమానవిలాసయాన ! న
న్నీజటిరాజ్యమున్ సిరులు - నిమ్మనినిన్నును వేఁడవేఁడినన్
భాజనమైనకావ్యమని - భక్తిననంగితి మాటఁదప్పకన్
భూజనులెల్లమెచ్చుముని - పుంగవునింబరితృప్తుఁజేయుమీ! 130

క. నియమంబువిడిచిసిరిపైఁ । బ్రియమునసెట్లొసఁగకుందు - వేఁడిన 'ధర్మో
జయతి' యనుమాటవినవే ? । భయమొందుమెసత్యధర్మ - పథవర్తిమదిన్. 131

ఉ. కావునరాజ్యమున్ మఱియుఁ - గాంచనవస్తుసమూహదాసదా
సీజనహర్మ్యసౌధచయ - చిత్రవిభూషణరథద్విపాశ్వముల్
సిద్ధముసేనసర్వమును - నేఁడుమొదల్కొనుఁదైన మౌనికిన్
గైవశమైనసొమ్ముగదా లేఁ - గన్ జనదీతని యాజ్ఞ సెప్పుడున్. 132

క. నాయెడల నెటుల మెలఁగుదు । వోయటుల నె మెలఁగితృప్తిఁ - బొందింపుము సా
ధ్వీ ! యుక్తమునీకిదెకడు । శ్రేయంబనితలఁపు మెదను - చేకుఱుశుభముల్. 133

క. మునినాథునియాజ్ఞనుమీ । రినవాడగు దానఫలము - రిత్తయగుంగా
వునసీపాతివ్రత్యం । బునుసంరక్షించుకొనఁగ - బోలుం దరుణీ! 134

క. ఎప్పుడెక్లెయ్యది సెప్పిన । నప్పుడట్లయ్యదియె సర్వు - మరమరపిడెనీ
వపరాధ మొదవెనా? భువి । నపకీర్తియుఁ దూఱుఁ ఘమ - నందుదువబలా ! 135

క. అనిపల్లభుఁ డాజ్ఞయొసఁగ । గిననివ్వెఱపాటుగదిరి - గిరికుచమారా
డిన నేమిసెప్పఁగలుగునొ । యని కొంకునుజింతమీఱ - నప్పుడెడలోనన్. 136

మ. అకటా! పూనివిరుఁడు వేఁడెననిప్రా - జ్యంబైన రాజ్యంబుతో
సకలంబర్పణఁజేసి చాలకసతిన్ - సాధ్విన్ననున్ సన్మెపెం
చక నెభ్బంగిన సంగయోగ్యమనితా - త్మాభర్త ; యర్థాఁగిని
ట్లొకఁడాసించిననిచ్చువాఁడుఁగలఁడే ? - యోజింపరాదే ? మఱిన్. 137

క. సతినితరునకొసఁగుట స । మ్మతినన్యుఁడుగొనుటతగునె ? - మతిమంతులుస
త్కృతియందురె ? దీనినియీ । క్షితినెందునువిననియట్టి - చిత్రముపొసఁగెన్ 138

క. పరపురుషులఁగనియెఱుఁగని । తరుణిఁబరాధీనఁగాఁగఁ - దలఁవ్రాసిన పం
కరుహాసనునవరేఁగా । కొరులననంగార్యమేమి - యున్ లేదెన్నన్. 139

క. అనఘ ! యిదికదుఁబతివ్రత । యనఁగానుతికెక్కె గోరు - టన్యాయంబౌ
ననరాదె? నృపతి, దానం । బనఁగానిట్టిదియె ? యిట్టి - యాజ్ఞయుఁగలదే ? 140

చ. ఒడఁబడియెవ్విధింబరుని - యొద్దనొసర్పుదుఁగాపురంబునె
క్కడివికటంపుధర్మమిది, - కష్టముచేకుఱెనేమిసేయుదున్ ?
చెడుపనియంచుభూవిభుఁడు - సెప్పినమాటనుమీఱసాధ్యమే ?
కడఁగిననుండయామతినిఁ - గావఁగలారెవరింకనీశ్వరా ! 141

క. అడిగినదానినొసంగుట । విడువంగా రానివ్రతము - పృథివీపతికి
ట్లడిగినవేదంబిప్రుడీ । జడదారిదిగాక రాజ - చంద్రునిదగునే ? 142

క. వాడబుఁడుజాయనిమ్మని । యోడకఁదగదనక నడిగె - యోగ్యంబనితా
తోడనెయొసఁగక మఱిమా । టాడుసెపతియతనినేర - మగునేర్పుదియున్. 143

క. సత్యాత్ముఁడనఘుఁడసదృశుఁ । డత్యర్థార్థప్రదుఁడుగుణాధారుఁడుదు
ష్కృత్యవిదూరుఁడుదలఁపఁగ । నత్యంతీనుఁడనంగ - నగునే ? నృపతీ౯. 144

క. అతఁడేమిసేయు ? నాదులి । ఖితమివ్విధినుండెతపసి - కి౯ననుగోర౯
మతిగలిగెదైవగతియా । క్షితినెవ్వరుగడువగలరు ? - చింతించినచో౯. 145

ఆ. ఇటుకుదినదినంబు - నెందఱర్థులువచ్చి । కోరివలయువానిఁ - గొనుటలేదు
నేనెఱుఁగనీమ - నింబోలుయాచకు । నెందునుండివచ్చె - నిందితండు. 146

క. వచ్చినవాఁడెడియడిగిన । నిచ్చుఁగదా ! యనుచుఁగోరె - నిమ్మనినన్ను౯
మెచ్చి ; యనిచానమదిలో । హెచ్చుగఁజింతించిమరల - నిట్లనితలఁచె౯. 147

ఆ. అవనిలోనదాత - యర్థులఁబిలిపించ । వలెనె ? తమకుఁదాను - వత్తురెఱఁగి
ఫలయుతంపుఁదరువు - పక్షులఁజీరునే ? । చెలఁగివానికవియ - చేరుఁగాని. 148

క. పతియాజ్ఞమీఱినడుచుట । సతికి౯ధర్మంబుగాదు - చర్చింపఁగస
మ్మతమైననుగాకున్నను । ప్రతిపలుకకసెప్పినట్టి - పనిసేయవలె౯. 149

చ. పతికిహితంబుఁగోరునది - భార్యయనంబడుఁగాని పూనిదు
ర్గతులఁజరించుచుండునది - కాదుకులాంగన, యట్టికాంతదు
ష్కృతఫలమొందఁబాలగుఁగు - శీలయనంబడునంద్రు; నేమది౯
ధృతినివహించిమద్విభుఁడు - దృప్తినిఁజెందువిధి౯ మెలంగెద౯. 150

గీ. విభునకపకీర్తిఁగలిగించు - వెలఁదియును వె । లందియే ? యదిహాలాహ - లంబుగాని
నేనునాపతియాన్నతిఁ - బూనిచేసి । యతనిఁగీర్తిభాజనునిఁజే - యంగఁదగును. 151

క. అనిపెక్కువిధులఁదనలోఁ । గొనకొనియోజించుచున్నఁ - గోమలిఁగనియా
మునికోపాటోపంబున । జననాథునివంకఁజూచి - సహాసహితుఁడై. 152

శా. ఓహోహో ! తెలిసె౯భవత్కపటనీ - చోద్యోగమోసజ్జన
ద్రోహీ ! 'యాచననిసమ్మతింపకుమునీంద్రుంజేరఁగా, నంచునీ
వీహేమాంగికిసన్నఁజేసితివియిం - కెట్లిచ్చగించు౯ ? ఘనం
బీహేవాకమునీకుఁగాకకలదే ? - యింకొండ్లకెందు౯ ధర౯. 153

క. నిర్మలమతివైక్రియమున । ధర్మాధర్మములఁదెలిసి - తగఁజెప్పినన
న్నిర్మలిఁజేకొనకుండుదె ? । దుర్మతమునఁనుండి యొసఁగు - దువె ? నీదుసతి౯. 154

క. ఛీ ! నీకుంజెల్లదుయీ । దానప్రతిమింకవిడివ - దాన్యుఁడననుట౯
మానుమువేలదియనికడు । హీనంబుగఁబలుకుటయు మ - హీపతిచింతె౯. 155

క. కపటమెఱుంగనినాకుం । గపటకళంకంబునొకటిఁ - గలిగింపకుఁడా !
చపలాక్షికిఁగనుసన్నల । నెపుడొసరించితి ? మునీంద్ర ! - యిట్లనఁదగునే ? 156

గీ. దైవమెఱుఁగును నాయెడఁ - దప్పు లేదు । మిమ్ము సేవింపకున్న ? యీ-మించుబోణి
చేకొనుఁడు మీధనంబయ్యెఁ-జెలువ నింకఁ । గోపమొందంగ మీకెందు-గొదువ గలదు. 157

వ. అనిన నాగ్రహంబు మానియుక్కింత దడవు యోజించి యాచంచలాక్షి నీక్షించి, మందహాసం
బొనరించి విజయాశ్వునకిట్లనియె. 158

క. గుణపతిగాఁ దోఁపదు దు । ర్గుణములకున్ నిలయమిది, య - గుంగాదనవే
మణిరదన నీవు సెప్పిన । యణఁగిమణఁగి మెలఁగుచుండు-నా? యిఁక మీఁదన్. 159

గీ. దంతి తనముశిరంబుపైఁ - దానమన్నుఁ । జల్లుకొనినట్టులయ్యెనీ - చందమిపుడు
గన్న, నాచేతఁ గల త్రాట - నన్ను నేన । గట్టుకొంటినినిన్నన్నఁ - గలదె ఫలము? 160

క. మాపడఁగదనుటఁ దెలిసియు । నీకాంతకు మించువార - లిఁకలేమిని నేఁ
జేకొనఁదలఁచితిఁ, గపటపు । నేకరణిం జేయునొక్కొ - యాచెడిపె, నృపా! 161

ఉ. ఇంతటిదుస్స్వభావయగు - చేడ్పడఁ బల్కక కోరినంతయు
క్కింతయుఁ గొంకులేక సతి - నిచ్చెదనంటివి మంచిదైనయ
ర్థింతువె? సత్యభాషియను - పేరువహించుటకిట్లు చేసితా
సంతసమయ్యె నీకపట - జాలమెఱింగితిఁ జాలమెచ్చితిన్. 162

క. తొలుతనిది చెడిపెయగుటం । బలికినమారాడకపుడె - పరువుగఁజనియ
న్యులవేఁడికొనవె? ననునీ । వలయింపఁదలంచి తెలుప - వైతివి కాదే? 163

క. కోఱగానిదానమును నే । నెఱుఁగకఁ గైకొంటినింక - నేమనినను జే
కుఱుచేమిగలదు? నేఁడీ । యఱగొఱనాయందె పొసఁగె - నకటా! చెడితిన్. 164

క. అనివానివగచి పలుకుట । వినిశాంతునిఁ జేయునట్టి - విధమెట్లనియా
జననాథుఁ డెంచి మిక్కిలి । వినయంబున నిట్టులనియె - వెగటొందక తాన్. 165

చ. మిముఁ గికురింపలేదుకడు - మీయెడలం బ్రియమొందియున్న దీ
రమణి తలంకనేమిటికి? - రక్తినిఁ గూడి యభీష్టయోగ్యభో
గము లెసఁగంగ భూవరని - కాయముగొల్వఁగ రాజ్యపాలనం
బమరఁగఁజేయుఁడయ్య! కృప - నారయుఁడయ్య! మమున్ బుధాగ్రణీ! 166

క. ఈనుదతి సాధ్వి మీదగు । శాసనమును మీఱదిపుడు - జాలదహితమున్
జేసిననావైగలదా । దోసము, శిక్షింపుఁడట్టులఁ - దోఁచిననన్నన్. 167

క. అనిచెప్పిన మంచివికనుఁ । గొనియెదనుగదా! యిదెంత - గుణవతియో యిం
తనె వేగిరపడియట్టి । ట్టనపలుకునె? యెఱుఁగవచ్చు - నా వివరంబున్. 168

ఆ. అతివ యెట్టిదైన - నయ్యె నేఁ జెప్పిన । మాడ్కిఁ జేయుచున్న - మాకుఁ జాలుఁ
గొయ్యపిల్లిదైన - కాదువేమి? యెలుకల । నలమిపట్టెనేని - యదియె మేలు. 169

చ. అనితలయూఁచి చూడ్కులున్న - పొంగనవైభ్రమించఁజేయఁగ
న్గొనివిజయాశ్వుఁడత్తఱిని - గొబ్బున నింతికిఁ గన్నుసన్నఁ జె
ల్పినపతిభావముం దెలిసి - లేమ తలంకును సంభ్రమంబునన్
మొనయఁగ నాసతోడ ముని - ముఖ్యునిఁ గన్గొని మానసంబునన్. 170

సీ. గాంగేయమయచేల - గాంగేయపరిపాల - సర్వేశచక్రభూ - సాధుహార
భూదేవనయపక్ష - భూదేవసంరక్ష - పాపసన్నిభవ్యరూ - పాపహార
నాగేంద్రశయనిత్య - నాగేంద్రనుతసత్య - చారిత్రరమ్యావే - సాధుహార
పుష్కరహితభాస - పుష్కరమునివాస - పదములానర్ఘభూ - పాపహార

ఆ. దీనపోషనాప - తీవ్రతాత్త్వమునకు । భంగ మొందనుండు - భంగిఁ గరుణఁ
గాపుమనుచు భక్తి - తో వినుతించియూ । యతివతలఁకుమారి - నృపతివహించె. 171

ఉ. చన్నుల బ్రేగు సెన్నడుము - సైఁచఁగలేక పియూష భృంగపం
క్తిన్నగఁ జాలు ముంగురులఁ - దీరుగఁ గట్టిటుఁ బాయవీటుచుం
బన్నగఁ దాఁగరాంగుళులఁ - బయ్యెదఁ జక్కఁగ నొత్తుకొంచు మై
వన్నియ మీఱ వచ్చి ముని - వర్యున కొయ్యన మ్రొక్కి యిట్లనున్. 172

క. వీడక నేఁడాదిగమి । మ్మేడుగడగ నెంచి భక్తి - నెల్లప్పుడు నే
వేడుకతో మాటకుబదు । లాడక మెలఁగెదను సంశ - యము వలదనఘా ! 173

క. మీరలుకోపించినరొ । వ్వారిఁక మమ్మాదరించు - వారలు ? మమ్మే
తీరునఁ జూచినఁ జూడుఁడు । నేరంబిదియనుచుఁ బలుక - నేర్తుమె యనఘా ! 174

క. నావుఁడు ముని యిట్లను నా । రా వింతలు నీ పలుకులు - రాజతఁడుండం
గావగ్గను నేనోడయఁడఁ । గావలయునె ? యిట్టి వెఱ్ఱి - కలికి యున్నే ? 175

క. క్రిగ్గాడి మునుకఁ శేతని । పగ్గియకుం గొదువ రాజ్య - పాలనమా ? యం
చెగ్గాడి పరిహసించెద । వెగ్గాడఁగఁ దగునె ? మునుల - నిపెయుంబోలియే ? 176

చ. తగదిటు వల్కఁగాననినఁ - దాపస శేఖర ! మారవైరిసా
క్షిగ నకలంక బుద్ధిని వచించితి నేమియు గేలికొందునే ?
తగనిఁక నన్నుఁ గూడి సుఖ - దంబగు రాజ్యము నేలుఁడయ్య ! పెం
పుగ, భవదాజ్ఞఁ బందలను - బూని మెలంగెదఁ దృప్తిచేకుఱన్. 177

గీ. అనినవిని చాలఁగా ముద - మందితపసి । మంచిదట్లైన నేసమ్మ - తించినాఁడ
నీవు నాదానవిది మొదల్ - నీకు మొదటఁ । జెప్పవలె నొక విషయంబుఁ - జెలువ! వినుము. 178

క. తిలలుం దైలము పుష్పం । బులునుం దావియును దుగ్ధ - ములు నీరంబుం
బలెఁ గలిసి యభేదముగా । మెలఁగంగావలయు నింక - మీదట మాతోన్. 179

క. చెప్పినపనిఁ జేయుటకుం | దప్పఁగ రాదలఁతి గొప్ప - తగుఁ దగదనరా
దప్పగిది మెలఁగకుండిన | ముప్పను గలిగింతు నీవి - భుసకును నీకున్. 180

క. హనుమంతఃపురమునకుం | జనుదెంచెద నేను ననిన - చంద్రాననమే
లనియాజ్ఞఁ గొని కయంబున | పనికిని మొదవని మొనాత్మ - పతిఁ గని భక్తిన్. 181

గీ. అతఁడొకింత యుశంకింప - కరుణమబల! ; పావనాకారుఁడగు వాని - భావమెఱిఁగి
యాజ్ఞఁ దలఁ దాల్చి వర్తింపు-మదియ కీర్తి | యనియె, వందన మొసరించి-యతివ సనియె. 182

చ. అటులఁ గులాంగనన్ బరుస - కష్టముమున్ బొసరించి శీఘ్రతం
దటుకున రాజ్యమున్ సిరులు - దత్తమొసర్చి పరిద్రుసట్లుం
కటములనొందఁ బాల్పడియుఁ - గష్ట అఁ జెందకయున్న రాజున
చ్చటఁ గలసభ్యులట్టెఁగని - చాలఁగ భీతిలి దుఃఖితాత్ములై. 183

క. కులసతులును సుతులును మి | త్రులు ఘనము ప్రాణములకు - తుల్యములు సుఖం
బులకుం బాదీనాల్గును | గలవైనను వీని విడువఁ - గాఁ దగదనరే ? 184

క. ఇదియోగ్యమయోగ్యంబని | మది నెంచక శేఁకమాని - మక్కువపడియీ
ముదుకఁ డడిగిన నృపుఁడి | చ్చెదననఁగా నగునె ? తాను - చెడుట నెఱిఁగియున్. 185

ఆ. యాచకులకు వాంఛి - తార్థంబు లిచ్చిన | వారుఁ గలరు గాని - వసుధలోన
నితని భంగి నాలి - నిచ్చినవారు లే | రెందుఁ గొనినవారు - నెందు లేరు. 186

సీ. అగ్నిసాక్షిగఁ బెండ్లి - యాడిన భార్య నే - మనిరాజు మునికిచ్చె - ననెడివారు
నడుగఁగాఁ దగువాని - నడుగ కిల్లాలినే - ట్లర్థించె నీవిప్రుఁ - డనెడివారు
వేఁడిన నొసఁగె భూ - విభుఁ డొల్లననలేక - యతని సద్వ్రతమది - యనెడివారు
నిచ్చెదననినంత - నే మూర్ఛవనకఁ దాఁ - గొనుటయి తాముని నేర - మనెడివారు.

గీ. వారెఱుంగని ధర్మము - ల్వానుఁ గలవె? | మనము పలుకంగ రాదిపు - డనెడివారు
నిటులఁ గోరుటఁ దెలియ లే - కీనృపాలుఁ | డక్కటా! మోసపోయెఁ దా-ననెడివారు 187

క. ఇటువంటి యీవి మున్నె | చ్చట నేనియుఁ గలదటంచు - జనులాడఁగ మీ
రెటనైన వింటిరే? యని | కటకటపడువారు మిగులఁ - గలఁగెడువారున్. 188

ఆ. నీచుఁడనుచు మునిని - నిందించువారును | తప్పు నృపతిదనుచుఁ - దలఁచువారు
నసుచు పెక్కుగతుల - నావేళ గుసగుస | లాడుచుండిరెగ్గు - బుట్టెననుచు. 189

ఉ. అంతట తాపసప్రవరుఁ - డాదట మొప్పఁగఁ జెంతనుండు భూ
కాంతునిఁ జూచి, యోరాయి! చనఁ - గావలె మేమిఁక తామసింపరా
దింతటనుండి వేతనము - నిచ్చెదఁ గైకొని నీవు భక్తిమా
చెంతనజస్రమున్ గొలువు - నేయము పొమ్మిది యాజ్ఞ, చెప్పితిన్. 190

వ. అప్రమత్తుండవై ప్రవర్తింపుమని యాజ్ఞాపించి, మఱియుంగలుగు నావలసిన దత్యాలోచి
తంబుగా నేయవలసినపనులు నిర్ణయించి కొలువు సాలించి వెడలి, మహీవరార్హంబైన మహాదా
డంబరంబు విలసిల్ల శిష్య సమేతంబుగా మెల్లమెల్లనం జని, నిరుపమానమణి నికరశోభావి
రాజితంబును బహుతరచిత్రవిచిత్రాలంకారకలితంబును, పురందరమందిర సదృశంబును
నగు రాజగృహంబుఁ బ్రవేశించి, పరిజనంబులు సముచితోపచారంబులొనరింపనిం పైనయు
న్నతహర్మ్యాంతర్భాగంబున నొక్క మనోజ్ఞప్రదేశంబునందు తమకై యునుపఁబడిన
యుచితాసనంబులపై తానును గురుండును నాసీనులై, యిష్టాలాపంబులఁ బ్రసంగించుచు
న్న సమయంబున. 191

క. ఎవ్వరిపై నాగ్రహించునొ । యెవ్వరిని శపించునో మ - హీసురుఁడని తా
మవ్వగ్గుపగని భీతిలి । దవ్వగఁ జనినిలిచిరపుడు - దాసీజనముల్. 192

ఉ. చంపకగంధి యొకర్తు ముని - చంద్రుని సన్నిధి కేగుదెంచి భా
షింపఁగనోడి జిల్లవడి - చీకురవంబున మజ్జనంబుఁ గా
వింపఁగ వేళ యయ్యెనని - విన్నవపంతసమంది లేచిమున్
గుంపుఁదోలంచి పార్శ్వములు - కుంబరిచారిక లేగి నిల్వఁగన్. 193

క. ఇదె యిదె యిట్టిట్టని యొక । సుదతీమణి దారిఁ జూప - సుందరమగుత
త్సదనాంతర శిల్పంబుల । మది మెచ్చుచు వేగ నేగి - మజ్జనశాలన్. 194

ఉ. చేరినయంత నొక్కసర - సీదళసన్నిభ నేత్రమానికిం
గైరికరమ్య పీఠమిడి - కంకణఝుంకృతులుల్లసిల్లగా
సౌరభతైలమంటె, నొక - చంద్రసమానన నల్గువెట్టెఁ జె
ల్వార నొకర్తె వేజలక - మార్చెనుఖోష్ణ సుగంధవారిచేన్. 195

గీ. అటుల మజ్జనమొనరించి - యామునీంద్రుఁ । డపుడు పరిచారికానీత - మైనప్రవిమ
లాంబరంబులు ధరియించి-యచోటువాసి । సంతసము మీరభోజన-శాలకరిగె. 196

మ. అతివల్కొట్టిన కాంచనాసనముపై - నాసీనుఁడై భర్మని
ర్మితరంభాదళమందు షడ్రసములన్ - మింపొందురుచ్యంబులౌ
ప్రతి లేనట్టి పదార్థములెవ్వరు సగాఁ - బద్మాక్షి యొక్కర్తు స
మ్మతి వడ్డింపఁగ నారగించెఁ బ్రియమా - మాడ్కిన్ రుచుల్మెచ్చుచున్. 197

ఆ. అఖిలజీవులకును - నాహారమొసఁగు ప । రాత్పరుండు లోక - రక్షకుండు
వేడ్కఁదన కొకర్తు - వెట్టినయన్నంబుఁ । గుడిచి తృప్తిఁ జెందెఁ-దడయకపుడు. 198

వ. ఇట్లు భుజించి లేచి, సుందరీకరారవింద సంభృతసువర్ణ కలశముఖ వర్జమాన వారిధారా
క్షాళితకరచరణయుగళుండై, యున్నయతనిం గని యశోవతియను మఱి సకాగంబున 199

క. కుసుమసుగంధులు కొందఱు । గుసగుసలం బోయినవ్వు - కొనియిడమీఱి
దెసఁజను దెండనికొని చని । యసదృశమగు కేళికా గృ - హముఁ జేర్చుటయున్. 200

ఉ. అందలిశిల్ప చిత్రమున - కచ్చెరువొంది నుతించిచాలనా
నందముతోడ యోగ్యశయ - నంబునఁ దానుపవిష్టుఁడై నృపా
లేందుని సత్యమీ విధృతి - హెచ్చుగఁదోఁచిన మెచ్చియింకనే
సుందరిసాధ్వి మానిని య - శోవతి మానసశుద్ధిఁ గాంచెదన్. 201

వ. అని యోజించుచున్న సమయంబున. 202

చ. రయమునను గ్రుడుం దనతెర - రంబునకుం బగిసట్లు పోయి తాఁ
బ్రియమున మజ్జనంబు నొన - రించి భుజించి మునీంద్రుఁడున్న యా
శయనగృహంబు చెంగటికిఁ - జయ్యనవచ్చె గురు ప్రమోద త
క్రియలను నేర్పు మీఱగను - కించిదయొనర్పఁగ నెంచి వేడుకన్. 203

క. అటువచ్చి మందిరముఁ జొ । చ్చుటకు మదిన్ సంశయించి - చూచుచు నట వా
కిటనిలిచియున్న శిష్యునిఁ । దటుకునఁ దలయెత్తి కాంచి - దండనము నిడన్. 204

చ. సరసకువచ్చి యున్న పరి - చారికలన్ బెదరించి తిట్టియీ
చిరమరబుద్ధి మీకగునె ? - శిష్యుఁడు వచ్చిన వచ్చెనంచుఁ జె
ప్పరుగద! మంచిదయ్యెఁ దగు - భంగినిఁ దత్ఫల మొందఁజేతు నా
తరము నెఱుంగ రే మొకొ - కదా ! యికమీఁద నెఱుఁగవచ్చెడిన్. 205

క. అతఁ డెల్లభంగులను నా । మతికెక్కిన వాఁడనియును - మంత్రియనియు మీ
మతిఁదోఁచదె ? సామాన్యుని । గతి నెంచితి రింతలోన - గర్వమదగునే ? 206

క. మంచిదికా నిండింతనె । మించిన దద్దియును లేదు - మీ వంచనపం
గించెదనింకను జేయఁగ । నెంచినదంతయును జేయు - డిపు డరలేకన్. 207

క. ఆయంబోనాకడకున్ । మీ యేలికసాని రాక - మిముఁ బంచెనుగ
ర్వ్యాయత్తమతి, నిసీ ! మీ । రీయెడనుండంగవలవ - దిఁక పొండవలన్. 208

చ. అనిభయమొందనార్చి యతఁ - డంతట శిష్యునిఁ జేరఁ జీరియి
ట్లనియెను, కంటె ? వీరలయ - నాదర దుర్మత మిట్టిచెడ్డవా
రినిఁ దగునంచు నాకుపచ - రింపఁగఁ బంచెను యుక్తమే ? నృపాం
గనకిపు డెల్లి దఁ బయితిఁ - గల్గునె భక్తి ? దురాత్మ పత్నికిన్. 209

క. అట్టిదినాతో నెవ్విధి । గట్టుఁగఁ గాపురముఁ జేయఁ - గోరుం జెపుమా !
తుట్టతుదసబల తానే । కట్టడి తననుసకుఁ బూనఁ - గలదో యెఱుఁగన్. 210

చ. అదికడు మాయలాఁడి జర - తాంగుఁడనే నటుగాననేమి యా
వదఁగలిగించునోకపట - పద్ధతినొంటరి పాటుఁజూచి యీ
సదనము కేళికా గృహము - చయ్యననిచ్చటి కన్యలెవ్వరుం
గొదకొని రారుచిక్కువడి - కూతలువెట్టినఁగానియుం ధృతిన్. 211

క. ఏవేళకెటులనగునో । భావింపఁగఁదరముగాదు - బాసటయిచ్చో
నీవే ! కావున నెందుం । బోవకు మీ ! కాచియుంట - పోలును నీకున్. 212

వ. అని యంచయును విసంబలికి యుగ్రునిఁబనిచి పిమ్మట. 213

క. మునికనలునఁదనపలుకులు । వినిభీతిలియున్న యచటి - వెలదుల నెల్లన్
గనితిట్టికొట్టిమిత్ర ! శ్వనినోశ్శ్యానిరండుపోయి - వేగమె యనినన్. 214

క. కొట్టువడిత్రొట్టువడితా । కట్టిలమగుచింతతోడ - నేతెంచివడిం
బొట్టినయలుకన్ భూపతి । పట్టపుదేవికి నెఱింగి - భ్రక్తిపలికెన్. 215

క. నటుఁడు దెంచిన నేమటి । తటుకున నెఱుఁగింపమనెడి - తప్పునకై యా
పటమాని త్రెట్టెఁగొట్టెన్ । కటికమునీంద్రుండు మమ్ముఁ-గావియ పెట్టెన్. 216

క. నీపాలిటి పాపగ్రహ । మోపడతి ! యతఁడు, తాపసోత్తముఁడనరా
దేపగిది వానితోనిఁకఁ । గాపురముం జేయుదువొ సు - ఖంబునియకటా ! 217

క. నినునిపుడేయటకుం దో । డ్కొనిరమ్మనెనమ్మ ! యతని - కోపంబింతిం
తనరాదు మాకువెఱఁగ । య్యెనుగడపము తప్పెనేటి - కిందునిభాస్యా ! 218

గీ. తడవుసేయకుమమ్మ ! పోఁ - దలఁచియున్నఁ । నేమికీడెంచునో క్రూరుఁ - డింతలోన
వేగఁబోవమ్మ ! పోయి సే - వింపవమ్మ । యచటికేఁక మేమురాఁజాల-మమ్మ దేవి 219

గీ. అతనివలన సుఖంబులే - దమ్మ ! నీకు । విమతుఁడేవేళ కెట్లుగా - వించునో కొ
యువిదరో ! యేటికట్టున - నుండు బ్రమాని । కెన్నటికిఁ జేటుదప్పఁబో-దిదినిజంబు. 220

క. అనినమునిచిత్తవృత్తిని । మనుచాఁగనియున్నదగుట - ముద్దియయతఁడే
మనునో జాగోసరించిన । ననుచుఁదలఁచి వేగలేచి - యాసమయమునన్. 221

సీ. గొజ్జంగినీటను - మజ్జనంబొనరించి - రాజిల్లుచీనాంబ - రంబుఁగట్టి
మణిగణస్థగితభూ - షణములుధరియించి - రాణించు మేలైన - రైకఁదొడిగి
సౌరభకాశ్మీర - చందనంబునలంది - కాటుకరేఖలు - గనులఁదీర్చి
పాలుపుమీఁజఁగముఖం - బునదిలకముదిద్ది - తుఱుమునఁబూవులె - త్తులనుఁదుఱిమి
గీ. షడ్రసోపేతమైనభో - జనమొనర్చి । తరళలోచనయొకతైకై - దండయొసఁగ
లలితమన్మథసామ్రాజ్య - లక్ష్మివోలె । తరుణివెడలెను కేళికా - ధామమునకు. 222

గీ. అటులవెపలిలతాంగి జా - గయ్యెననుచుఁ । గినిసియేమనునోగదా! - మునివరుండు
నేరములఁబూన్చెఁగాని మ-న్నించఁడెంత । చెప్పినను వినఁడని భీతిఁ-జెందియపుడు. 223

క. తత్తఱపాటున నెంతయు । నుత్తలపడుచున్న రెఱఁగి - యువిదలు దైన్యా
యత్తమతులగుచుఁగనియా ! బిత్తరికిట్లనిరిమిగుల - వేసటతోడన్. 224

శా. ఓబింబాధర ! మేమునీచెలులమ - న్యుల్గాముసమ్మోద్దిగా
నీ, బాహాటముగావచింతుమెపుడున్ - నీబాగుమాబాగుగా
నాబాల్యంబుగనెంచు వారలము వే - షాగాములూహించిగా
రాబంబొప్పఁగసర్వకార్యములు ని-ర్వర్తింతుమింపారఁగన్. 225

ఆ. ఇట్టిమేమునీకు - హితమునువలుకుదు । మెపుడుమానసమున - నెవ్వపడక
మావచించుమంచి - మాటలనాలించి । నడుచుకొనుము వేలా - సరులతాంగి ! 226

చ. వెఱవఁగ నేటికాముదుక - పుత్రునకుం గొఱగానిదానమ
క్కఱపడికొన్నయంతసె సు - ఖంబదియంచుఁదలంచెఁగాని పై
తెఱఁగు నెఱుంగఁడయ్యెవిను - తెల్పెదమేర్పడనీకుయోగ్యమా
తెఱకువ, చేల ! నేననుమ - తింపనుపొమ్మని చెప్పిపంపుమీ ! 227

ఆ. అటులనైనవిసిక - యతఁడుకైకొనిన స । ర్వమునువిడిచిపోవు - వచ్చినట్ల
యుండెనేనిచనక - యుండెఁబోమనకేమి ! పిదపనైనఁ నేగు - నిదినిజంబు. 228

చ. అనియిటునెచ్చెలుల్వలుక - నయ్యలికుంతలమందహాసమా
ననమునఁజెన్నుమీఱనర - నాథునియాజ్ఞఁదలంచివారిక
ట్లనుఁ, గడుసాధ్వినాఁబరగి - నట్టిననున్ బతిమాటకన్యథా
గొనకొనిచేయుమంచనఁగఁ - గూడునె ? ధర్మమెఱుంగఁజాలకన్. 229

మ. మునికర్పించెనునన్ను భూపవరుఁడా - ముష్యాయణుండైనయా
ఘనునిన్ దుర్యశమొందఁజేయుటకు సం - కల్పింపరాదమ్మ ! చె
ప్పినమాటిక్కంబొనరించి నేవిభునకున్ - విఖ్యాతిఁజేకూర్తునె
ట్లును, మానీశ్వరుఁడెట్టిడైననునొకం - డుంజెప్పరాదాతనిన్. 230

క. అతఁడేపతియతఁడే స । ద్గతికాధారంబురాజు - దైవమునతఁడే !
యతఁడేబంధువుపోషకుఁ । డతఁడే ! నాదేహమతని - దగుఁజెలులారా ! 231

ఆ. అనినయాశుభాంగి - యసమానదృఢబుద్ధి । కబ్బురంబునొంది - యాలివరొయుకతె
మరలనిట్టులనియె, - వనానిసంగతినీకుఁ । దగదుమానుమమ్మ ! - తరళనయన ! 232

క. ఓచెల్ల ! కపటహృదయుఁడు । వాచంయమిమిమ్మనేప - వచ్చెనుతానిం
కేచకయూరకఁబోవం । డేచెట్టలనింకఁజేయ - నెంచునొసుమ్మీ ! 233

ఉ. ఎక్కడనుండియీజరఠుఁ - డిచ్చటికేతతెదాపురించెనో
యక్కట ! పల్కబొంకని మ - హాగుణవంతునిధర్మమూర్తిఁబెం
పెక్కనశాంతభావునవ - నీశ్వరశేఖరున ప్రసిద్ధహా
ఘక్కనివేఁడిరాజ్యమును - భాగ్యముఁగైకొనియంతఁబోవకన్. 234

శా. హేయంబైనదురాశఁజెందితననో - రెట్లాడెనోకాని, నీ
జాయన్ దత్తముసేయుమంచడిగె, యా - సత్యవ్రతుండైనరా
జాయజ్ఞానుసకిచ్చెకూడదని నుం - తైనన్ విచారింప కీ
న్యాయంబెచ్చటనైననుంగలదె ? నీ - వాత్మన్ విచారింపుమా ! 235

చ. సకియరో ! పూనియోగ్యుని కొ - సఁగినదానముసార్థకం, బసా
ర్థకమగుఁజుమ్మపాత్రునకు - దానమొసంగినవాననీళ్లుత
ప్పకపడిమంచినీరగును - పల్లపునైకతభూమిలోన నిం
కకయెడనుప్పనేలఁబడి - యొయ్యనఁజద్గుణమొందునేకదా ! 226

ఉ. భావజమర్మకర్మపరి - పక్వతు డెంతయుఘాఁదసుందరం
డేవిధినిన్నుఁగూడిసుఖి - యింపఁగనేర్చును ? నీవటన్నఁబృ
థ్వీవరపత్ని వందను భ - వించునదేమియులేదుచన్న, న
య్యో ! విపరీతకార్యమిది - యొప్పునె ? నీమదిమానుమీభ్రమన్. 237

ఉ. చిత్తరుబొమ్మవంటినినుఁ - జేకొనెనంతియకానివానికిన్
హత్తునెతృప్తి ? కాంతరో ! య - హర్నిశముంగొఱలేనిభోగసం
పత్తినెసంగుభూవరుని - పట్టపుదేవినినిన్ను సాధ్విని
ట్లొత్తినయాసఁగూడియతఁ - డేమిసుఖంబునునొందుఁజెప్పుమా. 238

క. ఆపాపపు విప్రుఁడుని । న్నేపాటిగనింపుమీఱ - నేలఁగఁగలఁడే
వ్యాపారముతగదమ్మా ! । మాపలుకులువినగదమ్మ ! - మంజులవాణీ ! 239

గీ. ప్రకటవైభవకలితుఁడౌ - ప్రభునివిడిచి । తపసితోఁపొందుఁగోరుట - తగునె ? చెప్పుమ !
కల్పకంబునువిడనాడి - గచ్చపొదను । బట్టుకొనబోవువిధమిది - పద్మగంధి ! 240

క. ఆతఁడొకరాజఁటవిభుఁడఁట । యతనింబ్రియమెప్పగలయ - నరిగెదవఁటభూ
పతిపత్నివౌర ! వినుమీ । కతలెందునుఁడపసికెంత - ఘనతఘటిల్లెన్. 241

క. వనితా ! యామునియెంతటి ! ఘనుఁడైనను నిట్టిపనికిఁ - గడఁగుదురే ? మే
లనిపసిడికత్తియగునని । కొనికుత్తుకనెవరుగోసి - కొందురు ? చెప్పుమా ! 242

ఉ. కానలలోననాకులును - గాయలునుందిని యాటవీకులం
బానముఁజేసియుద్ధురత - పంబొనరించుధరామరుండుతా

నానని రాజ్యముఁగొనిన - యంత నెపాలనఁజేయ నేర్చునే ?
వీనుగ నాటినీరిడిన - వేఁగినవిత్తనమంకురించునో ? 243

చ. మతిచెడెనే మొవార్ధకపు - మానిసిగావునఁ, గాదటన్నదు
ర్గతిఁగలిగించు నింద్యమగు - కార్యమటంచుఁ దలంకకంబతి
వ్రతనిటుభంగపెట్టుటకుఁ - బాల్పడునే? యెటులైననా నప
మ్మతము నెఱుంగనేయుమను - మానముమాని మదేభగామినీ! 244

ఆ. ఇటులరాజ్యమతని - కిచ్చిమీరలుచెడు । టేమిసర్మమమ్మ - కోమలాంగి!
కన్నుబోవుసట్టి - కాటుకఁబెట్టుకొ । నంగనానె? పొమ్మ - నంగరాదె ? 245

క. పతియాజ్ఞ మీఱరాదని । కొతికినఫల మేమి? వెఱవ - కుమునీకుణప
మ్మతిగానియకార్యము నే । గతిఁజేయుమటంచుఁ బలుకఁ - గలరెవరైనన్. 246

చ. కొకిబికిరైన దంతములుఁ - గొంకిరిపోయిన వాఁడిగోళ్లుఁజూ
డ్కికివెగ్గలైనయెమ్ములును - గిల్లిననెత్తురు లేనిదేహమున్
వికృతపురోమముల్ వడఁకు - వేఁపటయున్మదికంపుకాఁసలో
నికిఁజనిసట్టికన్నులును - నీమదికిం బ్రియమాయె ? సుందరీ ! 247

సీ. కండయున్నలతే - కెండిదుస్వేదంబు - మించుచిత్తడిమేన - మేనునేర్చి
నిడుమీసములుమీఁద - నెఱసినలొత్తలౌ - ముదుకచెక్కులసట్టి - ముద్దులాడి
రసహీనమైవిన - రానినీచపుహాంద - సోక్తులువినిముదం - బొందిమెచ్చి
వెరవెఱుంగకఁజేయు - వికటంపుఁజేష్టల - కేవఁజెందకఁజాల - నిచ్చయించి

గీ. వీడకీవేళముదిముని - తోడఁగూడి । మదనకేళీవిలాససా - మ్రాజ్యసుఖము
ననుభవించుటకెవ్విధి - నాత్మలోనఁ । దలఁచిపోయెదవమ్మ! యో - తలిరుబోణి. 248

సీ. సరససల్లాపము - ల్జరుపఁగానేర్చునే! - సతతంబుమంత్రము - ల్జదువువాఁడు
చిన్నెలు శృంగార - చేష్టలు నెఱుఁగునే? - వైదికక్రియలలో - వఱలువాఁడు
మొనసికౌఁగిటఁజేర్చి - ముద్దాడనోపునే? - వినువకహోమముల్ - వ్రేల్చువాఁడు
సురతకేళిఁబెనంగి - సుఖమొందఁగల్గునే? - పరతత్త్వవాంఛలోఁ - బరఁగువాఁడు

ఆ. పొరుఁడతఁడునీవు - పార్థివకులజాత । వతఁడుతపసిసాధ్వి - వగుదువీవు
జరఠుఁడతఁడునీవు - జవ్వనివెవ్విధిఁ । బొసఁగునమ్మ! మీకుఁ - బొంతమబల! 249

సీ. క్రూరమౌనఖములఁ - గులుకుగుబ్బలనట్టి - గ్రుచ్చఁగాయెట్లోర్చు - కొందువమ్మ
కఱకుదంతంబులు - గాఢఁగాకెమ్మోవిఁ - గొఱికినవెటుతాళు - కొనెదవమ్మ
కఠినబాహువులనీ - కడుమెత్తనగుమేను - బొదివినవెటుతాల్మిఁ - బూనెదమ్మ
ముదివగ్గుకదిసిప్రేమ - పుడిఁగూడిపెనఁగుచో - నెవ్విధినింపువ - హింతువమ్మ

గీ. హరిహరీ! యీయసహ్యకా - ర్యాభిలాష । వలననీకేమిలాభంబు - గలుగునమ్మ
పుణ్యమనియేటిలోఁబడ - బోవునట్లు । తోఁచుచున్నదినీలాగు - తోయజాక్షి! 250

ఆ. వ్రతముచెడినఁగలుగ - వలదటేసుఖమైన । నట్టునిట్టుగాని - యట్టికార్య
మెగ్గుగాదొ? కంటె - కింపైనమదికింపు । వానిపైనదెట్లు - వాంఛగలిగె? 251

మ. సరసాలాపములా, నఖక్షతములా - సంశ్లేషమాహావమా
వరబింబాధరపానచుంబనములా - వైదగ్ధ్యమాచేష్టలా
స్మరశాస్త్రోక్తములైన తక్కుపనులా - చాశీతిబంధంబులా
తరుణీ! దేనినెఱుంగునమ్మ్రదుకఁడే - తద్వాంఛయున్ వాంఛయే? 252

ఉ. తిట్టినఁదిట్టఁగాకకడు - దెప్పరమైనను నయ్యెఁగాకయీ
పట్టుననుండకెందయినఁ - బద్దున బొమ్మనినన్ గొఱంతయే?
పట్టెబికారిపో, యతని - వంటివికారపు వానిఁబోయిచే
పట్టుటకంటెనూతఁబడి - ప్రాణములన్ విడిపించు టొప్పగున్. 253

క. తగదమ్మయీయత్నము । వెగటొందక జెప్పినట్లు - వినవమ్మ! మా
నగదమ్మసంశయమొ । మగువా! పోనలనదటకు - మగలుమున్నృతితోన్. 254

క. ఈయలఁతిపనినితగునని । నేయఁగనికెట్లునేఁడు - చేతఃప్రియమై
న్యాయమనితోఁచెనో నా । రాయణమాకిదితలఁప - రాకున్నదమో! 255

క. మావలనఁదప్పులేదిఁక । నేవఁడుప్రననీకునేయు - టిపుడుహితవుగా
భావములోదోఁచెడినో । యావిధమునఁజేయవమ్మ! - యనిపలుకుటయున్. 256

క. వినివారలమాటలకుం । గినుకజనించియునుమీఁది - కిందోఁపఁగనీ
కనె, వెగటునగవునెమ్మొగ । మునఁదనరఁగ శాంతవచన - ములనిట్లనియెన్. 257

శా. యుక్తాయుక్తములెంచ కిట్టివిధమున్ - యోగ్యున్ దపస్విన్ ప్రథా
యుక్తున్ సన్నుతిఁజేయనొల్లకపవి - త్రోక్తుల్ వృథాబల్కినన్
ముక్తశ్రేయముల రౌదురిందఱుమస - మ్మోదంబుమీఱంగస
ద్భక్తిన్ మీరలు గొల్వఁడాయనఘునిం - దానన్ గడున్నేమలగున్. 258

గీ. హానివృద్ధులనెంచక - యవనిభర్త । యతనికర్పించెసర్వంబు - ననఁగఁదగునె?
యాచకుఁడువేఁడినపుడులే - దనఁగలండె । యసమసత్యవ్రతముఁగల - యట్టిదాత. 259

క. వేదవడియునువదాన్యుఁడు । లేదనఁగాఁజాలఁడొసఁగు - లేశంబైనన్
మేదినిలోనదివట్టియు । నీదే? తనయూఁటనీరొ - కింతజనులకున్. 260

క. ఒకనాఁడుకుడువకుండినఁ । దికమకయగు రెండునాళ్లు - తినుతిండినిఁదా
నొకనాఁడుతినఁగఁజాలఁడు । సకలవిధంబులనరునకు - సంకటమఘుఁడీ! 261

క. ఎక్కడికిఁ గష్టమంతం | బెక్కడికిని సుఖంబు, సమము - లెఱిఁగినవెండున్
లెక్కింపఁదగదు ధర్మమ | దొక్కటియే తోడు జనుల - కుర్విన్ దలఁపన్. 262

క. మీ కిటులఁ దోఁచిన దియిది | నాకుం బ్రియమగును జాల - నాథుని యాజ్ఞన్
గైకొని చేయుట యుక్తం | బాకర్ణింపుదు నెయిట్టి-యహితవచనముల్. 263

క. రయమునఁ జని మునికి మన | ప్రియ మొనరించుట యమిగుల - పెంపగు మీరీ
క్రియఁ బలుకుట యనుచితము నా | నియమము విడనాడ నేర్తు-నే యేమైనన్? 264

గీ. ఎన్ని కష్టంబులొదవిన - నన్నియును స | హించి మానీంద్రుఁ గొలుతునే - నెల్లవిధుల
వలదు వారింపఁ గానన్ను - వనితలార! | యనుచు వారలతోఁ బల్కి-యచ్చోటుఁ గదలి, 265

గీ. ఉరుతరద్విపకుంభయు - గ్మోపమాన | కర్కశస్తనయుగళిచ - నట్టులోఁనఁ
గులుకుచుండఁగఁ బెనుపిఱుం-దులు జలింప | మునినిఁ జేరంగ వచ్చెన-మ్ముద్దుగుమ్మ. 266

క. క్రూరవ్యాఘ్రము గల పొదఁ | జేరిన లేడియును వోలె - చెలువయటకుఁ జె
ల్వారఁగ వచ్చిన నదిమం | జీరరవళి వలన నెఱిఁగి - శీఘ్రము ముని తాన్. 267

క. మృదులంబగు పానుపుపైఁ | గదలకఁ బవళించి కన్ను - గవ మోడ్చి కడున్
నిదురించుచున్న మనుజుని | పదురున గుఱపెట్టుచున్నఁ - బరికించి వెఱన్. 268

గీ. చెలఁగి నారాకకై ప్రతీ - క్షించుచుండి | తామసంబొటఁగినిసియా - ధన్యచరితుఁ
డుడుకుపనుమాని నిద్రించు-చున్నవాఁడు | మేలుకొనుటింక నెప్పుడొ-న్నేలు టెప్పుడో?

ఉ. కూరుకు జెందియున్నపుడు - గొబ్బున మేల్కొనఁ జేయు టెంతయు
న్నేరము కిల్బిషంబొదవు - నీతి నెఱింగినవారు నిద్రితున్
దారున మేలుకొల్పుటకుఁ - దామతలంపరు, మిన్నకుందునో
చేరువ కేగి లేపుదునో - చీరిన నెవ్విధిఁ గోపగించునో. 270

చ. వలదని యున్న లేచికని - వచ్చిన దానవు వచ్చినప్పుడే
దెలియఁగ మేలుకొల్పదగ - దే? యనినా పయిఁ దప్పఁబూన్చి తా
నలుకవహించి చేకొనక - పోవడిపెట్టిన శాంతుఁ జేసినా
యులుకును మాన్చువారెవరు? - యుక్తముగా నెదియుం దలంపఁగన్. 271

మ. అని సందేహముఁ జెందికొంత దడవ - భ్యగ్రస్థలిన్ నిల్చి యా
ఘనసంకాశవినీలరమ్యకచ తాఁ - గర్తవ్య మూహించి మె
ల్లన మేల్కొల్పుదునంచు డాయఁ జనిత - ల్పంబం బెహస్తంబునం
దనలోఁ భీతియుఁ దత్తఱంబొదవి యం-తన్ మేనుకంపింపఁగన్. 272

ఆ. అటుల శయ్యనంటి - యటపార్శ్వమందుఁ గూ | ర్చుండ బోవ మునిలి - యొడలు విఱిచి
గారడంపుఁ దపసి - కాంతతనుస్పర్శ | మునకు వెఱచి సాధ్వి - యనుచు మెచ్చి. 273

చ. తటుకున మేలుకొల్పినవి - గంబున మై సడలంగనీల్గి తా
నటునిటు శయ్యపైఁ బొరలి - యల్లనఁ గన్నులు విచ్చి యంగుళు
ల్జిటచిట నెట్టి కల్విటిచి - చేతులుఁ గాళ్లు విదిర్చి లేచి యం
తటనతఁ డావులించి కనెఁ - దచ్ఛయనాగ్రతలస్థఁ గోమలిన్. 274

క. కనికిని సిపండ్లు గీటుచుఁ । గనుఁగొనియెను నిప్పులొలుకఁ - గా భీతిలులా
గున నార్చి యశోవతిపైఁ । దనయధికారంబు నెఱపఁ - దలఁచి యదయుఁడై. 275

ఆ. ఓసి దుష్టురాల! - యొప్పునొప్పదటంచు । కొంచెమైన మదినిఁ - గొంకకిపుడు
చేయరాని పనినిఁ - జేయఁగఁ జెల్లునె? । యాజ్ఞఁ గొనక శయ్య - నంటఁదగునె ? 276

ఉ. అంటితి యుసంతఁ బోకనను - నల్పునిఁ గాఁదలపోసి నిన్నుఁ జే
కొంటినటంచు గర్వమున - గొబ్బునఁ దల్పము నెక్కఁ బాడియే?
తుంటతనంబు గామదినిఁ - దోఁచదె నీకిని, మాయలాఁడి ? నీ
వంటి మరాత్మురాల్గలదె? - పాపిని వీక్షదలంచి చూడఁగన్. 277

శా. ఈసౌధంబు ననిట్లలంకృతులు నీ - శృంగారముల్చిత్రముల్
వీఁ౦బుం గొఱగానివాసనలుది - వ్వెల్గివ్వెలీయందమున్
మాసంపత్తికి లోటు వచ్చునని యే - మాత్రంబు యోజింపవా
రా ! సంసారులకిట్టి వైభవముఁ గో - రంబాడియే ? చెప్పుమా ! 278

శా. ఈ కార్యంబుల నేమి లాభమయయో - యిభ్భంగి నా విత్తమున్
బోకార్పం దల పెట్టుటేల ? నిదియుం - పో పెంపొయే మానొకో
నాకుం బోనఁగ లేదు నీదుమతము - న్యాయంపు రాజెవ్విధిన్
నీకున్ బోధనఁ జేసి పంచెనొ నను - న్నిర్భాగ్యునిం జేయఁగన్. 279

క. ఇచ్ఛకములేక నినుఁ నా । కిచ్చినవాఁడగుట వలన - నెల్ల ధనంబున్
వెచ్చింపుమజనమ్మని । వచ్చినగతి ననుచుఁ జెప్పె - పనుపక యున్నే ? 280

క. ఈవిధమున మితిఁ దెలియక । గావించిన యెటుల నెగ్గు - గా పురముగడున్
లావరియులొల్లె కాఁడై । పోవడె ? తానిటుల వెచ్చ - ముంజేసినచోన్. 281

ఆ. ఆయమునకు వెచ్చ - మధికమై యుండిన । శూలిమిత్రుఁడైన - జోగియగును
జగతినదివిలోమ - మగునేని తప్పక । యగును జోగియైన - యక్షరాజు. 282

క. ఈరీతి నియోజింపక । యారా ! వ్యయమునకు మూల - మగుపనులు మహా
గౌరవమని కావించితి । వే ? రాజనటంచుఁ గొట్టు - నెక్కొనమను నే ? 283

చ. చెడఁ మనినన్ను నిర్ధనునిఁ - జేసి, వివేకవిహీనుఁడైన యీ
గడు పరివిప్రుఁ డిష్టతమ - కంబునఁ గైకొనె రాజ్యమేలు మే

వడిదెలియంగలేకతడ - బాటును జెందిదరిద్రుఁడయ్యోనిం
కుడుగఁగరాదెయామతము - యుక్తముగాదనితోఁచలేదొకో. 284

గీ. భూమిఁబాలించుటనఁగదా - బుద్ధిలోన | సులభమనియెంచెఁగాఁబోలుఁ-దెలివిహీనుఁ
డాయఁబోయింకఁ, బారుని-యధిపతిత్వ|మింతకాకెంత ? రాజొనె!-యిట్టిదేశ. 285

క. అనినలుగురుపరివాసం| బునుఁజేయఁగఁజూచినీవి - భుండునునీవ్రుక్
తనివిఁగొనిసంతసించుట | కొనరించినయత్న మిది, ప- యోరుహానయనా ! 286

గీ. వ్యర్థముగనిట్టితగనికా - ర్యములుసేయు | టంతెకాడించుకై నవా - యందునీకుఁ
బ్రియముగలుగదునిక్కము- పేదతపసి | ననుచుఁదలఁచితివే ? రాజ-నగుటమఱచి. 287

క. నీరాకనిరీక్షింపుచు | కోరికతోనిచటనొంటిఁ - గొండలపడునా
పైరమణమానిచయ్యాఁ | చేరఁగరాకుంటనీకుఁ - జెల్లునె ! చెపుమా ! 288

చ. పగమదినుంచినీవుచెడు - పామువిధంబునఁబూనికీడుఁజే
యఁగమకముఖ్‌పొనర్చిపమ - యంబునువేచ్చిప్రియంబుతోఁపమం
చిగనటియింపవచ్చితివి - నీ ! తెలిసెక్‌కపటాత్మురాల ! నీ
పోగదునడంచినీమగని - పూరిని మేయఁగఁజేతుఁజూడుమీ ! 289

ఉ. ఆలరివృద్ధుఁడీశులున - కంగనయాకొఱ ! పుట్టిముస్ఠైనా !
వైశమబోవకున్న, పయి - వచ్చినదేమిరయులేదు; యింతలో
బాళిసహింపలేడొ ? యని - భక్తియురక్తియువీడియుండియా
వేళకుమెల్లగాపరిభ - వింపఁగవచ్చితివే·ననుం ? బళీ! 290

ఉ. ఏలిదమైన నొల్లనన - కింపుగనేర్పునేలి మాటలం
బ్రేలుటలేనిభక్తిఁ బచ - రించుటయొప్పునె ? యాటపాటలం
గాలముఁబుచ్చి నీకుమది - గల్గినవేళను వచ్చినంతనే
మేలని మెత్తునే ? కడుత - మింజను దెంచితి పంచునెంతునే ? 291

క. నీపతిపై గల మక్కువ | నాపైఁగలుగంగవలదె ? - నాథన మైనక్
బ్రాపెవ్వఁడింకనీకుక్ | భూపాలుఁడునేనె నీవి - భుండో చెపుమా ! 292

క. గౌరవమున నేఁజెప్పిన | తీరునవర్తింపుమనుచు - దృఢముగపతివే
మారువచింపఁడె ? పలుకం | గారాదే ? యపుడె మనను - గలఁగకయున్నక్. 293

క. ఇనుమున దైలముపుట్టిన | మసిడికిఁ దీపొదవినను స - ముద్రోదకముల్
వినుమానముగా వట్టినఁ | బొసఁగదు మీజాతికమల - బుద్ధితలంపక్. 294

క. నినునొల్లను నీతోపొం | దుసునొల్లను చాలుఁజాలు - తొలఁగుముచేసం
బుననునిశిపంబున నిర | సన మొనరించుటయుదెఱచి - సరంభమునక్. 295

క. కనకాంగి యపుడు మాయా । మునిపదములకెఱఁగి హస్తములు మోడ్చి మహా
వినయంబు మీఱఁగాని । ట్లనియె నతండట్టి విముఖుఁడై వినుచుండన్. 296

క. ఓదురితదూర ! నాయెడ । నేదియు నేరంబుగలుగ - దిదిసత్యము మీ
పాదంబులాన యివ్విధి । నాదటవిడినిందసేయ - నగునే ? నన్నున్. 297

క. గాటముగ నెన్నియిడుమలు । పాటిల్లిన నేనులేదు - బంతివచింపన్
నేటినియమంబుగాదిది । పాటింపుదు నీవ్రతంబుఁ - బాయక యెపుడున్. 298

ఉ. కోరినసంగ్రహించి మఱి - గొల్పదు నీపయినన్నయెవ్వనిం
జేరఁగఁబోదు దిక్కనుచుఁ - జిత్తమునందలపోసి ? యక్కటా !
మీరలెవల్కుఁడీనుతము - మేలగునోమఱియెట్టిదానో యి
ట్లూరక నేపఁగాఁదగునె ? - యొద్దకువచ్చినవేళ మానినిన్. 299

క. మీరుదయమాని చేకొనఁ । గోరకపొమ్మనినపిదపఁ - గుఱఁగటికినను
రారమ్మను వారిఁకను । న్నారా ? యీకోపమేల - నాపైమీకున్. 300

ఉ. పొమ్మనినంత నేమరలి - భూపతిచెంతకుఁ బోవుదానఁగా
నిమ్మగు నిమ్మగాకమఱి - యెవ్విధినైన నను నయ్యొమీపదా
బ్జమ్ములు గొల్చుచుండెదఁ గృ - పారసమెప్పటికేనిఁగల్గదే ?
యమ్మెయిఁ గల్గకున్న ఫల - మంతియయంచు మదిందలంచెదన్. 301

ఉ. నావుఁడు మానిపుంగవుఁడు - నాతిమృదూక్తులు ధర్మశీలముల్
భావములోన మెచ్చియిది - భవ్యచరిత్రయటంచు నెంచి తా
నావిధమాత్మయందడఁచి - యంగనదిక్కు మొగంబుఁజేసి కో
పావిలదృష్టులంగనిని - రాదరణోక్తుల నప్పుడిట్లనెన్. 302

ఉ. నీజగజంత మాటలును - నీకపటప్రియ మెట్లు నమ్మదున్
రాజనిభాస్య ! నిన్ననఁగ - రాదదినాదగు నేరమేయగున్
నేజరతుండనయ్యుమది - నిన్నువరించుట తప్పగాదె ? యే
యోజననుంగొనంగలవ - యోగ్యునిఁ దాజవరాలు మెచ్చునే ? 303

శా. నాపైమక్కువ గల్గియుండిననిసీ - నన్నొంటనిచ్చోటని
ట్లీపర్యంకముమీఁదఁజేర్చి పెసరా - కిందాకనీయిచ్చనే
వ్యాపారంబున నోర్కొయుండికపట - వ్యామోహముంజూపిన
స్నేహంబూనియె కాదెవచ్చితివి ? నీ - వీవేళకుంగోమలీ ! 304

ఉ. నీచతురత్వమున్ నృపుని - నేర్పునెఱుంగుదు మీరలెంతయున్
నీచగుణప్రయుక్తులరు - నిక్కము నన్నిపుడేమరింపఁగాఁ

జూచెదవిట్టిమాయలకుఁ - జోటునొసంగెడివాఁడఁగానుచే
రాచినయంతమాత్రమున - రాలుగఁగలవే? కరంబుఖున్. 305

చ. హితమతి నెద్దివేఁడినను - నిచ్చెదనంచువచించి నేనునీ
సతినిఁగొసంగఁగోరితినొ - సంగమనంగనె కొంకెరాజునీ
పతనికిధర్మపత్నివఁట - యంతటికెక్కుఁడు బుద్ధిగల్గునే?
యతివరా! చెట్టునందొడిమ - నంటియయుండును కాయపీడకన్. 306

క. అనిమన్నింపక కోపం । బునఁబలికిన యబలమాని - పుంగవునిమదిం
గనలుడుపఁగఁదగువెజపున్ । దనలోయోచించియపుడు - తగనిట్లనియెన్. 307

శా. క్రోధింపందగునే మునీశ్వర! మిమ్ముం - గొండాడెదన్ ధారుణీ
నాథుం డెవ్వఁడు నాథుఁ డెవ్వఁడిఁకపై - నాకున్ గనన్ మీకె కా
దే? ధారాళముగాననుంగలసి సం - తృప్తిన్ వహింపంగరా
దో? ధర్షించినయేమిసేయుదును సం-తోషంబుఁగావింపుఁడా. 308

మ. కదియంగానటువచ్చి యాకుమడుపుల్ - గ్రపంచబాగాలొసం
గుదునో? గదమమైనలందుదునో? నే - గూర్చుండిపాదంబులొ
త్తుదునో? కౌఁగిటఁజేర్తునో? యిపుడునా - తోఁబల్కుఁడా! యిష్ట మె
య్యదియోచేసెదనింతలోననుమీ - గట్టిట్టనంబాడియే? 309

క. పగదానవెదిగనాడఁగఁ । దగునా? నన్నుచుమకల - దగ్గఱఁజనఁగా
మగువా! నిలునిలుమంతటి । తెగువా, మగవారియనుమ - తింగొనవలదే? 310

క. త్వరపడకునియమమెక్కటి । స్థిరపడినంగానినిన్నుఁ - జేకొననదియె
వ్వరికినిఁజెప్పఁగరాదో । కరిగమనాయబ్బురంబు - గాఁదోఁచుఁగడున్. 311

క. నానుడువుమీరినడుపని । దానవుఁగడుబ్రియముగలుగు - దానవునైనం
బూనియొనర్పుమతగుఁదగ । దౌనిది కాదనకఁజెప్పి - నట్లుగఁబనులన్. 312

క. తెలియఁగజెప్పినపిమ్మటఁ । దలఁకినశపియింతునిన్నుఁ - దప్పక, నాజ్ఞన్
దొలఁగకఁజేసినఁబడయం । గలవుమహాసుఖమునీవు - గట్టిగ, నమ్ముఁడున్. 313

చ. అలికులవేణికిట్లనియె - నయ్యా! తలంపునసంశయింపఁగా
వలయునె! మాటిమాటికిని, - బల్కుఁడె! యెవ్విధిఁ నెద్ది సెప్పినం
గలఁగకఁజేయుదున్ వెగటు - గల్గునె? సేవకురాలఁగాదొ? నే
నలుగుదునే! యిదేమిపరి - హాసమొనిక్కము పల్కుఁడా! తగన్. 314

క. ఈజజ్జరమాటలుమీ । కేజతపడుమిమ్మువీర - లేమదినమ్మం
గాజంకెదరిఁకనమ్మెదు । రాజడ్డనఁబరులఁ, బలుక - రాదేతలఁపున్. 315

వ. అనిపలికినయశ్లేని శుభంబగుంగాకయని సంతోషించిమునివరుండు. 316

క. కనుమనియాపర్యంకం । బునసుండికృపాణమొకటి - పొలఁతికనఁగది
గ్గనఁదీసిపట్టినవ్వుచు । వినుమువెఱపుమానియొక్క - విషయంబబలా ! 317

క. ఇదినీవుగ్రైకొనుము జె । ప్పెదనటుసైఁజేయఁదగిన - విధమనియొనతం
డదిగనినివ్వెఱపడియా । సుదవతియనుమానమపుడు - మదిఁగదురంగన్. 318

క. తాపసునిఁజూచిశిష్టం । బీపర్యంకమునకెటుల - నేతెంచెనుమున్
మీపాలఁగలఁగదిదియే । పాపాత్మకులీచటనేమి - పనికిడిరొక్కో. 319

చ. అసమరదోఁచెఁదెల్పుఁడని - యచ్చెరువొందివిసంగఁగోరియా
గురుకుచవేగిరింపముని - కుంజరుఁడేల్లసనవ్విదీనినె
వ్వరుగొనివచ్చిరంచకుఁగ - వచ్చునె ? సత్యమెఱింగియుంబళీ !
యొరులననేల ? నీదగుని - యోగమెకాదె ? సుధాకరాననా ! 320

మ. అనుమానించియెఱుంగనట్లడిగెదే - లా ? యీకుతంత్రంబునేఁ
గనుఁగొంటిన్ మదినీర్ష్యఁబూనియనురా - గంబెంతయుంగల్గులా
గునవర్తింపుచునన్నునేమఱిచి - కొంకన్ వీడిఖండింపదీ
ననినీవేయునిపించియుందువిదియే - నిక్కంబుయోచింపఁగన్. 321

మ. అనినన్ గుండెలుఝల్లనంగనయయో ! - యన్యాయమన్యాయమే
మనినేఁబల్కుదునింకనార ! మునినాధా ! యింతపాపంపుయో
జనగావించుదురాత్మురాలనె ? యిదే - చందంబునన్ వచ్చెనో
యనిమిత్తంబుగనిందు, నేనెఱుఁగస - త్యంబింతయున్ నమ్ముఁడా ! 322

క. వింతలుమీమాటలునే । నంతటికిఁదెగించుదాన - ననితలఁపకుఁడా !
కాంతధృతిఁగందుననిజం । కింతురదేమోయెఱుంగఁ - గిటుకునిజముగన్. 323

క. మీపదములుసాక్షిగయిం । దీపట్టెముచేరినట్టి - హేతువదేమో
రూపింపరాకయున్నది । తాపసనరనిందమోపఁ - దగునే ? నాపైన్. 324

ఆ. ఏమితలఁచియిచట - నిదియెవ్వరునిచిరో । గానిమత్కృతంబు - గాదుకాదు
నీళ్లలోతెఱుంగు - నిజముదేవుఁడెఱుంగు । నెవరుచెప్పనేర్తు - రిట్టిటంచు. 325

క. అనినఁదలయూఁచియకాంతా । ననువంచింపకుముకాన - నంబుననున్నం
తనెతెలివిహీనుఁడగునే ? । ముని, చాలునుమానుమింక - మోసపుమాటల్. 326

వ. నీవుమాకపకారంబుఁజేయఁదలంచినను లెక్కింపకనీయెడంగలప్రియంబునఁజేసియానేరంబులన్నియుమన్నించితి. ఇంకనిట్టిదుష్కార్యంబులనొనరింపఁదలంపకు మాయందుభక్తి

గలిగి ప్రవర్తించుచు మఱియునాఁడంబుఁదప్పకసేవించుచుండుమని చెప్పినయాతనిపలుకులకు సమ్మతించియున్నయావెన్నెలాడిం జూచి మఱలనతండిట్లనియె. 327

చ. మదకలయానవింతయగు - మంచిరహస్యపుమాటనీకుఁజె
ప్పెదవినుమీకృపాణముల - ఖండించుటచేసియొకమేలుగల్గెనిం
దిదియొనరించినంజెడిన - దేహముతోడఁబుట్టెదవుకైన నా
యుడుపలతోలంగుఁబోమఱచి - యనుజ్ఞనదెక్కటితోఁచెనాకునెన్. 328

క. అవిరోధమిమాటయని యడిగి । నెదనేరియుంగన్ ప్పెనన్ సంక్షించుటకెవరూ
స్పదమగునుగానతెగడని । పదకమునీసలనన్ క్క - పనిగాదలయున్. 329

శా. శ్రద్ధాభక్తులెసంగనుగ్రమగుని - స్తంభూని నేమున్న సం
తర్ధారాశసిపాతపర్వతసంగీ - ధారాంతరాళస్థలిన్
శుద్ధాంభఃకణముల్భుజించిస్పృహిమై - శోషిల్లకేశున్ ద్రిలో
కోద్ధర్తన్మృడుఁగూర్చిచేసితిఁదపం - బొంసొంపమాఁడబ్దముల్. 330

గీ. అతులఘోరనిష్ఠనుదప - మాచరించు । నన్నుఁజాలఁగమెచ్చిపి - నాకపాణి
కరుణఁబొడసూపియడుగుము-నామటన్న । యపుడుశంకరుఁడాదేహ-మెసఁగెనింగి. 331

చ. మదిముదమందిభక్తిని న-మస్కృతిఁజేసినుతించిదేవనే
ముదిమినిఁజెందకుండునటు - ముంగృపసేయవెయంచు వేఁడితిన్
మదనవిరోధినన్నుఁగని - మంచిదిగాని, యటైననీకునేఁ
డదిసమకూఱదింకపయి - నవ్విధిఁగల్గెడు నెట్టులన్న చోన్. 332

వ. ఇంకఁగొంతకాలమునకు జరాభారంబుసంభవిల్లినపుడునీవుతత్త్వవిచారాసక్తి నుజ్జగించి సంసారసుఖంబుల ననుభవింపఁ గోరికపడి చనియొకపుడమితేని నర్థించియతనిరాజ్యంబును భార్యనుఁబరిగ్రహించిప్రభుత్వంబుఁజేయఁగలవాఁడవు. ఆసమయంబునఁ జక్రవర్తినియైన యారాజపత్నిం బురికొలిపిభీతిల్లక యాపల్లవాధరచే నిశాకాలంబునశయనాగారంబునందు ఖండింపఁబడితివేని, తక్షణంబున నవయౌవన సుందరాకారుఁడవై పునర్జీవితుండవు గాఁగలవు. అటుమీఁదటనీకువార్థక్యంబు సంప్రాప్తింపదు. పొమ్మనినిర్దేశించి తిరోహితుండయ్యె. అంతసంతసించిపరమేశ్వరుని సంస్తుతించియదిమొదలు జరాసంభవకాలంబుఁబ్రతీక్షించుచుండ, ప్రావృట్కాలవిద్యుల్లతా సంకాశంబైనచతుర్థవయోవస్థయావేశించెనప్పుడు. 333

మ. గిరిజావల్లభుఁడానతిచ్చిన జరా - క్లేశాపనోదప్రకా
రరహస్యంబు మదిందలంచినుతపో - రక్తిన్ విసర్జించి స
త్వరనిచ్చోటికివచ్చినీవిభునినే - ప్రార్థించికైకొంటినుం
దరివౌనిన్నునరాజ్యమున్ యిదియథా - ర్థంబోవినీలాలకా! 334

క. అగజాపతివాక్యముపా । ల్లగునే? పుడమియునుమిన్ను - నట్టిక్లైనన్
మగువరో! కోరికిసఫలం । బగుటకుతఱియొదవెనిచట - నన్నియుఁగూడెన్. 335

చ. ముదుకఁడనాఁటచేమఱచి - మాన్నెరహస్యపు సచ్చరిత్రమున్
విదితముసేయనైతినిది - వెఱ్ఱితనంబగుఁబో, లతాంగిరో!
యదిమదిఁదోఁచెనిప్పుడు శి - తాసినినిన్నుఁ జూచినంతనే
ముదిమిఁదొలంగినేనుసుఖి - మున్ బడయంగల నింకనెంతయున్. 336

క. వలిఫలితాంగుఁడనగునా । వలనన్ సుఖమొందనీవు - భావించినచోఁ
గలుగదుమే, లగజాపతి । దెలిపినపనిఁజేసినవ్య - దేహముఁగొందున్. 337

చ. అరమరమానియీమునిశి - తాసినిఁగైకొని పూనినీవ్రతీ
వరమునమద్గళంబుఁదెగు - వందెగ వ్రేయుమునాకుఁగల్గునుం
దరసవయౌవనాకృతిపి - నాకిపరంబికభీతిలేదునా
సరసకురమ్మునమ్ముముని - జంబగునింతయుఁ గీరభాషిణీ! 338

క. ఈపనినొనరింపంగా । నోపననఁగరాదుసౌఖ్య - మొందెదుమార్గం
బోపద్మనయన! యిదియీ । పాపపువార్ధక్యబాధ - బాయున్నన్నున్. 339

క. నీపతిదానవ్రతమున్ । నీపాతివ్రత్యమహిమ - నేఁడుఫలించెన్
నాపలుకులువినుముత్తమ । రూపముఁగైకొందునిపుడె - రూఢంబబలా! 340

వ. నామాటలనాలకించిచెప్పినభంగిఁజేయకమదీయాజ్ఞోల్లంఘనంబుఁగావింతువేని, యనంతంబగుపాపంబు సంఘటిల్లునంతియకాక నిన్నునీభర్తనుంగడువరానియిడుమలనొందఁబాల్పడంజేయుదునుమీ! ఇన్నిసంకటంబులకులోనుగానేల? నామేలుఁగోరుదానవైన, మచ్ఛాసనం బతిక్రమింపకచెప్పినకార్యంబునెఱవేర్చి నవయౌవనశోభాకారుండనైన నన్నుంగూడి సమస్తభోగంబులనుభవింపుము. మనకికమేలుకాలంబగుంగావున సంశయభయంబులుమానుము. తరుణీమణీ! ఇదెకైకొనుమనియాఖడ్గంబు నయ్యంబుజవదనచే నొసంగిన, నెసంగినతత్తఱంబునమారాడనోడి ఖడ్గహస్తయైనపరాశక్తియుం బోలెనిలిచియున్నయశోవతింజూచి వాచంయమియిట్లనియె. 341

మ. అనుమానించెదవేలనే? విధుముఖీ! - యాలస్యముంజేయకో
య్యనఖండింపుముమత్స్వరూపమిపుడె - ప్లైనోవిలోకింతువిం
తనెనేనేవచియింపనేమిటికి? సిద్ధ - స్తుత్యుఁడీశుండొసం
గినమేలైనవరంబుదప్పదుజరా - క్లేశంబువీడున్ ననున్. 342

క. త్రుటిలోననీవునన్నిపు । డిటుగనుచుండఁగనెనేవ - హింపుదుఁకడుమ
చ్చటయగువినుతాకృతినిం । కిటురా! నిస్త్రింశమెత్తు - వేఁధుమటన్నన్. 343

క. నునువులుతడఁబడఁబడములు । గడగడయనివడఁకుచుండఁ - గాభయపడియా
జడదారివేగిరంబున । నుడుగనివ్రానికయుఁగాంచి - యువిదవెఱపునన్. 344

క. ఓపుణ్యమూర్తి! కటకట! । కాపట్యమొనిజమొయెఁదు - గలదీపాప
వ్యాపారమవనిఁదగునని । ప్రాపనుమిముసంహరింపఁ - బాడియె? నాకున్. 345

క. మైచలియించెదువిన్నవె । యోచెల్ల! యకార్యమునక - యోజించకయి
ట్లేచెలువనేయనేర్చున్? । యాచించినయట్లొసంగె - హాయఁటనాముఖ్. 346

ఉ. మున్నెవరైననిట్టివర - ముంగొనిరే? భువిలోననెన్నఁడుఁ
గన్నదిలేదులోకులనఁ - గామతివిన్నదిలేదుచాలఁజా
వన్నజనుల్దలంకుదుర - యారె! మిముంబలెఁజావఁగోరువా
రెన్నఁగనెందులేరికము - నీశ్వర! చిత్రముగాఁగఁగోఁచెడిన్. 347

క. నామానసమెఱుఁగుటకొఱ । కీమాడ్కినిఁబలికినారొ - దేమోయహారా
రా! మిమ్మునమ్మియుండెడి । భామిననగునన్నుఁగలత - పఱుపందగునే? 348

ఉ. చెచ్చెఱనింపుమీఱననుఁ - జెంతకుఁజేర్పఁగరాదొ? చేరఁగా
వచ్చినయంతలోనెరయొక - వాదముఁగల్పనఁజేసినారు మీ
రిచ్చకమైనమాటయొక - టేనియుఁబల్కకయంటనీకనేఁ
డిచ్చనెఱుంగనోమతియ - టేలనొయివ్విధినంటఁజెప్పఁడా! 349

ఆ. కత్తియొకటినిచ్చి - కుత్తుకఁగోయుమఁట । చనెదరిదియుధర్మ - మగునె? మీకు?
మిమ్ముఁజునిమియేమి - మేలొందఁగలదాన । నెటులనేఁజెగింతు - నిట్టిపనికి. 350

గీ. కోరిననురాజునడిగిరే - కొంటిరింత । లోననాయందువెగటేలఁ - బూనవలసె?
మీకుమ్రొక్కెదఁగాని, యీవ్యాకులంపుమాటలనుమానుఁడా! విన-మనసురాదు. 351

క. మీవిషయంబునలోపముఁ । గావించినదానఁగాను - కలిగిననదియే
దోవివరింపుఁడ! కోమలి । నీవిధమునననలఁచఁదగునె? - యెడదఁగలంగన్. 352

వ. అనినశిరఃకంపంబొనరించియాచంచలాక్షినీక్షించిపారికాంక్షియిట్లనియె. 353

క. లోపములెంచఁగఁబూనినఁ । జూపట్టకయున్నె? ముగుద! - సురులందైనన్
నీపలుకులుచిత్రంబులు । లోపవిహీనుండుగలఁడె? - లోకములోనన్. 354

క. 'వినిపింపుమునానేరం' । బనియంటివినేరమిట్టి - దనితెలిపినయే
మనియెదవో, నాశాసన । మునునడుపకయుంటనేర - మోమతికాదో. 355

క. ఇదినీయెడఁగలనేరమె । గద; యింతటికెక్కుడేమి - గావలయును? నీ
మదియొప్పదేనియూరక । వదరకపొమ్మింకపెక్కు - వచియింపకుమీ! 356

క. కోరినపని నెరవేర్పఁగ । నేరనటుచునలుక రాదు - నీవని నేము
న్నేరూఢిఁ గఁబలుకఁగలే । దే? రాజీవాస్య! చెపుము; - యిట్లనఁదగు నే? 357

ఉ. అతులితపుణ్యాలక్షణ శు - భాంగి నొకర్తుఁబరిగ్రహింపఁగా
వ్రతి మునుబూనిపల్లెలును - పట్టణముల్బలుమాఱు రోసి నే
వెతలు సహించినంతయును - పేసటనొందక సంచరించి, యీ
సతితగునంచు తుట్టతుద - సమ్మతిమైనినుఁ గొంటివెట్టిసై. 358

క. నీవలన నాయభీష్టం । బీవేళ ఫలించు ననుచు - నెంచితినిదియే
మోవెగటుగ నీవుమదిక్ । భావించితి మొనర్పననుచుఁ - బల్కితివికదా! 359

క. ఈపని జేయమిచేనను । పాపంబట్లుండయింక - పైఁబోసఁగెడిమ
తో్క పాసలోగ్రకీలా । తాపక్లేశంబు నీకుఁ - దప్పనెకమతీ! 360

క. పొమ్మనుటయుభయమునఁబా । దమ్ములుగడగడవడంకఁ - దత్తరమున నే
నెమ్మెయిని మ్మనిమదిఁగో । పమ్మునదొలగింతు ననుచుఁ - భామినియంతన్. 361

క. కరమునఁగలకరవాలము । గరనిడితనగుండెలపుడు - దటుతటఁబదరన్
బిరనుదనంపుమునింగని । త్వరయుస్వోఆమీఆనోటఁ - దడియాఅంగన్. 362

క. మురళీముల నెగయఁబాపుచు । నరముడినరదోఁచుచనుల - కటుపైపైఁటన్
సరినొత్తుకొనుచునించుక । సరసకుఁజని ప్రొక్కిభక్తి - సంధిల్లంగన్. 363

ఆ. నిరపరాధినినను - నెలఁతనునామీఁదఁ । గోపగింపఁదగునె - తాపసేంద్ర!
మిమ్ము బోంట్లుక్కీడు-మేలునెంచకయున్నఁ । జెడుదుమంతకంటెఁ - జేయగలమె? 364

క. ధనకనకవస్తుచయవా । హనరాజ్యయుతంబుగాఁ బ్రి - యంబుననన్నుం
గొనియనుభవింపకివ్విధి । ననుఁరా! ఖండింపు'మనుట - న్యాయమె? చెపుఁడా! 365

క. ఈపనినిజేయుమనియా । జ్ఞాపింతుపటంచుఁదెలియఁ - జాలకధృతినే
నేపద్ధతినెదిసెప్పిన । నాపద్ధతిఁజేయుదాన - నంటిమహాత్మా! 366

క. తెలిసినవారలుమీరీ । కొలనాయెడిఁగట్టఁదలఁపుఁ - గొనుటరయంగా
తొలిబామునఁనేఁజేసిన । కలుషముగాఁబలయునొండు - గాదుమునీంద్రా! 367

ఉ. ఒల్లనివారలొల్లకయె - యుండకనన్నును రాజ్యమున్ సిరుల్
వెల్లివిరిన్ ధరాపరుని - వేఁడికొసంగతమేమి? కోరియి
ట్లెల్లఁబరిగ్రహించినపు - డిష్టముదీఱఁగ సర్వభోగము
లెల్లను గొనంగమీరనుభ - వింపకఁజాఁదలపోయుటొప్పునే? 368

చ. అనియిటు దైన్యవాక్యముల - నవ్వరగాత్రివచింపుచున్నమిం
చినకినుకన్ మునీశ్వరుఁ 'డి-సీ' యనిమెచ్చక రూక్షదృష్టిలం

గనియదలించియిట్లనియె - గాఁడ మెల్ల నెఱుంగనయ్యెనీ
చనవులు జెల్లవింకనను - సంకటపెట్టకుమమ్ము పల్కకన్. 369

క. సత్యము విడిచిన నీసాం । గత్యము కొఱగాదు మాకు - కాదెఱుంగవు నీ
వత్యంతధర్మవేదివి । హత్యయె యొసర్పుదువె? పుణ్య - మారడిఁబోదే? 370

క. న్యాయాన్యాయములెన్నిక । జేయంగలదానవైనఁ - జెప్పము నాతో
నీయాజ్ఞ మీఱఁజనదే । దా? యిపుడేమయ్యె మాటఁ - దప్పుటకాదో? 371

క. కానిమ్ము నేఁడు రేపటి । లోనీమదమడఁపకున్న - లోలాక్షిరో! నే
మానినిఁగానటు మీఁదట । హీనంబగు మారు పేరు - నిడుమీ నాకున్. 372

చ. ముదుకఁడనాటచేఁ గలిసి - ముచ్చటఁ దీర్చుకొనంగలేక యా
మదనవిరోధిమాటయును - మర్మముఁ జెప్పి 'వధింపుమీననున్
ముదమున యౌవనాకృతినిఁ - బొందుదునిత్తతి' నన్ను నాకు మే
లొదవుటకిచ్చయింపకదు - రుక్తులు వల్కెదవా! చెల్లునే? 373

ఆ. వయసువాఁడనైన - వదలక నినుఁగూడి । యుందునని తలంచి - యూఱడిలక
యొనరనన్ను నొల్ల - కుండుదానవుగాన । యదియకృత్య మొప్ప - నంటివిపుడు. 374

క. నాపలుకులొల్లకుండిన । బోపొమ్మిటనుండవలదు - భూపాలుండా
నీపతి చెంతకుఁ జనిస । ల్లాపంబులనాడుమనిన - లలన చిడిముడిన్. 375

క. శెదరితననాల్క తుదితో । పెదవులఁదడుపుచునిదేమి - విపరీతము నేఁ
డొదవె? నిఁకనేమి సేయుదు । మదిఁగోఁచదటంచు నెంచి - మానిఁగని తాన్. 376

ఉ. మీరలు నాపయింగినిసి - మిక్కిలి నిర్దయులై మనంబునన్
వైరముఁబూని యింక నెటు - వంటివెతల్గలిగించి చెంతకుం
జేరఁగనీక విద్వరముఁ - జేసినఁ జేతురుగాక బుద్ధియీ
క్రూరపుకార్యమున్ సలుపఁ - గొల్పదు నిక్కముగాఁగఁ జెప్పెదన్. 377

క. తిట్టిననిలువెపలంగా । నెట్టినఁగోపించియెంత - నిందించినన్
గొట్టిననొర్చ్చదనేనీ । కట్టడిపనిఁజేయఁజాలఁ - గటకట! వెఱతున్. 378

వ. మీరు జరాయుతులరై యుండినను నామదికిం బ్రియంబ సర్వవిధంబుల వెగటొందక మీ
యిచ్ఛానుసారంబుగా మెలంగుచుండఁగలదాన యౌవనాకారంబు సంప్రాప్తించునని చేఁ
జేత మిమ్ము ఖండించుటకెట్లొడంబడుదు? నిది తప్పుగా నెంచకమన్నింపుఁడు. 379

క. అనిఖండితముగఁ బల్కినఁ । దనలో యోజించి మౌని - తలయూఁచి దలం
చిన కార్యము నెరవేరఁగ । ననువగు మార్గంబు నెంచి - యపుడిట్లనియెన్. 380

గీ. ఏలఁబో, నిన్నుఁ బ్రార్థించు-టివ్విధమున । నేనెఱుంగనె ? యిఁకనల-యించులాగు
నింతదనుకను మీకుఁ గీ-డెంచరాద । టంచునా మదిలో నిశ్చ-యించియుంటి. 381

క. మేలై నంగీడైనను । వాలాయం బెట్టి బెడద - వచ్చినవచ్చుక్
పోలవుమీమాటలు వినఁ । జాలను నే, నంటివదియ - చాలును సుమ్మీ ! 382

క. నీవుగనుచుండఁగానిదె । చేవదనర నెవ్విధమునఁ - జేసెదనో యా
పైవేడుకలెట్టివియో । తీవరపడకుండు మిపుడె - తెలియఁగవచ్చుక్. 383

వ. అనిదిగ్గునఁదల్పంబుననుండిడిగియిదెభయంకరంబైన పాపంబునాపాదిల్లఁజేసెదనటుమీఁద నీవు పడుపాటులుదైవంబెఱుంగుఁగాక, యనియుగ్రుండైయావిరిబోణియంతకుపూర్వము నేలఁబడవైచియున్న వాలుఁగేలగొని ఝళిపించి కోపంబున నిట్లనియె. 384

క. పెత్తఁబడి కొన్నవరంబును । విత్తఁజేసితివౌటనీకు - వేదనయును దు
ర్గతియుం బొరయించుటకుం । బ్రతినంగావించుకొంటిఁ - బాపెద నేపుక్. 385

క. పతియాజ్ఞయునామాటయు । మతినెంచక నీవుధర్మ - మార్గమువిడి దు
ష్కృతమును బూనితివిపతి । వ్రతవే ? నీవెన్నకపట - భాషిణివిగదా ! 386

క. లలనా ! ననుఖండించుట । బలితంబగుదోషమనుచు - పలికితివిదె; నే
తలఁద్రుంచు కొనెదనిపుడీ । కొలనీకుంగాకయొరుల - కుం జెందెడినే ? 387

క. చూడుమని మునికృపాణముఁ । దోడనె ఝళిపించిమెడను - దునుముకొనంగా
యోడక యెత్తెందటుకునఁ । జేడియతనచేతులడ్డుఁ - జేసిభయమునక్. 388

ఆ. వలదువలదు వలదు - వాచంయమీశ్వర ! । త్వరపడంగఁదగునె ? - తాళుఁడయ్య !
సకలధర్మములును - జక్కగానెఱిఁగియు । నాత్మహత్యదోష - మనితలఁపరె ? 389

క. అనిపలికి పట్టఁబోయిన । మునియాముద్దియనుఁ జూచి - పూనికచెడునో
ననబోణి ! చేరరాకుము । తనువెన్నటికైనఁబోవుఁ - దలఁకేమిటికిక్. 390

క. పలుకఁగవలదిఁకనీ నీ । తులువిందునె ? యాత్మహత్య - దోషంబనుటం
దెలియనివాఁడనె ? యన్యుల । నలయించుటకైన, పాప - మదియేలయగుక్ ? 391

ఉ. నన్నిపుడడ్డగింపకుము - నానుడిఁగైకొనకుండి మాన్పరాఁ
జన్నె ? భవత్ప్రియోక్తులకు - సంతసమొందెడివాఁడఁగాను నే
నెన్నినకార్యమిట్టి తఱిఁ - నేలయొనర్పక మానుదుక్ ? మఱే
మన్నను నిష్ఫలంబనుచు - నవ్వలికిం జనినిల్చెధీరతక్. 392
మదవతి పెక్కులానలిడి - మాయలమారి మునీంద్రుడు మార్ష్యముక్
మదినిఁదలఁచి మాన్పినను - మానఁడితండు నిజప్రయత్నముక్

బ్రిదిలెడు ధైర్యమేమివెతఁ - బెట్టఁదలంచిన వాఁడొయంచుఁ జె
ల్లొదవుమనోవ్యథన్ వగచి - యోజనఁజేయఁదొడంగె నివ్విధిన్. 393

క. ముని సెప్పినపనిఁదప్పక । యొనరింపుమటంచుఁబలికె - నుర్వీశ్వరుఁడీ
తనిపనుపులుదలపోసిన । వినఁగూడనివయ్యెనేమి - వెరవిపుడెంతున్. 394

క. తగునీపనియని సేతునొ । తగదనిమానుదునొ యెవ్వి - ధంబుశుభంబో
తెగువఁదెగఁబూనెను నేఁడితఁ । డగచాట్లకుఁబాలునడితి - సకటా! తుదకున్. 395

మ. తగదీదుర్వ్యవసాయమన్న ఁదనకుం - దానైనిజగ్రీవమి
వ్వగఖండించుకొనంగఁబూనెనిదియుం - బాపంబు, దానెట్లునుం
బగతోఁజావఁగసిద్ధుఁడయ్యెనికనా - వాక్యంబులాలించునే?
తెగినేఁజంపినఁజంపకుండిననునొం - దించుంగదా! దోషమున్. 396

వ. కావున నేతద్వ్యాపారంబుదగదని వెఱచి నేనోర్వకమానినను, నితండుకంఠంబుసఖండించు
కొనుటనిక్కంబు. మదీయవల్లభుండితనికి నన్నుసమర్పించుసమయంబునసెట్టికార్యంబుఁ
జెప్పిననునితనిమాటకుమారాడకయాజ్ఞానువర్తినివై ప్రవర్తింపుమని శాసించియున్నవాఁడు
సత్యసంధుండైనపతిశాసనంబునతిక్రమించుటయుక్తంబుగాదు. కానమునీంద్రునియాజ్ఞ
ప్రకారంబునడుచుకొనుటయుక్తంబుగాఁదోఁచుచున్నయది. సర్వంబునుభగవత్సంకల్ప
ప్రకారంబునఁబ్రవర్తిల్లుచుండు. నీవిషయమైచింతించుటవలనఁ బ్రయోజనంబుగలుగదు.
ఇంకనుంగొంతయితనికడంకమాన్పఁ బ్రయత్నించిచూచిపట్టువీడకున్నచో నేనఖండించి
భూపాలునికట్టడి నుల్లంఘింపక మెలంగినదాననయ్యెద. నిమ్మునీంద్రుండు సెప్పినలాగున
యౌవనరూపంబునొందిపున్నర్జీవితుండయ్యెనేనిసంతోషంబు. కాదేనికాఁగలరీతినిఁగాఁ
గలదనివిచారించి, తొలుతనతనియాఁకువనుడుపనిశ్చయించినిస్త్రింశంబెత్తి వ్రేసికొన
గమకించుచున్నయతనిఁగాంచివారించియిట్లనియె. 397

క. తగునయ్య! యిట్టిపనికిం । దెగువవహించుటయు, మీకుఁ - దెలుపఁగఁగలవా
రుగలరె? లోకములోనన్ । మగువను నేననఁగనెంత - మాత్రముచెప్పఁడా! 398

క. వలదుడుగుఁడనిన, యతఁడీ । వలవనిమాటలనువిడుము - వారింపగనీ
వలనంగాదూరకయా । వలఁబొమ్ముభయంబులేదు - వనితరో! మాకున్. 399

క. శాసనమమీరినపుడే । నీసవ్వడిఁదెలిసికొంటి - నీకున్ మాపై
వ్యాసంగమేల? చావం । గాసన్నద్ధుండనైన - కాలములోనన్. 400

ఉ. ఆనతిపీటిఁబుచ్చియిపు - డోననికాదనివల్కుచున్నని
స్నినిశితాసినేసిపాలి - యింపుదుఁగాని, యమైనగిన్కనా
లోనఁదొలంగదింకఁ ద్రుటి - లోకొలనీయెడిఁగట్టియేపఁగాఁ
బూనితి, నాటచేఁబ్రతికి - పోవఁగఁగల్గినుసీతుపాపిసీ! 401

చ. పుడమియురాజ్యముల్ భట స - మూహమునింకనుఁగల్గుసర్వమే
ర్పడఁగొఁబలేకఁగైకొనిన - వాఁడనుభూపతినైనవాఁడనా
నుడుపును లెక్కసేయవు గ - నుంగొనుమయ్యెడిలాగు, నెత్తబో
యొడిబరువెద్దుతోఁ దోలుత - నింతనిచెప్పనదేటికిం జుమీ! 402

గీ. అనుచుమునిపల్కుటయు, నింతి - యైనమీర । లేమిగావింపుమనియెద - రిపుడునన్ను
తెలుపుఁడా! యంచునడిగె; నేఁ - దెలుపలేదె । యవ్విధంబుననీతోడ - ననియెనతఁడు. 403

వ. ఇట్లువచియించి ముని తనమనంబున, నిప్పడీకప్పురగంధినాప్రయత్నంబు ననుసరించినదు
చుకొనునదియునుబోలె తోఁచుచున్నది. యటులనగునేని నాయుద్దేశంబు నెఱవేఱంగల
దనిసంతసించుచుండ నయ్యింతియొక్కింత విచారించియతనింజూచి. 404

క. అన్నియుఁదెలిసినమీరే । సన్నీదుష్కార్యమిపుడొ - నర్పుమనెదరే
మున్నదిఁకననఁగయీకొల । కున్నే నెటుబాలుపడుదు? - ఘోరంబకట! 405

క. మీమాటనువినకుండిన । నేమోమఱివిన్ననేమొ - యేకీడిపుడిం
దేమాడ్కిఁగలుగునోనా । లోమిక్కిలికొంకువెఱగ - లుగఁగాఁదొడఁగెన్. 406

క. ఎటుల? ననుసుముఖుఁడైయా । జటియిట్లనుసబల! వలదు - సందేహమునీ
విటురమ్మకొనుమువాలుం । దటుకునఖండింపుమపుడె - తరుణుఁడనగుదున్. 407

క. పిమ్మటజరఁడనియెడి । పిమ్మటవర్జించిచాలఁ - బ్రియమునఁబలుచం
దమ్ములనింపగునయ్యో । దమ్ములదొరకేళిలోన - నలరింతునినున్. 408

క. చేలా! వ్యర్థంబుగనే । నేలాచావంగనెంతు? - నిందుననాకున్
మేలొదవకయుండెడిబో, । నాలోచింపకుమదీని - కైయనివేడ్కన్. 409

మ. మునినిస్త్రింశమొసంగినంగొనియథా - పూర్వంబుగానాత్మయం
దునవెంతేనియుభీతినొందియిపుడీ - దుష్కార్యముల్ సాహసం
బుననేనేవిధిఁజేయనేర్తునకటా! - పూన్కిన్ నివారింపనెం
చినయత్నంబుఫలింపదయ్యోనసుర - క్షింపంగదేయీశ్వరా! 410

గీ. ఇంకతగదన్నమునివరుం - డింగలమున । నేయిఁజిలికినయట్లగు - నిశ్చయంబు
చెల్లరే! యిపుడేనేమి - సేయుదాన । నిట్టిపాపంబునెట్లొడిఁ - గట్టుకొందు. 411

గీ. అనుచుఁజింతింపుచున్నల - తాంగిఁజూచి । యతఁడువేగిరపెట్టియి - ట్లనియెసహహా!
వనిత! యెంతసేపయ్యోనే - వాలునొసఁగి । సంహరింపుమువేవేగ - జాగువలదు. 412

ఆ. లేశమైననీకులేదుపాపము, సత్య । మిదియధర్మమనుచు - నెంచుకొనకు
నేనెఱుంగనట్టినీతిలేదెందుస । ర్వజ్ఞుఁడంద్రుదాని - వలననన్ను. 413

చ. తలకకుమింకఁ బాపముగ - దా! యని మానసమందు సర్వముం
దెలియఁగనచ్చునీకు విను - డింపుగఁ జాలినరీతి మీఁదటన్
గోలనొనరించు టెట్లనుచు - గుందెదు చేల! భయంబు గల్గునే?
యలఘుతపఃప్రభావయుతు - లైనమునీంద్రులు గానఁజెప్పనే తలన్. 414

క. కావునపత్కార్యంబని । భావంబున నెంచినొందు - భాసింపక ల
క్ష్మీవిభునిరూపమేర్పడ । వేవేగం ద్రుంచియనఘ - విప్రుముసుఖముల్. 415

క. అనిచెప్పినృపతిపత్నిం । ద్వరఁజేసి సయతనియాజ్ఞఁ - గదప్పఁగలేమిన్
కరమునఁదాఁబట్టినయా । కరవాలముఁజూచిమునినిఁ - గనిమ్మైవడఁకన్. 416

చ. పరమకృపాలవాలుబుధ - భావవిలోలును శీలుసద్గుణా
కరుసుకపోలునీలతనుఁ - గాంచనచేలునిశాటకాలునుం
దరసుకపోలుభూధరుని - తామరసాక్షుని భక్తజాలునిన్
శరధిసుతానుకూలునెద - సంస్మరియించి నమస్కరించితాన్. 417

ఉ. ఓకమలోద్భవారమణ! - యోసుజనావన! యోపరాత్పరా!
యోకలుపాట వీదహన! - యోమురమర్దన! యోజనార్దనా!
యోకరిపాల! యోవిమల! - యోసకలాత్మక! యోదయాకరా!
యోకమనీయవేష! కుధ - రోద్ధర! నామొరనాలకింపవే! 418

సీ. నీలాంబుదశ్యామ - నీకామనః కామ - శ్రితజనపాల పో - షితకుచేల
నాగభూషణమిత్ర - సాగరాణ్ణుతిప్రా - విమలాంతరంగ దు - ర్విషయభంగ
విశ్వకల్పాధార - విశ్వేశసుకుమార - ప్రకటవైరివిరామ - భవ్యనామ
సామజాహితకాల - సామగాన విలోల - రాజితహార స - ర్వజ్ఞధీర

గీ. సన్నుతశుభాంగ యోగిహృ - జ్జలజభృంగ । తరణికోటి ప్రకాశ సం - తాపనాశ
యాదిమధ్యాంతరహిత వి - ఖ్యాతచరిత । కలుషముల నొందనీయక - గావువరద. 419

శా. నీవేదిక్కుఁ గదుష్టసంహార జగ - న్నిర్మాణ పాండిత్య పూ
ర్ణా! వేదాంతపద స్వరూప! నిరతా - నందా! ముకుందా! యుపేం
ద్రా! వాణీపతి ముఖ్యవందిత! యనం - తా! శాంత! సత్యప్రియా!
దేవా! నామొరనాలకించి మదిసం - దేహంబు వారింపవే! 420

ఉ. ఈమునితల్లజుండు ధృతి - నిత్తఱిఁ 'జంపుమనన్న'టంచు నా
చేమొగినిచ్చె ఖడ్గమును - చెల్లరె! యింతటి ఘోరకృత్యముల్
భామిని సేయఁగాదరమె! - పాపమునిట్లొడిఁగట్టి పోవఁగా
వేమొఱఁబూనెనేఁడితఁడు - షోడరమేశ్వర! గావవేవనున్. 421

మ. సభలోదాయలు శోకసూద్భుతజీనో - శౌరీ! జగన్నాయకా!
సభసంకాశవి నీలవర్ణ! వరదా! - నారాయణా! శ్రీధరా!
శుభదా! కావుమటంచు గృష్ణమదిలో - స్తోత్రంబుఁగావింప, వే
గభయంబుల్ దొలఁగించి ప్రోచినవిధిన్ - గాంతన్ ననుంగావవే! 422

క. ఖండింపవనిసఁ దానే । ఖండించుకొనంగఁ బూనెఁ - గడుకోపముతో
యొండనఁగలేక నే నీ । దుండగ మొనరింప ధృతినిఁ - దొడఁగఁగవలసెన్. 423

ఆ. ఆడినమాటచెల్లునని - యాజ్ఞయొసంగెను మారువల్కఁగా
నోడియకార్యమయ్యె నిపు - డొప్పితిఁ జంపకదీక్షఁ దింకఁ జే
యాడినవాడకున్న; మది - యందునినున్ స్మరియించి పూనినేఁ
గూడునుశూడచంచనకఁ - గొంకకమానిని సంహరించెదన్. 424

గీ. అనిజనార్దను సతిభక్తి - నాత్మనెంచి । భయమువర్జించి ధైర్యంబుఁ - బాదుకొలిపి
వెలఁదికరవాలమును ఝళిపించియెత్తి । యనఘ! కర్తవ్య మెఱిగింపుఁడనినమాని. 425

క. లలనా! మాటికిమాటికిఁ । బలుకంగావలెనె? యిన్ని - పలుకులుగలవే?
తలఁపున సందేహింపక । వెలయఁగఖండించి పిదప - వేడుకఁగనుమీ! 426

క. ఇదెకుతుకఁ జూచితిని । య్యదవదతో బ్రొద్దుపోయె - నాలస్యముఁజే
సెదవేలా? యొకవ్రేటునఁ । బదరకఁద్రుంపుము శుభంబుఁ - బడయుదుమనినన్. 427

చ. కలికికరంబునందుఁగల - ఖడ్గముతద్గృహ దీపకాంతిచేఁ
దళతళలాడ ముంగురులు - దాపలిచే నెడఁబాపు కొంచుఁదాఁ
దొలఁగిన పైఁటకొంగుఁ జను - దోయిపయిన్ సవరించుకొంచు ని
శ్చలమతినిల్చి వేలుపులఁ - జాలఁగభక్తిఁదలంచి యాత్మలోన్. 428

క. నావలనలేదు నేరము । గావింపఁగరానిపాప - కార్యంబును నేఁ
గావింపవలసెనో భూ । దేవీ! ద్యోవాణి! మీరు- దీనికిసాక్షుల్. 429

సీ. సృష్టిస్థితిక్షయ - సిద్ధసంకల్పులై - కీర్తింపఁబడుయోత్రి - మూర్తులార
ప్రజ్ఞావిశేషవై - భవపరిపూర్ణులై - ప్రథితినివెలయుది - క్పాలులార!
ప్రాప్తానుకూలసం - పద్విపత్ఫలదులై - ఘనతఁజెందిన నవ - గ్రహములార!
మానితోన్నతసత్య - మార్గసంచారులై - చాలభాసిలుసూర్య - చంద్రులార!

గీ. తపసియాజ్ఞను నేఁదలఁ - దాల్చియిపుడు । కొలయొనర్పఁగమదినియ్యె - కొంటినన్నుఁ
గలుష మొందఁగనీయకఁ-గావరయ్య!। మిగులవేఁడెదమిముమిము-మిమ్ముమిమ్ము. 430

వ. అనిసంస్మరించిసాహసంబునఖండానురసంహారోద్యుక్తరాయైన సమయంబునఁద్రోఁచినచా
ముండియఖంబోలెయప్పుడు. 431

క. ఆలీఁషపాదయై యొకర । వాలమునంకించి మొత్తి - వనితామణియా
భీలగతి నేసెమునితల । నేలపయిం దునిసిపడఁగ - నిమిషార్థమునన్. 432

శా. ఆనారీమణియవ్విధంబుననిజా - జ్ఞాధీనయై ద్రుంప, యు
గ్రానేఁజచ్చితిఁజచ్చితిం జెడితి పెన్ - ఖండింపఁగాఁబూనెర
మ్మా! సద్గాపుమ! యంచుఁజచ్చునప్పురా - మారీచుఁ డెట్లాక్సినో
తానాలక్ష్మణుఁజీరి, యట్లుఖచియం - తం గ్రంగింపఁగూలెన్ వెసన్. 433

ఆ. మునివరుండు సచ్చి - భువిమీఁదఁబడుటయుఁ । గాంత వెఱఁగుఁ జెంది - చింతమీఱ
నేమి సేయుదాన - నిఁకనంచు నెగ్గ్భమ । మపరిని లిఖిక నుచు - మిడుకఁ దొడఁగె. 434

వ. అని చెప్పిన, యవ్వలి వృత్తాంతం బెట్టిదని యడుగుటయును. 435

ఉ. దారుణవహ్నిభక్షణ! ముచద్రపద! తాపసలోకరక్షణా!
భూరుహయుగ్మభంజన! సు - భూషణశోభిత! భక్తరంజనా!
సారసమిత్రకోటిసమ - సన్నుతతేజ! హరీ! కిరీటివం
ద్యా! రిపుజాలభీకర! జ - యంకర! భూరమణా! దయాకరా! 436

క. పంచాయుధధర! పావన!। పంచాయుధజనక! దాన - పద్విపపటలీ
పంచానన! కమలాసన। పంచాననముఖ్యవినుత! - పావనచరితా! 437

భుజంగప్రయాతము

త్రిమూర్తిస్వరూపా! స - తీపుష్పచాపా!
రమాలోలభూపా! ప - రా! సుప్రతాపా!
సమీచీనభావా! ప్ర - శస్తప్రభావా!
రమాకాంతపాలా! ని - రూఢార్థమూలా! 438

గద్య.

ఇది. శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధానర్ఘళచతుర్విధ కవిత్వమహత్వాభి
రామ, భూసురకుల క్షీరపారావారపర్వశర్వరీసోమ, శ్రీవత్సగోత్ర
పవిత్రాపస్తంబసూత్ర, సావిత్రీలక్ష్మీనృసింహార్యపుత్త్ర,
సుకవిజనవిధేయ, పిచ్చయనామధేయ ప్రణీతంబగు
విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబున నుత్తర
భాగంబునం ద్వితీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు.

శ్రీరస్తు.

విజయాశ్వ చరిత్రము

ఉత్తరభాగము

తృతీయాశ్వాసము.

క. శ్రీవత్స! దేవకీవసు । దేవస్తుత! పావనాభి - ధేయ! చిదానం
దా! విశ్వంభర! ఫణిరా । డ్గిరివాగ్రస్థలనివాస! - రాజవిలాసా! 1

వ. దేవా! అవధరింపుము. సద్గుణగణవిశారదులగు శౌనకాదులకు, సన్నుతపుణ్యకథాశతాం
గసూతుండగుసూతుండిట్లనియె. నవ్విధంబునఖండితంబైన మునికళేబరంబునుగాంచి
యశోవతివిభ్రమాకులమానసయైకర్తవ్యంబుదోఁపక ఖడ్గహస్తయైయట్టెనిలిచి యుండ
నయ్యవసరంబున. 2

ఉ. వాకిటనున్న యుగ్రుఁడుక - వాటముచెంతకుఁ బోయిచూచిహా!
చీకుమునిన్ వృథాయిటులఁ - జెండుదురే? తగునే? దురాత్ముఁరా ముదుః
లా! కలుషంబుగల్గుటఁద - లంపవె? ధర్మమె? నీకటంచు బెన్
వ్యాకులమొంది కేకలిడి - యారట మొప్పఁగఁ జిందులాడుచున్. 3

క. కలదే యీయన్యాయం । బిల; భూపతిధర్మపత్ని - యివ్విధమునఁదాఁ
గొలనేయఁదగునె? యెవ్వరు । గలరిచ్చటమాకుదిక్కు - గాఁగలవారల్. 4

మ. జరఠుండున్ సుగుణాన్వితుండునుమహా - శాంతాత్ముఁడున్ సద్వ్రతా
చరణాసక్తుఁడు సత్తమోత్తముఁడునా - జ్ఞానాధికున్ బూజ్యుమ
ద్గురునిం ద్రుంచిన పాపరూపిణినిలో - కుల్మెత్తురే? సంపదల్
స్థిరమైయుండునె? దుస్స్వభావులకుసం - సిద్ధించునే భద్రముల్. 5

క. ఇటువంటిదానినెందును । గటకట నేఁజూచియెఱుఁగఁ - గడపటనిట్టి
చ్చటఁ జెడిపెచేతనిసిఁజ । చ్చుటకున్ విధియుండెనే ఘెు - చూడఁగనయయో! 6

ఉ. మాయలమారియివ్వనిత - మానినిఁగూడుకఁగాపురంబుఁదాఁ
జేయుటకిచ్చలేక చెడు - చెద్దుకిఁబాల్పడిమచ్చరంబుతో
బాయఁగలేనిరక్తిఁగల - భంగినటించినిశీధివేళన
న్యాయముగావధించెసఘ - యంబునుగన్గొనియిట్లు; చెల్లరే! 7

ఉ. దాతయువో లెసర్వమును - తాపసవర్యునకిచ్చి మించువి
ఖ్యాతినిఁగాంచిపిమ్మటఁగు - లాంగనతోఁ 'దటిఁజూచిరేయినీ
వీతనిజంపు'మంచుపచి - యించియొకండు నెఱుంగనట్లుగా
భూతలభర్తరాజ్యమును - బొందుటకై తటివేచి యుండెడున్. 8

ఆ. నృపతికెఱుక లేక - నెలఁతయీదుష్కృత్య । మెటులసేయనేర్చు? - ఇటవుగాఁగ
యతనికృత్రిమంబె - యగునింతయునునమ్మ । ప్రాణములనుగోలు - పడియెవాని. 9

ఉ. ఇప్పరిలోనయోగ్యుఁడొకఁ - డేనియులేఁడె? మహాత్ముఁడౌముని౦
గప్పురగంధిజంపినయ - కార్యమువేగమెపోయి రాజుతోఁ
జెప్పఁగజాలఁడే? యిటుల - సేయుటపాడియె? రాజపత్నియే
తప్పొనరించినందగిన - దండనశాస్త్రములందుఁ గల్గదో? 10

ఉ. ఓపురవాసులార! వినుఁ - డుత్తములార! వినుండుమద్గురున్
బాపమటంచుఁ గొంకక నృ - పాలునిపత్నివధించెఁ జూడుఁడా!
యోపిన జీవనౌషధము - లుండినవే బ్రతికింపుఁడయ్యా! సం
తాపముఁబాపుఁడయ్యా! సుకృతంబునుఁ గీర్తియుమీకుఁగల్గెడిన్. 11

ఉ. ప్రాపగు వారలెవ్వరికిఁ - బాయక పుత్త్రిని భంగినెంచి యెం
తోపరితోష మొప్పనను - దూఱకఁగొట్టక యుంచుకేనియున్
గోపముఁ జూపకెల్లపుడు - నుందయనారయు తండ్రివంటి యీ
తాపసవర్యునిందునిమె - ధర్మమధర్మముఁ జర్చసేయుఁడా! 12

ఉ. కానలలోననుండి కల - కాలముఁ గష్టములొందలేక 'యే
మైనను నయ్యొనైహిక సు - ఖాప్తివెలంగెడు, నంచువచ్చియీ
మానవనాథు వేఁడిముని - మండనుఁడెల్లసిరుల్ గడించెనీ
చానసహింపలేకిపుడు - చంపెను నిర్దయనేమి సేయుదున్? 13

ఉ. కోరినృపాలు రాజ్యమును - గొన్నపు 'డింతయె చాలునింతిపైఁ
గోరికియున్నచోఁదగిన - కోమలినెచ్చటనైనఁ దెచ్చిసం
సారముఁజేయవచ్చు'నని - సమ్మతినుండకరాజ పత్నిపై
నేరకవాంఛ నించెనది - నేరముగానిపు డేర్పడెన్ గనన్. 14

ఉ. జిత్తులెఱుంగఁ డీచెడిపె - చెప్పిన మాటలు నిక్కమంచుఁ దాఁ
జిత్తములోన నెంచెను గు - శీలల మాటలుదు స్వభావమున్
బత్తియు నమ్ముఁజెల్లునె? వి-పత్తినిఁజెందఁగఁ బోవువేళ యే
యుత్తముఁడేనియుం జెడును - యోజనసేయఁగ నేరఁడెన్నగన్. 15

ఆ. ఇంతి తెగువకత్తె - యింతటి దిటువు బుట్టె ! రాచకులమునందు - రామరామ !
పారికాంక్షివరుని - ప్రాణాపహరణార్థ ! మవతరించె నొక్క - యవనిలోన. 16

ఆ. వినదయ్యె మాని - యీయువింతియ యింక ! యురకదీని విడిచి - యరుగరాదు
కట్టుకున్నఁ జేలు - కుమ్మరపురుగండ్రు ! తెలియఁజేతు నేమ - దీయశక్తి. 17

క. నమ్మించి గొంతుఁ గోసిన ! దిమ్మరియలమారి దీని - నెల్లజనంబుల్
నమ్మఁగరాదని తిట్టఁగ ! నమ్మించెద నొక్కరూక - కంగడి వీధిన్. 18

ఆ. పూని పరుఁడు జన్న - మాకు బాధ్యత లేదె ? యతని శిష్యుఁడను మహాప్రియుండ
నవెయుఁగాక మంత్రి - నగుదునుగావున ! రామనలఁతుఁ గొందు - రాజ్యమెల్ల. 19

చ. అనికడునుగ్ర వాక్యముల - నాడుచు నల్లరి సేయ, యుగ్రుఁడే
లనోనడు చేయినిట్టు జను - లంబెను కూతలు వెట్టి చీరితా
గనలున బల్కుచుండెడిని - కారణమెద్దియొ యంచు మానిశా
ననముసఁగాఁపుగాఁగ మెఁగ - సాలఁజరించు నృపాలుఁ డెంచి తాన్. 20

ఆ. అంతకంత కధిక - మైన యుగ్రుని కేక ! లాలకించి తపసి - కట్టి వేళ
నేయుపాయ మొఁడవె - నోయంతిపురమున ! నెఱుఁగవలయునుచు - నేగుదెంచె. 21

ఆ. అటులవచ్చి కేళి - కాగార సామీప్య ! మందునిలిచియున్న - యట్టి యుగ్రు
నుగ్రమూర్తిఁ జూచి యొయ్యనఁ దాఁ ప్రమ్రొక్కి ! భయము భక్తి మీఱఁ బలుకరించి. 22

క. ఓవిప్రోత్తమ! యిట్లీపు ! డీవెగటగు కేకలిడుట - కేమి నిమిత్తం
బో వివరింపుడు, వినినేఁ ! గావింపఁగఁ దగినరీతిఁ - గావింతుఁ దగన్. 23

ఆ. ఈనిశీథివేళ - నిచటనొంటిగనిల్చి ! యుండుటయును జాల - యుగ్రమైన
మాటలాడుటయును - నేటికి? వచియింపుఁ ! డయ్యా! మదిని సంశయంబు వొడమె. 24

క. జనసన్నుతుఁడైన తపో ! ధనునకు నేదేని యిచటఁ - దక్కువ పడెనే ?
వనితామణి చెప్పినలా ! గున మెలఁగుట లేదో? మీకు - కోపం బేలా ? 25

క. ఆరమణి నేరమేనా ! నేరంబో హేతువెద్ది? - నిజమెఱుఁగుటకుం
గోరిచను దెంచినాఁడను ! భూరిగుణాధార! విషయ - ముం దెలుపుఁడొగిన్. 26

వ. అని ప్రార్థించిన విజయాశ్వునిం జూచి. 27

మ. అపుడుగ్రుండు పురత్రయీహరణకా - లాత్యుగ్ర కోపోజ్జ్వల
త్త్రిపతాకానుఁడైన దర్పకవిరో - ధింబోలె రూక్షంబుగా
నృపతిం గన్గొని వల్కె నోరి! కుమతీ! - నిర్దోషియుం బోలెన
న్నిపుడీకారణమేమటంచడుగనా - నే? తోఁచదో నీ మదిన్. 28

చ. అడిగినవాని కెల్లనుగు - ణాఢ్యునిభంగినొసంగిచాలఁగా
నడఁకువమాటలాడిహృద - యంబునమచ్చర మొప్పమగ్గురుఙ్
మృషసమునిందపోధనుని - మేలునుఁగీడును నెంచకీనిసిఙ్
ముదుఁగక నీవునీతరుణి - మూలముగాఁగఁ దేర్చికానవే? 29

ఆ. అన్నికార్యములును - సన్నద్ధమొనరించి । మిన్నకెఱుఁగనట్లు - నన్నిదేమి
హేతువంచునడుగ - నెంతయుఁజిత్రంబు । మెచ్చవచ్చునిన్ను - మేటివహహ. 30

ఉ. ఉత్తముఁడైనహానివరు - నొసకపాపమునెంచకయ్యయో!
రిత్తకురిత్తచంపుమన - కెచెనె? బుద్ధివివేకదూర! యీ
మెత్తనిమాటలుం బ్రియము - మిక్కిలిభక్తియుఁజాలుఁజాలునీ
చిత్తమెఱుంగనయ్యెనుయి - సీ! నినుఁజూచినరోఁతపుట్టెడిఙ్. 31

క. ఇంతటికిఁదెగించినని । నెంతటికిఁదెగింపకుండు - విఁకనోరి! ధరా
కాంతుఁడపకారియైనఙ్ । వంతకుపాల్గొకజనులు - వర్తిల్లుదురే? 32

క. తెలియనివారలునిన్నుఙ్ । బలుకుదురుఘనుఁడవనుచుఁ - బ్రజ్ఞారహితుల్
తలపంగావారలు; కడుఁ । గలుషాత్ముఁడవీవుబాగు - గాఁగనుఁగొంటిఙ్. 33

గీ. విప్రుఁజంపుటయగ్రజు - వెలఁదితోడ । గలయుటయుసాధువులగేలి-సలుపుటయును
గడఁగిపొరులగేహంబులు - గాల్చుటయును । హాగ్రకిల్బిషసంసిద్ధి - నొందఁజేయు.

క. దయమానిసంశయించక । భయమొందకసత్పురుషుల - భంజించినని
శ్చయముగసిరిచెడువంశ । క్షయమగు; దుర్ణయునకేలఁ - గల్గు? శుభంబుల్. 35

ఆ. తపసియడిగినపుడు - ధనరాజ్యములసతి । నొసఁగయిచ్చలేక - యున్నఁదెలియఁ
జెప్పియనుపరాదె? - తప్పేమి? లేదన్న । నిచ్చి, చంపికొనన - దేల? చెపుమ! 36

క. మాకరయఁగహితశత్రుఁడ । వైకపటముగానటించి - యన్యాయముగాఁ
జీకుమునింజంపించితి । వీకార్యముతగునె? నృపతి - వే? నీవెన్నఙ్. 37

క. నాశక్తినింకఁజూడుము । నీశర్మంబడఁగునటుల - నిర్ఘాతసమం
బౌశాపమొసఁగియిపుడే । నాశనమొనరింతువిడతు - నా? నేనుగకఙ్. 38

క. అనివటుఁడాగ్రహమునఁ బ । ల్కిన, యాశ్చర్యంబుభీతి - కింపయుఁగదుఁకఙ్
జనపతికడుశాంతోక్తుల । వినమితుఁడైయిట్టులనియె - వివరమెఱుఁగకఙ్. 39

మ. జగతీనిర్జరవంశభూషణ! భవ - చ్ఛాపోగ్రదావాగ్నికో
ర్వ్వగిరీశుండునునోపఁడోపుడునె! నే - భవ్యాత్ముఁడౌమానినై
వ్వగఁదామానివిచేవధింపఁబడెనో - వాదంబుఁగల్పించియా
మృగరాణ్మృస్యయదేలఁజంపెనోకొత - ద్వృత్తాంతముంబల్కుఁడా! 40

క. ఇంగితముఁ దెలియనినామీఁ | దంగనలిన నేమిఫలము ? - తగనవ్విధమె
బ్బంగియొ వినఁగోరితిఁదీ | ర్పంగదె సంశయము వేగఁ - బ్రవిమలహృదయా ! 41

క. సూచింపక నాపైనిటు | నీచంబగునింద మోపి - నిందించెదరే
మోచిత్రమనిన, నైఁపక | వాచంయమిశిష్యుఁడపుడు - వారనికినుకన్. 42

మ. విజయాశ్వావనిభర్తకిట్లనియె నీ - విశ్వాసమున్ ధర్మమున్
నిజమున్ దేవుఁడెఱుంగుఁబొమ్ము ; చనిమా - నింజంపిరమ్మంచునీ
రజపత్రాక్షినిమున్ను బంచినసుఁ జే - రన్ వచ్చినాతోడన
క్కజపుంబల్కులు వల్కెదేల ? యిదినీ - కార్యంబుగాదే ? నృపా ! 43

మ. చనవున్ భక్తియునింకఁజాలుమదిలో - సంకల్పసంసిద్ధియ
య్యెను రాజ్యంబులభించెఁ జచ్చెఁగద మా - నీంద్రుండునాపత్నిఁజే
కొనిజీవింపఁగనేర్చునే ? యిపుడుచి - క్కుల్ దీఱెఁబో, యంచునీ
వనుమానింపక గేలిసేయుటిది, యా - హా ! తోఁచెనాబుద్ధికిన్. 44

చ. తలఁచిననాదుకార్యము వృ - థాయగునో యగునో యటంచున
గ్గలమగుసందియంబున వి - కారమునొందుచుఁగూర్కుమానివీ
థులఁజరియించుచుండిపగ - తోయిటనే మొఱపెట్టినంతనే,
తెలియనివానిభంగిఁజను - దెంచితివిస్థితిఁగాంచిపోనఁగన్. 45

క. లేకున్న ? నిన్నుఁజీరితి | నే ? కడువడినింతరాత్రి - నివ్వేటికినీ
వేకారణమునవచ్చితి | వాకస్మికముగ ; వచింపు - మాకూతంబున్. 46

ఉ. మించెనుకార్య, మాతపసి - మిమ్మెటకేనియుఁ బోవఁబంచియా
ర్జించినరాజ్యసంపదలఁ - జెల్లుబడిందనయిచ్చలాగుగా
వించుకొనంగరాదె ? యవి - వేచనకున్ ఫలమిట్టిదయ్యెఁదా
వంచితుఁడయ్యెఁబోతుదకు - వాంఛనునొందకవీడెజీవముల్. 47

క. నీయాజ్ఞగాకయుండినఁ | దోయజముఖియింతపనికిఁ - దొడఁగునె ? తానై
చేయంగఁదలఁచినంతయుఁ | జేయించితినింక నేమి - జేసెదు ? చెపుమా ! 48

క. తిట్టినొకొట్టినొనిర్దయఁ | బట్టంగారానిబాధఁ - బెట్టినొ ? నిన్నుం
జట్టనద్విజుఁడనియెంచకఁ | గట్టిడివై యిట్టిపనికిఁ - గడఁగందగునే ? 49

గీ. ఇచ్చితివిరాజ్యమడిగిన - నిచ్చగలుగ | కిచ్చినదికొన్నఁగైకొందు - వెగ్గులేదు
గానినిష్కారణంబుగా - మౌనివరుని | నింతతోఁజెప్పిచంపించు - టేల ? యనిన. 50

ఆ. నృపతియిట్టులనియె - నేనుమీరనెడి వృ | త్తాంతమందు లేశ - మైననెఱుఁగ
వంచనయు నెఱుంగ - వాచంయమినిఁ జంపఁ | దలఁచుటెఱుఁగ మీపదంబులాన. 51

మ. హరికిం బ్రీతిగ రాజ్యముల్ సిరులు నే - నర్పించితిన్ వానికిం
దరుణిన్ గోరినసంతసంబమరఁగా - దత్తంబుఁగావించితిన్
గురువుం దైవముఁ దానె యంచు భయభ - క్తుల్గల్గి సేవించితిన్
పరమార్థంబుగ నిన్ని సేసితుదఁ జం - పంబుద్ధి నేనెంతునే ? 52

చ. స్మరహరతుల్యుఁడైన ముని - చంద్రుఁడకర్పణ జేసియున్న యా
సిరినిఁగొనంగ నేమరలఁ - జిత్తమునందలపోసి కంపిత
ద్దురితము నొందఁగాఁగడఁగు - దుర్మతిఁగాను, సుణాఢ్య ! యింత దు
ష్కరమగునట్టి కార్యమును - చానయొనర్చుటకేమి హేతువో. 53

చ. సరసిజనాభు పాదములు - సాక్షిగఁ జెప్పెదనయ్య ! మానిశే
ఖరుఁడు వధింపఁగాఁబడిన - కారణమెట్టిదియో యెఱుంగనే
హరిహరి ! కృష్ణకృష్ణ ! దురి - తాత్ముఁడనంచుఁ దలంచినన్ముని
ష్కరుణను దూఱరాదు వినఁ - జాలను కర్ణములంద దుక్తులన్. 54

ఉ. ఆవసుధామరేశ్వరుని - యానతిఁబూని హజారమందు నేఁ
గావలియుండి మీరిచట - గట్టిగఁగూతలు వెట్టుచున్న యా
రావము నాలకించి యిటు - రాత్రినిఁదాముని శిష్యుఁడనైవా
పోవఁగ నేల ? యంచెఱిఁగి - పోవుటకై యరుదెంచితిన్ వడిన్. 55

క. ఇంతకు మిక్కిలి నేనో | క్రాంతయు నెద్దియు నెఱుంగ - నిదిసత్యం బీ
వింతయగు ఘోరకృత్యముఁ | గాంతయొనర్చుటకుఁదగిన - కతముం జెపుడా ! 56

క. కనలు డిగియావిశేషము | వినఁదగినదియైన వేగ - వినిపింపుఁడు న
న్ననవల దేమియు నే త | ప్పను నాయెడ లేదటన్న - బూమెవడుగుతాన్. 57

గీ. కొంతశాంతి వహించి భూ-కాంతుఁ జూచి | పరుషభాషలుమాని య - చ్చెరువుగాఁగఁ
జెప్పఁదొడఁగెను మానిజ-చ్చిన విధంబు | నెంతయును దైన్యమున దుఃఖ-మినుమడింప.

క. వినవోయి నీకులాంగన | మునినొల్లక యతఁడు చాల - మోహవశుండై
తనకోర్కెఁ దీర్పుమనఁగాఁ | గనలునఁగడు రోఁతఁ జెంది - గర్వము మీఱన్. 58

సీ. బాగాలనిమ్మన్నఁ - బడ్లుగీటుచునంత - యధికారమానీక - టంచుఁగసరి
మడుపులందిమ్మన్న - బడుగునకిదికొంత - విభవమా ? యనితిట్టి - విసరివైచి
ముద్దుఁబెట్టుమటన్న - మూతిఁద్రిప్పివికారి - కదియొకటా ? కొ [illegible]
కాఁగిలింతునటన్నఁ - గావరంబడఁతు నీ - వలఁబొమ్మంటకు - [illegible]

గీ. కేళిఁగలయంగ రమ్మన్న - గేలిఁజేసి | వినయమున వేఁడుకొన్నఁ దా - నొకటిఁ జెంది ?
సరసముగ మాటలాడిన - విరసమొందె | యంటఁబోయినఁ జీ ! యని - యవలికేగె. 60

గీ. కనికరములేక వెతఁబెట్టె-మునివరుండు । నన్నటపుఁ జీరివనిత దుర్ణయముఁదెలిపి
వెలఁదిననుకూలవతినిఁ గా - వించుకొనఁగఁ । దగిన సదుపాయమెట్లన్న-వగచి నేను. 61

చ. గురువరుఁడట్లుకష్టమున - కుంగురియైనసుఖమింత లేకవం
దురటఁదలంచియేమియును - దోఁచక యోజనఁజేసి చేసివి
రిపుపురుసుంబ్రియాంబునయ - థేచ్ఛ నుగూడి మెలంగుటింకనె
ప్పరుసునసనోయటంచుఁదెలు - పండగుమాటఁదలంచియుంతటన్. 62

వ ఎడఁగలుగఁబిలిచి యాకాంతకువినఁబడక మెల్లననిట్లని చెప్పితి. 63

గీ. అయ్యా! నేనెంతవాఁడ? మీ - యంతవారి । కాత్మఁదోఁచనియుక్తినే - సరసిపలుకఁ
గలనె? యైననునడిగిన - కారణమున । విన్నవించెదనొకమాట - వినుఁడుమీరు. 64

క. త్వరపడకమంచిమాటల । విరసంబగుబుద్ధిఁదోలఁచి - విరిబోణినిఁజా
తురిమీరనేలుకొనవలెఁ । బురుషుండని ఘనులుమిమ్ముఁ - బోంట్లనవిందున్. 65

చ. వలనగుపల్కులంగ్రియల - వాంఛితవస్తు సమర్పణంబునం
గలిమినిమించుమైత్రినొడి - కంబుననీవినిబాంధవంబునం
జెలువవసంబగుంబురుషుఁ - జేకొనివేడుకఁ గూడుఁజాలఁగా
వలపుననంచునేర్పుఁగల - వారలువల్కుదు రోమునీశ్వరా ! 66

ఆ. మీకుఁజెప్పనేల ? - మీరెఱుంగనివిష । యంబులేదుగాని - యతివచిత్త
మనుసరించిమెలఁగి - యనుకూలవతినిఁగాఁ జేసికొనుఁడటంచుఁ - జెప్పినేను. 67

క. అటనుండితొలఁగియప్పుడు । జటియునునీసతియుఁజేయు - సంభాషణమె
ప్పటిచోటనుండిచెవియిడి । దిటవుగవినుచుంటినంత - తెలుపువమీకున్. 68

క. మునిపతిసరసోక్తులచే । వనితనులాలించుచుండ - వైరస్యమునం
గనలొందికసరితిట్టుచు । ననాదరముగాహసించి - యపుడిట్లనియెన్. 69

క. ఓరి బికారీ! ననుమదిఁ । గోరినమాత్రమునఁగోర్కి - కొనసాగునె? నీ
కేరీతిలభించున్నృపు । దారాసంగమసుఖంబు - దగుననికొన్నన్. 70

క. ఊరకిటన్ బ్రేలకుచవి । కారడవులలోనఁగాయ - కసరులుదిని మేల్
నీరానివైదికవ్యా । పారంబుననుండుమదిసు - భంబగునీకున్. 71

క. చేపచెడయోగధారణఁ । గావింపుచుజీవయాత్రఁ - గడపకయారా!
జీవచ్ఛవముంబోలిన । నీవుననుంగోరుటొప్పు - నే? యవివేకీ! 72

సీ. అధ్వరహోమార్హ - మైనపురోడాశ - ములభించు నేశ్వాన - మునకుఁదినఁగ
మానసకాసార - మంజులవీచికాం - దోళనసుఖమునొం - దునె బకంబు

సన్నుతనిర్జర - క్ష్మారుహప్రసవస్రా - గ్వ్యంబులునకే - రహింపఁటిల్లఁ
ప్రవిమలోజ్జ్వలతర - ఫణిశిరోరత్నంబు - దొరకునే భువిదరి - ద్రునకుఁ దలఁప

ఆ. నిరుపమానభోగ - నిరతయుజవ్వని | రైననృపతిపత్ని - నభిలషించి
నంతనిన్ను బోలు - నర్మమునకెవ్విధిఁ | గలయుఁ బుణ్యఫలము - గలుగుఁ జెపుమ. 73

క. కట్టా! నీకీకోరిక | పుట్టంగాఁగనునె? తపముఁ - బోవిడుచుటయా
గిట్టనిపనికిందొడరుట | చెట్టనుమాలంబునీకుఁ - జెప్పితినమ్మా ! 74

క. తగఁబరిహాసమునకునను | జగతీపతిమెంసఁగెనీకు - సత్యమగునె? యే
మగవాఁడుభార్యనింకొక | మగవానివశంబుఁజేయు? - మహినిజమైనన్. 75

క. పతిపరిహాసించెనమ్మని | కుతుకంబునఁబనిచెనన్ను - గొబ్బుననీతో
గతికేళింజెనఁగఁగవ | చ్చితిననితలపోసిబుద్ధి - చెడిపలుకకుమా ! 76

క. ఏపాటివాఁడవని నే | నీపొందునకిచ్చయింతు? - నీచాత్మా ! ఛీ!
పో ! పొమ్మనినిరసించినఁ | దాపసపతివింతఁజెంది - తానిట్లనియెన్. 77

క. ఎట్టెట్టూ? యింకొకపరి | గట్టిగవచియింపు మేమి - గాయొసఁగెనో? తా
నిట్టిదియా? కథ ; మంచిది | యెట్టునుమీ ! నిజముఁబలుక - కుండిననీకున్. 78

క. ఈనడవడినింతకుమును | నేనెఱుఁగనునమ్మియుంటి - నిక్కముపెయని, యా
శ్లేనినను గేలిఁజేయఁగఁ | దానెవ్వఁడు? నేనెవండు? తటమటతగునే? 79

క. వాచంయమినని తలఁపక | నీచునిఁగానెంచియిట్లు - నిరసించితివౌ
రా ! చేదుకాయనైతినె ? | యాచెడురాజునకునీవు - సంబుజవదనా ! 80

క. రాజింతటిపనిఁజేయఁగ | యోజించునె? నమ్మజాల - రెయుడబడితానే
లాజాయనొసఁగునొల్లని | చో, జిత్తులుగావె? నీవు - సెప్పెడిమాటల్. 81

ఆ. నీకుమనసురాని - దేకారణముగాని | యొందుగాదునుమ్ము - యువిద ! నిన్ను
వేఁడుకొనెదనింక - విపరీతచర్యలు | విడిచికాఁగలిమ్ము - తడయవలదు. 82

క. తిట్టినఁగొట్టిననీవిపు | డెట్టాడిననోర్చియుందు - నిట్టట్టనఁజే
పట్టితమిఁదీగ్రపుకివ్విధి | నట్టేటంబుట్టిముంచ - నాయమె? చెపుమా ! 83

ఆ. ఎపుడునిన్నుఁగొందు.. నెపుడబ్బునీపొంద | టంచుఁదలఁచుచుండి - నట్టినన్ను
నవనిశాల్మలీఫ - లాసక్తిఁగాచిన | చిలుకవంటివానిఁ - జేయదగునె? 84

క. అపుడిచ్చయించిపలికితి | విపుడిట్లను టేమిమాట? - యిదిధర్మముగా
దపుడేయసమ్మతంబును | కపటంబునువీడిచెప్పఁ - గారాదె? ధృతిన్. 85

ఆ. కానిపోనిపట్టి - కలహంపుఁబల్కులే | కాని, యింకనేమి - గలదుఫలము ;
కోరికొంటినిన్ను - గుణవతివనియెంచి | యకట ! యేలఁచెదేల? - యబల ! యసిన. 86

క. కడుఁగనలిగిమిట్టిమీఁదై । పడిపటుపటుఁబండ్లుగీటి - పడఁతుక, యోరీ !
జడదారీ! చెడుబుద్ధిన్ । విడువవుగద ; సుంతయును వి - వేకములేదే ? 87

సీ. నెఱసిజారినయట్టి - నిడుదలౌజటలును - రోఁతఁగాఁదోఁచువి - భూతిపూఁత
శిథిలంపుచిఱునార - చీరకౌపీనంబు - నేహ్యంపుమోముమే - నెల్లవళులు
లొట్టచెక్కిళ్లును - లోవంపుపెనుగోళ్లు - రోహిమంబునువోలె - రోమరాజి
పాలలేకశుష్కించి - పోయినదేహంబు - తలవడంకునుమించు - దగ్గునలఁత

గీ. పెనుశివాక్షసరంబులుఁ - ఓచుదాడి । కలిగిదుష్టపిశాచంబు - కరణినుండు
నిన్నుఁగూడిపెనంగువ - నితయుఁగలదె ? । ఛీ ! పలుకకుమివ్వీధినింకఁ-సిగ్గుచేటు. 88

క. సరివాఁడవొసరనుఁడవో । పరువో ప్రాయంబొలేక - బాంధవ్యంబో
పరికింపఁగనీపైనే । మరులొందఁగఁగారణంబు - మసలకఁజెపుమా ! 89

క. తెలివిచెడినిష్ఫలంబగు । తలఁపుఁదలంచితివి, యోరి ! - తరమా ? నాతోఁ
గలయఁగ, నాకున్నీకును । గలయంతరమెన్నవలదె ? - కైకొనువేళన్. 90

క. పోపొమ్మిటనుండకుమని । కోపమునదిరస్కరించె - కోమలి, మునిసం
తాపంబునదీనుండై । యోపికచెడిడిల్లవోయి - యువిదంగనితాన్. 91

క. ఇదిరాజునియోగమెయయా । మదవతి కాకున్నయిటుల - మాటాడునె ? యేం
చెదనెంచియువిదపైఁదన । మదివలపుంబాయలేక - మఱియిట్లనియెన్ 92

చ. కుమతియదుశ్చరిత్రుఁడను - క్రూరుఁడనైనభవద్విభుండు స
త్యముగనొసంగెభక్తినిను - నంచుఁదలంచితి, మోసపుంబ్రియ
త్నమునునెఱుంగనైతిఁగల - దా ? యిటువంటిదురాకృతంబిలన్
క్రమమునునక్రమంబును జ - గంబరెఱుంగనుగాకఁదప్పకన్. 93

ఆ. ఉండనిమ్మురాజు - కండక్రొవ్వడఁగింతు । నింతలోనఁజెడిన - దేమికలదు ?
కాని, యైనదయ్యెఁ - గరుణఁజూడుమటంచు । మానికాఁగలింపఁ-బూనుటయును. 94

క. మించినకినుకంగని యిది । మంచిదిగాదోరి ! నీకు - మదముననాతోఁ
పంచాస్త్రకేళిఁగలయఁగ । నెంచుటకర్హుఁడవె ? నీవు - హీనుఁడవుగదురా. 95

క. నాపతినినిందఁజేయుచుఁ । బాపాత్ముఁడ ! యింతపనికిఁ - బాల్పడితివిగా ?
తాపసుఁడవౌదువే ? నీ । కీపంతంబేల ? చెడక - యిఁకమనఁగలవే ? 96

క. పోతరమడఁగించెదనా । చేతంజిక్కితివితొలఁగఁ - జేసెదమరులన్
భీతిలకఁబట్టవచ్చెద । వీతఱినీపాటుఁజూడు - మేమగునొక్కో. 97

క. అనితానువెంటఁదెచ్చిన । సునిశితఖడ్గంబుఁగొని ప్ర - సూనాంగివచిం
చిననినునేఖండించెద । ననుటయుమునివరుని మోహ - మాగ్రహమయ్యెన్. 98

క. ఆరీతిఁగినిసిరౌద్రా । కారంబుననతివఁజూచి - కటములదరఁదాఁ
నీరీతిననియె, నోసీ ! । కూరిమిఁగాకొనవు మేము - కొఱయే ? నీకుఁన్. 99

చ. వలచియనూనమోహమున - వాంఛనుఁదీర్పఁజూటన్న యివ్విధిన్
వలవనిమాటలాడెదవు - వాయికొలందినివారిపీరితోఁ
బలికినలాగునందగునె ? - భామినికింతటిగర్వమెుప్పునే ?
తెలిపెదనాప్రభావమల - తిన్విడరాదికనిన్ను నావుఁడున్. 100

ఉ. అమదిరాక్షిభీతిలక - యంత మహత్త్వముఁగల్గియున్న నీ
వేమియొనర్పనే ర్తువోము - నీంద్రుఁడవేనియొనర్పుమంచును
ద్దామగతిందటాలునవి - తా పితమానిగళంబుఁద్రుంచెనిం
కేమనిపల్కుదున్ ? నృవర ! - యెవ్వరుదిక్కిటమాకుఁగావఁగన్. 101

ఆ. వారివాదమెఱిఁగి - వారించుటకునేను । బోవునంతలోనఁ - బోలఁతియతని
జంపినన్ను లోనఁజననీకవచ్చినఁ । జావుసిద్ధమనుచు - సాటిచెప్పె. 102

వ. తటాలునక వాటంబుబంధించె. కావునలోపలంజొచ్చుటకువలనుగాక ధైర్యంబు సాలక దుఃఖాక్రాంతుఁడనై యిటనుండి మొఱఁబెట్టదొడంగితి. కార్యంబుమించిపోయినపిమ్మట నేనరిగియుంజేయునది యొద్దియును లేదుగదా! 103

క. ఇంతదయలేకయివ్విధి । నెంతటిదుష్టిలునుజేయ - నెంచరుధరణీ
కాంత ! మముబోంట్లఁజంపుట । సంతసమో పుణ్యమోయ - శంబోమీకున్. 104

క. దాతవుధర్మజ్ఞుఁడవని । భూతలమునఁజాలఁజేరుఁ - బొందితివావి
ఖ్యాతిలొలంగదె ? నీకుం । బాతకముఘటిల్లదే ? నృ - పాలా ! యనినన్. 105

గీ. అధిపుఁడామాటలాలించి - యాత్మవెఱచి । హరిహరీ! శివశివ! యని - కరయుగమునఁ
గర్ణములు మూసికొని యెంత - కార్యమయ్యె । నెంతమాటను వింటి నిం - కేమిగలదు.

క. ఇంతటిపనిఁ గావించుట । కింతటిదుర్బుద్ధియతివ - కేలఁగలిగెనో
వింతగఁదోఁచెడినారి యి । దెంతయు సాహసముచేతు - లెట్లాడెనొకో. 107

క. అనిపలికి మానసంబున । ఘనమగుదుఃఖంబుఁజెంది - కదుబైన్యము మో
మునఁదోఁపగపట్టుకునిఁదా । గనుఁగొనిశోకంబుబొదలఁ - గానిట్లనియెన్. 108

చ. గుణవతియానటంచుమని - కుంజరుఁడింతినిఁ గోరెనాఁగదా!
గుణవతి యంచు నెంచిముని - కుంజరువాంఛనుఁ దీర్పనిచ్చితిన్
ఘృణయునుధర్మమున్ విడిచి - కీడవిరెుంచక భక్తిమానిమా
రణమొనరించెఁదాపసుని - రాతిరివేళఁదెగించి, మాయురే! 109

శా. పాతివ్రత్యము పీడకెల్లపుడునా - పల్కుల్ విధానంబుగాఁ
బ్రీతిం దావినిభక్తిమై మెలఁగుఁబృ - థ్విన్ సాధ్వినాఁ జెందెదివి
ఖ్యాతిన్, సమ్మతి, నిట్టిదో తెలుఁగఁగన - న్యాయంబుగా విప్రుఁ జేఁ
జేతం జంపి మహాఘమివ్విధమునం - జేకూర్చె నేఁడక్కటా! 110

ఆ. అహహ! యెంతక్రూర - మతివలహృదయంబు । వారిసాహసంబు - వారితలఁపు
నెఱుఁగఁదరముకాదు - యెంతదుష్కార్యంబు । నైనఁజేయుదురుమ - హాప్రియమున.

ఉ. ఆశకు మేరలేదు, పను - లక్రమముల్ ధృతియెక్కడశ్మసం
కాశము మానసంబు దయ - గల్గదు మందునకైన సత్యమో
లేశముగా నివారియెడ - లేదుతలంకను మాటసున్న యా
కాశము మీఁదఁ గూలినను - కాంతలు భీతినిఁ జెందరెప్పుడున్. 112

క. సుతుఁగోయించెనొకర్తుక । పతినింగికురించివేడ్కఁ - బరపురుషునితో
రతిఁకేళిఁగలిసెనొక్కతె । మతినొల్లక విభునివిడిచె - మగువయొకతె తాన్. 113

గీ. ఇంతులిటువంటివారౌట - నెఱిఁగియునుమ । నమునని పెసాధ్వియగుశాస - నంబుమీఱి
నడువదని నేను మిక్కిలి - నమ్మియుంటి । లలనవిపదయ్యెఁ దనజాతి - లక్షణంబు. 114

క. అనికొంత వడివిచారం । బునఁ జెందుచు నుండిపిదప - భూసురపుత్రుం
డునుదనలో రాఁజనియె । య్యానదలుపునఁ దీయుమని ల - తాంగిన్ బిలిచెన్. 115

క. పిలిచియటనిరుత్తరుఁడై । బలిమిఁగవాటంబు నెడలఁ - బాపినరేంద్రుం
డలుకువమీఱఁగఁగేళీ । నిలయంబునఁ జొచ్చియచట - నిబ్బరమొప్పన్. 116

సీ. ఎండిపట్టులుగట్టి - యుండు నెత్తురుచాఱ - లొప్పుఖడ్గముఁబూని - యున్నదాని
తానొనర్చినయకృ - త్యము నెంచి వెఱనొంది - నిలిచికన్నులనీరు - నించుదాని
సత్యంబెఱుంగక - జనులునన్నెంతనిం - దింతురో యనుచుఁజిం - తించుదాని
మునిసెప్పినసుధర్మ - మునుఁదలంపకఁబోతి - ననుచుఁబశ్చాత్తాప - మందుదాని
గీ. వెఱ్ఱిచందానమిక్కిలి - విభ్రమించి । సొంపుచెడి యష్టదిక్కులు - సూచుదాని
నపలుమదిమించిగడగడ - వడఁకుదాని । దనసతిని ఖండితుండైన - తపసిఁగాంచె. 117

మ. కనికోపాతిశయాన్వితాత్ముఁడునను - గ్రాఘోగ్రభీతావహా
ననుఁడున్ నిష్కరుణావలోకనుఁడునై - నారీమణిన్ డాయఁగాఁ
జనితద్భీకరలోకసంహరణ చి - చ్ఛక్తిస్వరూపంబుఁగ
న్గొనియాశ్చర్యముఁజెందియిట్లనుచు సం - కోచించియోజించెదాన్. 118

చ. విరియొకచేనియున్ నలిగి - వీడఁగలేదు, ముఖంబునందు ముం
గురులువికీర్ణతంబారసి - కొండొకదైన్యనుసొంపుఁబాయలే

దరయఁ జెమర్పలేదు, సొగ - టందఁగలేదు, వరాంగరాగముల్
గరఁగఁగలేదలంకృతినిఁ - గల్గదులోపమొకించుకేనియున్. 119

క. ఈలక్షణములు గాంచిన । చోలలనమునీంద్రుఁ గూడి - సురతక్రీడం
దేలమి నిజమని తోఁచెడి । నాలంభముఁ జేసె నెట్లు - దానిదితపసీ. 120

ఆ. ఇష్టమొదవకున్న - నిష్టంబు లేదని । పలుకరాదె ? చంపఁ - బాడియగునె ?
తునిమినంత నతని - తోడును పాయునటంచుఁ । దనకు శుభమటంచుఁ - దలఁచెనొక్కొ ? 121

చ. పరమగుణాఢ్యుఁ డీవటువు - వల్కినదంతయు సత్యమయ్యెయా
తరుణి విధంబుఁ గన్న విశ - దంబగు మూఢునకైనఁ గాని, యు
ద్ధిర ! కయిలాటకత్తెయిది - దీనిముఖంబునుఁ జూడరాదుయా
గురణ మెఱుంగనైతి నెదడి - గడ్డలగొంతులుగో తురంగసల్. 122

క. దిట్టతనంబునఁ దనచేఁ । బట్టినకడ్గంబు విడకఁ - బట్టిమునికిసై
పుట్టినరాక్షసియో యన । నిట్టనిలిచియున్నదెంత - నిశ్చలమహహా ! 123

క. ఇంతటికార్యముఁ జేసిన । కాంతను మన్నించు టెట్లు ? - కటకట ! విని సై
రింతురె ? లోకులు దీనిం । గాంతయనందగదు శక్తి - కాఁబోలు బళీ ! 124

చ. ఇలమలినాన్వితంబయిన - హేమముఁ గైకొని భర్మకారుఁడు
త్కలికఁ బుటంబుఁ బెట్టికడుఁ - గాంతిని నొందఁగఁ జేసినట్లుయీ
కలుషమతిన్ వధించితల - కొన్నయరిష్టమడంచియింకమ
త్కులమకలంకమై వెలయు - కోపుఁ దలంచుటయుక్తమెన్నఁగన్. 125

క. అనివిజయాశ్వమహీపతి । యనుపమకోపోగ్రగతుఁ - ఙానముఁడై యా
జనసేయుచుండు సమయం । బున మునివర్యుం దలంచి - పొరిఁ బేర్కొనితాన్. 126

క. మునిశిష్యుఁడు కడుదుఃఖం । బున నిల్వఁగలేక నేలఁ - బొరలుచు నయయో
వనజాసనసన్నిభ ! మీ । కొనరునె ? దుర్మరణమిచట - నొకభామినిచేన్. 127

క. ఇవ్విధమున నడురేయిని । జవ్వనిచేఁ జావుమనుచు - జతురాస్యుఁడు తా
నెవ్వగ వ్రాసెనొ జచ్చితి । రెవ్వరు ధర్మంబధర్మ - మెఱిఁగెడివారల్. 128

చ. పలుకరదేమి ? ఎన్నిపుడు - బాయనిసత్కృపనాదరింపఁగాఁ
దలఁపరదేమి ? మీనుడువుఁ - దప్పక జెప్పినయట్టికార్యముల్
సలుపఁగలేదొ ? మీయెడలఁ - జాలఁగభక్తి జరింపలేదొ ? హా !
తెలుపఁగరాదె ? యట్లయిన - తేటపడంగ మునీంద్రశేఖరా ! 129

తే. భామినులన్న చోవిరస - భావముసంగడుఁ గంటగించుమీ
కీమదిరాక్షి పెవలప - దేటికిఁ గల్గినొ కాసరాదుని

ష్కాములుమీరునేఁడుపర - కాంతనుఁగోరినదోషమివ్విధిన్
సోముదొలంచిచంపెనోయ - జుండిటుమీనుదుటన్ లిఖించెనో. 130

ఉ. వేడుకమీఱఁగా యనుభ - వింపఁగఁగోరినదైన యిట్లుయీ
చేడియనిర్దయందొడరి - చెందునె? మిమ్మువధింపఁజేతులె
ట్లాడెనొకాని నేఁదలఁచి - నంతనెగుండెలు తల్లడిల్లెడిన్
మీపనిచింతనిట్లుపల - వింపఁగమాన్పగదయ్య! ధీమణీ! 131

శా. ఓసుజ్ఞానవిశారదా! గుణనిధీ! - యోసత్కృపాధార! యో
వ్యాసక్తవ్రత! యోమునీశ్వరసమూ - హస్తుత్య! నేనుగ్రుఁడన్
మీసేవాప్రియ మానసుండనెపుడున్ - మీశిష్యుఁడన్ సత్కృపన్
నాసంతాపమడంపవే పలుదుదై - న్యంబంచు నూరార్పవే. 132

క. ఎక్కడ మరణంబాశ్రమ | మెక్కడ? తపమెందుఁబోయె? - నిపుడుమహాత్మా!
దిక్కెవ్వరింకనాకున్ | మిక్కిలి మిమునమ్మియుంటి - మేఁరువునుబలెన్. 133

క. ననునుగ్రా! యిటురమ్మని | చనవునఁ జెంగటికిఁబిలిచి - సద్విషయంబుల్
గనికరమునబోధించెడి | ఘనులెవ్వారింకఁగలరు? - కలుషవిదూరా! 134

సీ. అరుణోదయఁబయ్యె - నదెచూడుఁడా! స్నాన - మునకుఁబోదమురండు - మునివరేణ్య!
యాహ్నికంబున కర్హ - మైనట్టివస్తువు - ల్గలవొలేవో చూచి- తెలుపుఁడయ్య!
తేటగానిన్నబో - ధించినపాఠంబు - నప్పగింపుమటంచు - నడుగరేమి?
సతతంబుహరినామ - సంస్మరణంబుఁగా - వింపుదురిపుడేల - విడువవలసె ?
గీ. మీరుకావించుపూజలు - మీజపంబు | మీమహాభక్తినిష్ఠయు - మీతపంబు
నెటులమఱచితిరయ్య! యూ - హించినేను | చేయఁగావలసినపను - ల్జెప్పరాదె? 135

గీ. తరుణికిష్టంబులేకున్న - తగదుపొమ్మ | టనుచువచియింపఁగూడదె? యనసుశీల!
తెంపునకుఁజొచ్చి మిమ్ముఁదాఁ - జంపనేల? | తలఁపఁదవకేమిలాభంబు - గలిగెనిపుడ

శా. ఏలావచ్చితి మీపురంబునకు మీ - రీకాంతనిమ్మంచు నేఁ
డేలావేఁడితిరయ్య! మోహమునఘా - మీకున్ కటా! కీడటం
చాలోచింపక; హానివృద్ధులనుమ - న్నాత్మన్ విచారింపరా
దే? లోకస్థితిమీరెఱుంగరె? మహా - ధీమంతులై యుండియున్. 137

క. మిమ్మెల్లనినయపుడే | పొమ్మనఁగారాదలేని - పోనికువాదం
బమ్మెయినొనర్పదగునో? | కొమ్మలతో మించిపలుకఁ - గూడునె? తండ్రీ! 138

మ. పరులంజిట్టఁగలేదు లగ్గనియొన - ర్పన్ లేదుదుష్కార్యముల్
పరిహాసంబుగఁ బల్కలేదొరులదు - ర్భావంబుతోఁబూనియొ

ప్వరిసొమ్ముఁ హరియింపలేదుగద; కో - పంబేల? చేకొన్న మీ
దరితిం జెంతకురమ్మటన్న యపుడే - ప్పయ్యోక వధించెన్ మిమున్. 139

క. మిముఁ విడిచియెచటికేగుదు? । బ్రమదంబున నిరుపురమును - వచ్చితిమిపుడే
సుమరలియొకఁడం బోవుట । కుమునను రాదయ్యోమాని - కుంజర! లెండా ! 140

క. అనిపనవిపన వివనితం । గనిమునలెడి నూనెమీఁదఁ - గంకణములఁ జి
ల్కనభంగినై యతఁడు తగ । దని యెంచక దూఱఁదొడఁగె - నతికోపమునన్. 141

గీ. అతనిదుఃఖంబుఁగని - విజయాశ్వనృపతి । జాలివడినిజపత్నిపైఁ - జాలఁగినిసి
పండ్లు గీటుచుఁ దారుణ - భాషణములఁ । దర్జనముఁజేసి యిట్లనుఁ - దలఁకుగదుర. 142

ఆ. ఓసి! దుష్టురాల! యీసంయమీశ్వరుం । డేమికీడొనర్చె - నిపుడునీకు
పాపభీతిమాని - పావనమానసుఁ । గరుణలేకఁ జంపఁ - గానదేల ? 143

క. నాయాజ్ఞమించి మెలఁగం । గా యోగ్యంబగునె ? యెంతఁ - గావించితివే
మాయలమారీ ! యెవ్విధిఁ । జేయాడెను ? నీకు మాని - శిరమును దునుమన్. 144

క. నినునితని కొసఁగుకాలం । బుననాయెడ వోలెభావ - మును దెలిసినయం
బున మెలఁగుచుండుమని చె । ప్పనె ? నామాటలను మఱవఁ-బాడియె ? నీకున్. 145

క. పతికపయశముంగూర్చెడి । సతియుండిన నేమిఫలము ? - సర్వవిధములన్
సతిగాదది శత్రువుబో । పతికిందగదట్టిదాని - పైఁబ్రియమిడఁగన్. 146

క. అనిగద్దించి విభుండడి । గినభయమునఁ జేతివాలుఁ - గ్రిందవయిచియా
వనితామణి యపుడెంతయు । వినయంబున నిట్టులనియె - వివరముగాఁగన్. 147

ఉ. నేనుమునిన్ వధించినది - నిక్కముపల్లభ ! నైన నొక్కనుం
తేనియులేదు నాయెడల - నిందు నేరము; యావనాకృతిన్
బూనుదుఁ జంపుమంచుననుఁ - బూన్చెమునీంద్రుఁడి దేటిమాటయి
ట్లేనొనరింపలేననిన - రేలభయంబు వధింపుమీననున్. 148

గీ. నేపునర్జి వినగుదును - నిశ్చయంబు । మదిమితోలఁగును పిమ్మట - ముదముమీఱ
ననయమును నిన్నుఁగూడి పెం- పొనరనుభ । వింతుసౌఖ్యంబుననియె నే-వినకయున్న. 149

గీ. ఎంత సెప్పిన వినక యి-ట్లిపుడునీవు । సలుపకుండిన శపియింతుఁ - జత్తుఁబిదప
ననిశపింపక ఖండించు-కొనఁగఁబూనెఁ । దనకుఁదానదిగనిదిగు - ల్గానిమనమున. 150

క. ఈమునియాజ్ఞను మీఱిన । నేమగునో సేయుటొప్పు - నెదిరైనవగున్
భూమీశుడితని మాటల । కేమాత్రమునడ్డుపలుక - కిపుడునుననియెన్. 151

వ. ఎట్లునునితఁడుఖండించుకొనుటకు సిద్ధపడియున్న వాఁడు చెప్పినభంగిఁ బ్రవర్తింపని నేరంబుఁ
బైఁదెచ్చుకొననేల ? యనిచింతించి పరమేశ్వరునిమనంబునధ్యానించియేట్టకేలకు ధైర్యం
బువలంబించి ఖండించితి. 152

క. ఘాతుకురాలనటంచుం । బాతకురాలననుచు మది - భావించిమనః
ప్రీతిగనిఁకపైమీరే । రీతినొనర్చినను సంహ - రించినవగవన్. 153

క. ఇదిసత్యమనిన యుగ్రుం । డపెవిని యదలించి, కల్ల - లాడకుమిదిన
మ్మెదురా? లోకులు తనకున్ । ముదిమితొలఁగుఁ జంపుమనెడి - మూర్ఖుండున్నే? 154

ఉ. నెప్పరివాదువార! యివి - నిక్కమె? తన్నువధింపు మంచుఁదాఁ
జెప్పెనె? బాససేయుము? కు - శీల! మముంగికురింపఁబూనినీ
విప్పటికిప్విధిం బలుక - నిచ్చదలంచితివో క్కొ? నీవు నీ
తప్పునదేలఁదెల్పెదవు? - దైవమెఱుంగు నిజంబుఁగల్లయున్. 155

క ఇతఁడు నినువేఁడుటయునీ । వితనినినిరసించి తెగడి - యెట్లాడినయు
ద్ధృతియును బిమ్మటనడిచిన । గతియును నాకెఱుకలేదె? - గట్టిగఁజెపుమా! 156

గీ. ఎంతవేఁడిననీవిచ్చ - యింపకున్న । మునిననుంజేరి మొరఁబెట్టు - కొనఁగలేదె?
యబ్బయుండంగతిక్షెఁబెట్టె - నతనికనిన । భంగిఁబలికెద వెతెఁగిన - వానియెదుట. 157

క. నీవిభునకిపుడునమ్మికఁ । గావింపఁగఁ దలఁచిపలుకఁ - గాసెంచిననీ
వేవిధముననినసునను । మీవిపరీతంపుమాట - లేవిననొల్లన్. 158

గీ. ఆపులించినయంతనె - ప్రేపులెంచు । వాఁడుభూపతియెఱుఁగని - వాఁడుగాఁడు
నీవువేయుపచించిన - నిజముకల్లఁ । దెలిసికొననేర్చుఁ జెప్పుము - వలసినట్లు. 159

ఆ. కడఁగియింతనేర్పుగా బొంకలేనివా । రెటులసాహసింతు - రింతపనికి
ధూర్తవీవునిన్నుఁ - దోడరిమాటాడరా । దనియె నతనిపలుకు - లాలకించి. 160

మ. జగతీనాథుఁడు వారిభాషణములన్ - సందర్భముందామదిం
దగయోజించి, కుశీలగాదతివయే - తత్పూర్వమీబ్రహ్మచా
రిగురుం డేరకుఁ దూతినాఁడననిడు - ర్వృత్తాంతముం జెప్పెఁద
ప్పగుమాటల్వచియించు నీతఁడెపుడున్ - వ్యాజ్యంబుఁబుట్టించెడిన్. 161

చ. అపుడటువల్కెనాటయిపు - డవ్విధినేవచియించునంటకుం
దపసివధింపఁగాఁబడియెఁ - దానువధించితినంచుఁ జెప్పెని
క్కపుతెఱఁగీపెగాననిది - కల్లయనంజనదొర! కాంతతాఁ
గృపవిడిచంపుమంచుముని - గేలికిఁజెప్పినఁజంపఁబాడియే. 162

క. మునియాజ్ఞనుమీఱఁగరా । దనిచెప్పిన, యంతెచాలు - ననిమానింజం
పెనుయోగ్యాయోగ్యక్రియ । లనుఁదెలిసియొనర్పఁగావ - లయుననకధృతిన్. 163

క. శాపునపావనుఁడగుభూ । దేవునిసాహసముతో వ - ధించిననేరం
బీవెలఁదియెడలఁగలదెఁక । నేవిధిజంపినసుపాప - మేఁగద; తలఁపన్. 164

వ. అనితలంచియాచంచలాక్షియొనరించిన దుష్కృత్యంబునకాగ్రహంబువహించియాతండు.

మ. కుటిలభ్రూకుటిదుర్నిరీక్షణమహా - క్రూరాననాస్యుండును
త్కటకోపజ్వలనస్ఫులింగజనితో - ద్యద్భీకరాత్ముండునై
చటులానేకపతుండసన్నిభకర - స్థస్వచ్ఛశాతాసివి
స్ఫుటరోచుల్ మిఱుమిట్లు గొల్పనపుడ - స్తోకప్రతాపంబునన్. 166

ఆ. నీతిలేనిదాన! - నిర్భాగ్యురాల! హా! | స్వామునకిటు దుఃఖంపు - మనికిఁ గొనరి
చంపఁజనునె? నిన్నుఁ - జంపినఁగాని యీ | దోషమొందుపగిది-దొలఁగదిపుడు. 167

క. పెదవులఁదడిపెదవేలా? | బెదరునఁబడువిడినవెంత - వేఁడినవిడఁజం
పుదుననుటయునుగ్రుండా | మదవతిపైసలుకమించి - మహిపతిఁగనితాన్. 168

చ. విడువకుమయ్య! దీనిఁబల - వించినవేఁడినశంకమానిచ
క్కిడఁపుములోకమందుభవ - దన్వయమెంతయునిర్మలంబగున్
గడునిదిమాయలాఁడిదయ - గల్గువిధిన్నటియించుచునీవయై
యొడికమెఱింగివల్కినన్ను - తోదరినామునీనికిందగున్. 169

ఆ. నిరపరాధియౌము - నిన్ వధించినయట్టి | దోసకారివిడిచి - దూఱుఁజెందఁ
జనదుచనదునీకు - చంపితకీర్తినిఁ | గాచికొనుముభూప! - కరుణవలదు. 170

క. ఫణిపడఁచియనర్ఘంబగు | మణిఁగైకొనుభంగిఁగపట - మానసయునుదు
ర్గుణకలితయునగుదీనిం | దృణముంబలె నెంచితునిమి - తృప్తింగొనుమా. 171

క. అనిబోధించిననానని | మనుజేశుఁడుపత్నిమీఁది - మమతనువిడిచ
య్యానచంద్రహాసమనియెడు | తనకైదువునెత్తిప్రేయఁ - దమకించుటయున్. 172

క. ప్రేయుముప్రేయుముభూవర! పోయెంబోయెంబొలంగి - పోయెంబోయెన్
జాయయనితలఁపకుమునీ | శ్రేయంబుంగోరియిటులఁ - జెప్పెదజామ్మా! 173

చ. తటుకున నెందు నేనిఁజని - దాఁగినయీనిసి వేళనిట్టిచీఁ
కటితటిదీనిఁగన్గొనుట - కష్టముకార్యముఁదప్పిపోవునం
తటనెటుసేయునోమిగుల - దండనకర్తియ, నేనువోయివా
కిటఁజననీకనిల్చియిరు - గేల్గొనుసద్దెదనీవుద్రుంపుమా! 174

క. అనిపలికియుగ్రుఁడొయ్యనఁ | గనుమొఱఁగెన్ మానితనువుఁ - గరవాలంబున్
గనిపింపదయ్యెవిడువకు | వనితనువధియింపుమనుర - వమువినఁబడియెన్. 175

ఆ. అటులమాయమైన - యాచిత్రమెఱుఁగక | ధర్మచరితుఁడైన - ధరణివిభుఁడు
వింతవొందియట్టె - కొంతసేపరసితా | వింతిఁదునుమమసరల - నెత్తివాలు. 176

క. ఎత్తియపుడించుకేనియుఁ । జిత్తంబునసంశయంబుఁ - జెందకధర్మా
యత్తమతినైవధించెద । నిత్తరుణిఁబంచుమఁబూనె - నేయుటకంతన్. 177

క. వలదువలదుడుగుముడుగుము । కలికియెడన్ లేదుతప్పు - ఖండింపంగాఁ
దలఁపకుముమానవేశ్వర ! । చలమునజాయన్ వధింపఁ - జనునే? నీకున్. 178

క. అనియెత్తినిజకరమున్ । ఘనబలుఁడొక్కండుగట్టి-గాఁబట్టినలా
గునఁదోఁచిననివ్వెఱపడి । జననాధుఁడునిలిచి నలుదె - శల్గనుచుండన్. 179

క. దిగ్గననొక్కమహాప్రభ । దృగ్గోచరమయ్యెనాస - తీపతులకుయీ
నిగ్గులుగలిగెననివా । కగ్గలముగసంభ్రమించి - రాసమయమునన్. 180

సీ. ఇంద్రనీలంబుల - కెనయైననెమ్మేని - కాంతులుమించిన - ల్గడలఁబర్వ
సుందరవదనార - విందంబుమందహా - సస్ఫూర్తినెంతయు - జానుమీఱ
జలదంబునందలి - చంచలాలతవోలె - డంబైనరుక్మచే - లంబుమెఱయ
సదమలమణిగణ - స్థగితవిభూషణ - స్తోమంబుమిక్కిలి - శోభిల్లఁగ

గీ. శంకచక్రద్వయంబు హ - స్తములవెలయ । సమరఖగవాహనారూఢుఁ - డైరమాస
హితముగావారిరక్షింప - నెంచియపుడు । కంజనాభుండుశౌరిసా - క్షాత్కరించె. 181

క. శారదనీరదరాజ్ఞ । క్షీరమరాళోగ్రితుల్యా - సితదేహుండౌ
నారదుఁడునుఁబొడసూపెన్ । శ్రీరమణున్ దనమదిన్ - స్మ - రింపుచునచటన్. 182

వ. అటులజగదీశ్వరుండైన రమానాథుండుప్రత్యక్షంబగుటయు,నఖండమార్తాండకోటిప్రభా మండితతనుండును, పుండరీకదళలోచనుండును, సుందరతరేందుధరశతానందపురందరాదిబృందారకబృందవందిత పాదారవిందయుగళుండును,దుష్టజననిగళుండును,నకలంక నిరుపమమణిగణనికరసంఘటితానర్ఘవిభూషణభూషితాంగుఁడును, సజ్జనసంగుండును, భానుసమమందహాసకలితవిలాసపరిపూర్ణకోమలవదనుండును,సద్గుణసదనుండును,సకలభువన సంరక్షణదీక్షాసత్సంకల్ప ప్రమోదనిరంతరహృదయుండును, నిత్యసదయుండును, భక్త పోషుండును,ముక్తదోషుండును,దీనపాలుండును,గానలోలుండును, పరమశాంతుండును, విరహితాంతుండును,నగునప్పరమేశ్వరు, వేదవేద్యు, నిందిరేశు,భుజంగతల్పు,నాదిమధ్యాంతరహితుఁ, జిదానందస్వరూపుఁ, గాంచితదీయశుభలక్షణంబులవలన వైకుంఠుండని యెఱింగి,పులకితగాత్రుండై విజయాశ్వనరేశ్వరుండు భార్యాసహితుండై సాష్టాంగదండ ప్రణామంబులాచరించి భయభక్తివినయంబులు ముప్పిరిఁగొన, కరంబులుముకుళించి యిట్లనిస్తుతించె. 183

దండకము.

శ్రీమత్పయఃకంధిజాహృత్సరోజాతసంచారమత్తద్విరేఫం, లసత్సుస్వరూపం, సురశ్రేష్ఠముఖ్యామరశ్రేష్ఠసంస్తూయమానప్రసిద్ధప్రభావం,మహోన్నతస్వభావం,గిరిద్విట్ద్విషత్కుం

భికుంభస్థలోద్ఘాటనాటోపగంభీరపంచాస్యవక్త్రం,మహాశౌర్యధుర్యం,పృథ్వీసర్వంసహాభారనిర్వా
హణోద్యోగ సంకల్పసంసక్తచిత్తం, సుఖాధారవృత్తం, ముముక్షుప్రియస్వాంత సంయుక్త
యోగీంద్రసందోహవాంఛాప్తిమూలం, నవస్వర్ణచేలం, విపన్నప్రజక్లేశమూరీకృతాయోగ
నిత్యాను విద్ధప్రమోదం-వినిర్మూలఖేదం-బలివ్యాసగాంగేయభీభత్సదాల్భ్యాదిసద్భక్తజాలా
శ్రిత శ్రీపదాబ్జద్వయం, భవ్యతేజోమయం, నిస్త్రైణసర్వప్రదత్తసంకల్పితానూనశోభాభిరా
మోల్లసత్కంఠహారం, సుధీహృద్విహారం,జగత్సృష్టిసంరక్షణధ్వంసకార్యత్రయాక్షీణ పూర్ణ
స్వతంత్రాధికారం, యశోదాకుమారం,గదాశార్ఙ్గనిస్త్రింశచక్రాబ్జముఖ్యాయుధోపేతరక్తార
విందోపమానప్రభానవ్యహస్తం,త్రిలోకప్రశస్తం,దయాసంయుతాపాంగసద్వీక్షణాసాదనా
త్యంతకౌతూహలాయత్తసాధుప్రతానం,పవిత్రాభిధానం, మునిస్తోమపోషం, సమస్తంసు
వేషం,చిదానందతత్త్వం, వికీర్ణారిసత్త్వం, శుభాధారవక్షం,విభుం దైత్యశిక్షం,గతాభీలతాపం
జితాహిప్రతాపం,ప్రబుద్ధంప్రసిద్ధం,నిరీహం, నిరంతం, ప్రశాంతం, మహీయోష్టసంధాయకం,
సర్వదాభావయామ్యచ్యుతంత్వంప్రభోపాహిమాంపాహిసర్వేశ్వరా నిర్వికారా నమస్తేనమ
స్తేనమః. 184

సీ. జయజయ నగధీర - సకలలోకాధార - పాకారనుతమిత్ర - పద్మనేత్ర
జయజయబుధపాల - శత్రుదానవకాల - సన్నుతదరహాస - సత్యవాస
జయజయనిర్మోహ - జలదసన్నిభదేహ - హర్యక్షగంభీర - హతవికార
జయజయశివబాణ - శరణాగతత్రాణ - రవికోటిభాసదు - ర్జననిరాస

గీ. జయజయహరిసదానంద - జయముకుంద । జయజయ రమామనఃకాంత - జయయనంత
జయజయపరేశయక్షర- జయసుచరిత । జయజయ జనార్దనామార - జనకధీర. 185

ఉ. పావనభక్తపోషమధు - భంజనపాపహరా నమోస్తుతే
భావభవారిమిత్రభవ - బంధవిదారసదానమోస్తుతే
దేవసమూహసేవ్యవసు - దేవకుమారసుఖీనమోస్తుతే
స్థావరజంగమాదిసము - దాయభరావరదానమోస్తుతే. 186

క. వందేముచుకుందావన । మందరధరసుందరాంగ - మంజులభాషా
బృందారకసందోహ । సందప్రదహితకోప - నయగుణరూపా. 187

ఉ. శ్రీరమణీయధామతుల - సీపదళహారయుగేంద్రగోపికా
జారమురాదిదైత్యహర - సత్వరజస్తమరూపఘోరసం
సారమహార్ణవోత్తరణ - సర్వసమానసుభప్రదానమ
స్కారమునీకునిందిరకుం - గామితదాయక లోకనాయకా. 188

రగడ.

వందనమురారీ - వరదముకుందా । సుందరవేషా - సుజనానందా
దామోదరగుణ - ధామసుశీలా । క్షేమంకరల - క్ష్మీహృల్లోలా
లోకేశార్చిత - లోకాతీతా । వైకుంఠాధిప - వైరివిజేతా
నీరజనాభము - నిస్తుతపాదా । కౌరవకులహర - కంసచ్ఛేదా
సింధుగభీరవి - జితషడ్వర్గా । సింధురపోషా - త్రితపంసర్గా
మణిమకుటాస - న్మానితసుజ్ఞా । ఫణితల్పశుభ - ప్రదహస్తాబ్జా
మధురాపురచర - మారాకారా । విధుహరిలోచన - విశ్వాధారా
నిత్యధరాధర - నీళాకాంతా । సత్యాప్రియని - ష్కామప్రశాంతా
పురుషోత్తమనర - పోషపవిత్రా । స్థిరవైభవనం - దితసుచరిత్రా
బలివిధ్వంసక - భాస్కరతేజా । బలభద్రానుజ భక్తసమాజా
ధర్మవివర్ధన - తత్వాధారా । నిర్మలకరుణా - న్వితసుకుమారా
గరుడధ్వజసం - కటహరశౌరీ । పురుషోత్తమయజ - భూధరధారీ
అక్రూరాశ్రయ - యజ్ఞోద్ధారా । నక్రవిఖండన - నందకుమారా
మంజులదేహా - మాయాతీత్వా । కుంజరభంజన - గురుతరసత్వా
సృష్టిస్థితిలయ - చిత్రోన్నిద్యోగా । దుష్టభయంకర - దుఃఖత్యాగా
నిను నెరనమ్మితి నిగమవిహారా - ననుఁగృపఁగనుమా - నందవిచారా
మొక్కెదనీపద - ములకసమానా । దిక్కనిసేవిను - తింతునసూనా
జయజయజయజయ - జయసద్భావా । జయజయజయజయ - జయజయ దేవా. 189

ఉ. క్షీరసముద్రవాసబుధ - జీవనజీవనజారిహస్తదే
వారికుమారపాల పర - మాత్మచరాచరవర్గరక్షకా
భూరివివేకధామసుర - భూసురపూజితపాదయోగిమం
దారయుదారభావసుకృ - తప్రదకావుమునన్ను మాధవా ! 190

ఉ. దీనుఁడమూఢుఁడజ్ఞులుఁడ - దేవగణాశ్రయయోగ్యమైసదా
మానులుభక్తిమైనిగమ - మంత్రములందగఁబూజసేయు నీ
జ్ఞానదభవ్యరూపమునుఁ - గాంచికృతార్థుఁడనైతిసత్కృపన్
బూనిసముద్ధరింపుమహీ - భుగ్వరవాహనలోకమోహనా ! 191

చ. సనకసనందనప్రముఖ - సంయములైననునాత్మయోగసా
ధనములఁబూనినిత్యమును - తత్వవివేచనఁజేసికానఁ జా
లనిభవదంఘ్రులన్గను ఫ - లంబుఘటిల్లెనునన్నువంటి య
ల్పునకిదిపూర్వజన్మకృత - పుణ్యమటంచుఁదలంతుసచ్యుతా ! 192

మ. తొలఁగెన్ దోషములెల్ల నేఁడు కడుసం - తోషంబు వాటిల్లెనా
కులమున్ బావనమయ్యెఁ జింతలడఁగెం - గోర్కుల్ఫలించెన్ శుభం
బులు జేకూఱెఁ గొఱంతలేదిఁక భవ - త్పుణ్యస్వరూపంబుఁ గ
న్నులఁ జూడంగ నెసఁగ్వముఁబొసఁగె ధ - న్యుండన్ గడున్ నేనిలన్. 193

క. శరణాగతావనా నిను । శరణంటింగావుమంటి - సమయంబంటిన్
కరుణాకరభవసాగర । తరణానుజనార్తిహారణ - ధర్మాచరణా. 194

నిరోష్ఠ్యకందము.

క. సురరాజరక్షకా సా । గరతనయాహృదయజలజ - కంజహితాకం
ధరనీలదేహ కరుణా । కరనారాయణయనంత - ఖలహరణహరీ ! 195

చతుర్విధకందము.

క. చింతావిదూరభవ్య । స్వాంతావరచేలదురిత - సాగరతరణా !
కాంతేయసౌఖ్యదాయక । శాంతాకరిపాలయోగి - సన్నుతచరణా ! 196

గోమూత్రికాబంధము.

క. భూనుతహారసఖియనిభా । జ్ఞానదధర్మజవిజయవ - శంవదకృష్ణా !
ధేనుకహరసదయశుభా । ఖ్యానగధరజయజయావ - హావరకృత్యా ! 197

నాగబంధము.

చ. రవిసమతేజపావనధ - రాధరనిత్యశకుంతవాహమా
నవసురజాలసేవితఘ - నాఘునవర్ణజయాంకమానివై
భవనుతకౌశలావనజ - భంజన నిర్మలనామదేవకీ
భవసకలేశదేవకుల - పాలమహాత్స్ప్రశవీరధీనిధీ ! 198

ద్వ్యక్షరకందము.

క. నిను నెమ్మనమున నమ్మిన । ననునోముము నెమ్మినీమ - ననమును నేమా
ననుమా ననమా మిమనో । న్మనమన్న ననిమ్ము నిమ్ము - నానానామా ! 199

మ. భవదీయప్రకట ప్రభావసుగుణ - ప్రజ్ఞావిశేషంబు లా
దివిజజ్యేష్ఠునకేనియుం దెలియఁగాఁ - దెల్పంగరాదందు రి మా
నవమాత్రుండ నెఱుంగ నాకుఁదరమే ? - నాళీకపత్రాక్ష ! నే
నవివేకింగడుఁదోఁచినట్లిపుడు ని - న్నాసక్తిఁ వర్ణించితిన్. 200

ఉ. ధారుణి నెండవేఁడిమికిఁ - దాసయిరించి మహీరుహంబు వి
స్తారము దాసహంబయిన - ఛాయనుమర్త్యుల కిచ్చునట్లు నీ

వారలు నొందుకష్టములు - వావిరి నీవవహించి వారి నో
ప్పారఁగఁబ్రోతు వెల్లప్రుడుఁ - నాడట సౌఖ్యములిచ్చిభూధరా! 201

చ. అని విజయాశ్వభూపతి ర - థాంగధరున్ భయభక్తులేర్పడన్
వినుతియొనర్చుచున్నఁగని - విశ్వమయుండు ముదంబుఁజెంది యి
ట్లనియెగభీరభాషల; జ - నాధిపనీవసమాన ధర్మవ
ర్తనుఁడవు జాలమెచ్చితి ధ - రన్ మఱిలేరు నృపుల్భవాదృశుల్. 202

క. ఘనుఁడవు నీవిప్పుడిఁ బ | త్నినిజంపఁగఁ బూనఁజనునె? - తెలుపుము? మదియో
జనఁజేయకెట్టికార్యం | బు నొనర్పఁగరాదటంచు - బుధులనవినవే? 203

గీ. అనుచు వల్కినిరుత్తరుం - డైయతండు | విన్నవైనిల్చి భక్తిమైఁ - దన్నుఁజూచు
చున్నఁగనిసవ్వ, వెఱవకు - వోనృపాల | లేదు నీదోషమించుకొ - లేశమేని. 204

ఉ. పూర్వభవంబునన్ వినుము - పుణ్యజనేశ్వరుపట్టి వీవుయీ
పర్వసుధాకరాస్యనినుఁ - బాయఁగఁ జాలనిరంభనుమ్ము! మీ
రిర్వురు మౌనిశాపమున - నిర్విధి బుట్టితి రయ్యజుండుమి
మ్మర్వ్వనిఁగూర్చెఁ జాలఁబ్రియ - మొప్పసతీపతులై మెలంగఁగన్. 205

వ. మున్ను మునీంద్రుండు మిమ్ము శపించుకాలంబునఁ ద్రిమూర్తులకుఁదక్కఁదక్కినవారికి మీచరిత్రంబొకింతయుం దెలియకుండఁగలదనియు, మీకుమదీయదర్శనంబుసంప్రాప్తించుననియుం జెప్పియున్నకతంబునఁ బ్రత్యక్షంబయితి మీవృత్తాంతంబెఱుంగఁజాలమిచే నారదుండుసామాన్యమానవులనుగాఁదలంచి నాతోడ మిమ్మువర్ణించియుగ్గడించె, నది నేనెఱింగియుండియుఁ దెలియనివానివలెయాకర్ణించి, యొకవినోదనాటకమునుంగల్పించి మీసత్యశీలంబులు లోకంబున సుస్థిరమైనిలుచునట్లు సేయనెంచి యిన్నివిచిత్రకార్యంబు లొనరించితి. ఇంకమీకెట్టియాపదలును బొసంగనేరవు. అని పూర్వజన్మవృత్తాంతం బాదిగా సర్వవిషయములుం జెప్పిన వినియాశ్చర్యంబుఁ జెందుచున్న విజయాశ్వునకును, నారదునకునుఁ దక్కినవారికిని ముకుందుఁడు స్వకీయమాయంగవియించిన దక్షణంబునవారలు పామరత్వంబువహించిరంతసర్వజ్ఞుండైన జనార్దనుండు విజయాశ్వునింజూచి మరల నిట్లనియె. 206

శా. నీసత్యంబును ధర్మబుద్ధిగుణముల్ - నీయావినీస్థైర్యము
ల్లాసంబొప్పఁగఁగాంచివేలొసఁగవా - లాయంబుభావించినే
నాసక్తిన్ భవదంగనన్ సిరులమా - యామాన్నినై వేఁడినీ
చేసర్వంబునుఁ గొంటినారదుఁడునా - శిష్యుండుగానుండెతాన్. 207

క. ధనదారాగేహాదులఁ | గనికరమును మానియడిగి - కైకొన్న మహా
మునివరుఁడనేనయుగ్రుం | డమనతఁడీనారదుఁడన - రాధిపవింటే! 208

శా. ఆరీతిన్ సకలంబునీవలన వే - సర్థించి యర్థించియున్
సారంగాక్షి నలంచి పద్ధనములున్ - శాంతంబు సంకల్పమున్
తీరన్ నీతియు సత్ప్రవర్తనముఁ బా - తివ్రత్యముం గాంచఁగా
నారూఢిందలపోసి పోయి నృపస - త్యాంకంబు పైఁజేసితిన్. 209

ఉ. మానినిభక్తి మీఱ నను - మాన మొకించుకయైన లేక పు
ణ్యాన్న మెలర్పఁగా శయన - మందిరమున్ సతిఁజేరి శయ్యపై
దానుపవిష్టయై మదన - తంత్రములం బొనరింప సెంచెనే
నానియమంబెటెఱింగినను - నంటకుమీ! యని యానఁబెట్టితిన్. 210

గీ. అపుడు నాయానకేఁగఁజ - యానవెఱచి | యట్టెనిలిచిన మాయాసి - నతివఁ గొసఁగి
చంపుమీ నన్ను దీనితో - జగతిఁ బొలఁగ | యాపనము గొందిజీవింతు - నవనినంటి. 211

ఉ. కోమలి యాదురుక్తివిని - కొంకుచుఁ దత్తఁజ పాటు మీఱఁగా
పేర్మిఁదలంకి దుఃఖమునఁ - జెక్కు విసంబుల ముష్కృతంబు నే
నేమని సేతు! మీయెడల - నెంతయుఁ గూర్మి మెలంగెదన్ మహా
త్మా! మదిలోన మీ ముదిమి - మాటఁదలంపను సత్యమింతయున్. 212

క. ముదిసినవారైనను నే | యదపదయును లేదు నేబ్రి - యంబొందితియా
కొదుకేల? మానుఁ, డనియెన్ | బెదరించి శపింతు నంటిఁ - బిమ్మట నతివన్. 213

గీ. ఎంత బెదరించినను జంప - నిచ్చలేక | యున్నఁ గని నేను సౌఖ్యంబు - నొందుటరయఁ
జాలనైతివినను నేన - చంపుకొనెదఁ | గలుగునీకిప్పు నీకని - ఖడ్గమెడిని. 214

క. కానిం గొంతుక నేనేది | గ్గనసంగన సూచుచుండఁ - గోసీకొనంబూ
నినభీతిలి మానిచినా | యనుమతిఁ దామీఱలేక - యడలుచుఁదుని మెన్. 215

వ. పిమ్మట యుగ్రిందువాపోవుటయు, నా త్తధ్వనివిని నీవు సమదెంచి విచారించుటయు, సతఁడీరమణీమణిమునీంద్రునింజంపెనని యసత్యంబైన నేరంబుంబూన్చినీతోఁడఁ జెప్పుటయు, నతనివాక్యంబులు సత్యంబులనిభావించియధర్మప్రవర్తనంబునకువెఱచినిర్దోషి యైనయీసాధ్వీరత్నమును దోషింగానెంచినీవుసంహరింపఁబూనుటయు, నిత్యాదివిషయములునీవెఱింగినవియ, మీయిరువురిచిత్తశుద్ధియుంబరిశీలింపఁదలంచి నేనిట్టికపటనాటకంబుఁబ్రదర్శింపందలంచి సాంతంబుగానిర్వహించితి. విజయాశ్వనృపాలా! నీవుధర్మస్వరూపుఁడవు సత్యసంధుఁడవు దయాశాలివి శాంతచిత్తుండవు నిన్నుసామాన్యునింగాఁ దలంపరాదు. ఈవనితామణికిసమానమైన సాధ్వి ముల్లోకములయందునుఁగలుగదు.సద్గుణగణమతల్లియు, జగద్వందితపరిశుద్ధచరిత్రయునైనయీమెయ్యందెపుడును నెట్టికళంకంబును గలుగనేరదు, మిమ్ముమెచ్చిసర్వవిధంబులను శుభంబులొందింప వెంచితిఁగావున. 216

క. నరవరమీకున్ వలసిన । వరములొసంగెదను శంక - వలదనుచు మున
త్వరముగ ననుటయు విని తాఁ । బరమానందంబు నొంది - భక్తిపరిప్లున్. 217

ఉ. పాణియుగంబు మోడ్చి నిజ - ఫాలతలంబునఁ జేర్చి దీనసం
త్రాణ నమోన్నమో సకల - తాపవిదారణ నమోన్నమో జగ
త్ప్రాణ నమోన్నమో పరమ - పావనరూప నమోన్నమో ఖిల
క్షీణ నమోస్త్వటంచు నుతిఁ - జేసి నమస్కృతి సల్పి రాజు తాన్. 218

ఉ. ఓగజరక్షకా! పరమ - యోగులకైననుఁ దోఁచనట్టినీ
యాగమవేద్యమూర్తిఁ గను - నంతటి భాగ్యము గల్గినంత నా
లోగుని గొన్న కోరికలు - లోపములేక ఫలించె సద్గతిన్
వేగ నొసంగవే వరద - వేఁడితి నన్యము నొల్లనెద్దియున్. 219

క. ఈవరము దక్క వలఁ దిఁక । యేవరము నటంచు మాన - వేంద్రుఁ డడిగినన్
దావిని హరి యిట్లనియెద । యావిలసిత మతిని మంద - హాసము దనరన్. 220

క. సంతోషించితి నవనీ । కాంత! భవద్వాంఛ యిపుడు - గలుగదు సుమి! ని
శ్చింత నిఁకఁ గొన్ని నాళులు । కాంతిగ రాజ్యంబు నేలఁ - గావలయు భువిన్. 221

క. అటు పిమ్మట సద్గతిఁ జెం । దుట కర్హుఁడ వగుదువింత - తొందరపడనే
మిటికిది మీఁదటఁ గలుగును । దిటవుగ నీకీర్తి మించు - దిగ్దేశములన్. 222

క. ఇంకను వలసిన వరముల । శంకింపక వేఁడుమనిన - సంభ్రమమున యా
పంకజదళలోచనుఁ డగు । శంకరనుతు కరుణ కలరి - జనపతి మురలన్. 223

మ. అమితస్వాంతు ననంతు నింబొగడి సా - ష్టాంగంబుగాఁ దాఁ బ్రణా
మముఁ గావించి పరేశ! యట్లయిన స - న్మార్గంబునన్ బుద్ధిని
త్యము వర్తిల్ల ననుగ్రహించి యొక పు - ణ్యాసక్తుఁడౌ పుత్రు వం
శము వర్ధిల్ల నొసంగవే యనుచు వాం - ఛం జెంది ప్రార్థించినన్. 224

చ. అతని మురాసురారి సద - యామృతదృష్టులఁ గాంచి పల్కె నో
క్షితివర! నీకు పుత్త్రులనుఁ - జెందెడి యోగము లేదు సుమ్మియా
శతధృతి నిర్ణయంబిది వి - చారముఁ జెందకుమింక సద్గుణ
వ్రతతిని మించి యొప్పు నుత - భవ్యచరిత్రను కూతు నిచ్చితిన్. 225

ఉ. అంకిలిలేక సత్యపథ - మాత్మ దొలంగక ధర్మ మొప్పఁగా
నింకనుఁ గొన్ని నాళ్లవని - నేలి జనంబులు మెచ్చ సత్క్రియల్
గొంకకొనర్చి సాధుబుధ - కోటుల రక్షణఁ జేసి యంతపైఁ
బొంక మెలర్పు మోక్షమునుఁ - బొందెద వీవు సతీయుతంబుగన్. 226

ఆ. పరమసాధ్వియైన - భవదీయపత్నిని । గడుఁబవిత్రచరిత - గాఁదలఁచి
మున్నువోలె ప్రేమ - మెన్నక చేపట్టి । రాజ్యమేలుమయ్య ! - రాజచంద్ర ! 227

వ. మఱియొక్క విశేషంబుఁ జెప్పెద నాకర్ణింపుము. 228

చ. ముదమొదవంగ నీచరిత - ముక్తి బ్రియమొప్పఁగ నెవ్వరుర్విలోఁ
జదివిన విన్న నాయువును - శాశ్వతకీర్తియు పుత్రపౌత్రసం
పదయును భోగభాగ్యములుఁ - బన్నుగఁ నొంది సుఖించియంత మ
త్సదనముఁ జేరనేర్తురిది - సత్యము సత్యము మానవేశ్వరా ! 229

క. అనుచు కమారమణీపతి । జనపతి కానతి యొసంగెఁ - జల్లనవర్షం
బెను పుష్పవర్షమంబర । మునను౦డి సుపర్వసమితి - మున మొందెఁగనుక్. 230

ఉ. చల్లఁగవీచె మారుతము - శాంతివహించిరి సజ్జనుల్ ల స
త్ప్లల్లవితంబులుంగు సుమి - తంబులునయ్యెను భూజముల్వరా
జిల్లెను దిక్కులన్నియును - సింధువులెంతయుఁ బొంగె జీవలో
కెల్లముదంబుఁ జెందె నుతి - యించిరి సిద్ధులుపారికాంక్షులుక్. 231

ఆ. ఆడిరప్సరసలు - పాడిరిగంధర్వు । లమరకోటిజయ జ - యధ్వనులు సె
లంగె నారదుండు - పొంగిగంతులువైచెఁ । బొగడెఁ జాలహరిని - భూవిభుండు. 232

క. తనరయశోవతిభక్తిం । దనశక్తికొలందిఁ బొగడెఁ - దామరసాక్షుక్
వినుతమహోత్సుభవత్సుక్ । కనకాంబరు సుజనపక్షు - గజసంరక్షుక్. 233

వ. తత్సమయంబున క్రొక్కారు మెఱుంగునుంబోలె దిగ్గున నొకయద్భుత కాంతితోఁ జెనంతట.

సీ. దిశలెల్ల వెలిఁగించు - దివ్యతేజముతోడ - రమణీయభర్మాంబ - రంబుతోడ
శంఖచక్రగదాది - సాధనంబులతోడ - దంబైన మణికిరీ-టంబుతోడ
వాహనంబైనట్టి - వైనతేయునితోడ - రాజిల్లుభార్గవీ - రమణితోడ
చెంగటఁగల సుర - శ్రేష్ఠాత్మజునితోడ - పరివారపరిషద - పంక్తితోడ

గీ. యతఁడువిజయాశ్వ నృపతియు-నతనిసతియు । వింతపడిచూచుచుండఁ బ్ర-త్యక్షధరుండు
వేదవేద్యుండు వైకుంఠ-విభుసజుండు । దిచ్చు వెలుగమయ్యె మోదంబు-చేటుకోనఁగ. 235

క. కలహంసనుఁదురమేశుని । విలసితకరుణా సమృద్ధి - వీక్షించి మదిక్
దలఁచి నుతియించి భక్తిక్ । వెలయఁగ సేవించి చాల - వేడుకమీఱక్. 236

వ. అనుజ్ఞఁగొని నిజేచ్ఛం జనుచుండి యాత్మగతంబున. 237

చ. తొడరి మురాసురాంతకుని - తో విజయాశ్వనరేంద్రు సత్కథక్
నుడివితి వాల్మీకించెను వి - నోదముగా నతఁడంతఁ గాదుతాఁ

జిడిముడిపెట్టి భూవిభుని - శీలమెఱుంగఁదలంచి యప్పుడే
వెడలెను మాయవేషమున - వెంటనె పోయితి నేను సుంగసన్. 238

ఆ. తలఁచుకొనసనగవు - దట్టిమనటుపోయి । చేయవలసినంతఁ - జేసినార
మిరవునమునుతుదను - నరపతిగుణచయులు । మెచ్చివరములిచ్చె - లచ్చిమగఁడు. 239

క. ఇదినా నేరుపుకాదా? । పదిలంబుగ నెపుడునిట్టి - పనులకు నెపముల్
వెదకుదునావ్రతమిట్టిద । కద; కడఁక ఫలించెఁద్రృప్తి - గలిగెన్ మనసికిన్. 240

ఉ. మూడుయుగంబులందునను - మున్ను వినంబడనట్టిదై నయీ
వేడుకమించు సత్కృతను - విన్న జనుల్ దనుమెచ్చిచాలఁగాఁ
బోవ్రిడఁడునారదుండనరె? - భోగిశయానుచుతింపకుందురే?
యాడిఁనదప్పనట్టివిమ - లాత్ముఁడుగాంచుసమస్తసౌఖ్యముల్ 241

క. అనితెలపోయుచుగానం । బునుఁజేయుచుహరినిమదినిఁ - బొగడుచునృత్యం
బొనరించుచుమీఁదటికేగె । జనఁగావింపుచునతండు - సనియెనిజేచ్ఛన్. 242

క. అంతటధాత్రీపతినిజ । కాంతాయుతుఁడైరమేశుఁ - గరుణాకరు స
ర్వాంతర్యామినిఁబొగడుచు । చింతలుమదివిడిచి తుష్టిఁ - జెందె వెలయఁగన్. 243

క. హరియానతి లాగునఁదాఁ । బరమానందమునరాజ్య - భారముఁబూనెన్
నరపతులుపొగడఁదొల్లిటి । కరణిన్ భోగంబులెల్లఁ - గడలుకొనంగన్. 244

క. జనులకుమిక్కిలిసుఖమగు । వినుతక్రమవిధులుదెలిసి - విజయాశ్వుఁడు రా
మునివలెధర్మంబుగమిం । చినకడిమినిరాజ్యమేలెఁ - జిరవత్సరముల్. 245

క. గురుదేవతాధరిత్రీ । సురులందాభక్తిఁగొలుచు - చుందొడరిమహో
న్వరములు పెక్కొనర్చెన్ । స్థిరముగనిజకీర్తిసకల - దిక్కులనెరయన్. 246

క. అనుపమమగునీసత్కథ । వినినంజదివినను నిత్య - విభవములొదవున్
దనరినకష్టములడగుం । గనకాంబరుఁడిచ్చునెల్ల - కామ్యార్థంబుల్. 247

క. అనివిజయాశ్వచరిత్రం । బునుసూతుఁడుశౌనకాది - మునులకువినిపిం
చినవినివారలుముదమున । వినుతించిరి మౌనిపెక్కు - విధములనతనిన్. 248

క. విశ్వధరాంబుధిశశిహరి । దశ్వులుఁదారకములుండు - నంతటిదనుకన్
శాశ్వతమై యీసత్కృతి । విశ్వంబులవెలయుఁగాత - వినుతంబగుచున్. 249

శా. లోకారాధ్య! యభేద్యశక్తియుత! ని - ర్లోపప్రభావాన్వితా!
పాకారిప్రముఖామరప్రియకరా! - పద్మామనోనాధ! సు
శ్లోకా! వేంకటశైలవాస! సుజన - స్తోమావనా! పావనా
స్తోకానందమయస్వరూప! గుణసం - దోహాశ్రయా! సుస్థితా! 250

క. గాంగేయాంశుకశోభిత ! । గాంగేయాకూపారసరసు - కపరిముఖనుతా !
సంగీతప్రియ ! మాయా । సంగి ! తత్త్వప్రధాన ! సత్త్వనిధానా ! 251

కృతికర్తృనామగర్భితరథబంధము.

క. శ్రీగోపికావియచ్చర । యోగీంద్రాశ్రయ ! వరోరు - హాసక ! రవితే
జా ! గజరాజవినుత ! పు । ణ్యా ! గతతాపా ! యనూన - నామ ! సమస్తే ! 252


మంగళమహాశ్రీవృత్తము.

నందసుభాంగ ! పరి - శుద్ధ ! సనకాదిముని - శోధితచరిత్ర ! సురలోకా
నంద! ముచుకుందనుత - నామ! కరుణాకర! స - నాతన! శుభస్ఫుర । వివేకా
మందగుణబృందదమిత! మందరనగోద్ధరణ! - మంజులకలాప! వరదా! శ్రీ
మందిర! జనార్దన! సమస్తసుఖపూర్ణ! పర - మప్రవణ! మంగళమహాశ్రీ.

గద్య.

ఇది. శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధానర్ఘళచతుర్విధ కవిత్వమహాత్త్వాభి
రామ, భూసురకుల క్షీరపారావారపర్వశర్వరీసోమ, శ్రీవత్సగోత్ర
పవిత్రాపస్తంబసూత్ర, సావిత్రీలక్ష్మీనృసింహార్యపుత్త్ర,
సుకవిజనవిధేయ, పిచ్చయ నామధేయ ప్రణీతంబగు
విజయాశ్వచరిత్రంబను ప్రబంధంబున నుత్తర
భాగంబున తృతీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు.



Printed at The India Printing Works, Madras.

శుద్ధపత్రిక.

పుట సంఖ్య.	పద్యసంఖ్య.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
3	14	3	ల్పైరిము	స్పైరిమి
10	78	1	ఆప	ఆద
16	137	2	లప	సల
34	12	1	మీద	మీఁద
36	32	2	ఫలములఁ	ఫలములు
36	35	2	రథరైయి	రథనైయి
38	58	1	[షట్పది]	[పంచపాది]
40	77	1	మ్మాత్రరితి	మ్మాత్రరీతి
41	84	4	దెలియగఁలేక	దెలియఁగలేక
41	88	2	కదించెదన్	కరించెదన్
41	89	3	వెల్లబోయి	వెల్లఁబోయి
42	98	3	ముకుపము	ముకురముఁ
42	100	5	కనుల	గనుల
42	101	4	మోముద్రిప్పు	మోముఁద్రిప్పు
43	104	4	తోచెన్	తోఁచెన్
43	110	1	ఇరుపురము	ఇరువురము
44	112	2	దొడిగి	ఁదొడిగి
44	112	7	దమిని	దమినిఁ
44	113	6	దోచె	దోఁచె
44	114	2	పొన్పు	పొన్పుఁ
45	122	1	నొఁదు	నొందు
46	127	1	సమాగంబు	సమాగమంబు
46	128	3	దాని	దానిఁ
46	128	4	చాన	జాన
47	132	3	నుండగన్గొని	నుండఁగన్గొని
64	59	3	జీవేశరూపంబు	జీవేశ్వరుండున్నఁ
84	118	5	యుదంతబంతయు	యుదంతంబంతయు
117	67	3	నజ్జిలోచన	నబ్జలోచన
127	164	2	రజనీచరాస్య	రజనీవరాస్య
130	194	1	దైర్యం	ధైర్యం

పుట సంఖ్య.	పద్య సంఖ్య.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
144	17	3	జాల చెన్నుఁగా	జాలఁ జెన్నుఁగా
,,	,,	4	జతురయఁడు	జపురుఁడు
,,	,,	,,	[illegible]	[illegible]
148	86	2	యమమంగొని	యమమతింగొని
150	99	2	దరాజ్ఞ	[illegible]
155	161	1	సౌదర్యవతి	సౌందర్యవతి
157	175	2	[illegible]	[illegible]
163	246	1	[illegible]	[illegible]
170	16	1	[illegible]	[illegible]
184	172	4	వన్నియయు	వన్నియు
206	405	2	ఘూర్ణంబుక	[illegible]
207	416	1	[illegible]	[illegible]
227	184	1	[illegible]	[illegible]
235	253	2	చుకుఁదమత	ముచికుందసుత

పుస్తకముల జాబితా.

	రూ.	అ.
శతకంఠరామాయణము వచనము	1	8
సహస్రకంఠ రామాయణము వచనము	1	8
కళాభానువిజయము శృంగారనవల	1	8
చెన్నపట్టణములోనినవల	1	8
సహస్రశిరచ్ఛేద అపూర్వ చింతామణి 1, 2, భాగములు	3	8
భట్టివిక్రమార్కునికథలు పెద్దవి	3	8
కాశీరామేశ్వర మహిమకథలు	2	0
మదనకామరాజుకథలు	2	4
స్త్రీభక్తవిజయము 20 మహాపతివ్రతల కథలు	1	8
శ్రీమహాభక్తవిజయము 30 భక్తుల కథలు	1	8
అరేబియన్ నైట్సుకథలు	1	8
శ్రీరామఅశ్వమేధయాగము వచనము	3	0
శ్రీరామాంజనేయ యుద్ధం వచనం అష్టోన పటములతో	1	0
శ్రీకృష్ణబాణాసురయుద్ధం వచనం అష్టోన పటములతో	1	0
మైరావణ చరిత్రము వచనము	1	0
పంచపాండవుల వనవాసము వచనము	1	8
పంచపాండవుల అజ్ఞాతవాసము వచనము	2	0
కొక్కోకము పటములతో	1	0
దాంపత్యరహస్యములు పటములతో	2	0
[illegible]	0	6
పాతివ్రత్యధర్మము వచనము	0	3
అర్జున ప్రతిజ్ఞ వచనము	0	3
జనమేజయ రాజ్యము వచనము	0	2
కాశీకిపోయి కాలనిముండ	0	2
జాగడికూతురు	0	4
లొంగనిదొంగ	0	6
శ్రీరామవనవాసము వచనము	1	8

	రూ.
గరుడపురాణము వచనము	0
[illegible] వచనము	1
భగవద్గీతశ్లోకతాత్పర్యము	2
మలయాళ మంత్రరాజీయము 1, 2, భాగములు	1
హస్తకపుస్తకములు	2
రంగనాథరామాయణము ద్విపద కావ్యము	6
శ్రీమద్వాల్మీకి రామాయణము వచన కావ్యము 8 సంపుటములు	32
శ్రీమద్భాగవతము వచనము 8 సంపుటములు	24
ఉత్తరరామాయణము వచనకావ్యము	4
ఉత్తరరామాయణము పద్యకావ్యము	6
శ్రీమదాంధ్ర మహాభారతము పద్యకావ్యము	
ఆదిసభాపర్వములుగల సంపుటము	5
అరణ్య పర్వము	5
విరాటోద్యోగపర్వములు	5
భీష్మద్రోణపర్వములు	5
కర్ణ శల్య, సౌప్తిక, స్త్రీపర్వములు	5
శాంతిపర్వము	5
అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహ పర్వములుగల సంపుటము	5
వేమనపద్యములు తాత్పర్యము	3
శ్రీ సీతారామాంజనేయ సంవాదము సటీకా	3
శ్రీమదాంధ్ర మహాభాగవతము పద్య కావ్యము పోతనామాత్యప్రణీతము 2 సంపుటములు	10

వీరభారతి ఇండియా కంపెనీ.